ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
10-12-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 312 పేజీలు: 16 వెల: 6.50

రాయితీలకంటే ఆ రెండు దేశాలు విలీనమే మేలు: ట్రంప్
బంగ్లాదేశ్‌లో చిన్మయ్ కృష్ణదాస్‌పై మరో కేసు
5లో

# రోడ్ల అభివృద్ధికి పిపిపి

## రహదారుల ఆధునీకరణపై సిఎం ఫోకస్



**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని నగర పాలక సంస్థల పరిధిలో రహదారుల మరమ్మత్తులు, నిర్వాహణ, నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.ఎక్స్‌వేదికగా ఆయన తెలిపిన సమాచారాన్ని అనుసరించి పిపిపి విధానంలో రహదారుల అభివృద్ధిని చేపడతారు.16 నగరపాలక సంస్థల్లో మొదటి విడతగా 642 కిలోమీటర్ల మేర రహదారుల అభివృద్ధికి సమగ్ర ప్రాజెక్టు నివేదికలు రూపొందిస్తున్నారు. విశాఖలో అత్యధికంగా 253 కిలోమీటర్లు మిగతా చోట్ల కనిష్ఠంగా 5, గరిష్ఠంగా 83 కిలోమీటర్ల మేర రోడ్లు అభివృద్ధి చేయనున్నారు. ప్రభుత్వ ఆమోదం లభించగానే టెండర్లు పిలుస్తారు.

పిపిపి విధానంలో టెండర్లు దక్కించుకున్న ఖాతాదారులు రోడ్ల అభివృద్ధికి పెట్టుబడులు పెట్టి తద్వారా వాటిపై పదేళ్లలో వచ్చే ఆదాయం తీసుకునేలా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోంది. ఇతరత్రా రుసుములపై సైతం వారికే హక్కు ఉంటుంది. రోడ్ల అభివృద్ధితో పాటు పదేళ్ల వరకు వాటి నిర్వహణ బాధ్యత కూడా కాంట్రాక్టర్లుకు ఉంటుంది. రోడ్డు నిర్వహణ సమయంలో కాంట్రాక్టరులే ఎటువంటి ఇబ్బందులు లేకుండా రోడ్లుపై ఏర్పడే సమస్యల బాధ్యతను వారికే వస్తుంది. గత పాలకుల అలసత్వంతో ఆంధ్రప్రదేశ్ లోని గ్రామీణ రహదారులు అస్తవ్యస్థంగా తయారయ్యాయి. నిత్యం రద్దీగాఉండే రోడ్లు గుంతలమయంగా మారి జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వస్తే చాలు గోతులు ఎక్కడున్నాయో తెలియక వాహనదారులు బారిన పడుతున్నామని వాహనదారులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వ నిర్లక్ష్యం పట్టణ, గ్రామాల్లో అధ్వానంగా తయారైన రహదారులను పిపిపి విధానంలో అభివృద్ధి చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. రోడ్లకు ఇరువైపులా వాహనాల పార్కింగ్ స్థలాలపై వచ్చే ఆదాయి పట్టణ స్థానిక సంస్థల్లో కీలకమైన రహదారుల నిర్వహణను గత ప్రభుత్వం గాలికొదిలేసింది. కొన్నిచోట్ల పాలకవర్గం, అధికారులు చొరవ తీసుకుని మరమ్మతులు చేసినా బిల్లులు రాకపోవడంతో గుత్తేదారులు హడలిపోయారు. దీంతో పురపాలక, నగరపాలక సంస్థల్లో రోడ్లన్నీ గోతులమయమయ్యాయి.ప్రతి నగర పాలక సంస్థలో కచ్చితంగా రోడ్లు నిర్మించే సమయంలోనే వర్షపు నీరుపారుదల,డ్రైనేజీ వ్యవస్థలపై దృష్టిపెట్టే దిశలో ఆదేశాలు ఇచ్చినట్లు సిఎం చంద్రబాబు తెలిపారు.

రహదారులు బాగుండి రవాణా వ్యవస్థ బాగున్నప్పుడే నగరాల అభివృద్ధి సాధ్యమన్నారు. ఇక సిఎం చంద్రబాబు వెల్లడించినట్లు రాష్ట్రంలో ఇలా అభివృద్ధి చేసేందుకు ఎంపికచేసిన మొత్తం 642. 90 కిలోమీటర్ల రోడ్లలో విశాఖపట్నంలోనే అత్యధికంగా 253.05 కిలోమీటర్ల రోడ్లు ఉన్నాయి. ఆ తర్వాత నెల్లూరులో 83 కిలోమీటర్లు, గుంటూరులో 60 కిలోమీటర్లు, కాకి >>2



## సిరియా అధ్యక్షుడు అసద్‌కు రష్యాలో ఆశ్రయం!

**మాస్కో, డిసెంబరు 9:** సిరియా మాజీ అధ్యక్షుడు బషర్ అల్ అసద్‌కు రాజకీయ ఆశ్రయం కల్పించినట్లు రష్యా ప్రకటించింది. ఇందుకు సంబంధించిన నిర్ణయానికి అధ్యక్షుడు పుతిన్ వ్యక్తిగతంగా ఆమోదం తెలిపినట్లు క్రెమ్లిన్ వెల్లడించింది. తిరుగుబాటుదళాల ఆక్రమణతో సిరియాను వీడిన అసద్ రష్యాకు వలసపోయాడన్న వార్తల నేపథ్యంలో పుతిన్ ప్రభుత్వం దీనిపై స్పష్టతనిచ్చింది. అసద్ ప్రస్తుతం ఏ ప్రదేశం ఉన్నాడనే విషయం రష్యా అధ్యక్షభవనం వెల్లడిం చలేదు. అయితే పుతిన్ అసద్‌ల మధ్య మాత్రం ఎలాంటి భేటీ జరగలేదని క్రెమ్లిన్ ప్రతినిధి >>2

## రిజర్వ్‌బ్యాంకు కొత్త గవర్నర్‌గా సంజయ్‌మల్హోత్రా



**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** భారతీయ రిజర్వుబ్యాంకు కొత్త గవర్నర్‌గా రెవెన్యూ శాఖ కార్యదర్శి సంజయ్‌మల్హోత్రా నియమితులయ్యారు. ప్రస్తుత గవర్నర్ శక్తి కాంతదాస్ పదవీకాలం మంగళవారంతో ముగియనున్నది. దీనితోకేంద్రం తదుపరి గవర్నర్‌ను నియమించింది. 2018లో ఆర్బీఐ గవర్నర్‌గా బాధ్యతలుచేపట్టిన శక్తికాంతదాస్ పదవీకాలం 2021లోనే ముగియగా కేంద్రం మరో మూడేళ్లు పొడిగించింది. ఈ గడువు కూడా డిసెంబరు పదవ తేదీతో ముగుస్తుండటంతో కొత్త గవర్నర్‌ను నియమించడానికికేబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది.

మల్హోత్రా ఆర్‌బిఐకి 26వ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. డిసెంబరు 11నుంచి మూడేళ్ల కాలంపాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. ప్రపంచ బ్యాంకు, ఎడిబి, ఎన్డీబీ, ఎఐఐబిల్లో గవర్నర్‌గా కొనసాగారు. తమిళనాడుప్రభుత్వంలో ప్రధాన కార్యదర్శి పరిశ్రమలు, ప్రత్యేక కమిషనర్ రెవెన్యూ, కార్యదర్శి రెవెన్యూ విభాగాల్లో సేవలందించారు. భువనేశ్వర్‌లో జన్మించిన సంజయ్ ఢిల్లీ విశ్వవిద్యాయంలోని సెయింట్ స్టీఫెన్ కళాశాలలో హిస్టరీలో బ్యాచులర్స్, మాస్టర్స్ డిగ్రీ చేసారు. శక్తికాంతదాస్ ఇటీవల 2024లో గ్లోబల్ ఫైనాన్స్ టాప్ సెంట్రల్ బ్యాంకర్‌గా ఎన్నికైన సంగతి తెలిసిందే. సంజయ్ మల్హోత్రా 1990 బ్యాచ్ రాజస్థాన్ కేడర్‌కు చెందిన ఐఎఎస్ అధికారి. ఐఐటి కాన్పూర్‌లో కంప్యూటర్ సైన్స్‌లో ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన ఆయన అమెరికాలోని ప్రిన్స్‌టన్ యూనివర్సిటీనుంచి పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ అభ్యసించారు. విద్యుత్, ఆర్థికపన్నులు, ఇనఫర్మేషన్ టెక్నాలజీ, మైన్స్ తదితర రంగాల్లో 30 సంవత్సరాలకుపైగా సర్వీసు చేసారు.

ప్రస్తుతం కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖలోని రెవెన్యూ విభాగం కార్యదర్శిగా కొనసాగుతున్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల్లో ఆర్థిక, పన్నులపరంగా అపారమైన అనుభవం కలిగిన మల్హోత్రా ప్రత్యక్ష పన్నులకు సంబంధించిన విధాన రూపకల్పనలో కీలకంగా వ్యవహరించారు. మల్హోత్రా ఈనెల 11వ తేదీ బాధ్యతలు స్వీకరిస్తారని కేంద్రం ప్రకటించింది. ద్రవ్యోల్బణకట్టడి, ఆర్థికవృద్ధి మందగమనం తదితర సవాళ్లమధ్య మల్హోత్రా నియామకం కీలకంగా మారింది.మల్హోత్రా ప్రస్తుతం ఆర్థికశాఖలో రెవెన్యూవిభాగం కార్యదర్శిగా ఉన్నారు.



## ధాన్యం సొమ్ము 48 గంటల్లోనే రైతు ఖాతాల్లో జమ

### పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహార్

**శ్రీకాకుళం (లావేరు), డిసెంబరు 9 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతులందరికీ సంక్రాంతి ముందే వచ్చింది. ధాన్యాన్ని సేకరించిన 24 నుంచి 48 గంటల్లోనే వారి ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం. దళారులకు ధాన్యాన్ని విక్రయించుకోవద్దు. ప్రతి గింజా కొంటాం. మీ ఇబ్బందులు చూసి కొనుగోలు నిబంధనల్లో రైతుకి పూర్తి ప్రయోజనం కలిగేలా మార్పులు చేయాలని సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఆదేశించారని పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహార్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం బుడుమూరు గ్రామపంచాయతీ కలిశెట్టి గూడెంలో సోమవారం మధ్యాహ్నం ఆయన పర్యటించారు. అక్కడే ధాన్యం కొనుగోలు కేంద్రం పనితీరును స్వయంగా పరిశీలించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల దృష్ట్యా తేమ శాతం పెంచాం. ధాన్యం కొన్న 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బు వేస్తున్నాం. రైతుల్లో ధైర్యం నింపేలా వారి దగ్గరకు వెళ్తున్నాం. 17 శాతానికి మించి తేమ ఉంటే ధాన్యం కొనక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్న సమాచారంతో వాటిలో మార్పులు చేసి ధాన్యంలో 24-25 తేమ శాతం ఉన్నా కొనుగోలు చేయాలని ఆదేశాలిచ్చామన్నారు.

శ్రీకాకుళంలో రూ.40 కోట్లతో ధాన్యాన్ని ఆరబెట్టి ఎండ బెట్టే పరిశ్రమను నెలకొల్పుతామని, ఉత్తరాంధ్ర జిల్లాల రైతులకు ఈ పరిశ్రమ ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో మడ్డువలస, తోటపల్లి కాలువలను ఆధునీకరించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. వాట్సాప్‌లో రైతు హాయ్ అని పెడితే వ్యవసాయ శాఖకు సంబంధించిన మొత్త సమాచారం అందేలా ఏఐ టెక్నాలజీని రూపొందించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించుకుంటే సుమారు 5 లక్షల మెట్రిక్ టన్నులను ఒక్క శ్రీకాకుళం జిల్లా నుంచే సేకరిస్తున్నామని మనోహార్ చెప్పారు. శ్రీకాకుళం జిల్లానుంచి వలసల నివారణ ధ్యేయంగా పని చేస్తామని స్పష్టం చేశారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో సాగునీటి కష్టాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని తొలగిస్తే రైతుకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని కోరారు.

తోటపల్లి, నారాయణపురం, మడ్డువలస కాలువలను గత ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌లు మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో రైతులకు ధాన్యం కొనుగోలు కింద రూ.36 కోట్లు వారి అకౌంట్లలో జమ చేశామని దాదాపు 1.1 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని వివరించారు.

ఈ నెల 11వ తేదీ నుంచి వర్షాలు పడే అవకాశం ఉన్నందున ఆ తర్వాత కోతలు, నూర్పులు చేయాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. పూర్తి స్థాయిలో గోనెలు, టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి కోరాడ త్రినాధస్వామి, సివిల్ సప్లయ్ కార్పోరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్, పౌరసరఫరాల శాఖ అధికారులు, బెజ్జపురం యూత్ క్లబ్ చైర్మన్ ప్రసాదరావు మాస్టారు, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సిఎం పేషీకి బెదరింపు కాల్స్!

**విజయవాడ, డిసెంబరు9, ప్రభాతవార్తప్రతినిధి:** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను చంపేస్తామని హెచ్చరిస్తూ ఓ ఆగంతకుడి నుంచి ఫోన్ కాల్స్ వస్తున్నట్లు జనసేన పార్టీ కార్యాలయం వెల్లడించింది. డిప్యూటీ సిఎం పేషీ అధికారులు సైతం విషయం తెలిపారు. పేషీ సిబ్బంది బెదిరింపు కాల్స్, మెసేజులను ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. బెదరింపు కాల్స్ విషయాన్ని పోలీసు ఉన్నతాధికారులకు తెలియజేశారు. ఈ వ్యవహారంపై పోలీసు అధికారులు వెంటనే రంగ ప్రవేశం చేసి టవర్ లోకేషను ట్రెస్ చేసే పనిలో పడ్డారు.ఈఅంశంపై డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ చాలా నిబ్బరంగా,గాంభీర్యంగా ఇటువంటి కాల్స్‌కు భయపడేది లేదని,ఇటువంటి వాటి విషయంలో ఆందోళన చెందనవసరంలేదని వ్యాఖ్యానించినట్లు సమాచారం.పవన్‌కు బెదిరింపు కాల్స్ నేపథ్యంలో హోంశాఖ అప్రమత్తమైంది. ఆయన భద్రత సిబ్బంది అలెర్ట్ అయ్యారు.

పవన్‌కు కాల్స్ ఎక్కడి నుంచి వచ్చాయి తదితర అంశాలను సైబర్ క్రైమ్ పరిధిలో పోలీసులు విచారిస్తున్నారు.పవన్‌కు వచ్చిన ఈ కాల్స్ ఆకతాయిలు చేసినవా, లేక ఇతర విద్వేషక శక్తులు చేసాయా? అనే దిశలో దర్యాప్తు ప్రారంభమైందంటున్నారు. ఇటీవలే రేషన్ మాఫియాపై డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తీవ్ర చర్యలు తీసుకున్నారు. పవన్ స్వయంగా కాకినాడ పోర్టుకు వెళ్లి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని >>2



## ఎపి నుంచి బిజెపి ఎంపి అభ్యర్థిగా ఆర్.కృష్ణయ్య

**విజయవాడ,డిసెంబరు 9,ప్రభాతవార్త ప్రతినిధి:** మూడు రాష్ట్రాల్లో ఖాళీ అయిన రాజ్యసభ అభ్యర్థుల జాబితాను బిజెపి ప్రకటించింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ నుంచి ఆర్.కృష్ణయ్యకు అవకాశం కల్పించింది.గతంలో వైఎస్సార్సీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ఆర్.కృష్ణయ్య, >>2

## మరో వారం పాటు ఒక మోస్తరు వర్షాలు

**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోఅల్పపీడనం ప్రభావంకారణంగా మరో వారం రోజులపాటు ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోందని, రాగల 24 గంటల్లో పశ్చిమవాయువ్య దిశగా కదులుతూ మరింత బలపడే అవకాశం ఉన్నట్లుపేర్కొంది. బుధవారం నాటికి శ్రీలంక, తమిళనాడు తీరాలకు చేరే అవకాశం ఉందని తెలిపింది. డిసెంబర్ 15 వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని >>2

## ఆరు నెలల పాలనపై సమీక్షలు

### 11, 12 తేదీల్లో కలెక్టర్ల సదస్సులు

**విజయవాడ,డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పూర్తవుతోంది. ఈ ఆరు నెలల పాలన పైన కూటమి నేతలు సమీక్షకు సిద్ధమయ్యారు. భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించే దిశలో కార్యచరణ చేపడుతున్నారు. ప్రభుత్వ అర్ధసంవత్సర అభివృద్ధితో పాటు, రాష్ట్ర ఆర్ధిక పరిస్థితులు ఇతర విషయాల్లో ప్రజలకు మంత్రులు, ప్రజలు ఏ మేరకు అవగాహన కలిగించారనే దిశలో ఆయన తెలుసుకునే దిశలో అడుగులు వేస్తున్నారు. తదనుగుణంగా ఇకపై కార్యచరణ ఎలా ఉండాలనే దిశలో అడుగులు వేస్తారు.ఇకపై ఆయన తీసుకునే ప్రతి నిర్ణయం అత్యంత వ్యూహాత్మకంగా ఉంటుందంటున్నారు. పరిపాలనలో టిడిపి మార్కు కచ్చితంగా ఉండాలి, ఇది ప్రజా ప్రభుత్వం అనే విశ్వాసం పెరగాలనే దిశలో ఆయన అడుగులు వేయాలని చంద్రబాబు వ్యాఖ్యానిస్తున్నారు.గత ప్రభుత్వంలో జరిగిన అంశాలు,రంగాల వారిగా ఆర్ధిక పరిస్థితి, ఎదురవుతున్న ఇబ్బందులపై సిఎం చంద్రబాబు ఏడు శ్వేత పత్రాలు విడుదల చేసారు.వీటిపై ప్రజలకు ఎంత మేరకు అవగతమైందనే దిశలోను సిఎం చంద్రబాబు ఆలోచన చేస్తున్నారు.

అందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గాల వారీగా తన ప్రణాళికల అమలుకు సిద్ధంఅవుతున్నారు. ఇందుకోసం ఇప్పటికే కసరత్తు తుది దశకు చేరుకుంది. దీని ద్వారా ఎమ్మెల్యేలకు టాస్క్ ఫిక్స్ చేస్తున్నారు. ఈ ప్రణాళికలు అమలు జరిగితే వచ్చే ఎన్నికల నాటికి రాజకీయంగా ఇది కీలక మలుపు కానుంది.

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరు నెలల పాలన పూర్తవుతున్న వేళ కొత్త లక్ష్యాలు నిర్దేశించే చర్యల్లో భాగంగా ఈనెల 11, 12 తేదీల్లో కలెక్టర్ల సదస్సుకు నిర్ణయించారు. రెండు రోజుల షెడ్యూల్‌ను అధికారులు ఖరారు చేసారు. ఈ సారి సదస్సులో గతం కంటే భిన్నంగా సిఎం చంద్రబాబు కీలక ఆవిష్కరణలను సిద్ధం అవుతున్నారు. ఈ సారి రాష్ట్ర స్థాయి నుంచే కాకుండా జిల్లా, నియోజకవర్గ స్థాయి విజన్ డాక్యుమెంట్లను చంద్రబాబు ప్రకటించనున్నారు.

వీటి అమలు పైన కలెక్టర్లకు దిశా నిర్దేశం చేయనున్నారు. ప్రజలతో ప్రత్యక్షంగా సంబంధాలు ఉన్న శాఖల్లో ఈ ఆరు నెలల కాలంలో వచ్చిన మార్పు..తీసుకురావాల్సిన మార్పులపైన చర్చించనున్నారు. అదే సమయంలో వ్యవసాయం, నీటి పారుదల అంశాల పైన ప్రత్యేకంగా చర్చించనున్నారు. ఇక, భూముల పైన పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తుండటంతో భూ రికార్డుల పరిశీలన.. ఫిర్యాదుల పరిష్కారంపైన ప్రభుత్వం కీలక సూచనలు చేసే అవకాశంకనిపిస్తోంది. ఈ సమావేశంలో డిప్యూటీ సిఎం పవన్ సైతం అధికారులకు పలు సూచనలు చేయనున్నారు. ప్రభుత్వ >>2

## విజయసాయిపై కేసులు

### హోంమంత్రి అనిత



**విజయవాడ,డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర సంపదను జగన్ అండ్ కో దోచుకున్నారని అనిత తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి మాట్లాడే స్థాయి విజయసాయి రెడ్డిది కాదని అన్నారు. విజయసాయి రెడ్డిపై తప్పకుండా కేసులు నమోదు చేస్తామని, కూటమి ప్రభుత్వం మధ్య చిచ్చు పెట్టేవిధంగా వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని తెలిపారు.

చేసిన తప్పులు బయటపడుతున్నాయనే భయంతో వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి ఇష్టానుసారం మాట్లాడుతున్నారని అనిత మండిపడ్డారు. స్థాయి, వయసు మరిచిపోయి చిల్లరగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. చంద్రబాబును విమర్శించినా... తమకు, పవన్ కల్యాణ్‌కు మధ్య చిచ్చు పెట్టాలని ప్రయత్నించినా విజయసాయిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. పద్ధతిగా మాట్లాడాలని హితవు పలికారు. తనపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేసుకోవాలని విజయసాయి ధైర్యంగా చెప్పాలని అనిత >>2

## టీచర్ ఎమ్మెల్సీగా బొర్రా గోపిమూర్తి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్ర శాసన మండలి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయ నియోజక వర్గ ఎన్నికల్లో యుటిఎఫ్ అభ్యర్థి బొర్రా గోపి మూర్తి ఎమ్మెల్సీగా ఘన విజయం సాధించారు. సోమవారం స్థానిక జెఎన్టియూ కాకినాడ ప్రాంగణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ లైబ్రరీ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఈ ఎన్నిక ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఎన్నికల పరిశీలకులు కె.హర్షవర్ధన్, రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్, అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో నిర్వహించారు. 14 టేబుళ్లపై ఉదయం 8 గంటలకుప్రారంభమైన ఓట్లలెక్కింపు ప్రక్రియ మధ్యాహ్నం 1 గంటకే పూర్తయ్యింది. ఈ ఎన్నికల్లో మొత్తం పోలైన 15,494 ఓట్ల లెక్కింపులో 814 చెల్లని ఓట్లు పోనూ మిగిలిన 14,680 ఓట్లలో బొర్రా గోపిమూర్తికి 9,165 ఓట్లు తొలి రౌండ్‌లోనే లభించాయి. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన ఇతర అభ్యర్థులు గంధం నారాయణ రావుకు 5,259, దీపక్‌పులుగుకు 102, నామన >>2

## సిఆర్‌డిఎ బిల్డింగ్ డిజైన్ ఎంపిక గడువు పొడిగింపు

**విజయవాడ, డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో ప్రభుత్వం సిఆర్‌డిఎ భవనాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మించాలని భావిస్తోంది. ఈ భవనం డిజైన్లపై ప్రజాభిప్రాయ సేకరణకు అవకాశం ఇచ్చింది. ఎక్కువ మంది 4వ డిజైన్ బాగుందని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. తాజాగా మళ్లీ 14వ తేదీ వరకు ప్రజాభిప్రాయ సేకరణకు గడువు పొడిగించారు. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, రాజధాని నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని కోరారు? ఇంకా ఓటింగ్‌లో పాల్గొనని వారు సిఆర్‌డిఎ అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి నచ్చిన డిజైన్‌ను ఎంపిక చేయాలని అధికారులు కోరారు. వెబ్‌సైట్ లింక్ ద్వారా ఓటింగ్‌లో పాల్గొనవచ్చని అధికారులు సూచించారు.

అమరావతిలో నిర్మించ తలపెట్టిన సిఆర్‌డిఎ భవనం ఎలా ఉండాలనే దానిపై.. అధికారులు అభిప్రాయ సేకరణ నిర్వహించారు. దీనికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. సిఆర్‌డిఎ వెబ్‌సైట్ ద్వారా ఓటింగ్ నిర్వహిం >>2



సోమవారం రాజస్థాన్‌లోని జైపూర్‌లో పెట్టుబడుల సదస్సులో పాల్గొన్న ప్రధాని మోడీకి కరవాలం అందజేస్తున్న సిఎం భజన్‌లాల్ శర్మ

# ఆరు నెలల పాలనపై సమీక్షలు

>> నిర్ణయాలు మరింత పక్కాగా అమలయ్యేలా ఈ రెండు రోజుల సదస్సు ద్వారా ప్రభుత్వం కార్యాచరణ ఖరారు చేయనుంది. నియోజకవర్గాల విజన్ విడుదల చేయడం ద్వారా ఎమ్మెల్యేలు... అధికారులు సమిష్టిగా అమలు కోసం ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేయనున్నట్లు తెలుస్తోంది. దీంతో, రాజకీయంగానూ ఈ విజన్ ఆవిష్కరణ ఆసక్తి కరంగా మారుతోంది. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వాట్సప్ గవర్నెన్స్‌తో పాటుగా సచివాలయాల సేవల ప్రక్షాళన పైన కొత్త నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. గ్రామాల్లో సౌకర్యాల మెరుగుదల, సంక్షేమ పథకాల అమలు గురించి కలెక్టర్లకు మార్గదర్శనం చేయనున్నారు. రెండో రోజు సదస్సులో జిల్లా ఎస్పీలను భాగస్వాములను చేస్తున్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు, డ్రగ్స్ కట్టడి చర్యలు, బెల్టు షాపుల నియంత్రణ, ఉచిత ఇసుక పర్యవేక్షణ వంటి వాటి పైన సమీక్ష చేయనున్నారు. తొలి కలెక్టర్ల సమావేశంలో ఇచ్చిన అజెండా అమలు పైన చర్చ జరగనుంది. అదే విధంగా అభివృద్ధి, సంక్షేమం పైన ఈ సమావేశంలో ప్రభుత్వం అధికారులకు దిశా నిర్దేశం చేయనున్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత సూపర్ సిక్స్ వాగ్దానాల్లో భాగంగా గ్యాస్ సిలెండర్ల(దీపం-2)ను అమలులోకి తీసుకుని వచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కసరత్తు ప్రారంభించారు. ఎన్నికల వాగ్దానానికి తగినట్లుగానే పెన్షన్‌లను నెలకు రూ.4వేలకు పెంచారు. ఇసుక, డ్రగ్స్, మద్యం మాఫియా అంశాలపై చంద్రబాబు సీరియస గానే ఉన్నారంటున్నారు. ఇందులో పార్టీ పెద్దల ప్రమేయంపై ఆయన నేరుగానే హెచ్చరించారు. అయిన ప్పటికి రూటు మార్చని వారిపై ఆయన అసహనంతో ఉన్నారు. వారి విషయంలో సహకరించే అధికారులపైన ఆయన కీలక నిర్ణయం తీసుకుంటారంటున్నారు.

# విద్యార్థినిపై పెట్రోలు పోసిన ప్రేమోన్మాది

## తీవ్ర గాయాలతో ఇంటర్ విద్యార్థిని మృతి

**నందికొట్కూరు,డిసెంబరు 9,ప్రభాతవార్త:** తనను ప్రేమించలేదని ఇంటర్మీడియెట్ విద్యార్థినిపై ఓ ప్రేమోన్మాది పెట్రోలు పెట్రోలుపోసి నిప్పంటించి తానునిప్పటించుకొని తీవ్రగాయాలు గురి అయ్యాడు. ఈ సంఘటన నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో సోమవారం తెల్లవారుజామున జరగగా ఇందులో విద్యార్థిని అక్కడికక్కడే మృతి చెందింది. వెల్దుర్తి మండలం రామళ్ళకోటకు చెందిన పద్మశాలి రామలక్ష్మి కుమార్తె లహరి (17) తండ్రి చిన్నప్పుడే మృతిచెందడంతో తల్లి పుట్టినిల్లు అయిన నందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డినగర్‌లో తన అవ్వతాతలతో ఉంటు స్థానిక శ్రీనంది జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియెట్ రెండవ సంవత్సరంచదువుతున్నది. వెల్దుర్తి మండలం కలుగొట్ల గ్రామానికి చెందిన రాఘవేంద్ర గత కొంతకాలంగా ప్రేమపేరుతో లహరిని వేదిస్తుండడంతో దీనిని లహరి తిరస్కరించినా వెంటాడుతు ఉన్మాదిగా మారి ఆమెపై కసిపెంచుకొని తుదముట్టించేందుకు ప్రణాళికతో నందికొట్కూరు చేరుకొని తెల్లవారుజామున లహరి చదువుకుంటున్న గదిలోకి ప్రేమోన్మాది రాఘవేంద్ర ప్రవేశించి ప్రేమ విషయంపై గొడవపడి అనంతరం లహరిపై పెట్రోలు పోసి నిప్పింటించి తనపై కూడ పెట్రోలు పోసుకొని తగులపెట్టుకున్నాడు. మంటలకు తాళలేక కేకలు వేయడంతో చుట్టు ప్రక్కల వారు వచ్చి కాపాడేలోగా లహరి అక్కడికక్కడే మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన నిందుతుడిని చికిత్సనిమిత్తం జిల్లా వైద్యశాలకు తరలించారు. మృతురాలి అవ్వ తాతలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తామని ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్ తెలిపారు.

# రోడ్ల అభివృద్ధికి పిపిపి

>> నాడులో 39 కిలోమీటర్లు, విజయనగరంలో 33 కిలోమీటర్లు, చిత్తూరులో 29 కిలోమీటర్లు, కడపలో 28 కిలోమీటర్లు, అనంతపురంలో 21 కిలోమీటర్లు, తిరుపతిలో 19 కిలోమీటర్లు, విజయవాడలో 17 కిలోమీటర్లు, శ్రీకాకుళంలో 12 కిలోమీటర్లు, మచిలీపట్నంలో 11 కిలోమీటర్లు ఉన్నాయి. అలాగే కర్నూలు, రాజమండ్రిలో 7 కిలోమీటర్ల చొప్పున, ఏలూరులో 5 కిలోమీటర్లు ఉన్నాయి. పిపిపి పద్ధతిలో నిర్మిస్తున్నందున ఈ రోడ్లకు టోల్ ట్యాక్స్ వసూలు చేసే అవకాశం ఉంది.

**టిటిడిని అభినందించిన సీఎం చంద్రబాబు**

కార్తీక బ్రహ్మోత్సవాలను తిరుచానూరులో విజయవంతం చేయడం పట్ల సిఎం చంద్రబాబు నాయుడు సోమవారం టిటిడిని అభినందించారు. ఎక్స్ వేదికగా అభినందనలను పోస్ట్ చేస్తూ .. తిరుచానూరులో పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల దివ్య వైభవాన్ని వీక్షించడం నిజంగా ఆనందంగా ఉందన్నారు. ఈ పవిత్రమైన పండుగ అమ్మవారి అనంతమైన అనుగ్రహానికి ప్రగాఢ విశ్వాసానికి ప్రతిబింబమన్నారు. ఆధ్యాత్మిక ఉత్సాహంతో, మన సంప్రదాయాలు ఉట్టిపడేలా జరిపారన్నారు. టిటిడి ప్రణాళికాబద్ధంగా ముందు చూపుతో ఏర్పాట్లు చేసుకుని, క్షేత్ర స్థాయిలో అమలు చేయడం వల్ల భక్తులందరికి అమ్మవారి ఆశీస్సులు అందేలా చేశారని సిఎం అభినందించారు. ఈ ఏడాది తిరుచానూరులో వార్షిక బ్రహ్మోత్సవాలు నవంబరు 28న ప్రారంభమై డిసెంబరు 6 న ముగిశాయి. పంచమీ తీర్థం సందర్భంగా పవిత్ర పద్మ పుష్కరిణిలో వేలాది మంది భక్తులు పంచమి తీర్థ స్నానం ఆచరించేందుకు టిటిడి ఏర్పాట్లు చేసింది. టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఇఓ శ్యామలరావు ఆదేశాల మేరకు టిటిడి యంత్రాంగం, జిల్లా పోలీసులు, తిరుచానూరు పంచాయతీ అధికారులు సమన్వయంతో భక్తులకు అన్నప్రసాదం, తాగునీరు, పారిశుధ్యం, క్యూలైన్ల నిర్వహణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ వంటి పలు ఏర్పాట్లు చేశారు. టిటిడి చేసిన ఏర్పాట్లపై భక్తులు హర్షం వ్యక్తం చేయడం పట్ల సిఎం చంద్రబాబు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# డిప్యూటీ సిఎం పేషీకి బెదరింపు కాల్స్!

>> పట్టుకున్నారు. సముద్రం లోపలికి వెళ్లిన ఓడలో అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉంచిన రేషన్ బియ్యాన్ని పట్టుకుని కేసులు నమోదు చేయించారు. ఈ సంఘటన తర్వాతే ఆయన పేషీకి బెదిరింపు కాల్స్ వచ్చాయంటున్న జెఎస్పీ వర్గాల అభియోగాలకు పోలీసులు ప్రాధాన్యతను ఇస్తున్నారు. ఈ బెదిరింపుల వ్యవహారంలో రేషన్ అక్రమ రవాణా మాఫియా హస్తం ఏమైనా ఉందా? అనే కోణంలోనూ పోలీసులు విచారణ జరిపే అవకాశం ఉంది. పవన్ కల్యాణ్ పేషీకి బెదిరింపు కాల్స్‌పై హోంమంత్రి అనిత డిజిపి ద్వారకా తిరుమలరావుతో మాట్లాడారు. ఆగంతుకుడి నుంచి పవన్ కల్యాణ్ పేషీకి రెండుసార్లు కాల్స్ వచ్చాయని అనితకు డిజిపి వివరించారు. ఆగంతకుడిని పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని డిజిపిని హోంమంత్రి అనిత ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు బెదిరింపు ఫోన్ కాల్స్‌పై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగానే స్పందిస్తున్నారు.. మెసేజ్‌లు, ఫోన్ కాల్స్ వివరాలను ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే ఘటనపై చర్యలు తీసుకోవాలని, నిందితులను వెంటనే అరెస్టు చేయాలంటూ హోంమంత్రి ఆదేశాలు జారీ చేశారు. దీని వెనక ఎవరు ఉన్నా వదిలిపెట్టేది లేదని ఆమె హెచ్చరికలు జారీ చేశారు. హోంమంత్రి ఆదేశాల మేరకు ఫోన్ కాల్స్ ఎక్కడి నుంచి వచ్చాయనే దానిపై సైబర్ క్రైమ్ పోలీసులు దృష్టి సారించారు.

# గడువు పొడిగింపు

>> చగా.. వారం రోజుల్లో 9,756 మంది తమ అభిప్రాయాన్ని చెప్పారు. 4వ డిజైన్‌కు 3 వేల 354 మంది ఓటు వేశారు. ప్రజల అభిప్రాయాలను అధికారులు సిఆర్‌డిఎ వెబ్‌సైట్‌లో ఉంచారు.

సిఆర్‌డిఎ ప్రాజెక్టు ఆఫీసు బిల్డింగ్ ఎలా ఉండాలనే దానిపై అధికారులు వెబ్‌సైట్ ద్వారా పోలింగ్ నిర్వహించారు. ఈ మేరకు సిఆర్‌డిఎ కమిషనర్ భాస్కర్ కాటమనేని ఇటీవల ప్రకటన విడుదల చేశారు. రాజధాని నిర్మాణంలో ప్రజలను భాగస్వాములు చేయాలనే మౌలిక అంశాన్ని అమలులో పెడుతున్నట్లు కమిషనర్ వివరించారు.

ప్రతి అంశాన్ని ప్రజలకు నచ్చిన విధంగా.. వారి ఆమోదంతో చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని సిఆర్‌డిఎ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రాజెక్టు కార్యాలయ నిర్మాణం సైతం ఎలా ఉండాలనే దానిపై ప్రజలను భాగస్వామ్యం చేయాలని నిర్ణయించారు. అందు కోసం పది ఆకర్షణీయమైన డిజైన్లను రూపొందించి వెబ్‌సైట్‌లో ఉంచామని చెప్పారు. ప్రజలు తమకు నచ్చిన డిసైన్ మీద క్లిక్ చేసి ఓటు చేయాలని అధికారులు కోరారు. మెజార్టీ ఓట్ల ఆధారంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. మెజార్టీ ప్రజాభిప్రాయానికి అనుగుణంగా నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని వివరించారు. వీటిపై ఓటింగ్‌ను డిసెంబర్ 6వ తేదీ వరకు నిర్వహించారు.



పార్లమెంటు ఆవరణలో ఇండియా కూటమి ఎంపీలతో కలిసి నిరసనలో పాల్గొన్న కూటమి లోక్‌సభపక్ష నేత రాహుల్ గాంధీ

# నటి జత్వాని కేసులో విద్యాసాగర్‌కు బెయిల్

**విజయవాడ,డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ముంబై సినీ నటి జత్వాని ఫిర్యాదు ఆధారంగా నమోదైన కేసులో వైకాంగ్రెస్ నేత కుక్కల విద్యా సాగర్‌కు షరతులతో కూడిన బెయిల్‌ను ఎపి హైకోర్టు సోమవారం మంజూరు చేసింది. కాగా ఎపిలో సంచలనం సృష్టించిన జత్వాని కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రధాన నిందితుడు, వైఎస్సార్సీ నేత కుక్కల విద్యాసాగర్‌కు ఎట్టకేలకు బెయిల్ మంజూరైంది. ఈ కేసులో బెయిల్ మంజూరు చేయాలని నింది తుడు కుక్కల విద్యాసాగర్ పిటిషన్ దాఖలు చేశాడు. జత్వానీ, పోలీసుల తరుపున న్యాయ వాది నర్రా శ్రీనివాస్, పిపి లక్ష్మీ నారాయణ కోర్టులో వాదనలు వినిపించారు. బెయిల్ మంజూరు చేస్తే నిందితుడు కేసును ప్రభావితం చేస్తారని తెలిపారు. నిందితుడు తరుపున సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. నిందితుడు ఇప్పటికే 76 రోజులుగా జైలులో ఉన్నాడని కోర్టుకు తెలిపారు. ఇరుపక్షాల వాదనలు పూర్తి అయ్యాయి. దీంతో ఈ కేసుపై తీర్పును హైకోర్టు సోమవారం నాటికి వాయిదా వేసింది. ఈరోజు విచారణ జరిపిన న్యాయస్థానం విద్యాసాగర్‌కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఏపీలో సంచలనంగా మారిన ముంబై నటి కాదంబరి జత్వానీని వేధించిన కేసులో వైకాంగ్రెస్ నేత కుక్కల విద్యాసాగర్‌ను విజయవాడ పోలీసులు అరెస్టు చేశారు. ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. కాదంబరి కేసు వ్యవహారం వెలుగులోకి వచ్చాక విద్యాసాగర్ అజ్ఞాతంలోకి వెళ్లిన సంగతి తెలిసిందే. డెహ్రాడూన్‌లోని ఓ రిసార్ట్ వద్ద అరెస్టు చేశారు. అక్కడి మూడో అదనపు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చిన తర్వాత ట్రాన్సిట్ వారెంట్‌పై విజయవాడకు తీసుకు వచ్చారు. అయితే.. తనపై తప్పుడు కేసు నమోదుచేసి మానసికంగా వేధించారని కుక్కల విద్యాసాగర్‌తో పాటు ఐపిఎస్ అధికారులు పిఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా, విశాల్ గున్నీ, పలువురు పోలీసు అధికారులపై జెత్వానీ ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీనిపై పోలీసులు వివిధ సెక్షన్లకింద ఈనెల 13న కేసు నమోదు చేశారు. ఇందులో కుక్కల విద్యాసాగర్‌ను ప్రధాన నిందితుడిగా పేర్కొన్నారు. జెత్వానీ విజయవాడకు వచ్చి వాంగ్మూలం ఇచ్చినప్పటి నుంచి విద్యాసాగర్ పరారీలో ఉన్నారు. తాను నమోదు చేయించిన కేసుకు సంబంధించిన వివరాలు మీడియాలో ప్రసారం కాకుండా చర్యలు తీసుకోవాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కాగా కాదంబరి వ్యవహారం వెలుగులోకి వచ్చాక ఉన్నతాధికారులు విచారణాధికారిని నియమించారు. ఎన్టీఆర్ పోలీసు కమిషనరేట్‌లోని ఎసిపి స్రవంతిరాయ్‌కు బాధ్యతలు అప్పగించారు. ఆమె కాదంబరితోపాటు తండ్రి నరేంద్రకుమార్ జెత్వానీ, తల్లి ఆశా జెత్వానీ నుంచి వాంగ్మూలం తీసుకున్నారు. 100 పేజీలతో విచారణ నివేదికను రూపొందించి ప్రభుత్వానికి పంపారు. కాదంబరి మొత్తం నాలుగుసార్లు పోలీసులకు ఫిర్యాదులు చేశారు. మూడుసార్లు పోలీసు కమిషనర్‌కు, నాలుగోసారి ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అజ్ఞాతంలోకి వెళ్లిన విద్యాసాగర్‌ను పట్టుకోవడానికి పోలీసులు రెండు ప్రత్యేక బృందాలను నియమించారు. ఎట్టకేలకు అదుపులోకి తీసుకున్నారు.

# రష్యాలో ఆశ్రయం!

>> దిమిత్రి పెస్కోవ్ చెప్పారు. ఆయన ఆచూకీ గురించి చెప్పడానికి ఏమీ లేదన్న ఆయన దేశాధినేత అనుమతిలేకుండా ఈ అంశాలు వెల్లడించలేమన్నారు. ఇది అధ్యక్షుడి నిర్ణయమేనని అన్నారు. తిరుగుబాటు దారులచేతుల్లోకి సిరియా వెళ్లిపోయిన నేపథ్యంలో అసద్ ఆయన కుటుంబం రష్యా వెళ్లిపోయిందనే వార్తలువచ్చాయి. వీటిని రష్యా దౌత్యవేత్తమికైల్ ఉలయ్‌నోవ్ ఇప్పటికే ధృవీకరించారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 09/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:24
1st Prize Rs.100000/- 964842
2nd Prize Rs.7000/- 13987
3rd Prize Rs.3500/-
15459 18128 26257 29892 30765
32980 59600 73092 78615 87597
4th Prize Rs.200/-
2019 3874 4285 4981 5510
5701 5956 6494 8069 8166
5th Prize Rs.100/-
0268 1757 3236 4834 5354
6327 6587 7366 8945 9621
6th Prize Rs.50/-
0042 0994 3410 4784 6869 8820
0147 1294 3492 4836 7070 8943
0150 1382 3510 4878 7097 9073
0264 1444 3539 4916 7333 9130
0325 1525 3591 4966 7507 9229
0330 1617 3635 5183 7534 9250
0503 1767 3760 5294 7587 9338
0557 1793 3834 5324 7632 9457
0583 1799 4057 5443 7672 9466
0603 1825 4062 5995 7945 9846
0710 1929 4133 6071 7978 9849
0786 2119 4385 6083 8135 9873
0795 2897 4389 6299 8219 9954
0819 2924 4539 6506 8381 9992
0847 2956 4592 6540 8416 9998
0851 2979 4595 6607 8442
0970 3260 4606 6693 8629

SINGAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 609276
2nd Prize Rs.7000/- 80248
3rd Prize Rs.3500/-
30882 54608 65407 67620 70027
77382 79920 92394 97989 99775
4th Prize Rs.200/-
1624 1956 3761 4422 5736
6621 6663 7415 8562 9394
5th Prize Rs.100/-
0090 0669 0814 1440 2609
2720 3033 8178 9679 9932
6th Prize Rs.50/-
0004 0860 2837 4462 6480 8377
0075 1104 3148 4564 6580 8561
0142 1141 3221 4779 6693 8566
0216 1344 3277 4879 6806 8788
0227 1355 3344 5303 6937 8907
0269 1500 3473 5342 7023 8993
0291 1513 3529 5552 7131 9130
0299 1519 3733 5655 7231 9138
0400 1619 3855 5759 7283 9206
0408 1694 3966 5818 7416 9325
0447 1967 4135 5861 7505 9430
0449 2199 4139 5878 7649 9535
0467 2252 4164 5967 7749 9597
0541 2578 4204 6002 7788 9606
0723 2646 4272 6193 7851 9968
0782 2760 4309 6254 7886
0832 2773 4375 6407 8152

KUIL SERIES Dr No:24
1st Prize Rs.100000/- 496923
2nd Prize Rs.7000/- 14406
3rd Prize Rs.3500/-
04390 05039 09555 20351 51262
52592 60909 68678 81963 95496
4th Prize Rs.200/-
0282 1137 2866 3195 5942
7096 7118 7774 8164 8266
5th Prize Rs.100/-
0202 2284 3487 4393 4859
7650 7848 8611 8698 9285
6th Prize Rs.50/-
0124 2606 4035 5363 6819 8116
0395 2715 4070 5438 6948 8144
0520 2779 4097 5616 7122 8393
0579 3167 4147 5769 7144 8425
0581 3227 4167 5798 7232 8502
0586 3400 4217 5820 7330 8558
0699 3463 4448 6010 7367 8617
1015 3499 4486 6086 7385 8873
1146 3553 4620 6103 7456 9041
1373 3578 4940 6149 7527 9058
1415 3602 5005 6315 7530 9213
1462 3679 5078 6490 7543 9287
1570 3706 5125 6593 7556 9344
1758 3771 5140 6626 7595 9713
2134 3797 5171 6640 7649 9956
2415 3915 5258 6644 7728
2419 3976 5289 6703 7883

ROSA SERIES Dr No:24
1st Prize Rs.100000/- 937419
2nd Prize Rs.7000/- 86829
3rd Prize Rs.3500/-
05260 27694 28364 30129 34100
53950 54577 90324 99398 99984
4th Prize Rs.200/-
0545 2749 3158 3358 4304
4882 6089 6591 8108 9313
5th Prize Rs.100/-
0436 2312 2968 3590 4208
6477 6675 7240 9191 9623
6th Prize Rs.50/-
0223 1959 4343 5705 7000 8402
0595 2056 4542 5832 7107 8457
0605 2061 4545 5880 7147 8591
0731 2148 4547 6009 7250 8709
0771 2231 4761 6118 7311 8784
0856 2507 4785 6131 7478 8856
0889 2594 4894 6159 7479 8896
0991 2642 4983 6227 7549 8978
1007 2646 4994 6312 7866 9014
1080 2785 5165 6351 7921 9081
1200 3303 5220 6465 7940 9146
1215 3318 5273 6476 7947 9173
1278 3692 5484 6556 7979 9507
1362 3758 5496 6627 8202 9531
1651 3773 5571 6633 8231 9890
1705 3961 5576 6779 8288
1933 4098 5610 6842 8299

DEAR SERIES Dr No:24
1st Prize Rs.100000/- 529566
2nd Prize Rs.7000/- 24410
3rd Prize Rs.3500/-
14375 19414 19702 19965 20979
28325 50064 52057 55871 83180
4th Prize Rs.200/-
1207 2434 4521 6072 7110
7281 7761 7904 7919 8208
5th Prize Rs.100/-
0175 1845 2484 2891 3573
4567 6023 6426 6834 7284
6th Prize Rs.50/-
0141 1547 3728 5507 6752 8539
0310 1815 3818 5530 6810 8575
0341 1854 3929 5663 6978 8599
0346 1962 3941 5671 7058 8629
0459 1975 4020 5858 7132 8904
0462 2142 4077 5876 7258 9159
0482 2236 4093 5930 7421 9206
0501 2310 4125 6068 7683 9222
0530 2426 4490 6118 7716 9259
0628 2608 4522 6395 7809 9356
0631 2751 4524 6423 7856 9604
0853 2837 4655 6472 7859 9616
1055 2913 4725 6578 7967 9629
1060 3187 4752 6584 8039 9833
1294 3230 4804 6599 8098 9949
1324 3300 4893 6612 8110
1351 3483 5278 6703 8114

THANGAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 621704
2nd Prize Rs.7000/- 46078
3rd Prize Rs.3500/-
00154 06316 21046 28757 51462
67317 68288 76012 85330 99460
4th Prize Rs.200/-
1328 1749 1770 2007 3562
4003 4558 5032 7900 8141
5th Prize Rs.100/-
0313 0866 1191 2695 4481
6332 7028 7857 7989 9140
6th Prize Rs.50/-
0089 1636 3219 5151 6764 8206
0297 1682 3301 5283 6798 8259
0334 1820 3727 5325 6814 8303
0361 1842 3786 5415 6842 8796
0524 1858 3868 5565 6887 8891
0568 2196 3876 5590 7054 8926
0920 2200 3904 5916 7431 9195
0963 2711 3994 5962 7440 9241
1091 2719 4058 6008 7479 9251
1152 2748 4200 6022 7552 9431
1175 2856 4294 6079 7585 9597
1272 2871 4384 6095 7629 9630
1432 2904 4528 6243 7647 9698
1447 2976 4577 6391 7807 9743
1484 2998 4759 6625 7889 9854
1590 3140 5010 6640 8003
1618 3153 5018 6698 8159

THE GOVERNMENT OF BODOLAND
Results of 09/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:24
1st Prize Rs.100000/- 378184
2nd Prize Rs.7000/- 00093
3rd Prize Rs.3500/-
09345 20792 33274 58199 59251
60588 62436 62545 78541 82953
4th Prize Rs.200/-
0261 1272 3400 3471 5395
7218 7851 8761 9200 9787
5th Prize Rs.100/-
0887 1282 1317 6374 6948
8283 8285 8384 8740 9023
6th Prize Rs.50/-
0084 2493 4180 5471 6847 8568
0172 2536 4294 5489 6923 8590
0314 2674 4414 5703 6973 8631
0537 2685 4524 5902 7140 8670
0601 3007 4682 6084 7159 8721
0699 3129 4712 6181 7209 8795
0717 3160 4719 6188 7219 8976
0836 3251 4809 6218 7273 9272
0991 3255 4857 6384 7493 9551
1353 3295 4861 6554 7663 9596
1375 3548 4899 6733 7811 9610
1462 3581 4916 6735 7874 9775
1681 3704 4969 6740 8031 9778
1968 3874 5001 6758 8117 9911
2077 3919 5263 6770 8129 9931
2235 4014 5389 6813 8216
2350 4042 5465 6832 8290

NALLANERAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 818160
2nd Prize Rs.7000/- 61383
3rd Prize Rs.3500/-
04301 05986 12244 15784 51794
66063 78216 91247 96423 99270
4th Prize Rs.200/-
0197 1065 1992 2308 2557
2821 2890 3330 5537 9322
5th Prize Rs.100/-
1711 1846 2236 4038 5331
6815 7626 8569 9095 9139
6th Prize Rs.50/-
0061 1903 3717 5381 6956 8803
0119 1977 3761 5488 7035 8821
0158 2061 3905 5493 7105 8836
0421 2270 4279 5541 7184 8959
0450 2364 4561 5576 7285 9013
0522 2373 4700 5637 7458 9149
0560 2451 4735 5655 7465 9217
0658 2688 4843 5917 7537 9347
0704 2757 4879 5938 7632 9430
0762 2967 4968 6078 7659 9537
0964 3097 4996 6325 7851 9553
1112 3212 5077 6360 7883 9767
1202 3243 5218 6453 8117 9792
1505 3267 5219 6485 8231 9832
1537 3392 5255 6597 8452 9943
1608 3395 5312 6731 8498
1724 3428 5379 6846 8677

KUMARAN SERIES Dr No:24
1st Prize Rs.100000/- 448303
2nd Prize Rs.7000/- 32220
3rd Prize Rs.3500/-
16552 17006 18924 20523 44888
53721 65878 79750 80836 92819
4th Prize Rs.200/-
1453 1592 2740 4711 5012
5809 6150 7681 7993 9812
5th Prize Rs.100/-
1252 1598 2578 4566 5305
6029 7280 8519 9161 9557
6th Prize Rs.50/-
0010 1646 3478 4927 6083 8455
0134 1712 3500 5073 6295 8620
0183 1743 3595 5085 6528 8806
0258 1800 3639 5172 6638 8825
0280 2137 3668 5283 6702 8920
0649 2204 3678 5297 6704 8936
1066 2378 3710 5307 6772 9171
1077 2430 4023 5363 6843 9197
1116 2744 4187 5439 7335 9281
1183 2799 4233 5519 7391 9414
1191 2820 4238 5566 7393 9541
1235 2877 4516 5614 7678 9575
1238 3052 4527 5633 7692 9695
1250 3071 4627 5674 7748 9872
1339 3089 4844 5759 8064 9928
1360 3115 4869 5924 8127
1616 3260 4875 5957 8187

VISHNU SERIES Dr No:24
1st Prize Rs.100000/- 732404
2nd Prize Rs.7000/- 43399
3rd Prize Rs.3500/-
00553 01344 14254 15309 27846
50759 58306 61520 73923 83971
4th Prize Rs.200/-
0336 0604 0973 2319 4169
4493 6572 6784 7971 8279
5th Prize Rs.100/-
3132 5026 5266 5520 6676
6958 7165 8330 8340 8484
6th Prize Rs.50/-
0089 1989 3774 5556 7356 9018
0150 2150 3811 5652 7425 9023
0211 2178 4055 5818 7515 9027
0270 2239 4320 6007 7599 9032
0419 2331 4391 6283 7614 9145
0426 2424 4571 6366 7680 9195
0808 2456 4577 6424 7684 9298
0912 2516 4618 6493 8129 9466
0972 2526 4815 6624 8245 9599
1166 2548 4969 6694 8364 9606
1229 2660 4995 6848 8510 9688
1383 2878 5028 6884 8546 9692
1419 2879 5219 7018 8748 9714
1647 2884 5301 7079 8763 9943
1655 3096 5414 7086 8776 9983
1827 3361 5492 7190 8825
1878 3687 5532 7337 8890

SWARNALAXMI SERIES Dr No:24
1st Prize Rs.100000/- 258324
2nd Prize Rs.7000/- 58892
3rd Prize Rs.3500/-
14407 25734 36185 36432 47563
58511 69978 71408 82656 93527
4th Prize Rs.200/-
0339 1102 1212 4316 4583
5675 5906 7004 7134 9253
5th Prize Rs.100/-
1531 2316 3637 3663 3943
4823 7047 7769 9863 9890
6th Prize Rs.50/-
0116 2129 3594 5723 6944 8640
0121 2155 3798 5748 7248 8850
0121 2201 3887 5837 7425 8930
0181 2215 4053 5922 7460 8933
0322 2363 4212 5930 7500 8945
0395 2392 4283 6114 7550 9162
0551 2545 4531 6158 7597 9251
0743 2649 4671 6240 7791 9270
0783 2660 4724 6300 7909 9406
0785 2726 4778 6404 7957 9518
1209 2774 4878 6475 8114 9554
1237 2780 4967 6414 8054 9711
1269 2804 5096 6656 8211 9838
1476 3015 5271 6722 8234 9891
1890 3164 5338 6833 8247 9996
2036 3172 5586 6841 8403
2052 3435 5605 6914 8637

LION SERIES Dr No:24
1st Prize Rs.100000/- 824145
2nd Prize Rs.7000/- 79625
3rd Prize Rs.3500/-
13732 24662 35523 46527 57451
68146 69878 79739 81462 92542
4th Prize Rs.200/-
1966 2563 3492 4739 4764
5501 5888 7643 8579 9205
5th Prize Rs.100/-
0042 1823 2675 2883 5784
7035 7715 8148 9110 9167
6th Prize Rs.50/-
0215 1456 3063 4728 6644 8323
0261 1478 3079 4751 6721 8524
0352 1773 3253 4843 6763 8587
0590 1967 3407 5056 7045 8756
0596 2079 3408 5074 7094 8993
0647 2100 3462 5079 7288 9077
0779 2214 3664 5475 7348 9251
0885 2272 3789 5648 7374 9277
0908 2288 3928 5667 7610 9283
1077 2292 3981 5742 7669 9445
1175 2388 4072 6246 7763 9528
1217 2410 4138 6255 7773 9571
1335 2588 4214 6368 7842 9599
1337 2677 4219 6379 7910 9601
1350 3020 4362 6539 7987 9605
1400 3031 4362 6607 8060
1434 3039 4389 6641 8199

# ఎమ్మెల్సీగా బొర్రా గోపిమూర్తి

>> వెంకట లక్ష్మి (విళ్ల లక్ష్మి) కి 81, డాక్టర్ నాగేశ్వరరావు కవలకు 73 ఓట్లు లభించాయి. వాలిడ్ ఓట్ల ఆధారంగా నిర్దేశించిన కోటా ఓట్ల సంఖ్య 7,341 కాగా, దీనిని మించి బొర్రా గోపీ మూర్తికి తొలి రౌండ్ డిటైల్డ్ కౌంటింగ్‌లోనే 9,165 ఓట్లు లభించడంతో ఎన్నికల కమీషన్ ఆమోదంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్, కాకినాడ ఆయన ఎమ్మెల్సీగా ఎన్నికైనట్లు ప్రకటించి, ధృవపత్రాన్ని అందజేశారు. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి మీడియాతో మాట్లాడుతూ తన పట్ల అపార అభిమానం, నమ్మకంతో తనను ఎమ్మెల్సీగా గెలిపించిన ఉపాధ్యాయులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. దేశ ప్రగతిలో విద్యారంగ పాత్ర అత్యంత కీలకమైనదని, ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలపై రాష్ట్ర శాసన మండలిలో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, పలువురుప్రముఖులు ఎమ్మెల్సీ గోపీమూర్తికి అభినందనలు తెలియజేశారు

# బిజెపి ఎంపి అభ్యర్థిగా ఆర్.కృష్ణయ్య

>> కొద్ది నెలల క్రితం రాజీనామా చేశారు. ఆయన రాజీనామా లేఖను సెప్టెంబర్ 23వ తేదీన రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు అందజేశారు. కృష్ణయ్య రాజీనామాను ఆమోదిస్తున్నట్టు సెప్టెంబర్ 24వ తేదీన ప్రకటించారు. పదవీ కాలం 4 సంవత్సరాలు ఉండగానే కృష్ణయ్య రాజీనామా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిసి ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు కొన్ని అడ్డంకులు ఉన్నాయని, అందువలనే తన పదవికి రాజీనామా చేసినట్టు ఆ సమయంలో ఆర్.కృష్ణయ్య పేర్కొనడం గమనార్హం. తాజాగా ఆంధ్రప్రదేశ్ నుంచి ఆర్.కృష్ణయ్యకు బిజెపి అవకాశం కల్పించింది.

**మరో రెండు సీట్లపై కొనసాగుతున్న సస్పెన్స్:**

ఎపిలో ఖాళీగా ఉన్న మరో రెండు సీట్లపై సస్పెన్స్ కొనసాగుతోంది. టిడిపి, జనసేన త్వరలోనే ప్రకటించే అవకాశం ఉంది. వైఎస్సార్సీపీలో జరుగుతున్న వ్యవహారాలు నచ్చక రాజ్యసభ పదవికి రాజీనామా చేసిన ఆ పార్టీ ఎంపీలు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్‌రావులు తరువాత టిడిపిలో చేరారు. దీంతో వారికే అవకాశం ఇస్తారా, లేదంటే మరొకరిని నామినేట్ చేస్తారా అనేది త్వరలోనే తెలిసిపోనుంది.

# మరో వారం పాటు ఒక మోస్తరు వర్షాలు

>> వాతావరణ శాఖ తెలిపింది. కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోందన్నారు. రాగల 24 గంటల్లో పశ్చిమవాయువ్య దిశగా కదులుతూ మరింత బలపడే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. బుధవారం నాటికి శ్రీలంకతమిళనాడు తీరాలకు చేరే అవకాశం ఉందని తెలిపింది. వర్షాల నేపథ్యంలో వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది. కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటని వర్షాలకు ముందు కోయవద్దని సూచించింది. కోసినా.. పూర్తిగా ఆరని పనలను వర్షాల నేపథ్యంలో కుప్పలు వేసేటప్పుడు ఎకరాకు 25 కిలోల ఉప్పును పనలపై చల్లుకుంటూ కుప్పవేసుకోవాలని.. దీంతో నష్ట శాతాన్ని నివారించుకోవచ్చని పేర్కొంది. ఇక, వరి కోత కోసి పొలంలో ఉన్న పనలు వర్షానికి తడిచినట్లైతే గింజ మొలకెత్తకుండా ఉండటానికి ఉప్పు ద్రావణాన్ని పనలపై పడే విధంగా పిచికారీ చేయాలని సూచించింది. రైతులు పంట పొలాల్లో నిలిచే అదనపు నీటిని బయటకు పోయేలా ఏర్పాట్లు చేసుకోవాలని పేర్కొంది. పండించిన ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాలలో ఉంచాలని సూచించింది.

# విజయసాయిపై కేసులు

>> అన్నారు. ఆయనపై కచ్చితంగా కేసులు నమోదు చేస్తామని చెప్పారు. రేషన్ బియ్యం అక్రమాలపై కూడా విచారణ జరుగుతోందని... నిందితులను వదిలిపెట్టబోమని చెప్పారు. వైసీపీ నేతలు ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో ఆ 11 సీట్లు కూడా రావని అన్నారు.

ఆరోపణలపై సమాధానం చెప్పాలని, అంతేగానీ వ్యక్తిగత విమర్శలు చేయడం మంచిదికాదని అన్నారు. అధికారులను బెదిరించి వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలను భ్రష్టు పట్టించిందని తెలిపారు. పార్టీలకు పోలీసులకు తొత్తులుగా మారితే చర్యలు తప్పవని, పోలీసులు ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. పోలీసులు ఎక్కడైనా ఏకపక్షంగా వ్యవహరించారని తేలితే వారిపై చర్యలు తప్పవని చెప్పారు.

కాకినాడకు పవన్ కల్యాణ్ వెళ్లిన సమయంలో కాకినాడ ఎస్పీ వారం రోజుల నుంచి సెలవులో ఉన్నట్లు తనకు నివేదిక వచ్చిందని తెలిపారు. ఇక్కడి పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకోవడానికి తాను వచ్చానని అనిత అన్నారు. మౌలిక వసతులపై ఆరా తీశానని, జైలులో అధికారులపై వస్తున్న ఆరోపణలపై తనిఖీ చేశానని తెలిపారు. విజయసాయి రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాకినాడ పోర్టు కేసులో విచారణ జరుగుతోందని, వైసీపీ నేతలు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 10-12-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
దశమి రా.3.43
ఉత్తరాభాద్ర మ.1.29
వర్జ్యం : రా.12.38-2.07
దు.ఉ.8.48-9.32, 2) రా.10.09-10.53
శుభసమయం : ఉ.8.00-8.30
సా.4.30-5.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** కుటుంబంలోని పెద్దల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తారు. విదేశీ పర్యటనలు.

**వృషభం :** గోప్యతకు ప్రాధాన్యత నిస్తారు. మీలోని సృజనాత్మకత గుర్తింపబడుతుంది. వస్తువులు కొనుగోలు.

**మిథునం:** దైనందిన జీవితంలో మార్పులు గోచరిస్తున్నాయి. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**కర్కాటకం:** ఆపేక్షల కన్నా ధనానికే ప్రాముఖ్యతనిస్తున్న వర్గం వలన మానసిక అప్రశాంతత చోటు చేసుకుంటుంది.

**సింహం:** వైద్యరంగంలోని వారికి అనుకూలంగా వుంటుంది. రహస్య ప్రయాణాలు లాభిస్తాయి.

**కన్య :** లౌక్యం లోపించకుండా జాగ్రత్తలు తీసుకుంటే మీకు మేలు చేకూరుతుంది. వాహన కొనుగోలు.

**తుల :** తమ గొప్పలు చెప్పుకుంటూ విసిగించే వారు మీకు తారసపడతారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**వృశ్చికం:** మానసిక వత్తిడి నుండి బయట పడటానికి వినోద కార్యక్రమాలకు ప్రాముఖ్యత నిస్తారు.

**ధనుస్సు:** రహస్య ప్రయాణాలు చేసే సూచనలు ప్రకటనలు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా వలన లబ్ధి పొందుతారు.

**మకరం:** పెట్టుబడులక తగిన లాభాలను పొందుతారు. విద్య, ఉద్యోగ అవకాశాలు కలిసి వస్తాయి.

**కుంభం:** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు.

**మీనం :** జీవిత భాగస్వామితో స్వల్ప విభేదాలు తలెత్తుతాయి. రాజకీయ రంగాలలో వారికి ప్రోత్సాహం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రభుత్వం నియమించిన 'సిట్' బియ్యం దోపిడీ ముఠా ఆట కట్టిస్తుంది

## - 20సూత్రాల అమలు కమిటి చైర్‌పర్సన్ లంక దినకర్

**సచివాలయం,డిసెంబర్ 9,ప్రభాతవార్త :** కాకినాడ పోర్టులో కూలీలకు పని కల్పించడం అంటే అక్రమ అవినీతి బియ్యం వ్యాపారంతో కాదు,సక్రమమైన ఎగుమతులు-దిగుమతుల వ్యాపారంతో కొనసాగాలని లంక దినకర్ అన్నారు.కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం పేదలకు ఆకలి తీర్చాలని రెట్టింపు బియ్యం ఇస్తే,కాకినాడ పోర్టు నుండి రెట్టింపుబియ్యం విదేశాలకు వెళ్ళిందని లెక్కలు చెబుతున్నాయి. పేదల బియ్యం దోపిడి పైన "సిట్" అనగానే కలుగులో ఉన్న అవినీతి పరులు స్టాండ్, అటెన్షన్,రన్ అనే పరిస్థితికి వచ్చారు.ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ బియ్యం ఎగుమతి చేస్తున్న నౌకను ఆపడం వెనుక ఉన్న స్ఫూర్తి ముఖ్యం.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం పేదలకు ఉచిత బియ్యం కోసం సంవత్సరానికి సగటున రూ.16వేల కోట్లు వెచ్చిస్తున్న నిధులు దుర్వినియోగం కావడం బాధాకరం.ప్రస్తుతం దాదాపు రూ.10వేల కోట్లు కేంద్రానికి, రూ.6వేలకోట్లు రాష్ట్రానికి ఉచిత బియ్యం కోసం వ్యయం అవుతుంది.గడిచిన 5సంవత్సరాల్లో రమారమి మొత్తం రూ.80వేల కోట్లు ఖర్చుయితే కేంద్ర ప్రభుత్వం రూ.50వేల కోట్లు, రాష్ట్రప్రభుత్వానికి రూ.30వేల కోట్లు ఖర్చయింది.2019-24మధ్య గరీబ్ కు అందాల్సిన రూ.80వేల కోట్లు ఉచిత బియ్యంలో సింహభాగం అవినీతి పరులకు ఆదాయ మార్గంగా మారింది.పేదల ఆకలి తీర్చాల్సిన బియ్యం దోపిడితో వారి కడుపు కొట్టి జేబులు నింపుకోవాలనుకునే ఆలోచన ఉన్న ప్రతిఒక్కరూ సిగ్గుతో తలదించుకోవాలి. దోపిడిదారుల అగడాలను నిలువరించి అర్హులైన పేదల ఆకలి తీరేవిధంగా బియ్యం పంపిణిలో సంస్కరణలు సూచించాల్సిన అవసరం ఉంది.పేద ప్రజలకు ఉచిత బియ్యం పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రధాని మోడీ గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ప్రారంభించారు దీనికి అదనంగా జాతీయ ఆహార భద్రత చట్టం క్రింద ఇచ్చే బియ్యం అదనం.మేము ఏదో అల్లాటప్పాగా ఇప్పుడు బియ్యం దోపిడి పైన మాట్లాడలేదు.గత మూడు సంవత్సరాలుగా స్థిరమైన వాస్తవిక సమాచారం తోనే ప్రజల ముందు కెళుతున్నాం.10అక్టోబర్ 2024న సివిల్ సప్లయి కార్పొరేషన్ అధికారులను ప్రభుత్వ ఉచిత బియ్యం సమీక్ష కోసంసమాచారాన్ని అడగడం జరిగింది.బియ్యం దోపిడీ పైన సమాచార హక్కుచట్టం ద్వారా మా తవ్వకం జూలై 2022లో మొదలైంది.11నవంబర్ 2022న లభించిన పూర్తి సమాచారంతో మొదటిసారి స్థానిక,జాతీయ మీడియా ద్వారా బియ్యం దోపిడి పైన మేము వివరాలు ఇవ్వడం జరిగింది.పలుసందర్భాల్లో బియ్యం అవినీతి పైన ప్రశ్నిస్తూనే టిడిపి జాతీయ కార్యాలయంలో 22 ఏప్రిల్ 2024న కూటమి నాయకులు విలేకరుల సమావేశంలో బియ్యం దోపిడి లెక్కలతో సహా వివరించాం.15అక్టోబర్ 2024న సివిల్ సప్లయి అధికారులతో చర్చించినప్పుడు అనేక సంస్కరణలు ప్రస్తావనకు వచ్చాయి.



సమావేశంలో మాట్లాడుతున్న 20సూత్రాల అమలు కమిటీ చైర్‌పర్సన్ లంక దినకర్

## హైకోర్టులో ఆర్జీవికి మరోసారి ఊరట.. తొందరపాటు చర్యలొద్దు..

**విజయవాడ డిసెంబర్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** దర్శకుడు రాంగోపాల్ వర్మకు మరోసారి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఊరట లభించింది. ఆర్జీవీ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు. రాంగోపాల్ వర్మపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని గతంలో ఇచ్చిన ఆదేశాలు పొడిగించింది. గతంలో ఇచ్చిన ఆదేశాలను మళ్లీ శుక్రవారం వరకు పొడిగిస్తూ ఆదేశాలిచ్చింది. తనపై నమోదైన కేసులను కొట్టివేయాలంటూ హైకోర్టు మెట్లు ఎక్కిన ఆర్జీవీకి మొదట ఎదురుదెబ్బ తగిలింది.అందుకు న్యాయస్థానం సముఖత వ్యక్తం చేయలేదు.కేసు విచారణ చేపట్టింది.. ఆ తర్వాత ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. అంతేకాదు. తనకు థర్డ్ డిగ్రీ భయాలు కూడా ఉన్నాయని తన ముందస్తు బెయిల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇక తనపై కావాలనే కేసులు పెడుతున్నారని కూడా హైకోర్టును ఆశ్రయించారు ఆర్జీవీ. దీంతో వారం క్రితం వర్మకు ఊరట కల్పిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. వర్మపై ఎలాంటి చర్యలు తీసుకోకూడదని పేర్కొంది. వర్మపై ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసింది. తాజాగా, కోర్టులో విచారణ జరిపి, వర్మకు ఊరట కల్పిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను శుక్రవారం వరకు పొడిగించింది.

# తిరుమల సమాచారం

## లడ్డూల రుచి పెరిగింది

### - అదనపు ఇఒ తనిఖీల్లో భక్తుల సంతృప్తి

**తిరుమల, డిసెంబర్ 9ప్రభాతవార్త ప్రతినిధి:** దేవుని లడ్డూల తయారీలో రుచి,నాణ్యత పెరిగిందని పలువురు భక్తులు తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. లడ్డూ కౌంటర్ల వద్ద భక్తులకు అందుతున్న సేవలు, టోకెన్ల స్కానింగ్ అంశాలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వయంగా లడ్డూవితరణ శాలలో తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భక్తులు ఏఏ దర్శనానికి వెళ్ళారు. వారికి అందిస్తున్న లడ్డూలు, అడుగుతున్న లడ్డూలు వంటి విషయాలను సామాన్యభక్తుడిలా గమనించారు. కౌంటర్లలో సిబ్బంది భక్తులకు లడ్డూలను అందిస్తున్న విధానంపై చౌదరి సంతోషం వ్యక్తం చేశారు. ఆకస్మిక తనిఖీల్లో లడ్డూకౌంటర్లలో సేవలు భేష్‌గా ఉన్నాయని కితాబిచ్చారు. ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్ఒ సురేంద్ర ఉన్నారు.



## కొత్తసంవత్సరంలో అడిగినన్ని లడ్డూలు: టిటిడి !

### - పోటులో అదనపు సిబ్బంది నియామకానికి గ్రీన్‌సిగ్నల్

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రానున్న నూతన ఆంగ్లసంవత్సరంలో శ్రీవారి భక్తులు కోరినన్ని లడ్డూలు విక్రయించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. ఇందులో భాగంగా పోటులో లడ్డూల తయారీకి ప్రస్తుతం ఉన్న శాశ్వత సిబ్బందికి సహాయంగా మరో 74మంది శ్రీవైష్ణవులతోబాటు ఇంకో 10మంది శ్రీవైష్ణవులు కానివారిని నియమించేందుకు ధర్మకర్తలమండలి అనుమతితీసుకున్నారు. లడ్డూప్రసాదం తయారీలో మంచిశెనగపప్పు, జీడిపప్పు, చక్కెర(ప్రస్తుతం గోఆధారిత పంటల ఉత్పత్తులైన బెల్లం), ఎండుద్రాక్ష, యాలకులు,కలకండ, పచ్చకర్పూరం తదితర మిశ్రమాలను వినియోగిస్తున్నారు.ఈ నేపథ్యంలో తిరుమలకు వస్తున్న దాదాపు లక్షమంది భక్తుల్లో సరాసరి రోజువారీగా 80వేలమంది వరకు భక్తులు వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్నారు. వీరికి అన్ని దర్శనాలకు కలిపి ఒక ఉచిత లడ్డూ అందిస్తున్నా 80వేలు లడ్డూలు భక్తులు అందుకుంటున్నారు. ప్రస్తుతం తిరుమలలోని పోటులో 4లక్షల వరకు చిన్నలడ్డూలు (రూ.50వి), 2వేల పెద్ద లడ్డూలు(కల్యాణోత్సవంసేవ),1,500 వరకు వడలు తయారుచేస్తున్నారు. అదనపు సిబ్బందిని నియమించడం వల్ల మరో లక్షవరకు చిన్నలడ్డూలు తయారుచేయవచ్చని అంచనా వేస్తున్నారు. ఇంకా కల్యాణోత్సవంలడ్డూలు మరో 2వేలు, వడలు మరో 2వేల వరకు భక్తుల నుండి పెద్దడిమాండ్ ఉండటంతో తయారుచేయాలని టిటిడి అధికారులు నిర్ణయించారు. ఇందుకు అవసరమైన దిశగా చర్యలు తీసుకొంటున్నారు. ఇదీ ఆచరణకు వస్తే భక్తులకు కోరినన్ని లడ్డూలు అందించేందుకు టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సఫలీకృతులైనట్లే. ఏడుకొండల వేంకటేశ్వరస్వామిదర్శనార్థమ్ దేశవిదేశాల నుంచి తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా రెట్టింపయింది. అందుకు తగ్గట్లు అవసరమైనన్ని లడ్డూలు తయారుచేయాలని తిరుమల తిరుపతి దేవస్థానమ్ అధికారులు దృష్టి పెట్టారు. కొండపై భక్తుల రద్దీ లక్షమంది పైగాచేరిన రోజుల్లో సరాసరి 80వేలమందికి పైగా 90వేలమంది భక్తులకు స్వామివారి దర్శనం చేయించిన రోజుల్లో ఒక్కో భక్తునికి 2నుంచి 4లడ్డూలు మాత్రమే విక్రయించేవారు. వెంకన్న దర్శనం తరువాత అంతటి ప్రాధాన్యత,పవిత్రత ఉన్న లడ్డూప్రసాదం అందుకునేందుకు ప్రతి భక్తుడు ఉవ్విళ్ళూరుతుంటారు. ఇప్పుడు తయారవుతున్న లడ్డూల్లో ఉచితంగా అందించినవి పోను మిగిలిన 2.70లక్షల లడ్డూలనే భక్తులకు విక్రయించాల్సి వస్తోంది.ఇందులో టిటిడి ఉద్యోగులు, విఐపి బ్రేక్ దర్శనాలకు వచ్చే ప్రముఖులు, ఇతరత్రా శాఖల సిబ్బంది కూడా లడ్డూలు అవసరాలకోసం కొనుగోలుచేస్తుంటారు. ఈ నేపథ్యంలో వెంకన్న లడ్డూప్రసాదాలను భక్తులకు కోరినన్ని అందించేందుకు ప్రత్యామ్నాయంపై టిటిడి అధికారులు నిర్ణయానికి వచ్చారు. గత ఏడాది 11.54కోట్ల వరకు లడ్డూలు విక్రయాలు జరిగాయంటే లడ్డూప్రసాదానికి ఉన్న పవిత్రత అర్థమవుతుంది. ప్రతినెలా కూడా 20లక్షల మంది నుంచి 22లక్షలమంది వరకు భక్తులు వెంకన్ననుదర్శించుకుంటుండగా లడ్డూలఅమ్మకాలు మాత్రం కోటిపైనే ఉంటుంది.



# జగన్ కన్నా మహానటుడు ఎవరున్నారు?

## మంత్రి అనగాని సత్యప్రసాద్

**విజయవాడ డిసెంబర్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** పదే పదే అబద్దాలు చెప్పడంతోపాటు ఇచ్చిన హామీలను ఎగ్గొట్టి కూడా ప్రజా రక్షకుడిగా ఫోజు పెట్టడడం మీలాగా ఎవరికైనా సాధ్యమౌతుందా? అంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌పై విరుచుకుని పడ్డారు ఏపీ రెవెన్యూశాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్,ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో మాజీ సీఎం జగన్‌పై పలు విమర్శలు చేసారు. అధికారంలో ఉన్నప్పుడు హత్యలు, దాడులు, అక్రమ కేసులతో అరాచకపాలన సాగించి ఇప్పుడేమో ఏమీ జరగక్కున్నా మొసలి కన్నీరు కార్చడం నీకు మాత్రమే సరిపోతుంది కదా. విద్యా వ్యవస్థను దారిలో పెట్టి రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా మార్చేందుకు చంద్రబాబు చేస్తున్న శ్రమను నీవు నటన అంటుంటే ప్రజలంతా నిన్ను ఛీదరించుకుంటున్నారు. నీ హయాంలో విద్యార్థులు , ఉపాధ్యాయులపై మోయలేని భారాన్ని పెట్టి విద్యా వ్యవస్థను నాశనం చేశావు. నీ చేతకానితనం వల్లే నీ పాలనా కాలంలో పదో తరగతిలో ఉత్తీర్ణతా శాతాల ఘోరంగా పడిపోయాయి. గాడితప్పిన విద్యా వ్యస్థను మా యువ నేత నారా లోకేశ్ అహర్నిషలు కష్టపడి దారిలో పెడుతుంటే చూసి సహించలేక పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నావు. ఇప్పటికైనా నటించడం మానేసి మా మాదిరి ప్రజల సంక్షేమం కోసం పాటుపడడం నేర్చుకో జగన్ రెడ్డి లేకుంటే ఇప్పటికి లెవెన్ రెడ్డిగా ఉన్న పెద్ద జీరో రెడ్డిగా మారిపోతావు తస్మాత్ జాగ్రత్త అని మంత్రి అనగాని సత్యప్రసాద్ హితవు పలికారు.

# కొత్త ఆలోచనలకు ప్రతిరూపంగా ప్రాజెక్టులు

## సాంకేతిక విద్యా శాఖ జెడి వి.పద్మారావు

**విజయవాడ,డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** నవ ఆవిష్కరణలకు పాలీటెక్ ఫెస్ట్ ఓ గొప్ప వేదిక అని.. యువ మెదళ్ల నుంచి వచ్చిన కొత్త ఆలోచనలకు ప్రతిరూపంగా విద్యార్థుల ప్రాజెక్టులు ఉన్నాయని రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ జేడీ వి.పద్మారావు అన్నారు. సోమవారం విజయవాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రీజనల్ పాలీటెక్ ఫెస్ట్2024ను రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ జేడీ వి.పద్మారావు.. ఎస్‌బీటీఈటీ కార్యదర్శి జీవీ రామచంద్రరావు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా జేడీ పద్మారావు మాట్లాడుతూ రీజనల్ పాలీటెక్ ఫెస్ట్‌లో ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలోని అయిదు ప్రభుత్వ, 10 ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు 129 ప్రాజెక్టులను ప్రదర్శనకు ఉంచినట్లు తెలిపారు. కళాశాలలో చదువుకుంటున్న సమయంలోనే విద్యార్థులు మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా కొత్త ఆలోచనలకు ఆచరణ రూపమిచ్చి ప్రాజెక్టులను రూపొందించడం ఆనందించదగ్గ విషయమని పేర్కొన్నారు. రియల్‌టైమ్ టెక్నాలజీస్‌కు సంబంధించి ప్రాక్టికల్ నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు ఇలాంటి ఫెస్ట్‌లు దోహదం చేస్తాయన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపునకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని ఆయన వివరించారు. కార్యక్రమంలో స్థానిక 8వ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎం. విజయసారథి, వివిధ విభాగాధిపతులు, వివిధ పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపల్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలనతో పాలీఫెస్ట్‌ను ప్రారంభిస్తున్నరాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ జేడీ వి.పద్మారావు

# తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 9,ప్రభాతవార్త** ప్రస్తుత పండుగల సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సాంభల్పూర్ నుంచి ఈరోడ్ వెళ్లే నంబర్ 08311 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11నుంచి 2025మార్చి 5వరకు ప్రతి బుధవారం ఉదయం 11-35గంటలకు సాంభల్పూర్ నుంచి బయలుదేరి గురువారం రాత్రి 8.30గంటలకు ఈరోడ్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈరోడ్ నుంచి సాంభల్పూర్ వెళ్లే నెంబర్ 08312ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13నుంచి 2025మార్చి 7వరకు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 2-45గంటలకు ఈరోడ్ నుంచి బయలుదేరి శనివారం రాత్రి 11-45గంటలకు సాంభల్పూర్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో ఒడిశా,తమిళనాడు రాష్ట్రాలలోని అన్ని ప్రధాన స్టేషన్లతో పాటు రాష్ట్రంలోని పార్వతీపురం, బొబ్బిలి,విజయనగరం, కొత్తవలస, దువ్వాడ, అనకాపల్లి, సామర్లకోట, రాజమండ్రి,నిడదవోలు, భీమావరం, కైకలూరు, గుడివాడ,విజయవాడ,తెనాలి,చీరాల,ఒంగోలు,నెల్లూరు,గూడూరు స్టేషన్లలో నిలుస్తాయి. సికింద్రాబాద్-విశాఖ- సికింద్రా బాద్ ప్రత్యేక రైళ్లు : ఈ నెల 15,22,29వ తేదీల్లో సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 07097 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఆదివారాల్లో సాయంత్రం 4-35 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి సోమవారం సాయంత్రం 6-30గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07098ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 9,16,23,30వ తేదీల్లో సోమవారాల్లో సాయంత్రం 7-50గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి మంగళవారం ఉదయం 11-15గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో నల్గొండ,మిర్యాలగూడ, సత్తెనపల్లి,గుంటూరు, విజయవాడ,ఏలూరు,తాడేపల్లిగూడెం,రాజమండ్రి,సామర్లకోట,అన్నవరం,యలమంచిలి,అనకాపల్లి,దువ్వాడ స్టేషన్లలో నిలుస్తాయి. భువనేశ్వర్-యశ్వంత్‌పూర్- భువ నేశ్వర్ ప్రత్యేక రైళ్లు : భువనేశ్వర్ నుంచి యశ్వంత్‌పూర్ వెళ్లే నెంబర్ 02811ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను 2025ఫిబ్రవరి 22వరకు ప్రతి శనివారం సాయంత్రం 7-15గంటలకు భువనేశ్వర్ నుంచి బయలుదేరి సోమవారం తెల్లవారుజామున 12-15గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 02812ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ 2025 ఫిబ్రవరి 24వరకు ప్రతి సోమవారం తెల్లవారుజామున యశ్వంత పూర్ నుంచి బయలుదేరి మంగళవారం మధ్యాహ్నం భువనేశ్వర్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో ఖుర్దా రోడ్, బరంపురం, పలస, శ్రీకాకుళం, విజయనగరం, కొత్తవలస, దువ్వాడ, సామర్లకోట, రాజమండ్రి, విజయ వాడ, గుంటూరు, నరసరావు పేట, మార్కా పురం, గిద్దలూరు, నంద్యాల,డోన్, ధర్మ వరం,సత్యసాయి,ప్రశాంతి నిలయం(పుట్టపర్తి)స్టేషన్లలో నిలుస్తాయి.



# శ్రవణంలో విద్యార్థులకు అత్యాధునిక వినికిడి పరికరాలు

## - పౌష్టికాహారం అందించే దిశగా చర్యలు

## - టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు

తిరుమల,డిసెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో చెవిటి,మూగ పిల్లలకోసం ప్రత్యేకంగా నడుపుతున్న శ్రవణం పాఠశాలలో అత్యాధునిక వసతులు కల్పిస్తామని, విద్యార్థులకు అత్యాధునిక వినికిడి పరికరాలు అందిస్తామని టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. మంచి పౌష్టికాహారం కూడా అందించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. తిరుపతిలోని శ్రవణం పాఠశాలను సోమవారం సాయంత్రం టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డితో కలసి చైర్మన్ బిఆర్‌నాయుడు తనిఖీ చేశారు. ఇక్కడ చిన్నారులకు శిక్షణ తరగతులు నిర్వహణ, ఉపాధ్యాయుల పనితీరు, పిల్లలతో మమేకమై వారికి బోధిస్తున్న విధానం గమనించారు. పాఠశాల భవనం అక్కడక్కడా వర్షాలకు ఉరుస్తోందని, పిల్లలకు ఇబ్బందిగా ఉందని పలువురు తల్లిదండ్రులు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. శ్రవణం భవనంలో విద్యుత్ షార్టుసర్క్యూట్ అవుతున్నట్లు, సాంకేతిక సమస్యలు ఉన్నాయని తల్లిదండ్రులు తెలిపారు. దీనిపై అక్కడికక్కడే స్పందించిన చైర్మన్ నాయుడు, సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి సనమ్యలన్నిటినీ పరిష్కరించాలని సిఇ సత్యనారాయణను ఆదేశించారు. ఈ తనిఖీల్లో టిటిడి జెఇఒ గౌతమి, శ్రవణం ఇన్‌ఛార్జి డాక్టర్ పి.కిశోర్‌కుమార్, టిటిడి ఎస్ఇ జగదీశ్వర్‌రెడ్డి, ఏవిఎస్ఒ మోహన్‌రెడ్డి. శ్రవణం ప్రెసిడెంట్ కనకదుర్గ, సెక్రటరీ పుష్పలత పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పార్టీకి సోనియాగాంధీయే దిక్సూచి

## - తిరుపతిలో కాంగ్రెస్ నేతల సంబరాలు

**తిరుపతి,డిసెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** క్లిష్టసమయంలో కాంగ్రెస్‌పార్టీ పగ్గాలు చేపట్టి దేశంలోని పార్టీ నాయకులు, శ్రేణులను ఐక్యంగా నడిపించి, పార్టీకి దిశదశ నిర్దేశం చేసిన నాయకురాలు సోనియాగాంధీ అని తిరుపతిజిల్లా కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఆమె భర్త రాజీవ్‌గాంధీ ప్రాణాలో కోల్పోయిన ఏడేళ్ళ తరువాత 1998లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా బాద్యతలు స్వీకరించారని తెలిపారు. 22సంవత్సరాలు 2017వరకు ఆ పదవిలో ఆమె తనదైన శైలిలో పాలన సాగించారని, పార్టీని ముందుకు నడిపించిన ధీరవనిత అన్నారు. సోనియాగాంధీ జన్మదినాన్ని సోమవారం తిరుపతిజిల్లా కాంగ్రెస్ నాయకులు గౌడపేర చిట్టిబాబు, దొడ్డారెడ్డి రాంభూపాల్‌రెడ్డి, మాంగాటి గోపాల్‌రెడ్డి, వెంకట నరసింహులు, శివశంకర్, జ్యోతీశ్వర్‌నాయక్, రామచంద్రయ్య, సుబ్రమణ్యం, రాజు, వపన్, మస్తాన్, భార్గవ్ హరి తదితరులు పాతమున్సిపల్ కార్యాలయం కూడలిలోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద కేక్‌కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. దేవదేవుని ఆశీస్సులతో ఆమె సారథ్యంలో మళ్ళీ దేశంలో కాంగ్రెస్‌పార్టీ ప్రభంజనం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# అవినీతిపై పోరాటం సాగిద్దాం

## : మాజీ ఐఎఎస్ అధికారి ఇంతియాజ్

## విజయవాడలో ఘనంగా అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం

**విజయవాడ,డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** అవినీతి అనేది ప్రపంచ దేశాలన్నింటినీ ప్రభావితం చేస్తున్న ఒక సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్య అని విశ్రాంత ఐ.ఏ.ఎస్. అధికారి ఎ.ఎమ్.డి.ఇంతియాజ్ పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ఆంధ్ర లొయోల కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఉదయం విజయవాడ లోని ఆంధ్ర లొయోల కళాశాల నందు "అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం" సందర్భంగా అవినీతి అంతం అదే మన పంతంఖి అనే అంశంపై కవిసమ్మేళనం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య సంస్థల పునాదుల్ని ఈ అవినీతి బలహీన పరుస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మాజీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సమరం మాట్లాడుతూ అవినీతి ప్రజాస్వామ్య వ్యవస్థల్ని బలహీనపరిచి, ఆర్థికాభివృద్ధిని కుంటుపరిచి, ప్రభుత్వాల అనిచ్చిత స్థితికి దారి తీయిస్తుందని వివరించారు. యువత అవినీతిపై ఒక సంఘటిత ఆలోచన విధానంతో ముందుకు వెళ్ళాలన్నారు.ఆర్థిక అసమానతలు లేని సామాజిక వ్యవస్థ అవసరమన్నారు.ఏ విషయంలో అవినీతిని సహించని వ్యక్తిత్వం ఉండాలన్నారు.అనంతరం విజయనగరం జిల్లా గుర్ల మండలానికి చెందిన అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ డాక్టర్ బి.కామేశ్వరరావు చేస్తున్న సేవలకు, ఆయన నిజాయితీని అభినందిస్తూ ఉత్తమ సేవా పురస్కారం అందజేశారు. ఈకార్యక్రమానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అంతర్జాతీయ అధ్యక్షులు వేముల హజరత్తయ్య సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ఈకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఏ.పి.కిషోర్, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్, గాంధీ దేశం వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాకులు ఆర్.ఆర్.గాంధీ నాగరాజన్, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు, డాక్టర్ కె.శేఖర్, లెక్చరర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ డాక్టర్ బి.కామేశ్వరరావు ఉత్తమ సేవా పురస్కారం అందిస్తున్న డాక్టర్ జి,సమరం,ఇంతియాజ్,నేటి గాంధీ తదితరులు

# ఆంధ్రప్రదేశ్‌లో నాణ్యమైన విద్యాబోధన

## - తల్లిదండ్రులు,ఉపాధ్యాయులతో ఆత్మీయసమావేశం దోహదం : మంత్రి కొల్లురవీంద్ర

**తిరుమల,డిసెంబర్ 9ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో విద్యాబోధన మరింత నాణ్యమైన, మెరుగైన విద్యార్థులకు ఉపయోగపడే రీతిలో బోధించేలా రాష్ట్రమంత్రి నారాలోకేశ్ ఆలోచన అభినందనీయమని రాష్ట్ర మంత్రి కొల్లురవీంద్ర తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు,వారి తల్లిదండ్రులతో,ఉపాధ్యాయులతో పరస్పరం అవగాహన కల్పించేందుకు సమావేశం దోహదపడుతుందని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పాలనలో ప్రజలకు అన్ని విధాలా మేలుజరుగుతోందని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అవసరమైన శక్తిని ప్రసాదించాలని దేవదేవుడ్ని వేడుకున్నట్లు రవీంద్ర తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్న ఆయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## జిల్లా మహిళాభివృద్ధి. శిశు సంక్షేమ శాఖ వన్ స్టాప్ సెంటర్‌లో పోస్టుల భర్తీ

**విజయవాడ. డిసెంబరు9, ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా మహిళాభివృద్ధి. శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యములో నడపబడుచున్న వన్ స్టాప్ సెంటర్‌లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తున్నారు.ఒక సెంటర్ అడ్మినిస్ట్రేటర్ పోస్టును, సైకోసోషల్ కౌన్సెలర్ పోస్టులను భర్తీ చేసేందుకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారిణి ఉమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. పై పోస్టులను భర్తీ చేసేందుకు గతంలో నోటిఫికేషన్ ఇచ్చి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులు అర్హత సాధించినందున తిరిగి మరల నోటిఫికేషన్ జారీచేయడటం జరిగిందని ఆమె తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ
టెండరు ప్రకటన
File No.WDCW-SFOBM/1/2024-SA(A3)-PDDWCDAAKP, తేది: 03.12.2024
అనకాపల్లి జిల్లాలో గల సుమారు 46471 మంది 7 నెలల నుండి 3 సం.ల పిల్లలకు సరఫరా చేసే 2.5 కేజీల బాలామృతం పేకెట్స్ జనవరి 2025 నుండి డిసెంబర్ 2025 వరకు 09 ఐసిడిఎస్ ప్రాజెక్ట్ గోదాముల నుండి సదరు ప్రాజెక్టు పరిధిలో గల అన్ని అంగన్వాడీ కేంద్రములకు (1908) ప్రతి నెల ఇండెంట్ ప్రకారం రవాణా చేయుటకుగాను టెండరు కోరబడుచున్నవి. ఆసక్తి గల ట్రాన్స్‌పోర్ట్‌దారులు జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమం మరియు సాధికారిత అధికారిణి వారి కార్యాలయం, ప్లాట్ నెం.3, నూకాలమ్మ గుడి దగ్గర, ఫ్రెండ్స్ క్లబ్ ఎదురుగా వున్న భవనము, అనకాపల్లి నందు నిర్దేశించిన టెండరు దరఖాస్తు తీసుకొని తేది: 07.12.2024 నుండి 21.12.2024 మ.3.00గం.లలోపు సమర్పించగలరు.
దరఖాస్తును https://anakapalli.ap.gov.in వెబ్‌సైట్ నందు ఉచితంగా పొందగలరు.
DIPR.NO. 14799/CL/ADVT/1/1/2022-23 తేది: 09.12.2024 సం/-.జాయింట్ కలెక్టర్, అనకాపల్లి.

10-12Pg6exHMNWJQE.qxd:10-12Pg6exHMNWJQE.qxd 1/1/02 7:14 AM Page 1



# గుంతలు లేని రోడ్లే లక్ష్యంగా పనులు వేగవంతం చేయాలి: మంత్రి బిసి జనార్థన్ రెడ్డి



## - ప్రజల నుంచి వచ్చే అర్జీల పరిష్కారంలో అలసత్వం వహించవద్దన్న మంత్రి

**విజయవాడ.డిసెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్రాంతి పండుగ నాటికి గుంతల రహిత రోడ్లే టార్గెట్ మరమ్మతు పనులను మరింత ముమ్మరం చేయాలని ఆర్అండ్‌బీ శాఖ రాష్ట్ర రహదారులు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వం అనుకున్న లక్ష్యం మేరకు ఒక నెల గడువు మాత్రమే ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో నిర్దిష్ట కాల వ్యవధిలో పనులను పూర్తి చేసేలా.. ప్రణాళికలు రచించుకుని ముందుకు సాగాలని మంత్రి అధికారులకు సూచించారు. సోమవారం విజయవాడలోని ఈ ఎన్ సీ కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పాల్గొనడం జరిగింది.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత 5 ఏళ్ల పాటు నరకయాతన చూసిన ప్రజలకు మెరుగైన రహదారులు కల్పించాలనే లక్ష్యంతో.. రోడ్ల మరమ్మత్తులకు సంబంధించిన పనులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. కాబట్టి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయడానికి నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులకు మంత్రి ఆదేశించారు.. రోడ్ల మరమ్మతుల పనులకు సంబంధించి డివిజన్ల వారీగా క్షేత్రస్థాయి నుంచి అందుతున్న రోజు వారి ప్రగతి వివరాలపై ఈ సందర్భంగా మంత్రి ఆరా తీశారు.. రాష్ట్రంలోని మొత్తం 45,378 కి.మీ మేర రాష్ట్ర మరియు జిల్లా ప్రధాన రోడ్లు ఉండగా, అందులో 22,299 కి.మీ రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. మొత్తంగా రూ. 861 కోట్లతో చేపట్టిన రోడ్ల మరమ్మతులకు సంబంధించి 2468 కి.మీ మేర రోడ్లను గుంతల రహిత రహదారులుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు.. ఇప్పటికే ముఖ్యమంత్రి సైతం రోడ్ల ప్రగతిపై ప్రతి వారం సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనుల వివరాలను ఆరా తీస్తున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు మరింత నిబద్ధత పనిచేయడం ద్వారానే సకాలంలో అనుకున్న లక్ష్యాలను చేరుకోగలమన్నారు.. కొన్ని జిల్లాల్లో రోడ్ల మరమ్మతుల పనులు వెనుకబడి ఉండటంపై మంత్రి సంబంధిత డివిజన్ అధికారులపై సీరియస్ అయ్యారు.. ప్రభుత్వం రోడ్ల విషయంలో సీరియస్ గా ఉన్న నేపథ్యంలో సకాలంలో పనులు పూర్తి చేయకపోతే అధికారులపై చర్యల తీసుకోక తప్పదని మంత్రి హెచ్చరించడం జరిగింది.. ఇటీవల కాలంలో ఈశాన్య రుతుపవనాల కారణంగా దక్షిణ కోస్తా, రాయలసీమల్లో కురిసిన వర్షాలతో ఆయా ప్రాంతాల్లో పనుల్లో కొంత జాప్యం జరిగిందని, ఇకపై ఆయా ప్రాంతాల్లోనూ మరింత ముమ్మరంగా పనులు ప్రారంభించి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత డివిజన్ల అధికారులకు మంత్రి సూచించారు. ఇప్పటికే దాదాపు అన్ని చోట్ల టెండర్ల ప్రక్రియను పూర్తి చేసిన నేపథ్యంలో రోడ్ల మరమ్మతు పనులను వేగవంతం చేసే విధంగా ముందుకు సాగాలన్నారు.

# నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ సహకారంతో శిక్షణ: విజయవాడ ఎపిం కేశినేని చిన్ని

**విజయవాడ,డిసెంబరు 9.ప్రభాత వార్తప్రతి నిధి:** విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ సహకారంతో విజయవాడ పార్లమెంట్ పరిధిలోని యువతి, యువకులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లోని ఎన్ఐఆర్‌డీలో గ్రామీణ ప్రాంతంలోని యువతకు స్వయం ఉపాధిపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మొదటి విడతగా తిరువూరు నియోజకవర్గం నుంచి 50 మంది యువతీ, యువకులను ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) ఆధ్వర్యంలో సోమవారం ఉదయం హైదరాబాద్‌కు బృందం పయనమైంది. ఈ రోజు ఉదయం తిరువూరు నియోజవర్గం నుంచి హైదరాబాద్‌లోని ఎన్ఐఆర్‌డీకి బస్సు బయలుదేరింది. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధిలో యువతకు ఈ శిక్షణ ఉపకరిస్తోందని తెలిపారు.

దీని వలన ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు. నిపుణతా రంగాలపై అవగాహన లభిస్తుంద న్నారు. పార్లమెంటరీ నియోజకవర్గంలోని ప్రతి అసెంబ్లీ సిగ్మెంట్‌నుంచి యువతీ, యువకులకు ఈ శిక్షణ ఇపిస్తా మన్నారు. విజ యవాడ నగ రాభివృద్ధికి అనేక చర్యలను కార్య చరణలో పెట్టా మన్నారు. నగర శివారు ల్లోని మూల పాడు ఇంటర్నెషనల్ క్రికెట్ స్టేడియంను [illegible] అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.ప్రస్తుత మిక్కడ రంజీట్రోఫీ మ్యాచ్‌లు ఎక్కవ జరుగుత [illegible] యన్నారు.



ఐపిఎల్ తరహాలో ఏపీఎల్ నిర్వహించే అవ కాశా లున్నాయి, మూలపాడు

స్టేడియంలో క్రికెట్ శిక్షణకు,ప్రాక్టీస్‌కు మంచి అవకాశాలున్నాయన్నారు,

# గడుగుపల్లి గిరిజన గ్రామంలో విద్యుత్ షాక్‌తో తల్లి,కూతురు, కొడుకు మృత్యువాత

**పాడేరు,డిసెంబర్8, ప్రభాతవార్త:** విద్యుత్ షాక్ తో ఒకే కుటుంబానికి చెందిన తల్లి,కూతురు,కొడుకు మృతి చెందిన విషాద సంఘటన పెదబయలు మండలం కిముడుపల్లి పంచాయితీ గడుగుపల్లి ఆదివాసీ గిరిజన గ్రామంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే.. అల్లూరి జిల్లా పెదబయలు మండలం కిముడుపల్లి పంచాయితీ గడుగుపల్లి గ్రామం(పివిటిజి) లో నివసిస్తున్న కొర్రా మోహనరావు చెందిన భార్య కొర్రా లక్ష్మి(36) సోమవారం సాయంత్రం వైరు పై బట్టలు అరబెడుతుండగా విద్యుత్ వైరుకు బట్టలు అర్బెట్టే వైరు తగలటంతో కొర్రా లక్ష్మి విద్యుత్ షాక్ గురై ఉండగా అక్కడే ఉన్న కొర్రా సంతోష్ (13) విద్యుత్ షాక్ తగిలి ఉన్న తల్లిని ముట్టుకోగా సంతోష్ విద్యుత్ షాక్ గురై ఉండగా పదేళ్ల కూతురు కొర్రా అంజలి అన్నను పట్టుకోగా అంజలి కూడా విద్యుత్ షాక్ గురై ముగ్గురు విద్యుత్ షాక్ కారణంగా చెల్లాచెదురై మృత్యువాత గురయ్యారు.విద్యుత్ షాక్ గురై ఒకే కుటుంబానికి చెందిన తల్లి,కొడుకు,కూతురు మృత్యువాత గురికావడంతో గడుగుపల్లి గిరిజన గ్రామం విషాదఛాయలు నెలకొని ఉన్నాయి.అభం శుభం తెలియని అన్నా చెల్లెళ్ళు ఈ విద్యుత్ షాక్ ప్రమాదంలో మృతి చెందటమే కాకుండా విగత జీవుల్లా తల్లి,కొడుకు,కూతురు పడి ఉన్న దృశ్యాలు చూసి ప్రతి ఒక్కరూ కన్నీటి పర్యం అయ్యారు.ఈ ప్రమాద సంఘటన సమాచారం తెలుసుకున్న పెదబయలు పోలీస్ సబ్ ఇన్ స్పెక్టర్ కె.రమణ హుటాహుటిన సంఘటనా స్థలానికి సిబ్బందితో చెరుకుని ప్రమాద సంఘటనపై గ్రామస్తులను అడుగు తెలుసుకున్నారు.ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి విద్యుత్ షాక్ తో మృతి చెందిన ముగ్గురు మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి



విద్యుత్ షాక్ గురై చెల్లా చెదురుగా పడి ఇన్న తల్లి,కొడుకు,కూతురు మృతదేహాలు

తరలించినట్టు ఎస్ఐ రమణ తెలిపారు. ఇదిలా ఉండగా ముగ్గురు విద్యుత్ షాక్ గురై మృతి చెందిన సమయంలో కొర్రా లక్ష్మి ఇంట్లో మరో ఇద్దరు పిల్లలు ఉన్నారని విద్యుత్ షాక్ గురై మృతి చెందిన విషయాన్ని గమనించిన గ్రామస్తులు వెంటనే గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేశారు.

# నటుడు మోహన్‌బాబు కుమారుడు మంచు మనోజ్‌పై దాడి

## సైబరాబాద్ కమిషనర్‌కు నటుడు మోహన్‌బాబు తనపై దాడి చేశారని ఫిర్యాదు

**సరూర్‌నగర్, డిసెంబరు 9 ప్రభాతవార్త:** తెలుగు సినీ పరిశ్రమలో ప్రముఖ సీనియర్ నటుడు, నిర్మాత మంచు మోహన్‌బాబు చిన్న కుమారుడు.. నటుడు మంచు మనోజ్ తనపై దాడి జరిగిందంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ నగర శివార్లలోని పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌కు సోమవారం సాయంత్రం వచ్చిన ఆయన ఇన్ స్పెక్టర్ గురువారెడ్డికి లిఖితపూర్వక ఫిర్యాదును అందజేశారు. స్థానిక జల్‌పల్లిలో తమకు సంబంధించిన మంచు టౌన్‌షిప్‌లోని ఫాంహౌస్‌లో తనపై దాడి జరిగిందంటూ ఆయన ఫిర్యాదులో పేర్కొన్నాడు. అదే విధంగా దాడిలో తనకు అయిన గాయాలకు గాను ప్రైవేటు ఆసుపత్రిలో చేయించుకున్న చికిత్సకు సంబంధించిన మెడికో లీగల్ రికార్డు సర్టిఫికెట్‌ను కూడా అందజేశారు. మంచు మనోజ్ అందజేసిన ఫిర్యాదు ప్రకారం ఇన్స్‌పెక్టర్ గురువారెడ్డి దాడికి సంబంధించి తెలిపిన పూర్తి వివరాలిలా ఉన్నాయి. ఆదివారం ఉదయం జల్‌పల్లి మంచు టౌన్‌షిప్ ఫాంహౌస్ నివాసంలో ఫ్యామిలీతో ఉన్న సమయంలో దాదాపు పది మంది గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి దాడికి పాల్పడినట్లు పేర్కొన్నారు ఈ క్రమంలో మనోజ్ గట్టిగా అరుస్తూనే వారిని అడ్డుకునే ప్రయత్నంలో వారంతా పారిపోయారని తెలిపారు. అయితే దాడిలో మెడ, కడుపు తదితర భాగాల్లో గాయాలు కాగా మనోజ్ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకునేందుకు వెళ్ళగా ఫాంహౌస్‌లో ఉన్న సిసి కెమెరా ఫుటేజీలను మాయం చేశారని పేర్కొన్నారు. కాగా తనకు, తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందనీ ఈ నేపథ్యంలో దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని మనోజ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. మోహన్‌బాబు, ఇతర కుటుంబ సభ్యుల పేర్లు ప్రస్తావించని మనోజ్ ఇదిలా ఉండగా దాడికి గురై ఫిర్యాదు చేసిన మంచు మనోజ్ తన తండ్రి మోహన్‌బాబుపై గానీ ఏ ఇతర కుటుంబ సభ్యులపై ఫిర్యాదు చేయలేదు. ఆస్తి తగాదాలనీ.. మోహన్‌బాబుకు మనోజ్‌కు గొడవ జరిగినట్లు తీవ్ర చర్చనీయాంశమై సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన నేపథ్యంలో మనోజ్ మాత్రం వాటికి సంబంధించి ఎక్కడా ప్రస్తావించకపోవడం గమనార్హం. కేవలం తనపై గుర్తు తెలియని వ్యక్తులు మాత్రమే దాడి చేశారని ఆయన ఫిర్యాదులో పేర్కొనడం జరిగింది. అయితే సోమవారం ఉదయం మోహన్‌బాబు



పహాడీషరీఫ్ పిఎస్ (మంచు మనోజ్ ఫిర్యాదు)

కుమార్తె మంచు లక్ష్మి దాడి జరిగిన ఫాం హౌస్‌కు వచ్చి మనోజ్‌తో మాట్లాడి వెళ్ళినట్లు తెలిసింది. నటుడు మంచు మనోజ్‌పై జరిగిన దాడి ఉదంతానికి సంబంధించి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తామని పహాడీషరీఫ్ ఇన్స్‌పెక్టర్ గురువారెడ్డి తెలిపారు. మనోజ్ ఫిర్యాదు చేసి వెళ్ళిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. దాడి జరిగినట్లు చెబుతున్న ఆదివారం రోజు డయల్ 100కు కాల్ వెళ్ళిన తర్వాత తమకు సమాచారం రాగా పహాడీషరీఫ్ పోలీసులు మంచు నివాసానికి వెళ్ళి విచారణ చేశారని తెలిపారు. మనోజ్ ఫిర్యాదు చేసిన నేపథ్యంలో అన్ని కోణాల నుండి దర్యాప్తు చేస్తామని ఆయన పేర్కొన్నారు. దాడికి గల కారణాలు దర్యాప్తులో తెలుస్తాయని గురువారెడ్డి అన్నారు.

# బెలగావి ఎక్స్‌ప్రెస్ మళ్లీ రద్దు

## - ప్రయాణీకులకు తప్పని ఇక్కట్లు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 9,ప్రభాతవార్త** రాయలసీమ జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న బెలగావీ-మణుగూరు-బెలగావీల మధ్య తిరిగే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను మళ్లీ రద్దు చేస్తూ సంబంధిత ఉన్నతాధికారులు సోమవారం ఆదేశాలు జారీ చేశారు. ప్రతి మంగళ,బుధ,శని,ఆదివారాల్లో బెలగావీ నుంచి సికింద్రాబాద్ మీదుగా మణుగూరు వెళ్లే నెంబర్ 07335ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 18నుంచి రద్దు చేశారు. అలాగే ప్రతి సోమ,బుధ, గురు,ఆదివారాల్లో మణుగూరు నుంచి సికింద్రాబాద్ మీదుగా బెలగావీ వెళ్లే నెంబర్ 07336ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 19 నుంచి తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు రద్దు చేసామన్నారు. దీంతో ఇప్పటికే తగినన్ని రైళ్లు లేక చాలీచాలని రైళ్లతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు ఈ రైళ్ల రద్దుతో మరిన్ని ఇబ్బందులు పడాల్సి వస్తుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం గుంతకల్లు-మణుగూరు-గుంతకల్లు మద్య అయిన రైలు సర్వీసులను నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# మైనార్టీ సంక్షేమానికి నా జీవితం అంకితం

## - రాష్ట్ర మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్

**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ తెలిపారు.తాను ఈ స్థాయికి రావడానికి కారణం మీ అందరి ఆదరాభిమానాలే అన్నారు.ఆ తుమ్మలపల్లి కళా క్షేత్రం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మైనారిటీల ఆత్మ బంధువు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు.. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా అనునిత్యం ముఖ్యమంత్రి అప్పజెప్పిన బాధ్యతను నెరవేరుస్తానన్నారు. నా తల్లిదండ్రుల ప్రార్థనలు, అల్లా దీవెనలు నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చాయన్నారు. నేను మదరాసా లో చదువుకున్నానని, గత ప్రభుత్వం మదరాసాలను నిర్వహణను సరిగా నిర్వహించలేదన్నారు. మా అధ్యక్షుడు ఇచ్చిన ఆదేశాలను దేవుడి దయతో పాటిస్తున్నానన్నారు. మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ద్వారా నేను మైనార్టీలకు దగ్గరగా ఉంటూ ప్రభుత్వం అందించే పథకాలను అందిస్తానన్నారు. అర్హులకు తప్పకుండా పథకాలకు దక్కుతాయని, నా జీవితం పేద మైనార్టీ కుటుంబాలకు అంకితమన్నారు. అంతేకాకుండా లబ్ధిదారులను గుర్తించడానికి అవసరమైతే నేనే వారి దగ్గరకు వచ్చి వారికి తగు న్యాయం చేస్తానన్నారు. నాకు చైర్మన్ పదవిని ఇచ్చిన ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్ కు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. మంత్రి లోకేష్ స్పూర్తిగా.. ఇప్పటి నుండి నన్ను కలవటానికి వచ్చేవారు బోకేలు, షాలువాలు కాకుండా పెన్నులు, పెన్సిళ్లు, నోట్ బుక్స్ తెస్తే వాటిని తీసుకెళ్లి మంత్రికి అందిస్తానన్నారు.



-మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్‌మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనార్టీ సంక్షేమ శాఖ సలహాదారు మహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ ఆయన శ్రమే ఆయనకు చైర్మన్ పదవి రావడానికి కారణమైందన్నారు. నిజాయితీకి పట్టం కట్టేలాగా రాజకీయాలు ప్రక్షాళన జరగాలని ముస్తాక్ అహ్మద్ బలంగా నమ్ముతారన్నారు. రాష్ట్రంలోని 70 కి పైగా శాసనసభ నియోజకవర్గాల్లో ఆయన పర్యటించారన్నారు. మైనార్టీల్లోని పేదరికాన్ని దూరం చేయడానికి కృషి చేయాలన్నారు. మొదటిసారి స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు మైనార్టీల కోసం ఫైనాన్స్ కార్పొరేషన్ ను కోటి రూపాయలతో ఏర్పాటు చేశారన్నారు. మైనార్టీలకు సబ్సిడీలతో పథకాలు, వడ్డీలేని రుణాలు అందించాలన్నారు. స్వయం ఉపాధి కోసం మైనార్టీ మహిళలకు టైలరింగ్, బ్యూటీషియన్ తదితర కోర్సుల్లో శిక్షణ అందించాలన్నారు. శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ మైనార్టీల కోసం ప్రత్యేక శ్రద్ధ కనపరచిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్కరేనన్నారు. ముఖ్యమంత్రి మైనార్టీల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచిస్తారన్నారు. నేను పార్లమెంటు సభ్యునిగా పనిచేసిన కాలంలో కూడా ముస్లింలకు, క్రిస్టియన్స్ కు అనేక నిధులను అందించానన్నారు. శాసనసభ్యులు నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి భారీ మెజార్టీతో 164 సీట్లను ప్రజలు అందించారన్నారు. పనిచేసిన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి న్యాయం చేస్తారనడానికి ఇదే నిదర్శనమన్నారు. మైనార్టీ నాయకుడిగా ముస్తాక్ అహ్మద్ అనేక అవమానాలు అనుభవించారని అందుకు తగ్గ ఫలితం చైర్మన్ పదవేనన్నారు. మైనార్టీ వర్గాలకు పథకాలు అందించి వారికి చేరువ అయినప్పుడే ముఖ్యమంత్రి ఆశించిన ఫలితం నెరవేరుతుందన్నారు.

# జిల్లా విజిలెన్స్‌మానిటరింగ్ కమిటీ సభ్యత్వానికి దరఖాస్తులు

**విజయవాడ డిసెంబర్ 09 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా పరిధిలో గల షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల అత్యాచార కేసుల పరిశీలన ,విచారణ చర్యల నిమిత్తం జిల్లా విజిలెన్స్, మోనిటరింగ్ కమిటీ నూతనంగా ఎర్పాటుకు చర్యలు తీసుకొంటున్నట్లు ఆ జిల్లా కలెక్టర్ ,మేజిస్ట్రేట్ లక్ష్మీశ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు.ఈ కమిటీలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కులాలకు చెందిన అయిదుగురిని సభ్యులుగా నియమించుటకు జి.ఓ నెం.99 (సాంఘిక శాఖ)ను అనుసరించి అవకాశం కలదని వివరించారు.ఆ కమిటీ సభ్యుల కాల పరిమితి రెండు సంవత్సరములు మాత్రమే ఉంటుంది.సదరు కమిటీ ఏర్పాటు నిమిత్తం ఎస్సీ.ఎస్టీ కులాలకు చెందిన అభ్యర్థుల నుండి సభ్యులుగా నియమించుటకు దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. దరఖాస్తు పత్రాలు జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అండ్ ఎంపవర్మెంట్ ఆఫీసర్ వారి కార్యాలయము, సాంఘిక సంక్షేమ శాఖ, మారుతి నగర్, పంటకాలువ రోడ్డు ఎన్టీఆర్ జిల్లా , విజయవాడ నందు లభ్యమగుతాయి,. పూర్తి చేసిన దరఖాస్తులను తగిన ధ్రువ పత్రములతో ఈ నెల 14వ తేదీలోగా ఆ కార్యాలయములో అందజేయవల్సి ఉంటుంది. ఈ విషయంలో ఏ విధమైన సందేహము ఉన్నచో ఈ నెంబరుకు 7075624856 ఫోన్ చేయవచు.

# అనంతలో ప్రజా సమస్యలను పరిష్కరించండి

## రైల్వే సహాయ మంత్రి సోమన్నకు విన్నవించిన అనంతపురం ఎంపి అంబిక లక్ష్మీనారాయణ

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 9,ప్రభాతవార్త** రాష్ట్రంలోని అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న పలు ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అనంతపురం ఎంపి అంబిక లక్ష్మీనారాయణ రైల్వే సహాయ మంత్రి సోమన్నను కోరారు. సోమవారం న్యూఢిల్లీలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయన వినతిపత్రం అందచేసినట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. అనంతపురం,రాయదుర్గం,గుత్తి,హిందూపురం పట్టణాలకు సంబంధించి రైల్వే సమస్యలను తెలియజేశారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి సోమన్న ఎంపికి హామీ ఇచ్చారు. హజరత్ నిజాముద్దీన్-బెంగళూరు-హజరత్ నిజాముద్దీన్‌ల మద్య తిరిగే రాజధాని ఎక్స్‌ప్రెస్,యశ్వంతపూర్-బీదర్-యశ్వంతపూర్ మద్య తిరిగే ఎక్స్‌ప్రెస్,యశ్వంతపూర్-లాతూర్-యశ్వంతపూర్ మద్య తిరిగే ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను అనంతపురంలో నిలపాలని కోరారు. టాటానగర్-యశ్వంతపూర్ టాటానగర్ ఎక్స్‌ప్రెస్,మైసూర్-వారణాసి-మైసూర్ ఎక్స్‌ప్రెస్,యశ్వంతపూర్-జైపూర్-యశ్వంతపూర్, తిరుపతి-దోడహాలి ఎక్స్‌ప్రెస్‌లను రాయదుర్గంలో నిలపాలని కోరారు. హజరత్ నిజాముద్దీన్-తిరుపతి-హజరత్ నిజాముద్దీన్‌ల మద్య తిరిగే ఏపి సంపత్ క్రాంతి ఎక్స్‌ప్రెస్‌ను,హజరత్ నిజాముద్దీన్-కోయంబత్తూర్-హజరత్ నిజాముద్దీన్‌ల మద్య తిరిగే కొంగు ఎక్స్‌ప్రెస్‌ను,మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌ను రాయల్ చెరువులో నిలవాలని కోరారు. బెంగళూరు-గుల్బర్గ-బెంగళూరు మద్య తిరిగే వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను రాజధాని ఎక్స్‌ప్రెస్‌లను హిందూపూర్‌లో నిలపాలని కోరారు. గంతకల్లు,అనంతపురం నగరాలలో పలు చోట్ల అండర్ పాస్ వంతెనలను నిర్మించాలని కోరారు. కొండవీడు ఎక్స్‌ప్రెస్‌ను ధర్మవరం నుంచి యశ్వంతపూర్ వరకు,మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌ను-ధర్మవరం నుంచి హిందూపూర్ వరకు,నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్‌ను-ధర్మవరం నుంచి అనంతపురం వరకు,హౌరా ఎక్స్‌ప్రెస్‌ను-గుత్తి నుంచి గుంతకల్లు మీదుగా మళ్లించారు. మైసూర్-జైపూర్ ఎక్స్‌ప్రెస్‌ను వారానికి రెండు/మూడురోజులు నడపాలని,యశ్వంతపూర్-జైపూర్ ఎక్స్‌ప్రెస్‌ను వారానికి మూడురోజులు నడపాలని కోరారు. అలాగే హిందూపురం-బెంగళూరు మెమో రైలు నందు టాయిలెట్ సౌకర్యం కల్పించే విధంగా చూడాలని,తిరుపతి-కదిరిదేవరపల్లి రైలుని తిరిగి ప్రారంభించాలని, గుంతకల్లు-చిక్‌బజార్ రైలు సర్వీసులను రోజు నడపాలని కోరారు.

# ఘంటసాల వెంకటేశ్వరరావు 102 వ జయంతి

**హైదరాబాద్, డిసెంబరు 09, ప్రభాతవార్త:** గాన గంధర్వ శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 102 వ జయంతిని విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ఘంటసాల జయంతిని శ్రీఘంటసాల సంగీత కళా సమితి, హనుమంతరాయ గ్రంథాలయం, శ్రీఘంటసాల జయంతి ఉత్సవ కలిసి ఘనంగా నిర్వహించినట్టు కార్యక్రమ సంస్థ కార్యదర్శి పివిఎస్ఎన్ శర్మ తెలిపారు. కార్యక్రమాన్ని అద్భుతంగా జరిపించినట్టు తెలిపారు. విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు, సాహితీ వేత్త ఎమ్ కృష్ణమాచార్యులు, శాస్త్రీయ, లలిత, సినీ గాయని స్వర్ణ మంగళంపల్లికి ఘంటసాల అవార్డు2024 బహుకరించారు.డ్రమ్స్ వాయిద్యకారులు నారుమంచి శ్రీనివాస మూర్తి, తబలా వాయిద్యకారులు రాజగోపాలా చారికి ఆత్మీయ సత్కారం జరిపించారు. ఈ కార్యక్రమానికి విజయవాడ సెంట్రల్ ఎంఎల్ఏ బోండా ఉమామహేశ్వర రావు హాజరై కళాకారులను అభినందించారు. అనంతరం జరిగిన సినీ సంగీత విభావరిలో స్వర్ణ, దుర్గా సౌజన్య, పద్మజ, స్వాతి, పీవీఎస్ఎన్ శర్మ, పి విజయకుమార్, శ్రీహరి, కెవై ప్రసాద్, పవన్ కుమార్ మరియు ప్రసాద్ రెడ్డి ఆలపించిన ఘంటసాల పాటల పరిమళాలు ఆహుతులను ఆద్యంతం అలరించాయి.

# విశాఖ పోర్టులో మంత్రి నాదెండ్ల మనోహార్ తనిఖీలు

## 483 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం సీజ్

**విశాఖపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న అక్రమ బియ్యం రవాణాపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపింది. కాకినాడ పోర్టులో అక్రమంగా తరలిపోతున్న బియ్యాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణ మనోహర్ అడ్డుకున్న విషయం తెలిసిందే. అంతేకాకుండా ఆ బియ్యాన్ని కూడా సీజ్ చేసిన ఘటన జరిగిన కొద్ది రోజులకే విశాఖపట్నం పోర్ట్ లో భారీ ఎత్తున బియ్యం అక్రమ రవాణాలను రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అడ్డుకున్నారు. మంత్రి మనోహర్ జాయింట్ కలెక్టర్ తో కలిసి సోమవారం విశాఖపట్నం పోర్ట్ లో తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉక్కుపాదం మోపామని పేర్కొన్నారు. బియ్యం స్మగ్లింగ్‌కు గేట్ వే గా వైజాగ్ పోర్ట్ మారిందని అన్నారు. కంటైనర్ ఫ్రైట్ స్టేషన్‌లో ఎగుమతికి సిద్ధంగా ఉన్న 483 మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యం ప్రత్యేక బృందాలు సీజ్ చేసినట్లు తెలిపారు.

కాకినాడ పోర్టులో నిఘా పెరగడంతో రెండు నెలలుగా విశాఖ పోర్ట్‌ను ఎంచుకున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. దీనిపై మరింత లోతుగా విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఊహించని విధంగా కాకినాడ పోర్టులో కోటి 38లక్షల మెట్రిక్ టన్నులు, అదేవిధంగా విశాఖపట్నంలో దాదాపు 36వేల మెట్రిక్ టన్నులు రేషన్ బియ్యాన్ని మూడు సంవత్సరాలలో ఎగుమతి చేశారని తెలిపారు. సుమారుగా అంచనా వేసుకుంటే అక్రమంగా తరలించిన బియ్యం విలువ రూ.12వేల కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. కాకినాడ పోర్టులో నిఘా పెంచడంతో విశాఖ పోర్టు నుండి గత రెండు నెలల కాలంలో 70వేల మెట్రిక్ టన్నుల బియ్యం తరలించినట్లు తెలిపారు. ఇటీవల అధికారుతో సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్‌ను అప్రమత్తం చేశామన్నారు. పక్కా సమాచారం ఆధారంగానే తనిఖీలు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ రెండు పోర్టుల్లో నిఘాను పెంచామని ఈ క్రమంలో పెద్ద ఎత్తున పీడీఎస్ బియ్యం తరలిస్తున్నట్లు తనిఖీల్లో బయటపడిందన్నారు. రానున్న రోజుల్లో ప్రదేశాలలో జరుగుతున్న రేషన్ బియ్యం అక్రమాలను అడ్డుకునేందుకు చర్యలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసి చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. దాదాపు కోటి 48లక్షల కార్డుదారులకు ప్రభుత్వం సరఫరా చేయాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టించి క్వాలిటీ ఆఫ్ రైస్ ప్రాక్ట్ ఆఫ్ ఇండియా పేరుతో ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నారని తద్వారా వేల కోట్లు సంపాదించుకుంటున్నారని తెలిపారు. ఫలితంగా రాష్ట్రానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. ఇతర దేశాలలో చాలామంది పేదలు ఈ బియ్యాన్ని తీసుకునే విధంగా అక్రమార్కులు తెగబడుతున్నారని చెప్పారు.

# నేటి నుంచి ఏడుగంగమ్మల జాతర

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 12 ప్రభాతవార్త** దక్షిణకైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తిలో నిర్వహించే ఏడుగంగమ్మల జాతరకు ముస్తాబు అవుతుంది. ఈనెల 11,12 తేదుల్లో ఏడుగంగమ్మల జాతర నిర్వహించుటకు తేదీలను ఖరారు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది పురాతన కాలం నాటి సంప్రదాయం, పద్ధతిలో జాతర నిర్వహణకు కొత్త పాలకులు కొత్త కమిటిలను ఏర్పాటు చేసారు. కమిటి నిర్వాహకులు నిర్ణయించారు.పూర్వ కాలం ముత్యాలమ్మగుడివీధిలోని గంగమ్మ రాయి నుంచి పసుపు మద్దులను చాటల్లో పెట్టుకొని స్థావరాల వద్దకు చేర్చి పూజలు నిర్వహించే వారని చెబుతున్నారు.ఈ ఏడాది సప్పరాల సంస్కృతిని ఈ తరం పట్టణ వాసులు చూడనున్నారు. గత కొంత కాలంగా ముస్తాబుల మోజులో పరుగులు తీసిన యువకులకు కొంత కాలం నుంచి ముస్తాబులతో పాటు సంప్రదాయాలకు ప్రాధాన్య ఇస్తున్నారు. ప్రతి ఏడాది వివిధ ప్రాంతాల నుంచి కళాకారుల్ని, సినీ కళాకారుల్ని రప్పించి ముస్తాబులు చేసేవారు. ఓ వైపు వర్షం,తుఫాను ప్రకటనలను జారి చేస్తున్నా నిర్వాహకులు ఖాతరు చేయకుండా ముస్తాబులకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి జాతర చాటింపు జరిగింది. అయితే స్థావరాల వద్ద పందిళ్ళు వెలుస్తున్నాయి. మూడు రోజుల పాటు నిర్వహించే గంగమ్మజాతరకు ఎంతో ప్రధాన్యత ఉంది. సాధారణంగా ఏ ప్రాంతంలో అయిన ఒకే గంగమ్మను ప్రతిష్టించి పూజలు నిర్వహించటం ఆనవాయితి. కాని శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మల్ని ఏడు ప్రాంతాల్లో ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తారు. దాంతో కొత్తదనాన్ని సంతరించుకుంది. ఏ ఏడాది కాఏడాది ఏడు గంగమ్మల జాతరలో కొత్త దనం సంతరించు కుంటుంది. జాతర నెల ముందు నుంచే ప్రణాళికలు రూపొందించుకునే వారు భక్తుల బాగసా ్వమ్యం చోటు చేసుకుంది. ఓ వైపు జా తర సన్నాహాలు మరో వైపు తుఫాను.

# 40 ఏళ్లుగా ఏనాడైనా బిసిల గురించి చర్చించారా? - యనమలపై రెడ్డి సుబ్రహ్మణ్యం ఫైర్!

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** టిడిపి సీనియర్ నేత, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడుపై టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం ఫైర్ అయ్యారు. రాజమండ్రిలో కలిసిన విలేఖరులు అడిగిన ప్రశ్నకు సుబ్రహ్మణ్యం బదులిచ్చారు. 40 ఏళ్లుగా రాజకీయంలో ఉన్న యనమల ఏనాడైనా బీసీల గురించి మాట్లాడారా అని ప్రశ్నించారు. బీసీల సమస్యలపై పోరాడారా? కాకినాడ సెజ్‌లో బీసీ రైతులకు అన్యాయం జరుగుతుంటే ముఖ్యమంత్రితో కూర్చొని మాట్లాడొచ్చు కదా అని అన్నారు. యనమల కులాల పేర్లు పెట్టి బహిరంగ లేఖ రాయడం ఎంతవరకు సబబన్నారు. యనమల తనకు పదవి రాలేదని ఇలా లేఖ రాశారని భావిస్తున్నాను అని సుబ్రహ్మణ్యం అన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో అత్యధిక సంఖ్యలో కాపులు, శెట్టి బలిజలు ఉన్నారన్నారు. ఈ వర్గాలకు మంత్రి పదవి కోరుకోవడం సమంజసమని ఇప్పటివరకు శెట్టిబలిజలకు సరైన పదవి రాకపోవటానికి యనమలే కారణమని భావించాల్సి ఉంటుందన్నారు. తెలుగుదేశం పార్టీలో పదవులు అనుభవించి ఇప్పుడు అధికారంలో ఉండి ఇలా బహిరంగ లేఖ రాయడం ఏమాత్రం సరికాదని సుబ్రహ్మణ్యం ఫైర్ అయ్యారు. టిడిపిలో యనమల క్రమశిక్షణ గీత దాటారా లేదా అన్నది మా అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మా యువనేత లోకేష్‌బాబు చూసుకుంటారన్నారు. బీసీలకు ఏ అన్యాయం జరిగిందో ఏ వ్యక్తులు ద్వారా జరిగిందో వివరంగా యనమల సమాధానం చెప్పాలన్నారు. ఏ వ్యక్తులు అన్యాయం చేస్తే ఆ వ్యక్తులు పేర్లు చెప్పాలి గాని ఆ పేర్లు చివర ఆ కులాలను చేర్చొద్దు.

10-12Pg5.qxd OK:10-12Pg5.qxd 1/1/02 6:05 AM Page 1



# ప్రపంచ ఇన్వెస్టర్లకు ఇపుడు భారత్ పెట్టుబడుల కేంద్రం



## రాజస్థాన్ పెట్టుబడుల సదస్సులో ప్రధాని మోడీ

**జైపూర్, డిసెంబరు 9:** ప్రపంచదేశాలనుంచే ఇన్వెస్టర్లు భారత్‌లోపెట్టుబడులు పెట్టేందుకు ఎంతో ఉత్సాహంచూపిస్తున్నారని ప్రధానిమోడీ అన్నారు. ఆయన ది రైజింగ్‌రాజస్థాన్ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ 2024లో పాల్గొని ప్రసంగించారు. తొమ్మిదినుంచి 11వ తేదీవరకూ జరిగే ఈ సదస్సులో సంస్కరించు, పని తీరుపెంచు, పరివర్తన తీసుకురా అన్న మంత్రంగా భారత్ చేసిన అభివృద్ధి ఇపుడు ప్రతిరంగంలోనూ కనిపిస్తోన్నదని అన్నారు. గడచిన పదేళ్లలో భారత్ పదవ పెద్ద ఆర్థిక వ్యవస్థల నుంచి ఐదవ స్థానానికి చేరిందని, గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ మారడంతో ఎగుమతులు రెట్టింపు అయ్యాయన్నారు. ఇక ఎఫ్‌డిఐలు కూడా రెండింతలుపెరిగాయని ఈ సమయంలో దేశంలో ఇన్‌ఫ్రాపై వ్యయాలు రెండు లక్షలకోట్ల నుంచి 12లక్షలకోట్లకు చేర్చినట్లు మోడీ అన్నారు. భారత్ వంటి వైవిధ్యభరితమైన దేశంలోప్రజాస్వామ్యం పరిఢవిల్లడం మనకు పెద్ద ఉపయోగం అని మరికొన్నేళ్లపాటు మనం అత్యంత యువదేశంగా ఉండనున్నామని ఇక్కడే అత్యధిక ,కంగా నైపుణ్యవంతులుండే యువకులు ఉంటారని, ఇది టెక్,డేటా నడిచేది శతాబ్దమని గత పదేళ్లలో ఇంటర్నెట్ వినియోగం నాలుగురెట్లుపెరిగిందన్నారు. ఇక డిజిటల్ చెల్లింపుల్లో భారీగా పుంజుకుందని, స్వాతంత్ర్యం తర్వాత ప్రభుత్వాలు రాజస్థాన్ అభివృద్ధి, సంస్కృతిని నిర్లక్ష్యంచేసాయని, అందుకే ఈ రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. వికాస్‌భీ, విరాసత్‌భీ మంత్రంగా మా ప్రభుత్వం పనిచేస్తోందని రాజస్థాన్‌లోని పరిస్థితులు పెట్టుబడులకు అనుకూలంగా ఉన్నాయని ఇక్కడి ప్రజలు బాగా నేర్చుకుంటారని, భారత్‌లో అతిపెద్ద సోలార్ పార్కుల్లో చాలావరకూ ఇక్కడే ఏర్పాటవుతున్నాయన్నారు. డ్రైపోర్టులకు ఇది అత్యంత అనుకూలమైన ప్రదేశమని రెండు ఎయిర్‌పోర్ట్ కాంప్లెక్స్‌లు కూడా ఏర్పాటు చేసామన్నారు. రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ తొలుతమాట్లాడుతూ ఇప్పటికే రూ.30 లక్షలకోట్ల విలువైన ఎంఓయులు జరిగినట్లు తెలిపారు. అనంతరం వ్యాపారవేత్తలు బిర్లా గ్రూప్ నకు చెందిన కుమార మంగళం బిర్లా, మహీంద్ర అధినేత ఆనంద్‌మహీంద్ర, వేదాంత రిసోర్స్ వ్యవస్థాపకులు అనిల్ అగర్వాల్ ప్రసంగించారు.

# రాయితీలకంటే ఆ రెండుదేశాలు విలీనమే మేలు

## అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్, డిసెంబరు 9:** రెండుదేశాలకు అమెరికా భారీ రాయితీలు ఇవ్వడం కంటే ఆ రెండుదేశాలు అమెరికాలో విలీనం కావడం మంచిదని అమెరికాకు కాబోయే కొత్త అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ అన్నారు. కెనడా, మెక్సికో దేశాలకు భారీ ఎత్తున రాయితీలు ఇవ్వడం కంటే ఆరెండు అమెరికా రాష్ట్రాలయితే సరిపోతుందని అన్నారు. కెనడాకు ఏటా 100 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో ఎనిమిదిలక్షలకోట్లకుపైగా రాయితీలు ఇస్తున్నామని, ఇక మెక్సికోకు అయితే 300 బిలియన్ డాలర్లు అంటే 24 లక్షలకోట్లు సబ్సిడీలు ఇస్తున్నామని ఆయన చెపుతూ మనం ఆదేశాలకు ఎందుకు రాయితీలివ్వాలి ఆరెండుదేశాలు అమెరికాలో రెండు రాష్ట్రాలుగా విలీనం అయితే మంచిది కదా అని ట్రంప్ అన్నారు. అక్రమ వలసదారులను కట్టడిచేయకపోతే కెనడా, మెక్సికో దిగుమతులపై భారీ సుంకాలు విధిస్తానని గతంలోనే హెచ్చరించారు. ఈ క్రమంలోనే కెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడో ఫ్లోరిడాకు వచ్చి ట్రంప్‌తో సమావేశం అయ్యారు. ఆ సమయంలో టారిఫ్‌లు సబ్సిడీలు అంశం చర్చకు వచ్చింది. వలసలు డ్రగ్స్ అక్రమ రవణా కట్టడి చేయడంలో విఫలం అయితే కెనడా అమెరికా 51వ రాష్ట్రంగాచేరాలని ఆయన ట్రూడోకు చురకలు అంటించినట్లు తేలింది. అమెరికాలోకి వస్తున్న అక్రమ వలసదారులగురించి ట్రంప్ స్పందించారు. అధికారం చేపట్టిన తొలిరోజు నుంచే పుట్టకతో సంక్రమించే పౌరసత్వ అంశంపై దృష్టిసారిస్తానని చెప్పారు. జాతీయ అత్యయిక స్థితి తరహాలో వచ్చే నాలుగేళ్లలో అక్రమ వలసదారులను దేశం దాటిసానతనన్నారు. డ్రీమర్ ఇమ్మిగ్రెంట్స్ పరంగా ఒక ప్రత్యేక ఒప్పందం కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తానన్నారు. తాను అధికారంలోకి వచ్చిన తొలిరోజే క్యాపిటల్ భవనంపై దాడికేసును ఎదుర్కొంటున్నట్లు 900 మందికి క్షమాబిక్షపెడ్తానని ట్రంప్ అన్నారు. 2020 జరిగిన ఎన్నికల్లో ట్రంప్ ఓటమి తర్వాత 2021 జనవరి 6న ఆయన మద్దతుదారులు క్యాపిటల్ భవనంపైకి దూసుకొచ్చి దాడిచేసిన సంగతి తెలిసిందే. తన మద్దతుదారులపై కేసు దర్యాప్తులో అవినీతి జరిగిందని ఆయన ఆరోపించారు.



# అవినీతి ఆరోపణల కేసులో.. తొలిసారి బోనెక్కనున్న ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు

**జెరూసలేం, డిసెంబరు 9:** గాజాపై యుద్ధం కొనసాగిస్తున్న ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు యుద్ధనేరాల అభియోగాలపై అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు నుంచి అరెస్టు వారెంట్ ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయనకు మరో ఇబ్బందికర పరిణామం ఎదురుకానుంది. స్వదేశంలో అవినీతి ఆరోపణలకు సంబంధించిన కేసుల్లో ఆయన తొలిసారి న్యాయస్థానం బోనెక్కనున్నారు. వీటి విచారణ మంగళవారం మొదలుకానుంది. దీంతో నేరారోపణలు ఎదుర్కొంటున్న తొలి ఇజ్రాయెల్ ప్రధానిగానూ నిలవనున్నారు. మోసం, నమ్మకద్రోహం, అవినీతి ఆరోపణలు మూడు వేర్వేరు వ్యవహారాలకు సంబంధించి మంగళవారం నుంచి న్యాయస్థానంలో విచారణ మొదలు కానుంది. అయితే, గతంలో వచ్చిన ఆరోపణలను నెతన్యాహు ఖండించారు. దశాబ్దాల రాజకీయ ప్రస్థానం, అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతలు కలిగిన నేతగా పేరొందిన ఆయన అవినీతి ఆరోపణలు కేసులో కోర్టు బోను ఎక్కనుండటం కీలకంగా మారింది.

**భూగర్భ ఛాంబర్‌లో..** ప్రస్తుతం గాజా యుద్ధం కొనసాగుతుండటం, హెజ్‌బొల్లాతో కాల్పుల విరమణ ఒప్పందం వంటి కారణాలతో అవినీతికి సంబంధించిన కేసుల విచారణను ఆలస్యం చేసేందుకు నెతన్యాహు యత్నించారు. కానీ, డిసెంబరు 10 నుంచి విచారణ మొదలుపెట్టాలని న్యాయమూర్తులు ఆదేశించడంతో ఆయన న్యాయస్థానంలో హాజరుకాక తప్పని పరిస్థితి నెలకొంది. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా టెల్‌అవీవ్ కోర్టులోని భూగర్భ ఛాంబర్‌ను ఎంచుకున్నట్లు సమాచారం. నెతన్యాహుపై విచారణ మొదలుకానుండటం ఆయన సన్నిహితుల్లోనూ ఆందోళనలను రేకెత్తిస్తోంది.

కీలక దస్త్రాలు, రహస్య సమాచారం లీక్‌కు సంబంధించిన వివిధ కేసుల్లో ప్రధాని సలహాదారులు ఆరోపణలు ఎదుర్కొంటుండటంతో వారిలోనూ భయాలు మొదలైనట్లు తెలుస్తోంది. ఈ కేసులతో ప్రధానికి నేరుగా సంబంధం లేనప్పటికీ ఇవీ ఆయన ప్రతిష్ఠను దెబ్బతీసేవేననే వాదన వినిపిస్తోంది. ఇదిలా ఉంటే తనకు అనుకూలంగా కవరేజీ ఇచ్చేందుకు గాను కొన్ని మీడియా సంస్థలకు సాయం చేయడంతోపాటు ఓ హాలీవుడ్ ప్రొడ్యూసర్ నుంచి ఖరీదైన బహుమతులు తీసుకొని అతడికి ప్రయోజనం చేకూర్చారని నెతన్యాహుపై ఆరోపణలు వచ్చాయి. వీటికి సంబంధం 2020లోనే విచారణ మొదలైంది.

# ఆప్ రెండోజాబితాలో మాజీ డిప్యూటీ సిఎం సిసోడియా



**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** ఢిల్లీ అసెంబ్లీకి వచ్చే ఏడాది తొలినాళ్లలోనే ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇప్పటికే తొలి జాబితాను విడుదలచేసిన ఆమ్ ఆద్మీపార్టీ తాజాగా రెండోజాబితాకూడా విడుదలచేసింది మాజీ డిప్యూటి సిఎం మనిశ్ సిసోడియా పేరును ప్రకటించారు. అయితే ఆయన ఎప్పుడూ పోటీచేసే పటపడ్ గంజ్ స్థానంనుంచి కాకుండా జంగ్‌పురానుంచి పోటీ చేయడం గమనార్హం. ఎన్నోఏళ్లుగా ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ఆస్థానంనుంచి ఇటీవల ఆప్‌లోచేసిర ప్రముఖ యుపిఎస్‌సికోచ్ అవధ్ ఓఝా పోటీచే యనున్నారు. మనీలాండరింగ్‌తో ముడిపడిన ఢిల్లీమద్యం కుంభకోణం కేసులో 17 నెలలుగా తీహార్‌జైలులో ఉన్న సిసోడియా ఆగస్టులో విడుదలయ్యారు. మద్యంకుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొని జైలుకువెళ్లి వచ్చిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌ప్రజలు మళ్లీ తనకు విశ్వసనీయత సర్టిఫికేట్ వచ్చేవరకూ సీఎం పదవిలో ఉండబోనని కొన్ని నెలలక్రితం ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన సీఎం పదవికి రాజీనామాచేసి రానున్న ఎన్నికలకోసం పార్టీని ముందుకు నడిపిస్తున్నారు. ఆప్‌నేత అతిశి ఢిల్లీకిసీఎంగా ఉన్న సంగతి తెలిసిందే. ఢిల్లీమంత్రిగా పనిచేసిన కైలాశ్ గెహ్లోత్ ఇటీవలే బిజెపిలో చేరిపోయారు.




# శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల బిల్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** ఒకదేశం ఒకే ఎన్నిక విధానంపై కేంద్రం మరో అడుగు ముందుకు వేసిందని తెలుస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు శీతాకాలసమావేశాల్లోనే ఇందుకు సంబంధించిన బిల్లునుప్రవేశపెట్టే అవకాశం ఉందని బిజెపినేతలు చెపుతున్నారు. ఆ తర్వాత ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి సిఫారసుచేసే సూచనలున్నాయి. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సంబంధించి మాజీరాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ రూపొందించిన నివేదికను కేబినెట్ ఇటీవలే ఆమోదించింది. సుప్రీంకోర్టుమాజీ ప్రధాన న్యా యమూర్తులు, హైకోర్టున్యాయమూర్తులతోసహా 32 పార్టీలు పలువురుప్రముఖులు దీనిని సమ ర్థించారు. 18 రాజ్యాంగసవరణలను ప్యానల్ సిఫారసు చేసింది.ఇదిలా ఉంటే ఈశీతాకాల సమావేశాల్లోనే వక్ఫ్‌చట్టసవరణ బిల్లుతోసహా పలు బిల్లులను కేంద్రంప్రవేశపెట్టాల్సి ఉంది. వాటితోపాటే జమిలి ఎన్నికల బిల్లును కూడా ప్రవేశపెట్టేందుకు కసరత్తులు పూర్తి చేసినట్లు సమాచారం.

# విదేశీ శక్తులు వస్తే మనం లాలీపాప్‌లు తింటుకూర్చుంటామా?

## బంగ్లాదేశ్ నేతల వ్యాఖ్యలపై మండిపడిన మమత



**కోల్‌కత్తా, డిసెంబరు 9:** బంగ్లాదేశ్‌లోని కొందరు నాయకులుచేస్తున్న వ్యాఖ్యలపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తంచేసారు. విదేశీ శక్తులు ఆక్రమణకు వస్తే భారతీయులేమైనా లాలీపాప్‌లు తింటూ కూర్చుంటారా అని అన్నారు. పశ్చిమబెంగాల్, బీహార్, ఒడిశాలపై తమకు హక్కు ఉందంటూ బంగ్లాదేశ్‌నేషనలిస్ట్‌పార్టీనేతలు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగాపరిగణించిన దీదీ తీవ్రస్థాయిలో ధ్వజమెతానతరు. బెంగాల్ అసెంబ్లీలో మమతా బెనర్జీ మాట్లాడుతూ కొందరు బంగ్లాదేశ్ నాయకులుచేస్తున్న వ్యాఖ్యలుప్రస్తావించారు. కేంద్రం తీసుకునే ఎటువంటి నిర్ణయానికైనా పశ్చిమబెంగాల్ కట్టుబడి ఉందన్నారు. ఇదే సమయంలో బంగ్లాలో కొందరుచేసే రెచ్చగొట్టే ప్రకటనలకు స్పందించవద్దని సంయమనం పాటిస్తూ ప్రశాంతంగా ఉండాలని రాష్ట్రప్రజలకు విజ్ఞప్తిచేసారు. మనదేశ విదేశాంగ కార్యదర్శి బంగ్లాదేశ్‌లో ఉన్నారని, ఇక్కడున్నవారు అనవసరంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దన్నారు. బంగ్లాదేశ్‌లోని మైనార్టీలపై జరుగుతున్న దాడులు అక్కడినేతల వ్యాఖ్యలను మన రాష్ట్రంలో ఇమామ్‌లు కూడా ఖండించారని గుర్తుచేసారు. అక్కడ పరిస్థితులు దిగజారితే మన బంధువులు మిత్రులపైనా ప్రభావం పడుతుందని, అందుకే వ్యాఖ్యలు చేసే సమయంలో సంయమనం పాటించాలని కోరారు. రాష్ట్రంలో పరిస్థితులు దిగజారకుండా ఉండేందుకు అందరం కలిసి పనిచేయాలని బెనర్జీ అన్నారు. బెంగాల్, బీహార్,ఒడిశాలపై తమ దేశానికి చట్టబద్ధ హక్కులు ఉన్నాయంటూ ఇటీవల ఢాకాలో జరిగిన సభలో బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీనేతలు వెల్లడించడం చర్చకు దారితీసింది. భారత విదేశాంగ నిబం ధనలను రాష్ట్రప్రభుత్వం, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ విధిగా పాటిస్తుందని చెప్పారు. బంగ్లాదేశ్‌లో నెలకొన్న ఉద్రిక్తపరిస్థితుల నేపథ్యంలో అక్కడి విదేశాంగ కార్యదర్శి మహ్మద్ జషీముద్దీన్ సలహాదారు తౌహిద్ హుస్సేన్‌లతో భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా హిందువులు మైనార్టీలభద్రతపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తంచేసారు. చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టుసహా భారత సరిహద్దుల్లో బంగ్లా దళాలు డ్రోన్ల మొహరించడంపైనా మాట్లాడామని భేటీ తర్వాత చెప్పారు.

# జార్జ్ సోరోస్ ఫౌండేషన్ నుంచి నిధులు పొందిన సంస్థతో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీకి అనుబంధం

## తీవ్రంగా ఆరోపించిన బిజెపి



**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** ఫోరం ఆఫ్ ది డెమోక్రటిక్ లీడర్స్ ఇన్ ఆసియా పసిఫిక్ ఫౌండేషన్‌కు సహ అధ్యక్షురాలిగా ఉన్న కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీకి, జార్జ్‌సోరోస్ ఫౌండేషన్ నుంచి నిధులు పొందిన సంస్థకు సంబంధం ఉందని బిజెపి ఆరోపించింది. కశ్మీర్ ఒక స్వతంత్ర రాజ్యంగా ఉండాలన్న ఆలోచనకు ఈ ఫౌండేషన్ మద్దతు తెలిపిందని, భారత అంతర్గత రాజకీయాలను ప్రభావితం చేయడానికి విదేశీ సంస్థలు ప్రయత్నిస్తున్నాయని చెప్పడానికి ఇదో ఉదాహరణ అని ఎక్స్ వేదికగా విరుచుకు పడింది. రాజీవ్‌గాంధీ ఫౌండేషన్‌కు సోనియా గాంధీ నేతృత్వం వహించడం జార్జ్‌సోరోస్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యానికి దారితీసిందని తెలిపింది. పారిశ్రామికవేత్త అదానీ విషయంలో లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీ నిర్వహించిన విలేకరుల సమావేశాన్ని ఈ సంస్థ ప్రత్యక్ష ప్రసారం చేసింది. ఇది వారి బలమైన బంధాన్ని చాటుతోంది. జార్జిసోరోస్ తమకు పాత మిత్రుడని కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ బాహాటంగానే చెప్పారు అని గుర్తుచేసింది. భారత అంతర్గత రాజకీయాల్లో తాము వేలు పెట్టడం లేదని అమెరికా తోసిపుచ్చినా బిజెపి ఎంపి నిశికాంత్ దుబె మరిన్ని ఆరోపణలు చేశారు. ఈ అంశంపై రాహుల్‌గాంధీకి సోమవారం లోక్‌సభలో 10 ప్రశ్నలు సంధిస్తాం. వ్యవస్థీకృత నేరాలు, అ వి నీ తి ని నివేదించే ప్రాజెక్టు అనే మీడియా పోర్టల్, హంగేరియన్, అమెరికన్ వ్యాపారవేత్త తో కుమ్మక్కయి దేశ ఆర్థిక రంగాన్ని నా శ న ం చే ని మోడీ ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాలు చేయడానికి ప్రయత్నిస్తోంది. ఈ విషయంలో అమెరికా దౌత్యకార్యాలయం వివరణను మళ్లీమళ్లీ చదివాను. ఒసిసిఆర్‌పి సంస్థకు అమెరికా ప్రభుత్వం నుంచి, సోరోస్ ఫౌండేషన్ నుంచి నిధులు అందుతాయని అది స్పష్టం చేస్తోంది అని ఎక్స్‌లో ఆరోపించారు.

అగ్రరాజ్యంపై బిజెపి ఆరోపణలు ఆ పాఈర్టీ నేతల కుటిల మనస్తత్వాలను తెలియచేస్తున్నాయని కాంగ్రెస్‌సీ నియర్‌నేత శశి థరూర్ విమర్శించారు. ఇలాంటి ప్రవర్తన భారత్‌కు ఇబ్బందికరంగా మారొచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యం, దౌత్యం అంటే బిజెపికి అర్థం కాదని, చిల్లర రాజకీయాలకు ఆ పార్టీ పాల్పడుతోందని అన్నారు.



# ఏకగ్రీవం కానున్న మహారాష్ట్ర స్పీకర్ రాహుల్ నర్వేకర్ ఎన్నిక

**ముంబయి, డిసెంబరు 9:** మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా బిజెపికి చెందిన రాహుల్ నర్వేకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు రంగం సిద్ధం అయింది. నర్వేకర్ ఆదివారం సీఎం ఫడ్నవిస్, డిప్యూటీ సిఎంలు షిండే, అజిత్‌లతోకలిసి అసెంబ్లీ కార్యదర్శి జితేంద్ర భోలెకు నామినేషన్ పత్రాలు అందించారు. స్పీకర్‌పదవికి పోటీ పడరాదన్న మహావికాశ్ అఘాడి నిర్ణయంతో నర్వేకర్ ఎన్నిక ఏకగ్రీవంకానుంది. అసెంబ్లీలో బలపరీక్ష అనంతరం స్పీకర్ ఎన్నికపై నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించనున్నారు. ప్రత్యేక సమావేశంలో గవర్నర్ సిపి రాధా కృష్ణన్, శాసనసభ, శాసనమండలి సభ్యులతో జరిగే ఉమ్మడి సమావేశంలో ప్రసంగిస్తారు. ప్రోటోకాల్ ప్రకారం డిప్యూటి స్పీకర్‌పదవిని తమ కూటమిలోని పార్టీలకు వదిలేయాలని ఎంవిఎ నేతలు ఆదివారం సీఎం ఫడ్నవిస్‌ను కలిసి కోరారు. ప్రతిపక్షనేత పదవిని కూడా ఇవ్వాలని వారన్నారు.కాగా స్పీకర్ నర్వేకర్ కొలాబా నుంచి ఎన్నికయ్యారు. నర్వేకర్ గత 14వ అసెంబ్లీ స్పీకర్‌గా రెండున్నరేళ్లపాటు కొనసాగారు.ఆ సమయంలో శివసేన, ఎన్సీపీ చీలిక వర్గాల వ్యవహారంపై మహాయుతి ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించారన్న విమర్శలు ఎదుర్కొన్నారు.

# బంగ్లాదేశ్‌కు భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ

## ఉద్రిక్తతల నేపథ్యంలో కీలకాంశాలపై చర్చలు



**ఢాకా, డిసెంబరు 9:** ద్వైపాక్షిక సంబంధాల్లో ఉద్రిక్తతలు తలెత్తడంతో చర్చలు జరిపేందుకు భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిశ్రి బంగ్లాదేశ్‌కు వెళ్లారు. ఆ దేశ విదేశాంగ శాఖ కార్యదర్శి మహమ్మద్ జషీముద్దీన్‌తో ఆయన కీలక అంశాలను చర్చించే అవకాశం ఉంది. సోమవారం ఉదయం భారత వాయుసేన విమానంలో విక్రమ్ ఢాకా చేరుకున్నారు. బంగ్లాదేశ్‌లో ఆయనకు విదేశాంగ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి స్వాగతం పలికారు. ఆ తర్వాత మిశ్రి-మహమ్మద్ జషీముద్దీన్‌లు చర్చలు జరిపారు.


ఇక ఈ పర్యటనలో భాగంగానే మిశ్రి బంగ్లాదేశ్ తాత్కాలిక విదేశాంగ మహమ్మద్ తౌహిద్ హోస్సానితో చర్చలు జరపనున్నారు. అదే సమయంలో ఆ దేశ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనుస్‌తో కూడా ఫోన్‌కాల్‌లో మర్యాదపూర్వకంగా మాట్లాడనున్నారు.

బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా దేశం విడిచి వెళ్లిన తర్వాత బంగ్లాలో హిందూ మైనారిటీలపై దాడులు తీవ్రమైన వేళ మిశ్రి పర్యటన చోటుచేసుకోవడం గమనార్హం. ముఖ్యంగా ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టుతో పరిస్థితి మరింత దిగజారింది. ఆయనకు న్యాయ సాయం అందించడంపై కూడా ఆందోళనలు నెలకొన్నాయి. దీనికి నిరసనగా పశ్చిమబెంగాల్, త్రిపుర రాష్ట్రాల్లో బంగ్లాదేశ్ దౌత్య కార్యాలయాల వద్ద ఆందోళనలు జరిగాయి. ఇటీవల త్రిపురలోని అగర్తలాలో ఉన్న బంగ్లాదేశ్ అసిస్టెంట్ హైకమిషనర్ కార్యాలయం ముందు వందల మంది ప్రజలు ఆందోళనకు దిగారు. ఆ ఆఫీస్‌ను బంద్ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ ఇద్దరు దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించింది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వీరిద్దరూ ఢాకా నుంచి పని చేయాలని సూచించినట్లు సమాచారం. దీంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగి నట్లయింది. కోల్‌కతాలోని డిప్యూటీ హైకమిషనర్ షిక్దార్ మహమ్మద్ అష్రఫుల్ రహ్మాన్, అగర్తలలోని అసిస్టెంట్ హైకమిషనర్ ఆరిఫ్ మహమ్మద్‌ను రీకాల్ చేసిన విషయం తెలిసిందే. ఈ అంశం కూడా మిశ్రి పర్యటనలో చర్చకు వచ్చే అవకాశం ఉంది. అంతేకాదు.. బంగ్లాదేశ్ దళాలు భారత సరిహద్దుల్లో డ్రోన్ల మోహరింపు తదితర అంశాలపై ఇరువర్గాలు తమ అభిప్రాయాలను పంచుకొనే అవకాశం ఉంది.

# ఢిల్లీలో స్కూళ్లకు బాంబు బెదిరింపు

## తనిఖీలు చేపట్టిన అధికారులు



**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి పాఠశాలలకు బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలంరేపింది. దాదాపు 40కిపైగా స్కూళ్లకు ఈ తరహా బెదిరింపు ఇ మెయిళ్ల వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆయా స్కూళ్లలో తనిఖీలు చేపట్టారు. ముందుజాగ్రత్త చర్యగా విద్యార్థులను ఇళ్లకు పంపించేశారు. ఆర్కేపురంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పశ్చిమవిహార్‌లోని జిడి గోయెంకా స్కూళ్లకు సోమవారం ఉదయం బెదిరింపు ఇ మెయిల్ వచ్చింది. మరికొన్ని పాఠశాలలకు నిన్న అర్ధరాత్రే ఈ బెదిరింపులు వచ్చినట్లు ఢిల్లీ పోలీసులు గుర్తించారు. పాఠశాలల ఆవరణలో పేలుడు పదార్థాలను అమర్చామని, వాటిని పేల్చకుండా ఉండాలంటే 30వేల డాలర్లు ఇవ్వాలని ఆగంతకులు బెదిరించినట్లు తెలిపారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు డాగ్ స్క్వాడ్, బాంబు నిర్వీర్యదళంతో ఆయా స్కూళ్లకు వెళ్లి ముమ్మర తనిఖీలు చేపట్టారు. ప్రస్తుతానికి ఎక్కడా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదని పోలీసులు తెలిపారు. మెయిల్ వచ్చిన ఐపి అడ్రస్‌ను గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఏడాది ఆరంభం నుంచి ఢిల్లీ, ఇతర ప్రాంతాల్లో పాఠశాలకు పలుమార్లు బాంబు బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే. ఇక, అక్టోబర్‌లో రోహిణి ప్రాంతంలోని ఓ సిఆర్పీఎఫ్ స్కూల్ బయట బాంబు పేలుడు చోటుచేసుకోవడం తీవ్ర కలకలం రేపింది.

# విత్తన ధృవీకరణ సంస్థలో రూ.10 కోట్ల ఘరానా మోసం

## కీలకసూత్రధారి ఆఫీసు బంట్రోతు

**భోపాల్, డిసెంబరు 9:** మధ్యప్రదేశ్‌లో ఓ ఘరానా మోసంచోటుచేసుకుంది. మధ్యప్రదేశ్ సీడ్‌సర్టిఫికేషన్ ఏజెన్సీ కార్యాలయంలో బంట్రోతుగా పనిచేసే బ్రిజేంద్రదాస్ నామ్‌దేవ్ అనే వ్యక్తి మరో ఐదుగురి సాయంతో రూ.10 కోట్ల కుంభకోణానికి ప్రయత్నించాడు. పోలీసులు తెలిపిన వివరాలప్రకారం నిందితులు తొలుత బ్రిజేంద్రను ప్యూన్‌గా కాకుండా డ్రాయింగ్; డిస్బర్సింగ్ అధికారిగా చూపించి బ్యాంకుల్లో పనిచేస్తున్న మరికొందరు నిందితుల సాయంతో విత్తన ధృవీకరణ విభాగానికి సంబంధించిన నకిలీ పత్రాలు డాక్యుమెంట్లను చూపించి రూ.10 కోట్లను ఆతడి అకౌంట్‌కు ట్రాన్స్ ఫర్ చేసారు. అనంతరం ఆమొత్తాన్ని 50 వేరువేరు ఖాతాలకు బదిలీచేసి ఆ నగదుతో ప్రభుత్వంనుంచి లబ్ధి పొందేందుకు భూముల కొనుగోలుకు యత్నించారు. ప్రభుత్వ జాతీయ పశుసంవర్థక పథకం కిందక ఒనుగోలుచేసిన భూమిలో ప్రాజెక్టులు ప్రారంభించి ఈపథకం ద్వారా వచ్చే సబ్సిడీని పొందాలని ప్లాన్‌చేసారు. శాఖాపరమైన ఇబ్బందులు రాకుండా నకిలీ దస్త్రాలు, సీళ్లసైతం తయారుచేసారు. వారిపథకం బెడిసికొట్టడంతో ప్యూన్‌తోసహా ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్టుచేసారు. విత్తన ధృవీకరణ అధికారి సుఖ్‌దేవ్‌ప్రసాద్ అహిర్వార్‌కు అనుమానం రావడంతో పోలీసులకు ఫిర్యాదుచేసాడని, దీనితో ఈ కుంభకోణం బయటకు వచ్చిందని అన్నారు.



ప్రధాన నిందితుడైన బ్రిజేంద్రదాస్ నామ్‌దేవ్ నాలుగు నెలలకిందటే పథకరచన చేసాడని, పోలీసులు పేర్కొన్నారు. నిందితుల బ్యాంకు ఖాతాలను స్తంభింపచేసామని, వారి వద్ద ఉన్న నకిలీపత్రాలు, భూములను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసలు తెలిపారు.

## చెన్నై నుంచి బయలుదేరిన విమానంలో సాంకేతిక లోపం..

# అత్యవసరంగా దారి మళ్లించిన పైలట్



**చెన్నై, డిసెంబరు 9:** చెన్నై నుంచి కొచ్చి బయలుదేరిన ఓ ప్రైవేటు విమానాన్ని సాంకేతిక లోపం కారణంగా అత్యవసర ల్యాండింగ్ చేసినట్లు చెన్నై విమానాశ్రయం అధికారులు పేర్కొన్నారు. సోమవారం తెల్లవారుఝామున 117 మంది ప్రయాణికులతో చెన్నై నుంచి కొచ్చి బయలుదేరిన ఓ ప్రైవేట్ విమానంలో సాంకేతికలోపాన్ని గుర్తించిన పైలట్ తిరిగి చెన్నైకి దారి మళ్లించారని తెలిపారు. ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారని మరో విమానంలో వారిని తమ గమ్యస్థానానికి పంపనున్నామన్నారు. మరో ఘటనలో ఢిల్లీ నుంచి షిల్లాంగ్ వెళుతున్న స్పైస్‌జెట్ విమానంలోనూ సాంకేతికలోపం తలెత్తినట్లు అధికారులు వెల్లడించారు. విమానాన్ని అత్యవసరంగా పట్నాలోని జయప్రకాశ్ నారాయణ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేసినట్లు తెలిపారు. ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామన్నారు.



# బంగ్లాదేశ్‌లో చిన్మయ్ కృష్ణదాస్‌పై మరో కేసు

**ఢాకా, డిసెంబరు 9:** ఇస్కాన్ ప్రచారకర్త, ప్రముఖ హిందూ నాయకుడు చిన్మయ్ కృష్ణదాస్‌పై బంగ్లాదేశ్‌లో మరో కేసు నమోదైంది. ఆయనతోపాటు వందలాది మంది అనుచరులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇప్పటికే దేశద్రోహం ఆరోపణలపై కృష్ణదాస్‌ను పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తాజాగా హెఫాజాత్-ఎ-ఇస్లామ్ కార్యకర్త ఇనాముల్ హక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయినట్లు బంగ్లా మీడియా వర్గాలు వెల్లడించాయి. గత నెల 26న చిట్టగాంగ్ కోర్టు ప్రాంగణంలో సంప్రదాయ దుస్తులు ధరించినందుకు చిన్మయ్ కృష్ణదాస్, ఆయన అనుచరులు తనపై దాడి చేశారని ఇనాముల్ హక్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో తన కుడి చేయి విరిగిందని, తలకు తీవ్రమైన గాయాలయ్యాయని తెలిపాడు. దాడిలో తీవ్ర గాయాలపావడంతో నాటి నుంచి చికిత్స పొందుతున్నానని, తాజాగా డిశ్చార్జ్ కావడంతో నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేశాడని ఆ కథనాలు వెల్లడించాయి. కృష్ణదాస్‌ను ప్రధాన నిందితుడిగా పేర్కొన్నాడని, 164 మంది గుర్తించబడిన వ్యక్తులు, మరో 500 మంది వరకు గుర్తుతెలియని వ్యక్తులను నిందితులుగా పేర్కొన్నట్లు తెలిపాయి.

దేశద్రోహం ఆరోపణలపై చిన్మయ్ కృష్ణదాస్ బ్రహ్మచారిని బంగ్లాదేశ్ పోలీసులు గత నెల 26న అరెస్టు చేసి జైలుకు పంపారు. ఆయన అరెస్టును నిరసిస్తూ వేలాది మంది హిందువులు ఆందోళనకు దిగారు. నిరసన తెలుపుతున్న హిందువులపై పోలీసులు కాల్పులు జరపడం ఉద్రిక్తతకు దారి తీసింది. హిందూ సంస్థ సమ్మిళిత సనాతన నేత అయిన బ్రహ్మచారిని హజ్రత్ విమానాశ్రయ సమీపంలో అరెస్టు చేసి, అనంతరం చిట్టగాంగ్‌కు తీసుకువచ్చారు. అక్టోబరు 25న బ్రహ్మచారి ఒక ర్యాలీ సందర్భంగా జాతీయ జెండాను అవమానపర్చారంటూ మాజీ ప్రధాని, బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ నేత ఖలీదా జిలా ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయనపై దేశద్రోహం కేసు నమోదైంది.

# రైతు ప్రయోజనాల కోసం 72 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

(మొదటి పేజీ నుంచి)

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్, శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని రైతులకు ఇబ్బంది కలగకుండా కనీస మద్దతు ధరకు తక్కువ కాకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాల కోసం 72 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసామని, ఒక్కో కేంద్రానికి ముగ్గురు చొప్పున తాత్కాలిక సిబ్బందిని నియమించామని వివరించారు. కంప్యూటరీకరణ, ట్రాక్ షీట్లు, మిల్లులకు ధాన్యం తరలింపు, తేమ శాతం తెలుసుకోవడంపై సిబ్బందికి అవగాహన కల్పిస్తూ, శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. రైతులు వారికి నచ్చిన మిల్లులకు ధాన్యం ఇచ్చుకోవచ్చని వివరించారు. శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ దళారులు, మధ్యవర్తులు, ప్రైవేట్ వ్యాపారులను నమ్మి మోసపోవద్దని రైతులను కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా సమస్యలు తలెత్తితే జిల్లా కలెక్టర్ కార్యాలయం, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరుకు ఫిర్యాదు చేయాలని సూచించారు. జిల్లాలో రైతుల సౌకర్యార్థం కంట్రోల్ రూమును కూడా ఏర్పాటుచేసినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు చేయుటకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ డెయిరీలో పర్యటించిన సభా సంఘం

## డెయిరీ కార్యకలాపాలు, ఆర్థిక వ్యవహారాలపై ఆరా

## జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో భేటీ




**విశాఖపట్నం, డిసెంబర్, 09, ప్రభాతవార్త**

విశాఖ డెయిరీ కార్యకలాపాలు, ఆర్థిక వ్యవహారాలపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విచారణ చేసే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ ఇటీవల నియమించిన సభా సంఘం సోమవారం తొలిసారి విశాఖపట్టణంలో పర్యటించింది. సభా సంఘం ఛైర్మన్ జ్యోతుల నెహ్రూ, సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, వెలగపూడి రామకృష్ణబాబు, పల్లా శ్రీనివాసరావు, గౌతు శిరీష, ఆర్.వి.ఎస్.కె.కె. రంగారావు (బేబీ నాయన), దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు)లు ముందుగా విశాఖ డెయిరీ ఛైర్మన్ ఛాంబర్లో ఆ సంస్థ ఎండీ ఎస్.వి. రమణ, పలువురు డైరెక్టర్లతో భేటీ అయ్యారు. వివిధ అంశాలపై ఆరా తీశారు. సొసైటీగా ఉన్న సంస్థ మాక్స్(మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ)గా తర్వాత కంపెనీగా ఎలా మారిందనే కోణంలో పూర్తి సమావేశం జరగ్గా ఆ సంస్థ ఎండీను విచారించారు. విశాఖ డెయిరీ సందర్శన అనంతరం సభా సంఘం స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సమక్షంలో వివిధ విభాగాల జిల్లా అధికారులతో భేటీ అయ్యింది. డెయిరీ నిర్వహణలో భాగస్వామ్యం కలిగిన ఆయా శాఖల అధికారులను సభ్యులు పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. సొసైటీ నుంచి కంపెనీ వరకు మారిన క్రమంలో డెయిరీ యాజమాన్యం అనుసరించిన నిబంధనలు, ఇప్పటి వరకు ఉన్న కోర్టు కేసులు, వాటి తాజా పరిస్థితి గురించి ఆరా తీశారు.

# వార్తకు స్పందన..

## ఎట్టకేలకు గాంధీ విగ్రహం ఏర్పాటు..

**వార్త ప్రభావం**



**ఎలమంచిలి, డిసెంబర్, 09, ప్రభాతవార్త**

మండలంలోని జంపపాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాత్మా గాంధీ విగ్రహం శిథిలావస్థ చేరుకోవడంతో వార్తా దినపత్రికలో " మహాత్మ మమ్మల్ని మన్నించు" అనే శీర్షికతో వార్త ప్రచురితమైంది. మహాత్మా గాంధీ విగ్రహం శిధిలావస్థలో ఉండటాన్ని వార్తాపత్రికలో ప్రచురితమైంది. ఈ కథనంపై అధికారులు ఎట్టకేలకు స్పందించారు. గ్రామంలో విగ్రహం దాంతో కోసం అన్వేషణ జరిపారు. జంపపాలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మహాత్మా గాంధీ పాత విగ్రహం తీసి కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు ఎల్లపు సోములు జ్ఞాపకార్థం కుమారుడు ఎల్లపు వెంకట సూర్య అప్పారావు వారి కుటుంబ సభ్యులు మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవకీ నాయుడు, కర్రి పరమేశ్వరరావు, ఎస్ కనకారావు, ఎం నానాజీ, ఆడారి సత్తిబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విగ్రహదాతలకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# విఎంఆర్డిఏ ప్రజాదర్బార్‌కి విశేష స్పందన

## గతంతో పోలిస్తే పెరిగిన అర్జీలు

## ఫిర్యాదులు స్వీకరించిన విఎంఆర్డిఏ ఛైర్మన్, కమిషనర్

**విశాఖపట్నం, డిసెంబర్, 09, ప్రభాతవార్త**

విఎంఆర్‌డిఎ ఛైర్మన్‌గా భాద్యతలు చేపట్టిన ఎం.వి.ప్రణవ్‌గోపాల్ నేతృత్వంలో ప్రారంభించిన ప్రజాదర్బార్‌కి విశేష స్పందన లభించింది. గతవారంలో కంటే ఎక్కువగా భాదితులు పాల్గొని తమ అర్జీలు అందజేశారు. వాటిని స్వీకరించిన విఎంఆర్‌డిఎ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్, విఎంఆర్‌డిఎ కమిషనర్ విశ్వనాథన్ అర్జీదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యకు తెలుసుకున్నారు. వారి అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి బాధితులిచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాదర్బార్‌కి వచ్చిన అర్జీల పరిష్కరించటంలో అలసత్వం వహించవద్దని సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కి 16 మంది భాదితులు పాల్గొని అర్జీలు ఇచ్చారు. వాటిలో ఇంజినీరింగ్ -2, ప్లానింగ్ -5, రెవెన్యూ -5 మిగిలినవి ఇతర విభాగాలకు చెందినవి ఉన్నాయి. ప్రజా దర్బార్ కి విఎంఆర్‌డిఎ జాయింట్ కమిషనర్ కె రమేష్, ఇతర విభాగ అధిపతులు భవాని శంకర్, శిల్ప, హరిప్రసాద్, శివాని, వేణుగోపాల్, పరిపాలన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. విఎంఆర్‌డిఎకి చెందిన సమస్యలు ఉంటే ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా దర్బార్ కి వచ్చి వారి అర్జీలు సమర్పించాలి అని ఛైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ కోరారు. తాను స్వయంగా పాల్గొని అర్జీలు సేకరిస్తామని చెప్పారు.

# 11న గీతంలో "స్మార్ట్ ఇండియా హ్యాకథాన్"

## వర్చువల్‌గా ప్రారంభించనున్న కేంద్ర విద్యామంత్రి

**విశాఖపట్నం, డిసెంబర్, 09, ప్రభాతవార్త**

దేశంలోని యువతలో వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ జాతీయ స్థాయిలో ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న "స్మార్ట్ ఇండియా హ్యాకథాన్" కు ఆంధ్రప్రదేశ్‌లో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆతిథ్యం ఇవ్వనున్నది. గీతంతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలలో గల మరో 50 విద్యాలయాలలో, ఐఐటిలలో జరిగే ఈ స్మార్ట్‌ఇండియా హ్యాకథాన్‌ను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ వర్చ్యువల్‌గా ప్రారంభించనున్నారు. గీతంలో జరిగే స్మార్ట్‌ఇండియా హ్యాకథాన్ లో దేశంలోని 14 రాష్ట్రాల నుంచి 29 విద్యార్థి బృందాలు పాల్గొనున్నాయని పోటీలకు విశాఖ పర్యవేక్షకుడిగా వ్యవహరిస్తున్న బి.రాజ్‌కుమార్ తెలిపారు. స్మార్ట్‌ఇండియా హ్యాకథాన్‌లో 17 అంశాల పై విద్యార్థుల నుంచి నూతన పరిష్కారాలను, ఆలోచనలను ఆహ్వానించగా గీతం పోటీలలో పాల్గొనే జట్లు బ్లాక్‌చైన్ మరియు సైబర్ సెక్యూరిటీ, విపత్తుల నిర్వహణ, స్మార్ట్ ఎడ్యుకేషన్, రెన్యువబుల్ ఇంజనీరింగ్ అంశాలపై తమ ఆలోచనలను ప్రతిపాదించడానికి ముందుకు వచ్చాయని పేర్కొన్నారు. న్యాయ నిర్ణేతల సమక్షంలో స్మార్ట్‌ఇండియా హ్యాకథాన్ జట్ల ఆలోచనలను పరిశీలించి విజేతలను ప్రకటిస్తామన్నారు. కాగా గీతం పోటీలలో పాల్గొనే జట్లలో తమళనాడు నుంచి పూర్తిగా మహిళలతో కూడిన జట్టు పాల్గొనడం విశేషం అని తెలిపారు. గీతం జట్టు తమిళనాడులోని ఎరోడ్‌లోగల ఎక్సెల్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగే పోటీలకు హాజరవుతోందని వెల్లడిరచారు.

**స్మార్ట్‌ఇండియా హ్యాకథాన్ విశిష్టత :**

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ గత ఆరు సంవత్సరాలుగా జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థులకు ముందుగా కేంద్ర ప్రభుత్వ మరియు ఇతర శాఖలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారం కనుగొనాల్సిందిగా సూచిస్తారు. ఉత్తమ పరిష్కారం తెలిపే జట్లను గుర్తించి ప్రోత్సహిస్తూ వస్తున్నారు. ఈ ఏడాది స్మార్ట్‌ఇండియా హ్యాకథాన్%-%24 పోటీలలో పాల్గొనే జట్లకు 54 ప్రభుత్వ శాఖలు, విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పరిశ్రమలు ఎదుర్కొంటున్న 250 సమస్యలను పరిష్కారం తెలపాల్సిందింగా సూచించారు. వివిధ రాష్ట్రాలలో నిర్వహించిన పోటీలలో 86వేల జట్లు పాల్గొనగా వాటిలో 49 వేల విద్యార్థి జట్లను జాతీయ స్థాయిలో ఈ నెల 11వ తేదీన జరిగే పోటీలకు ఎంపిక చేశారు. ఈ విధంగా గీతంలో జరిగే పోటీలకు 174 మంది విద్యార్థులు 14 రాష్ట్రాల నుంచి తరలి రానున్నారు.

# కన్నీరు తుడుస్తా... కష్టాలు తీరుస్తా

## ప్రతి సమస్యకూ పరిష్కారం చూపిస్తా

## ఎమ్మెల్యే సుందరపు హామీ



**ఎలమంచిలి, డిసెంబర్, 09, ప్రభాతవార్త**





సమస్యలలో ఉన్న ప్రజల కన్నీరు తుడుస్తా..వారి కష్టాలు తీరుస్తా నంటూ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ భరోసానిచ్చారు. ప్రతి సమస్యకూ పరిష్కారం చూపించడమే లక్ష్యంగా ముందుకు వెళు తున్నామని ఉద్ఘాటించారు. రాంబిల్లి మండలం వెంకటాపురం జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఆయన సోమవారం జనవాణి నిర్వహించారు. ఎలమంచిలి నియోజకవర్గం లో నాలుగు మండలాలు నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరాగా ఎమ్మెల్యే అర్జీలు స్వీకరించారు. వారితో ఆప్యాయంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. సుమారు 300 కు పైగా అర్జీలు వచ్చాయి. భూ సమస్యలు, శాంతిభద్రతలు, కుటుంబ సమస్యలు, కొత్త ఫించన్లు, రేషన్ కార్డులు తదితర అంశాలపై అధికంగా ఫిర్యాదులు వచ్చాయి. ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. కొన్ని సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అక్కడికక్కడే పరిష్కరించారు. జిల్లా అధికారులతో పాటు ఎలమంచిలి నియోజకవర్గంలో నాలుగు మండలాల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు పాల్గొన్నారు.....

# విద్యుత్ షాక్‌తో తల్లి,కూతురు, కొడుకు మృత్యువాత



**పాడేరు, డిసెంబర్, 09, ప్రభాతవార్త**

విద్యుత్ షాక్ తో ఒకే కుటుంబానికి చెందిన తల్లి,కూతురు,కొడుకు మృతి చెందిన విషాద సంఘటన పెదబయలు మండలం కిముడుపల్లి పంచాయితీ గడుగుపల్లి ఆదివాసీ గిరిజన గ్రామంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే..అల్లూరి జిల్లా పెదబయలు మండలం కిముడుపల్లి పంచాయితీ గడుగుపల్లి గ్రామం(పివిటిజి) లో నివసిస్తున్న కొర్రా మోహనరావు చెందిన భార్య కొర్రా లక్ష్మి(36) సోమవారం సాయంత్రం వైరు పై బట్టలు అరబెడుతుండగా విద్యుత్ వైరుకు బట్టలు అర్బెట్టే వైరు తగలటంతో కొర్రా లక్ష్మి విద్యుత్ షాక్ గురై ఉండగా అక్కడే ఉన్న కొర్రా సంతోష్ (13) విద్యుత్ షాక్ తగిలి ఉన్న తల్లిని ముట్టుకోగా సంతోష్ విద్యుత్ షాక్ గురై ఉండగా పదేళ్ల కూతురు కొర్రా అంజలి అన్నను పట్టుకోగా అంజలి కూడా విద్యుత్ షాక్ గురై ముగ్గురు విద్యుత్ షాక్ కారణంగా చెల్లాచెదురై మృత్యువాత గురయ్యారు.విద్యుత్ షాక్ గురై ఒకే కుటుంబానికి చెందిన తల్లి,కొడుకు,కూతురు మృత్యువాత గురికావడంతో గడుగుపల్లి గిరిజన గ్రామం విషాదఛాయలు నెలకొని ఉన్నాయి.అభం శు భం తెలియని అన్నా చెల్లెళ్ళు ఈ విద్యుత్ షాక్ ప్రమాదంలో మృతి చెందటమే కాకుండా విగత జీవుల్లా తల్లి,కొడుకు,కూతురు పడి ఉన్న దృశ్యాలు చూసి ప్రతి ఒక్కరూ కన్నీటి పర్వం అయ్యారు.ఈ ప్రమాద సంఘటన సమాచారం తెలుసుకున్న పెదబయలు పోలీస్ సబ్ ఇన్ స్పెక్టర్ కె.రమణ హుటాహుటిన సంఘటనా స్థలానికి సిబ్బందితో చెరుకుని ప్రమాద సంఘటనపై గ్రామస్తులను అడుగు తెలుసుకున్నారు.ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి విద్యుత్ షాక్ తో మృతి చెందిన ముగ్గురు మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించినట్టు ఎస్ఐ రమణ తెలిపారు. ఇదిలా ఉండగా ముగ్గురు విద్యుత్ షాక్ గురై మృతి చెందిన సమయంలో కొర్రా లక్ష్మి ఇంట్లో మరో ఇద్దరు పిల్లలు ఉన్నారని విద్యుత్ షాక్ గురై మృతి చెందిన విషయాన్ని గమనించిన గ్రామస్తులు వెంటనే గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేశారు.విద్యుత్ షాక్ గురై ముగ్గురు పడి ఉన్న సమయంలో ఇంట్లో ఉన్న ఇద్దరు పిల్లలు కూడా బయటకు వస్తె మృతి చెందిన వారిని ఎవరిని పట్టు కున్న కరెంట్ షాక్ వారికి తగిలి మృత్యువాత గురయ్యే వారనీ ఆ ఇద్దరు పిల్లలు ఈ ప్రమాదం నుంచి బయటపడ్డారనే చెప్పాలి.ఏదిఏమైనా ఒకే కుటుంబంలో తల్లి,కొడుకు,కూతురు మృత్యువాత గురికావడం తీవ్ర విషాదకర సంఘట ఇది.కుటుంబం విద్యుత్ షాక్ గురైన సమయంలో లక్ష్మి భర్త మోహన్ పెదబయలు వారపు సంతకు నిత్యావసర సరుకులు తీసుకురావడానికి వెళ్ళాడు.సంఘటనలు తెలుసుకుని గ్రామానికి రావడంతో వికత జీవులుగా పడి ఉన్న భార్య,పిల్లలను చూసి బోరు విలపించాడు.

# విశాఖ పోర్టులో మంత్రి నాదెండ్ల మనోహర్ తనిఖీలు







(మొదటి పేజీ నుంచి)

బియ్యం తరలించినట్లు తెలిపారు. ఇటీవల అధికారుతో సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్‌ను అప్రమత్తం చేశామన్నారు. పక్కా సమాచారం ఆధారంగానే తనిఖీలు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ రెండు పోర్టుల్లో నిఘాను పెంచామని ఈ క్రమంలో పెద్ద ఎత్తున పీడీఎస్ బియ్యం తరలిస్తున్నట్లు తనిఖీల్లో బయటపడిందన్నారు. రానున్న రోజుల్లో ప్రదేశాలలో జరుగుతున్న రేషన్ బియ్యం అక్రమాలను అడ్డుకునేందుకు చర్యలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసి చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. దాదాపు కోటి 48లక్షల కార్డుదారులకు ప్రభుత్వం సరఫరా చేయాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టించి క్వాలిటీ ఆఫ్ రైస్ ప్రాక్ట్ ఆఫ్ ఇండియా పేరుతో ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నారని తద్వారా వేల కోట్లు సంపాదించుకుంటున్నారని తెలిపారు. ఫలితంగా రాష్ట్రానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. ఇతర దేశాలలో చాలామంది పేదలు ఈ బియ్యాన్ని తీసుకునే విధంగా అక్రమార్కులు తెగబడుతున్నారని చెప్పారు. అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఐడీ ద్వారా సిట్‌ను ఫామ్ చేశారని తెలిపారు. విశాఖలో పట్టుబడ్డ బియ్యం అక్రమ రవాణాపై సిట్‌కు నివేదిక అందజేస్తామన్నారు. బియ్యం అక్రమ రవాణా సాగకుండా ప్రక్షాళన చేయడంలో అధికార యంత్రాంగం, మీడియాతో కలిసి పనిచేస్తామన్నారు. మన దేశం గురించి, భద్రత గురించి అందరం ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునేందుకు దాదాపు రూ.12,800 కోట్ల మేర ఖర్చు పెడుతున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు.

# ఫ్రెండ్స్ వనితా వాకర్స్ క్లబ్ జ్యోతికమలకు బెస్ట్ క్లబ్ అవార్డు

**మధురవాడ, డిసెంబర్, 09, ప్రభాతవార్త**





వాకర్స్ ఇంటర్‌నేషన్ డిస్ట్రిక్ 101 కాన్ఫరెన్స్ సింహాచలం గౌరీ ఫంక్షన్ హాలులో ఫ్రిండ్స్ వనితా వాకర్స్ క్లబ్ పియం పాలెం అధ్యక్షురాలు వాకర్ కె జ్యోతికమలకు వాకర్ కమల్ బేడీ చేతుల మీదుగా బెస్ట్ క్లబ్ అవార్డు ను బహుకరించారు. అలాగే ఆమెకు సిల్వర్ డోనర్ సిల్వన్ ఫిన్ , శాల్వతో సత్కరించారు. ఈకార్యక్రమంలో సెక్రటరీ చిన్నారి, ట్రేజరర్ విజయలక్ష్మీ, పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇంతటి ఘన సత్కారానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# తులసినగర్ ఫ్రెండక్స్ వాకర్సు అసోసియేషన్ సత్యనారాయణకు బెస్ట్ క్లబ్ అవార్డు ప్రదానం





**మధురవాడ, డిసెంబర్, 09, ప్రభాతవార్త**

వాకర్స్ ఇంటర్‌నేషనల్ డిస్ట్రిక్ట్ 101కాన్ఫరెన్స్ సింహాచలం గౌరీ ఫంక్షన్ హాలులో బెస్టె క్లబ్ అవార్డు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసినగరు ఫ్రెండ్సు వాకర్స్ అసోసియేషన్ పి యం పాలెం అధ్యక్షులు వాకర్ బి సత్యనారాయణకు వాకర్ కమల్ బేడీ చేతుల మీదుగా బెస్ట్ క్లబ్ ఆవార్డు బహుకరించారు. ఈకార్యక్రమంలో వాకర్స్ ఇంటర్‌నేషనల్ సెక్రటరీ జనరల్ వాకర్ యస్ ఐజక్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ జి లోవరాజు, వైస్ ప్రెసిడెంట్ విశ్వేశ్వరరావు, కె వెంకటరాజు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆపూర్వ ఆత్మీయ కలయిక

**విశాఖపట్నం, డిసెంబర్, 09, ప్రభాతవార్త**



ఎస్ సి బ్యాచ్ కోరువాడ హై స్కూల్ కె కోటపాడు మండలం అనకాపల్లి జిల్లా పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక అద్భుతంగా జరిగింది. మరల ఆ కనుల పండుగ ఆ వీనులవిందు మరలా దొరకదు ఎంతో ఎంజాయ్ చేశాము. పాత మిత్రులు అందరం కలిసాము అని ఎవరి మొహము చూసినా ఆనందమె సుమారు 39సంవత్సరాల అనుబందమం అందరూ కనిపించారు. కొందరు వీలుపడకో, తీరిక లేకో రాలేదు ఇంత అద్భుతమైన కలయిక మరలా జరుగుతుందొ లేదు అని స్నేహితులు ఉల్లాసంగా పాల్గొని వారి అనుభూతులను వారి అనుభవాలను తోటి స్నేహితులతో పాలుపంచుకున్నారు. ఇది మాత్రం మరుపు రాని మధురమైన అనుభూతి అని చాలా ఆనందంగా తిరుగు ప్రయాణం అయ్యారు.

# కోరమండల్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో గ్రోమర్ రైతు సంబరాలు

**విశాఖపట్నం, డిసెంబర్, 09, ప్రభాతవార్త**

భారతదేశంలోన సుప్రసిద్ధ వ్యవసాయ పరిస్కారాల ప్రదాత కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ హైదరాబాద్ లో జరిగిన గ్రోమర్ రైతు సంబరాలు మెగా లక్కీ డ్రా విజేతలకు బహుమతలు అందజేయటంతో పాటు గా వేడుకలు చేసుకోవడం ద్వారా రైతు సమాజంతో తన శాశ్వత భాగస్వామ్యాన్ని బలోపేతం చేసింది. భారతదేశ వ్యవసాయ పురోగతిని రూపొందించడంలో కీలక పాత్ర పోషించినందుకు ప్రశంసిస్తూ ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రైతులకు ట్రాక్టర్లు రాయల్ ఎన్‌ఫీల్డ్ మెఆటర్‌సైకిల్‌ను ప్రదానం చేశారు. రైతులు ఛానెల్ భాగస్వాములు , సీనియర్ కంపెనీ అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమం రైతుల ఆకాంక్షలను మద్దతు ఇవ్వడం వ్యవసాయ వృద్ధిని ప్రోత్సహించడంలో కోరమాండల్ స్థిరమైన నిబద్ధతను ప్రతిబింభించిందని కోరమండల్ ఇంటర్నేషనల్ మేనేజింగ్ డ్కెరెక్టర్ ఎస్ శంకరసుబ్రమణియన్ అన్నారు. కోరమాండల్ గ్రోమెఆర్ ఎరువులను కొనుగోలు చేసిన రైతుల కోసం లక్కీ డ్రా తో కూడిన గ్రోమర్ రైతు సంబరాలు కర్యాక్రమం వినూత్న పరిష్కారాలను అందించడం రైతుల సహకారాన్ని గుర్తించడం ద్వారా రైతులతో అర్ధవంతమైన సంబందాలను పెంపొందించడంలో కోరమాండల్ అంకితభావాన్ని నొక్కి చెబుతుందన్నారు. ఏపి నుంచి శ్రీధర్, తెలంగాణ నుంచి మెఉఘల్ బాషాలకు ట్రాక్టర్లనుఅందజేశారు. కంపెనీ ఉన్నతాధికారులు అమీర్ అల్వీ చిఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మాధవ్, జివి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




11న గీతంలో 'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్' వర్చువల్‌గా ప్రారంభించనున్న కేంద్ర విద్యా మంత్రి

వివరాలు 6లో..



వీఎంఆర్‌డీఏ ప్రజాదర్బార్‌కి విశేష స్పందన

గతంతో పోలిస్తే పెరిగిన అర్జీలు

ఫిర్యాదులు స్వీకరించిన వీఎంఆర్‌డీఏ చైర్మన్, కమిషనర్

వివరాలు 6లో..



# విశాఖ పోర్టులో.. మంత్రి నాదెండ్ల మనోహర్ తనిఖీలు..

## 483 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం సీజ్

## మూడేళ్లల్లో రూ.12వేల కోట్లు పీడీయస్ బియ్యం ఎగుమతి

విశాఖపట్నం, డిసెంబర్, 09, ప్రభాతవార్త

రాష్ట్రంలో జరుగుతున్న అక్రమ బియ్యం రవాణాపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపింది. కాకినాడ పోర్టులో అక్రమంగా తరలిపోతున్న బియ్యాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణ మనోహర్ అడ్డుకున్న విషయం తెలిసిందే. అంతేకాకుండా ఆ బియ్యాన్ని కూడా సీజ్ చేసిన ఘటన జరిగిన కొద్ది రోజులకే విశాఖపట్నం పోర్ట్ లో భారీ ఎత్తున బియ్యం అక్రమ రవాణాలను రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అడ్డుకున్నారు. మంత్రి మనోహర్ జాయింట్ కలెక్టర్ తో కలిసి సోమవారం విశాఖపట్నం పోర్ట్ లో తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉక్కుపాదం మోపామని పేర్కొన్నారు. బియ్యం స్మగ్లింగ్‌కు గేట్ వే గా వైజాగ్ పోర్ట్ మారిందని అన్నారు. కంటైనర్ ఫ్రైట్ స్టేషన్‌లో ఎగుమతికి సిద్ధంగా ఉన్న 483 మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యం ప్రత్యేక బృందాలు సీజ్ చేసినట్లు తెలిపారు. కాకినాడ పోర్టులో నిఘా పెరగడంతో రెండు నెలలుగా విశాఖ పోర్ట్‌ను ఎంచుకున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. దీనిపై మరింత లోతుగా విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఊహించని విధంగా కాకినాడ పోర్టులో కోటి 38లక్షల మెట్రిక్ టన్నులు, అదేవిధంగా విశాఖపట్నంలో దాదాపు 36వేల మెట్రిక్ టన్నులు రేషన్ బియ్యాన్ని మూడు సంవత్సరాలలో ఎగుమతి చేశారని తెలిపారు. సుమారుగా అంచనా వేసుకుంటే అక్రమంగా తరలించిన బియ్యం విలువ రూ. 12వేల కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. కాకినాడ పోర్టులో నిఘా పెంచడంతో విశాఖ పోర్టు నుండి గత రెండు నెలల కాలంలో 70వేల మెట్రిక్ టన్నుల

వివరాలు 6లో..





# విద్యుత్ షాక్‌తో తల్లి,కూతురు, కొడుకు మృత్యువాత

గడుగుపల్లి గ్రామంలో విషాద ఛాయలు



6 లో



## విశాఖ డెయిరీలో పర్యటించిన సభా సంఘం

డెయిరీ కార్యకలాపాలు, ఆర్థిక వ్యవహారాలపై ఆరా

జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో భేటీ

వివరాలు 6లో..

# కన్నీరు తుడుస్తా... కష్టాలు తీరుస్తా

ప్రతి సమస్యకూ పరిష్కారం చూపిస్తా

ఎమ్మెల్యే సుందరపు హామీ



వివరాలు 6లో..

వార్త ప్రభావం

వార్తకు స్పందన..

# ఎట్టకేలకు గాంధీ విగ్రహం ఏర్పాటు..



వివరాలు 6లో..

## రైతు ప్రయోజనాల కోసం 72 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

జాయింట్ కలెక్టర్ జాహ్నవి



అనకాపల్లి, డిసెంబర్, 09, ప్రభాతవార్త

రైతు ప్రయోజనాల కోసం 72 ధాన్యం కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి తెలిపారు. సోమవారం దేవరాపల్లి మండలం ఎం. అలమండలో

6 లో..




### బాల్యవివాహాలు రూపుమాపడానికి

# అందరూ సహకరించాలి




**ఆనందపురం, డిసెంబర్, 09, ప్రభాతవార్త**

బాల్యవివాహాల వలన ఎన్నో అనర్ధాలు సంభవిస్తున్నాయని వాటిని రూపుమాపడానికి అందరూ కృషి చేయాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జయదేవి చెప్పారు. ఆనందపురం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం కిషోర్ వికాసం అనే అంశంపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ జయదేవి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆడవారికి 18 ఏళ్ల నిండ కుండా వివాహాలు చేయరాదన్నారు. బాల్య వివాహాలు చేయడం వలన అంగవైకల్యం గల పిల్లలు జన్మించడంతోపాటు తల్లులు తీవ్ర అనారోగ్యానికి గురవుతారన్నారు. ఈ విషయంలో ప్రజా ప్రతినిధులు మరింత చొరవ తీసుకొని వాటి నిర్మూలనకు కృషి చేయాలన్నారు. అలాగే గ్రామాలలో గల ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు కూడా ఈ విషయంలో తల్లిదండ్రులను చైతన్య పరచాలన్నారు. బాలికలపై లైంగిక దాడులు జరుగుతున్న దృష్ట్యా పోక్సో చట్టం వారికి రక్షణగా ఉంటుందని దానిపై అవగాహన కలిగించాలన్నారు. బాలికలందరూ అక్షరాస్యులు కావాలని వారిలో రక్తహీనత లేకుండా పౌష్టికాహారం అందించాలని చెప్పారు. బాలికలలో గల నైపుణ్యాలను మెరుగుపరిచి వారి ఉపాధి మెరుగయ్యే విధంగా శిక్షణ అందించాలని చెప్పారు. ఈ సందర్భంగా బాల్యవివాహాలు లేని దేశాన్ని రూపొందిస్తామని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఐ సి డి ఎస్ పి ఓ శ్రీదేవి, ఎంపీడీవో డాక్టర్ వి.జానకి, జి సి డి ఓ కలిసా బేగం, ఎంఈఓ గంగరాజు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి గంగు నాయుడు, స్కిల్ డెవలప్ మెంట్ ప్రతినిధి అన్నపూర్ణ, సూపర్ వైజర్లు రేఖావాణి, ఉమాజానకి, సరిత పాల్గొన్నారు.

## 11న జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు

### జిల్లా పరిషత్ సీఈవో పి. నారాయణమూర్తి

**విశాఖపట్నం, డిసెంబర్, 09, ప్రభాతవార్త**

జిల్లా ప్రజా పరిషత్ ఛైర్పర్సన్ అధ్యక్షతన ఈనెల 11 న బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ సీఈవో పి. నారాయణమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జడ్పీ ఛైర్పర్సన్ జె. సుభద్ర అధ్యక్షతన ఆమె ఛాంబర్ సమీపంలోని వి. సి హాలులో, జడ్పీ సమావేశ మందిరంలో ఒకటి నుంచి ఏడు వరకు గల స్థాయీ సంఘ సమావేశాలు వేర్వేరుగా ఉదయం 10.00 నుంచి 12.00 గంటల వరకు జరుగుతాయని, సంబంధిత ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. 2, 5వ స్థాయీ సంఘ సమావేశాలు ఉదయం 10.00 గంటలకు, 3, 4వ స్థాయీ సంఘ సమావేశాలు 11.00 గంటలకు, 1, 6, 7వ స్థాయీ సంఘ సమావేశాలు ఉదయం 12.00 గంటలకు జరుగుతాయని వివరించారు. ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, ఎంపీపీలు, అధికారులు సమావేశాలకు హాజరుకావాలని ప్రకటన ద్వారా కోరారు.

## ఆత్మగౌరవంతో జీవించడానికి హక్కులు ఎంతో అవసరం



**గాజువాక, డిసెంబర్, 09, ప్రభాతవార్త**

జీవించడం అంటే కేవలం ప్రాణంతో ఉండడమే కాదని, ఆత్మగౌరవంతో జీవించడం అని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ఆమె వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ– వ్యక్తిత్వ వికాసానికి, సమాజ ప్రగతికి, ప్రజాస్వామ్యం విజయవంతం కావడానికి హక్కులు ఎంతో అవసరమని అన్నారు. దోపిడీ నుండి విముక్తిని పొందడానికి, దురాచారాలను నిర్మూలించడానికి, మానవ హక్కుల పై అవగాహన ప్రతి ఒక్కరికి ఎంతో అవసరం అని అన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయా దేవి మాట్లాడుతూ– అన్ని హక్కుల్లోకి ప్రాణ రక్షణ హక్కు అత్యంత ప్రముఖమైనదని, 1948 డిసెంబర్ 10వ తేదీన విశ్వ మానవ హక్కుల ప్రకటన లో మానవ హక్కులను వివరంగా చర్చించారని అన్నారు. హక్కుల రక్షణను బట్టి మన భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ఆమె అన్నారు. సమావేశంలో హక్కుల ఉల్లంఘన పై, హక్కుల పరిరక్షణపై చర్చ జరిగింది. కార్యక్రమంలో జాతీయ సేవా పథక వాలంటీర్లు, ఇతర ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు. వీరందరిని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి, సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ కేస్లిన్ అభినందించారు.

### పొట్నూరు గ్రామంలో రెవెన్యూ సదస్సుకు

## రైతుల నుండి అనూహ్య స్పందన





**పద్మనాభం, డిసెంబర్, 09, ప్రభాతవార్త**

మండలంలో పొట్నూరు గ్రామ సచివాలయం వద్ద సోమవారం మండల తహశీల్దారు ఆనందరావు ఆధ్వర్యంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సుకు రైతుల నుండి విశేష స్పందన లభించింది. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన ఈ సదస్సులో రైతులు తమ భూ సమస్యలపై తహశీల్దారు ఆనందరావుకు దరఖాస్తులు అందజేసారు. ఈ స్పందన చూసిన రెవెన్యూ అధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ గ్రామ రెవిన్యూ పరిధిలో ఉన్న రెడ్డిపల్లి,శేరీఖండము గ్రామాలకు చెందిన అధిక మంది రైతులు సదస్సుకు తరలి వచ్చారు. అలాగే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశంను తహశీల్దారు ఆనందరావు రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రైతుల నుండి సుమారు వంద ధరఖాస్తలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కె.దామోదరరావు, మజ్జి శ్రీను పాల్గొన్నారు.

### వ్యవసాయ శాఖ

# తుఫాన్ హెచ్చరిక

**పెందుర్తి, డిసెంబర్, 09, ప్రభాతవార్త**

బంగాళాఖాతంలో యేర్పడనున్న తుపాను ప్రభావం వలన పెందుర్తి మండలం చుట్టుపక్కల రైతులకు వ్యవసాయశాఖ వాతావరణ శాఖ ముందస్తు జాగ్రత్త చర్యలుగా రైతులకురాబోయే పలు సూచనలు చేసింది. ఈ నెల 11, 12,13 తేదీల్లో తుఫాన్ కారణంగా భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున పంట కోత కోయని వారు ముందు జాగ్రత్తగా కోసి కుప్పలు వేసి జాగ్రత్తపరచుకోవాలని కోసిన పంటను పట్టావేసి జాగ్రత్త పరుచుకోవాలని సూచించారు.

### 65వ వార్డు ప్రజా సమస్యలపై

## గాజువాక జోన్ -6 జెడ్సీకి వినతి



**గాజువాక, డిసెంబర్, 09, ప్రభాతవార్త**

జీవీఎంసీ 65వ వార్డులో ప్రజాసమస్యలుపరిష్కరించాలని కోరుతూ గాజువాకజోన్–6 జోనల్ కమీషనర్ శేషాద్రికి తెదేపా శ్రేణుల ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. వార్డ్ లోని పలు ప్రాంతాలలో ముఖ్యంగా రోడ్లు, మురుగు కాలవలు, వీధిలైట్లు,మంచినీటి, కమిటీ హాల్ ల నిర్వహణ సమస్యలపై గాజువాక జోన్ 6 కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని జెడ్సీ స్పందిస్తూ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారని తెదేపా శ్రేణులు తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో తెదేపా నేతలు రట్టి వాసు, బైపిల్లి గాంధీ, అంగకృష్ణ, పోతిన వెంకటేశ్వరరావు,సంతోష్.కంచిపాటి అప్పలరాజు, సమ్మిడి ఉమా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువతీ యువకులకు సినీగీతాల పోటీలు




**జగదాంబ, డిసెంబర్, 09, ప్రభాతవార్త**

సాంస్కృతిక సినీ సంగీత సేవా సంస్థ మెలోడీ క్రియేటర్స్ వారి ఆధ్వర్యంలో ద్వారకానగర్ పబ్లిక్ లైబ్రరీలో డిసెంబర్ 22వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు 15 సంవత్సరాల నుండి 25 సంవత్సరాలలోపు యువతీ యువకులకు మాత్రమే సెమీ క్లాసికల్ సినీ గీతాల పోటీలను నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి ఎం వి రాజశేఖర్ పత్రికా ప్రకటనలో తెలిపారు . కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను డాబాగార్డెన్స్ సంస్థ కార్యాలయంలో ప్రముఖ వైద్యులు , విశాఖ రసజ్ఞ వేదిక అధ్యక్షులు డాక్టర్ జి రఘురామారావు ఆవిష్కరించారు . యువతీ యువకులను ప్రోత్సహించే దిశగా సినీ గీతాల పోటీలను నిర్వహిస్తున్న సంస్థ నిర్వాహకులను అభినందించారు . సినీ గీతాల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రము విజేతలుగా నిలిచిన వారికి ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమంలో ప్రథమ , ద్వితీయ , తృతీయ మరియు ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. సినీ గీతాల పోటీలలో పాల్గొన దలచిన వారు ఈనెల 15వ తేదీ లోపుగా మీ పేర్లను సంస్థ అధ్యక్షులు సిహెచ్వి సత్యనారాయణ సెల్ నెంబర్ 92466 22563 నందు నమోదు చేసుకోవాలని కోరారు .

## సెంట్రల్ జైల్‌లో మరణాలపై మెజిస్టి రియల్ విచారణ జరపాలి విదసం డిమాండ్..



**జగదాంబ, డిసెంబర్, 09, ప్రభాతవార్త**

విశాఖ సెంట్రల్ జైల్లో జులై 30 న జరిగిన దళిత యువకుడు ఉప్పాడ గౌరీ శంకర్ మరణం పై మెజిస్టిరియల్ విచారణ జరపాలని విదసం ఐక్య వేదిక రాష్ట్ర సమితి కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు డిమాండ్ చేశారు... ఆనంద పురం మండలం పేకేటి గ్రామం కి చెందిన ఉప్పాడ గౌరీ శంకర్ అనే దళిత యువకుడు ఈ ఏడాది జులై 30 విశాఖ కేంద్ర కారాగారంలో మృతి చెందాడు. ఇతను మరుగు దొడ్డి లో ఉరి వేసుకున్నట్టు జైలు అధికారులు ప్రకటించి చేతులు దులుపేసుకున్న నేపధ్యంలో మృతుడి తల్లి నర్సయ్యమ్మ ను తీసుకుని కలెక్టరు ను కలసి విదసం నేతలు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు... కలెక్టరేట్ ఆవరణలో వెంకట రావు మాట్లాడుతూ గౌరీ శంకర్ మరణం పై కుటుంబ సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేశారన్నారు. శవ పంచనామా సందర్భంగా పోలిసు అదికారులు వీరి గోడు పట్టించు కోలేదన్నారు ... జైల్లో జరిగిన ఈ మరణ ఉదంతం పై జరగాల్సిన సహజ న్యాయ ప్రక్రియ ఏది జరగ లేదన్నారు. అంతర్గత విచారణ ప్రక్రియ గాని, మెజిస్టిరియల్ విచారణ కాని ఇంతవరకు జరగ లేదన్నారు.. ఇది ఆత్మ హత్య ఆని జైలు అధికారులు తమకు తాముగా నిర్ధారించి కేసును మూసి వేసే కుట్ర కు పూనుకున్నారని విమర్శించారు . జైల్లోకి అక్రమంగా గంజాయి , తదితర మత్తు పదార్థాలు సరఫరా అయినట్టు వార్తలు వచ్చాయని ఇలాంటి మత్తు పదార్థాలు పంపకాల్లో లోపల ఖైదీలు మధ్య ఘర్షణలు జరిగి అవి హత్యలకు కూడా దారి తీసే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. జైల్లో వ్విచ్చల విడిగా మత్తు పదార్థాలు లభ్యత ను నివారించడంలో అధికారుల భాధ్యత రాహిత్య ఉందని. ఖైదీల నడవడిక, ప్రవర్తన పై జైలు సిబ్బంది పర్యవేక్షణ లోపమే గౌరీ శంకర్ హఠాత్ మరణానికి కారణం అన్నారు.. ఉప్పాడ గౌరీ శంకర్ మరణం తో పాటు జైల్లో భద్రత పై మెజిస్టిరియల్ విచారణ జరిపి బాదిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో మృతుడి తల్లి ఉప్పాడ నరసయ్యమ్మ , సోడ దాసి సుధాకర్, జాజి ఓంకార్, ఉప్పాడ రాము, రవి సంతోష్ తదితరులు పాల్గొన్నారు...

## వైజాగ్ జూనియర్ రామకృష్ణకు పలువురి సత్కారం

**జగదాంబ, డిసెంబర్, 09, ప్రభాతవార్త**



ప్రముఖ గాయకుడు విశాఖ రామకృష్ణ గా పేరు గాంచిన గోక రామకృష్ణ 65వ జన్మదినాన్ని పురస్కరించుకొని నగరానికి చెందిన విశాఖ గాయిని గాయకుల సంస్కృతిక సేవ సంస్థల నిర్వాహకులు గాయకులు బంకపల్లి ఫణిభూషణ్, ఎం. కృష్ణమరాజు ఆయన నివాసం లో కలిసి ఆయనను పూలమాలతో, షాలువతో సత్కరించారు. జూనియర్ రామకృష్ణగా అందరికి సూపరిచితుడు అలాగే గెవీ వెయిట్ బాక్సింగ్ ఛాంపియన్ గా అవార్డులు రివార్డులు రామకృష్ణ సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురి గాయకులు భూపతి రావు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు

## విఎంఆర్డిఏ చైర్మన్‌కు అభినందనలు తెలిపిన గంగల కవిత అప్పారావు



**జగదాంబ, డిసెంబర్, 09, ప్రభాతవార్త**

ఇటీవల విఎంఆర్డిఏ చైర్మన్ గా నియమితులైన ప్రణవ్ గోపాల్ ను జీవీఎంసీ 48 వ వార్డు కార్పొరేటర్,భారతీయ జనతా పార్టీ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు సోమవారం ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ప్రణవ్ గోపాల్ ను గంకల కవితా అప్పారావు సాలువాతో సత్కరించి పుష్ప గుచ్చమ్ అందజేసి అభినందనలు తెలియజేశారు. విశాఖ అభివృద్ధిలో విఎంఆర్డిఏ చైర్మన్ మార్క్ చూపించాలని ఈ సందర్భంగా కోరారు. కూటమి ప్రభుత్వంతో విశాఖ అభివృద్ధి పరుగులు పెట్టాలని ఆకాంక్షించారు

### రేవిడి గ్రామంలో మురికినీరు పోవడానికి

# కాలువ ఏర్పాటు చేయాలి

**పద్మనాభం, డిసెంబర్, 09, ప్రభాతవార్త**



మండలంలో రేవిడి గ్రామంలో మరగడవారి వీదిలో మురికినీరు పోవడానికి కాలువను కల్పించాలని ఆవీది మహిళలు పి అప్పలకొండ,ఎం.రమణమ్మ, రమణ, జి.కొండ తదితరులు సోమవారం ఎంపిడిఒ. ఎం.విజయకుమార, తహశీల్దారు ఆనందరావుకి వినతిపత్రాలను అందజేసారు. గత రెండు సంవత్సరాల క్రితం వీది చివరిలో ఉన్న వారు పూర్వం నుండి ఉన్న కాలువను పూడ్చివేసారని,దీంతో వీదిలో వాడుకనీరు నిల్వ ఉండిపోవడంతో భరించలేని దుర్గంధం వస్తుందని వారు అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే తమ వీదిలో ప్రజలు అనుక్షణం రోగాల బారినపడి బాదపడుతున్నారన్నారు. అధికారులు స్పందించి తమ వీదిలో మురికి నీరు పోవడానికి కాలువను ఏర్పాటు చేయాలని వారు కోరారు.అధికారులు స్పందించి తప్పకుండా మురికినీరు పోవడానికి పూర్వం ఉన్న కాలువను ఏర్పాటు చేస్తారని వారు హామీ ఇచ్చారు.

## ఎస్సీ వర్గీకరణ మోడీ, చంద్రబాబు కుట్రపూరితమే

### - మాల జాతీయ నేతలు స్పష్టీకరణ




**జగదాంబ, డిసెంబర్, 09, ప్రభాతవార్త**

ఎస్సీ వర్గీకరణ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలో భాగమేనని మాజీ ఎంపీ జీవి హర్ష కుమార్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు మల్లెలవెంకటరావు అన్నారు.పట్టణంలోని గురజాడ కళాక్షేత్రంలో ఉత్తరాంధ్ర మాలల గర్జన కన్వీనర్ పతివాడ రాంబాబు అధ్యక్షతన ఉత్తరాంధ్ర మాలల గర్జన కార్యక్రమం ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా హర్ష కుమార్, మల్లెల వెంకటరావు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ మహనీయుల త్యాగాల బాటనుంచి రేపటి పిల్లల భవిష్యత్తు కోసం మాలలంతా ఐక్యంగా పనిచేసి వర్గీకరణను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం స్వార్థ ప్రయోజనాల కోసం ఎస్సీల మధ్య చిచ్చు రేపి వర్గీకరణ అంశంతో ఆటలాడుకుంటున్నారని, వారికి మానడంతా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. రానున్న కాలంలో ఎస్సీలంతా రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపీనాథ్, ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎన్ఏడి పాల్, ఎస్ ఎన్ మూర్తి, నూకతోటి బాబురావు, పాల్తేటి పెంటారావు, కంఠ వేణు, గంటాన అప్పారావు, పిరు బండి జయంతి కుమార్, పెదపాటి మేఘరంజన్,మాత్రా చంద్రశేఖర్, బూసి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన కళామండలి రాష్ట్ర కార్యదర్శి ఉదయభాస్కర్ బృందం, జన చైతన్య కళాబృందం ఆలపించిన చైతన్య గీతాలు సభకులను ఆకర్షించాయి.

### అడుగడుగునా గోతులతో నిండిన

# ఏతపేట- చిన్నాపురం రోడ్డు



**పద్మనాభం, డిసెంబర్, 09, ప్రభాతవార్త**

ప్రభాతవార్త:మండలంలో అయినాడ గ్రామ పరిధిలో ఉన్న ఏతపేట, చిన్నాపురం గ్రామాల మధ్య ఉన్న మెటల్ రోడ్డు అడుగడుగున గోతులతో నిండిఉంది. ఎన్ని ప్రభుత్వాలు, అందరు పాలకులు,అధికారులు మారినా ఈ రోడ్డును పట్టించుకోలేదు. దీంతో పలు గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడు అంటేనే వాహనదారుల గుండెల్లో గుబులురేగుతుంది. పాలకులు ఎన్నకలలో ఇచ్చిన హామీలను పదవి వచ్చిన తరువాత మర్చిపోతున్నారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. గత ప్రభుత్వం పూర్తిగా ఈ రోడ్డును విస్మరించిందని ప్రజలు వాపోతున్నారు. అయితే కూటమి ప్రభుత్వంపై ఆయా గ్రామాల ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికైనా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పందించి ఈ రోడ్డును తారు రోడ్డుగా అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీతపై గ్రామాలలో ప్రచారం

**ఆనందపురం, డిసెంబర్, 09, ప్రభాతవార్త**



మార్గశిర మాసంను పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం– ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక విజయరాంపురం కమిటీ సభ్యులు శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథాలపై సోమవారం ప్రచారం నిర్వహించారు. ఆనందపురం మండలం శిర్ల పాలెం, పేకేరు, రేగాని గూడెం గ్రామాలలో ప్రచార కార్యక్రమం సాగింది. మార్గ శిర మాసంలోని శిరం అనగా తల అని మార్గం అనగా దారి అని, తలలోని మోక్ష మార్గాన్ని దారి అనే విధానమని సభ్యులు వివరించారు. కార్తీక మాసంలో దీపపు వెలుగు అనే యోగ మార్గం లో ప్రయాణించిన శిష్యుడు ఇక్కడ మార్గశిర మాసంలో తలలోని ఆత్మ వద్దకు చేరుటకు సులభముగా దారి ఏర్పడుతుంది అనేందుకు గుర్తు గా ఉంటుంది కాబట్టి మార్గశిర మాసంలో ఎంతో భక్తి ప్రపత్తులతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ జ్ఞాన వేదిక విజయరాంపురం కమిటీ అధ్యక్షుడు కే.త్రినాధ రావు, సభ్యులు అచ్చయ్యమ్మ, సంతోష్ , లక్ష్మి, భవాని,రాజు, మంగమ్మ పాల్గొన్నారు.

## బోసు బాబు సొంత నిధులతో బాలికలకు సైకిళ్ల పంపిణీ



**ఆనందపురం, డిసెంబర్, 09, ప్రభాతవార్త**

మండలంలోని గొట్టిపల్లి హైస్కూల్ కు చెందిన ఇద్దరు పేద విద్యార్థినులకు శ్రీ మహాలక్ష్మి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ ( బోసు బాబు) సోమవారం సైకిళ్లను పంపిణీ చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. గొట్టిపల్లి హైస్కూల్లో చదువుతున్న చీమల మెట్టపాలేనికి చెందిన జాన వరలక్ష్మి ( 9వ తరగతి ), కుసులువాడ గ్రామానికి చెందిన పిల్లా వర్ష ( 7వ తరగతి) కు సైకిళ్లను అందజేశారు. మండలంలోని విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న బోసుబాబు ని స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం బంటు అప్పారావు, మాజీ సర్పంచ్ కోరాడ నాయుడు బాబు, పాఠశాల కమిటీ కమిటీ చైర్మన్ వెన్ని నారాయణరావు, గిడిజాల మాజీ సర్పంచ్ కోరాడ రాము, నాయకులు ఎర్ర బంగారు నాయుడు ( బన్నీ), కోరాడ తమ్మునాయుడు, సుంకర శివ పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యం పట్టివేత

**పెందుర్తి, డిసెంబర్, 09, ప్రభాతవార్త**

పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ప్రశాంతి నగర్ లో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచి అక్రమ వ్యాపారం చేస్తున్న నాగేశ్వరరావు అనే వ్యక్తి వద్ద నుండి సివిల్ సప్లై అధికారులు దాడి చేసి 1250 కిలోల అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టుకొని కేసు నమోదు చేశారు

## చింతలపాలెం గొబ్బూరు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు



కసింకోట, డిసెంబర్ 9, ప్రభాతవార్త:

మండలంలోని గొబ్బూరు, చింతల పాలెం గ్రామాలలో సోమవారం రెవెన్యూ గ్రామ సభలు జరిగాయి. ఈ కార్యక్రమానికి కష్టం కూడా తహసిల్దార్ అడబాల శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ రైతులు రెవెన్యూ సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా రెవిన్యూ సదస్సులో గ్రామాల్లో ఉన్న రెవెన్యూ సమస్యలు గురించి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్త మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి ఏఐటియుసి..

ఎలమంచిలి, డిసెంబర్ 9, ప్రభాతవార్త




రాష్ట్రవ్యాప్త మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర మున్సిపల్ ఫెడరేషన్ పిలుపుమేరకు పట్టణం మున్సిపల్ కార్యాలయ వద్ద మున్సిపల్ కార్మికుల నిరసన తెలిపారు. ఈ కార్యక్రమం ఏసుదాసు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు గతంలో జరిగిన చర్చల్లో మినిట్స్ లో పేర్కొన్న డిమాండ్లను అమలు చేయాలని, బకాయి పడ్డ నూనెలు, సబ్బులు, నెల జీతం ఇవ్వాలని, ఔట్సోర్సింగ్ కార్మికులు మరణించిన, పదవి విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులకు పని కల్పించాలని, పర్మినెంట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఏసుదాసు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై నూకరాజు, జే.వెంకటరమణ, భాస్కర్ రావు, ఎం.నాగరాజు, కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..

ఎలమంచిలి, డిసెంబర్ 9, ప్రభాతవార్త



యోజవర్గం రాంబిల్లి మండలం వెంకటాపురం జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి కు సంబంధించిన పోస్టర్ను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కనకమాలక్ష్మి ఉత్సవ కమిటీ సభ్యులు కొట్టారు సాంబశివరావు, కొటారు నరేష్, మడుగుల సత్యనారాయణ, కొట్టారు వెంకటేశ్వరరావు, ప్రకాష్, కొటారు శ్రీను, టీవీఎస్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి పోస్టల్ ఆవిష్కరించిన

## రోడ్లు భవనాల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు



ఎలమంచిలి, డిసెంబర్ 9, ప్రభాతవార్త

పట్టణములో ధర్మవరంలో వెలిసి ఉన్న శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసవత్వాలకు సంబంధించిన పోస్టర్ను రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు సోమవారం ఈ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వ కమిటీ సభ్యులు కొటారు సాంబశివరావు. కొటారు కొండబాబు. మడుగుల సత్యనారాయణ. ప్రకాష్. కొటారు నరేష్. కొటారు శ్రీను, టీవీఎస్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బూరుగుపాలెంలో రెవెన్యూ సదస్సు

మాకవరపాలెం, డిసెంబర్ 9, ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం బూరుగుపాలెం లో జరిగిన రెవెన్యూ సదస్సుకు రైతుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఈ మేరకు సోమవారం డిప్యూటీ తాసిల్దార్ సోమశేఖర్ ఆధ్వర్యంలో బూరుగుపాలెంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిటి సోమశేఖర్ మాట్లాడుతూ రైతులు రెవెన్యూపరమైన ఎటువంటి సమస్యలేనా దరఖాస్తు రూపంలో అందజేస్తే పరిశీలించడం జరుగుతుందన్నారు. రైతుల నుంచి సేకరించిన అర్జీలను కంప్యూటర్లో నమోదు చేసి, సత్వర పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. రైతు దరఖాస్తు చేసేటప్పుడు వారు భూములకు సంబంధించి ఆధారాలు పొందుపరిచి దరఖాస్తు చేసుకోవాలన్నారు. భూములకు సంబంధించి విస్తీర్ణంలో తేడాలు, వారసత్వంగా సంక్రమించిన భూములు, అన్నదమ్ముల వాటాలు పంచుకోవడం, తదితర రెవెన్యూ పరమైన అంశాలను రైతులు దరఖాస్తులో పేర్కొన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ జెట్టి గ్రామరెవెన్యూ అధికారులు బూరుగుపాలెం చెందిన మండల టిడిపి ఉపాధ్యక్షులు కేతిరెడ్డి విరంజీవి బుచ్చన్నపాలెం పెద్దలు మండల తెలుగు మహిళ సభ్యులు రుత్తల రమణమ్మ అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా... ఉత్సాహంగా ఒరే మిత్రమా ఆత్మీయ కలయిక

అనకాపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త



స్నేహమేరా జీవితం... స్నేహమేరా శాశ్వతం అనే సినీ గీతాన్ని మరిపించారు. ఈ పూర్వ విద్యార్థులు. సుమారు 42 ఏళ్ల క్రితం ఎం.హెచ్.లో 10వ తరగతి చదువుకున్న మిత్రులు ఒరే మిత్రమా పేరుతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకుని ప్రతిరోజు మిత్రులు గుడ్ మార్నింగ్, బర్త్ డే, మేరేజ్ డే వేడుకలు పరస్పరం జరుపుకుంటారు. ధనిక, పేద, హోదాలు ఏవీ కూడా వీరి మధ్య కనిపించవు. ఏదానికి ఒకరోజు కలుసుకుంటారు. ఆరోజు కోసం వీరంతా ఎదురు చూస్తుంటారు. ఆదివారం అనకాపల్లి శ్రీ సత్యనారాయణ స్వామి కొండ వద్ద ఆత్మీయ సమావేశం జరుపుకున్నారు. ఈ ఆత్మీయ సమావేశానికి దూర ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా విచ్చేసి స్నేహ భావాన్ని చాటారు. ఒకొక్కరు వయసు సుమారు 60కి దగ్గరగా ఉన్నప్పటికీ తగ్గేదేలా అంటూ పాటలు, డాన్స్ లతో హోరెత్తించారు. ఎంజాయ్ మెంట్ కు ఏజ్ అడ్డంకి కానే కాదని, వీళ్లు చేసిన అల్లరి చూస్తే నేటి తరం యువత కూడా అసూయ పడేటట్లు గా ప్రతి ఒక్కరూ చెమటోడ్చి చిందేయడం విశేషం. 42 ఏళ్ల క్రితం నాటి మిత్రులంతా కలుసుకుని ఒకరికొకరు యోగ క్షేమాలు తెలుసుకుంటూ, పరస్పరం అభినందించుకుంటూ ఉదయం నుంచి సాయంత్రం వరకు సంతోషంగా గడిపి గుండెల నిండా ఒక అద్భుతమైన అనుభూతిని నింపుకుని సంతోషంగా ఇళ్లకు వెళ్లారు.

## తల్లికి తలకొరివి పెట్టిన తనయ.. పాడె మోసిన అల్లుళ్లు

అనకాపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త



మృతి చెందిన తల్లికి దహన సంస్కారాలు నిర్వహించిన కుమార్తె ఉదంతం మునగపాక మండలం, నాగులపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన భీమరశెట్టి లక్ష్మి (80) సోమవారం మృతి చెందారు. లక్ష్మి కి ముగ్గురు కుమార్తెలు. భర్త చనిపోయినప్పటికీ ముగ్గురు కుమార్తెలకు వివాహాలు జరిపించింది. ఇద్దరు కుమార్తెలు మునగపాక, ఒక కుమార్తె నాగులపల్లి లో ఉంటున్నారు. గత కొద్దిరోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న లక్ష్మి సోమవారం ఉదయం మృతి చెందింది. కుమారుడు లేకపోవడంతో మునగపాక కు చెందిన పెద్ద కుమార్తె కాంద్రేగుల నాగలక్ష్మి తల్లికి తలకొరివి పెట్టారు. అల్లుళ్లు అత్త పాడె మోయడం విశేషం.

## శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి వెండి రథం సిద్ధం

అనకాపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి వెండి రథం సిద్ధం అయింది. కోటి పది లక్షల రూపాయలతో తయారుచేసిన అమ్మవారి వెండి రథం సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ చేతులమీదుగా ప్రారంభిస్తారని ప్రాజెక్టు చైర్మన్ ఆరెం కామేశ్వరరావు (కామేష్) తెలిపారు. వెండి రథం ప్రారంభోత్సవం అనంతరం శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని వెండి రథంలో పట్టణ పురవీధుల్లో ఊరేగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య అధ్యక్షులు చిన్న రామ సత్యనారాయణ, పైడా విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్, గణేష్, రాంపూడి, ఇల్లాల లక్ష్మయ్య, గంధి శ్రీనివాసరావు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరుకావాలని కామేష్ కోరారు.

## శ్రీ భోగలింగేశ్వర స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు



అనకాపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త

శ్రీ భోగలింగేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం ఉదయం హుండీ లెక్కింపు కార్యక్రమం దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ, కార్యనిర్వహణాధికారి బి.మురళీకృష్ణ పర్యవేక్షణలో జరిగింది. ధర్మకర్తలు భక్తులు సమక్షంలో హుండీ లెక్కింపు చేయగా 1,00,282 వచ్చిందని చైర్మన్ సత్యనారాయణ తెలియజేశారు. గత సంవత్సరం కార్తీకమాసం తదుపరి హుండీ లెక్కింపు చేయగా 65,242 వచ్చిందని, ఈ సంవత్సరం కార్తీకమాసంలో భక్తులు ఎక్కువ సంఖ్యలో స్వామివారి దర్శనం చేసుకోవడం వలన ఆదాయం పెరిగిందని సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు మద్దాల నారాయణరావు, పెంటకోట గణేష్, మల్ల సూరిబాబు, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ బి.వసంతకుమార్, అర్చకులు పేరూరు సూర్యనారాయణ, పేరూరి చిన్ని స్వామి, దేవస్థానం సిబ్బంది, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## పంచదార్ల ఆలయ భూములను పరిరక్షించండి

అనకాపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త




రాంబిల్లి మండలంలో ప్రసిద్ధి చెందిన శ్రీ ఉమా ధర్మ లింగేశ్వర స్వామి (పంచదార్ల) ఆలయ భూములను పరిరక్షించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ అప్పారాయుడు పాలెం, పంచదార్ల పంచాయితీలకు చెందిన గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఈ రెండు పంచాయతీల పరిధిలో చారిత్రక నేపథ్యం కలిగిన ఈ ఆలయానికి సుమారు 1000 సంవత్సరాలు నేపథ్యం ఉందన్నారు. ఈ ఆలయంలో పంచదార్ల అంటే నిరంతరం జీవనదిలా నిరాటంకంగా ఐదు దారలు జలం నిత్యం ప్రవహిస్తునే ఉంటాయని, ఈ దేవస్థానం దేవాదాయ ధర్మాదాయశాఖ, పురావస్తు శాఖ పర్యవేక్షణలో ఉంటుంది. ఈ దేవస్థానానికి వందలాది కోట్లు స్థిర, చరాస్తులతో పాటు అనంత పద్మనాభస్వామి వలే గుప్తనిధులు కూడా ఉన్నాయని అన్నారు. ఈ దేవస్థానంకు ఆనుకొని కూతవేటు దూరంలో రాష్ట్ర ప్రభుత్వం భూములను బి.సి.టి. అనే ట్రస్టుకు దార్మిక కార్యక్రమాలు దృష్ట్యా పంచదార్ల రెవెన్యూలో లీజుకు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆ లీజు కాలవ్యవది ముగిసి సుమారు ఐదేండ్లు అవుతుందని, కాలవ్యవధి ముగిసిన భూములతో పాటు పంచదార్ల పరిసర ప్రదేశాలలో భూములను గత ప్రభుత్వంలో లీజులు లేదా ఇతర అక్రమ పంథాలో గత రాష్ట్ర ప్రభుత్వాన్ని మచ్చికచేసుకొని అడ్డగోలుగా వివిధ సంస్థలు, ట్రస్టులు అనుమతులు పొంది ఈ భూముల కాజేయాలని విశ్వ ప్రయత్నాలు చేసారని అన్నారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు, ప్రజాసంఘాలు, హిందూ ధార్మిక సంఘాలు అసమ్మతి, అసంతృప్తి వ్యక్తంచేసి అడ్డుకోవడంతో అప్పటి ప్రభుత్వం ఇండ్ల స్థలాలుకు గాని, ప్రభుత్వ పునరావాస కాలనీలుకు గాని అనుమతులు ఇవ్వకుండా అప్పటి ప్రభుత్వం ఈ తరహా నిర్ణయాలను వెనక్కు తీసుకుందని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయినటువంటి ఎ.పి.ఐ.ఐ.సి. వారు పునరావాస కాలనీల నిర్మాణానికి రాంబిల్లి మండల పరిధిలో కొన్ని గ్రామాల స్థానికులు కోరిక మేరకు పంచదార్లకు కూతవేటు దూరంలో పునరావాస కోలనీ నిర్మాణానికి ఈ మధ్యకాలంలో సర్వేలు చేయడానికి పర్యవేక్షణ, పరిశీలన చేయడం జరిగిందని అన్నారు. దీంతో గ్రామస్థులు, హింధూ ధార్మిక సంఘాలు ఆందోళనలకు గురవ్వడం జరిగిందని, ఈ పంచదార్ల పరిసర ప్రదేశంలో గ్రావెల్ త్రవ్వకాలు గాని, నిర్మాణాలు గాని చేపట్టినట్లయితే నిరంతరం ప్రవహిస్తున్న పంచదారలు భూగర్భ జలాలు అడుగంటిపోయి ఆ ప్రభావం ప్రవహిస్తున్న పంచదారలుపై పడుతుందని అన్నారు. ఈ ఆధ్యాత్మిక కేంద్రంలో దేవస్థానానికి కిలోమీటరు దూరంలో ఎటువంటి గ్రావెల్ త్రవ్వకాలు గాని, ప్రభుత్వ పునారావాస కోలనీలు గాని, నిర్మాణాలకు గాని ఏ విధమైన అనుమతులు ఇవ్వకూడదని ఉభయ పంచాయితీలు గ్రామస్థులు, హిందూ ధార్మిక సంఘాలు తీర్మాణించారని, హిందువులు మనోభావాలు దెబ్బతీయకుండా సనాతన ధర్మాన్ని పరిరక్షించాలని కోరామన్నారు. మా విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకోకుంటే లోకాయుక్త, ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయించాల్సి ఉంటుందని తెలిపారు. పంచదార్ల మాజీ సర్పంచ్ అనకాపల్లి సరస్వతి, అప్పారాయుడుపాలెం పంచాయతీ ప్రజా సంఘ నాయకులు ఉరిటి నానాజీ, నానేపల్లి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులో ఫిర్యాదులు

గొలుగొండ, డిసెంబర్ 9, ప్రభాతవార్త



రైతులెదురుకుంటున్న భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులో ఫిర్యాదులు చేసుకోవాలని తహశీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. రెవెన్యూ సదస్సులో భాగంగా కుమార పురం, చీడికాడ రెవెన్యూ గ్రామాల్లో సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నెలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఫిర్యాదులు పరిష్కారం ఏ దశలో ఉన్నాయో తెలియజేస్తూ కొత్త ఫిర్యాదులను కూడా స్వీకరిస్తున్నామని అన్నారు. అలాగే రైతులు ఎదుర్కొంటున్న పలు భూ సమస్యలపై వారిది వద్ద ఉన్న ఆధారాలతో ఫిర్యాదు అందిస్తే పరిశీలించి తగు పరిష్కారం చూపుతామన్నారు. అనంతరం రైతుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. కుమార పురంలో పలు భూములు, రహదారులు ఆక్రమణపై ఫిర్యాదులను అందించారు. రెండు రెవెన్యూ గ్రామాల్లో రైతులు వద్దనుండి పలు సమస్యలపై ఫిర్యాదులు అందాయి. చెరువులు కబ్జా జరిగాయి అంటూ సర్పంచ్ ఫిర్యాదు చేశారు. కూటమి నాయకులు కూడా కొన్ని సమస్యలపై దరఖాస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహశీల్దార్ చైన్లు, మండల సర్వే సత్యనారాయణ, ఆర్ఐలు నాగరాజు, కొండబాబుతో పాటు సర్పంచ్ ఎలమంచిలి రఘురామచంద్రరావు, ఓటమి నాయకులు కొలగాన రామారావు, బొప్పన ప్రసాద్, రేగుబళ్ళ సాంబశివ, బిజెపి నాయకులు సకిరెడ్డి రామదాసు, అసిస్టెంట్ సర్వే మైకేల్, విఆర్ఓ సత్యనారాయణ, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## భవానీ దీక్షాపరుల కోసం ప్రణాళికలు..

నక్కపల్లి, డిసెంబరు 9, ప్రభాతవార్త




రెండు తెలుగు రాష్ట్రాలు సహా మొత్తం 6 రాష్ట్రాల్లో ఏటా లక్షలాది మంది భక్తులు భవానీ దీక్షలు చేపడుతూ హిందూ ధర్మ పరిరక్షణలో ప్రధాన భూమిక పోషిస్తున్నారని అఖిల భారత భవానీ వ్యవస్థాపక గురుపీఠం, ఆల్ ఇండియా భవానీదీక్షా ఛారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షుడు శ్రీపాద సత్య భాస్కర ప్రసాద్ అన్నారు. రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షుడిగా ఆదివారం ట్రస్ట్ జాతీయ అధ్యక్షుడు లంకా గణేశ్ నియమించారు. ఈ మేరకు శ్రీ పాద సత్య భాస్కర ప్రసాద్ సోమవారం స్థానిక విలేకర్లతో మాట్లా డారు. మారుమూల గ్రామాల్లో సైతం వేలాదిమంది నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల వారు ఇతరుల సాయం లేకుండా, సొంత డబ్బులతో ఇంటిల్లిపాది భవానీ దీక్షలు చేపడుతున్నారని చెప్పారు. అటువంటి దీక్షాపరులు, గు రుభవానీల సంక్షేమం కోసం, కష్టకాలంలో వారిని ఆదుకోవడం కోసం ట్రస్ట్ కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తోం దని చెప్పారు. త్వరలో అన్ని జిల్లాల్లో సదస్సులు నిర్వహిస్తామని' చెప్పారు. ఇదే సమయంలో భవానీ దీక్షా ఆచార, వ్యవహారాలు, సంప్రదాయాలకు భంగం కలగకుండా కృషి చేస్తామని, ఇప్పటికే కొన్ని సమస్యలను ప్రభుత్వ పెద్దల దృష్టికి ట్రస్ట్ సెంట్రల్ కమిటీ సభ్యులు తీసుకెళ్లినట్టు ప్రసాద్ చెప్పారు.

## కనకదుర్గమ్మ రథానికి.. బ్రహ్మరథం పట్టిన భక్తులు

గొలుగొండ డిసెంబర్ 9, ప్రభాతవార్త



విజయవాడ నుండి కనకదుర్గమ్మ అమ్మవారి ఉత్సవ రథం కృష్ణాదేవిపేట చేరుకుంది. అమ్మవారి దర్శనం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు. ఏ ఎల్ పురంలో మహిళలంతా నీళ్లతో రోడ్లను తడిపి అమ్మవారి రథానికి భారీగా స్వాగతం పలికారు. భక్తుల దర్శనార్థం అమ్మవారి రథం పలు గ్రామాలు మీదుగా గొలుగొండ మండలం ఏఎల్ పురం చేరుకుం దని ఆలయం నుండి తరలివచ్చిన సిబ్బంది తెలిపారు. వేద పండితులు ఉప్పల మురళీధర శాస్త్రి, గంగా ధర శాస్త్రి, మంగళ కుమార్ హరికృష్ణ, అశ్విని, కుమార శర్మ రథంతోపాటు తరలివచ్చి అమ్మవారి దర్శ నానం భక్తులకు కల్పించారు. అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించి భక్తులు పరవశించారు. గ్రామం లో నేరుగా అమ్మవారి రథమే రావడం తన భాగ్యం కలగడంతో భక్తులకు కనుల పండుగగా పరవశం పొందారు. కృష్ణదేవపేట పోలీసులు ఎస్ఐ తారకేశ్వరరావు ఆధ్వర్యంలో రథయాత్రకు బందోబస్తు నిర్వహించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సజావుగా రథయాత్ర జరిగేలా ఏర్పాటు చేశారు.



## నాలుగు లీటర్ల నాటు సారా స్వాధీనం

చోడవరం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

చోడవరం ఎక్సైజ్ సిఐ కెవి పాపు నాయుడు ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్ఐ కే.హనుమంతు సిబ్బంది సోమవారం దేవరపల్లి మండలం గరిసింగి గ్రామ శివారు ప్రాంతంలో తనిఖీలు నిర్వ హిస్తుండగా అక్రమంగా తరలిస్తున్న 4 లీటర్ల నాటు సారాను పట్టుకొని గరిసింగి గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి అనకాపల్లి కోర్ట్‌కు తరలించినట్టు చెప్పారు.




## ఉద్ధండపురం రెవెన్యూ సదస్సులో వినతులు స్వీకరణ ..




నక్కపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త

మండలంలోని ఉద్దండపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వ హించిన రెవెన్యూ సదస్సులో భాగంగా సోమవారం తాసిల్దార్ ఆర్.నరసింహ మూర్తి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ మేరకు తాసిల్దార్ నరసింహమూర్తి మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించడంలోని భాగంగా ఈ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, వీటిని ఉపయోగించుకోవాలని రైతులకు సూచించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన వినతి పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించి 15 రోజుల్లోగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. అనంతరం భూ సర్వేకి సంబంధించి, రేషన్ కార్డులకు సంబంధించి, పట్టాదార్ పాస్ పుస్తకాలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, సర్వేర్ సత్తిబాబు, ఆర్ఐ కన్నబాబు, వీఆర్వో ఉన్నారు.

## సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు..

పాయకరావుపేట డిసెంబర్ 9, ప్రభాతవార్త



గ్రామాల్లో అపరిష్కృత సమస్యల పరిష్కారానికే అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు స్థానిక తహసిల్దార్ గంది సత్యనారాయణ తెలిపారు. మండలంలోని ఈదటం గ్రామంలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల సమస్యలు పరిష్కారం కావాలన్నన ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను గ్రామస్తులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. ఈదటంలో వివిధ సమస్యలకు సంబంధించి గ్రామస్తుల నుంచి రేషన్ కార్డులు, పెన్షన్లు,భూముల రీసర్వే, సరిహద్దుల నిర్ధారణ,పట్టాదారి పాస్ పుస్తకాల మంజూరు తదితర సమస్యలపై 27 వరకు అర్జీలు అందినట్లు తహసిల్దార్ సత్యనారాయణ తెలిపారు. మండల రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ రాజేంద్ర ప్రసాద్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ త్రినాధరావు, మండల సర్వేయర్ శ్రీనివాసరావు, వీఆర్వోలు ముత్యాలు, రాజేష్ సహా రెవెన్యూ, సచివాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ధ్యాన దినోత్సవం తీర్మానం ఐక్యరాజ్యసమితిలో ఆమోదం..

చోడవరం, డిసెంబర్ 9, ప్రభాతవార్త:



ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని డిసెంబర్ 21వ తేదీన జరుపుకోవాలని భారత్ శ్రీలంక నేపాల్ మెక్సికో వంటి వివిధ దేశాల తీర్మానాన్ని ఐక్యరాజ్య సమితి ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం చాలా హర్షణీ యమని ఆనందదాయకమని, యోగ భూమి జ్ఞానభూమి అయిన భారతదేశానికే గర్వకారణం అని చోడవరం యోగ గురువు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ యోగ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ పుల్లేటి సతీష్ ఆనందాన్ని వ్యక్తపరిచారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఇది ఎంతో శుభ పరిణామం అని చెబుతూ ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ధ్యానం చేయడం ద్వారా శారీరకంగా మానసికంగా సంపూర్ణ ఆరో గ్యాన్ని ఆనందాన్ని పొందవచ్చన్నారు. ఈనెల డిసెంబరు 21న జరగబోయే అంతర్జాతీయ యోగా జ్ఞాన దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలో, కాలేజీలో ఉచిత ధ్యాన శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు యోగ గురువు పుల్లేటి సతీష్ తెలిపారు మరిన్ని వివరాలకు 9291276900 మొబైల్ నెంబర్‌ను సంప్రదించవలసిందిగా కోరారు.

## అభివృద్ధి, సంక్షేమం ఒక్క కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

పాయకరావుపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రజా సంక్షేమం అభివృద్ధి పథకాల అమలు ఒక్క ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని జనసేన పార్టీ పాయక రావుపేట అసెంబ్లీ నియోజక వర్గ ఇన్చార్జి గెడ్డం బుజ్జి తెలిపారు. మండలం లోని పాత సత్యవరం గ్రామంలో సోమ వారం ఆయన కూటమి నేతలతో కలిసి 60 కిలో లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్‌కు శంకుస్థాపన చేశారు. గెడ్డం బుజ్జి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత వాసుల సమస్యల పరిష్కారానికి అధికార ఎన్డిఏ కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. మరో ముఖ్య అతిధి జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షులు గొర్రెల రాజుబాబు తమ ప్రసంగంలో గ్రామీణ వాసుల తాగునీటి సమస్య పరిష్కారానికి కూటమి ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందన్నారు. టిడిపి పట్టణ శాఖ మాజీ అధ్య క్షులు మజ్జురి నారాయణరావు, చిక్కాల శ్రీను, పద్దు, దేవవరపు ఆనంద్,సఖిలేటి నాగేశ్వరరావు, జనసేన నాయకులు జగ్గన్న దొర సహా కూటమి నాయకులు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో సిపిఐ నాయకులు ఆందోళన

నర్సీపట్నం,డిసెంబర్ 9,ప్రభాతవార్త




దేశ సంపదను బడా కంపెల అవినీతిని దాచిపెట్టడం, అవినీతి ఆదాని కేంద్ర స్నేహ బృందం బట్టబయలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు సోమవారం ధర్నా నిరసన చేపట్టడం జరిగింది. సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకట రమణ మాట్లాడుతూ అమెరికాలోని న్యూయార్క్ ఈస్టర్న్ డిస్ట్రిక్ట్ కోర్టులో ఆదానిపై అవినీతి కేసు నమోదయింది విద్యుత్ ఒప్పందల కోసం దాదాపు 2100 కోట్లు మన దేశంలోని నాలుగు రాష్ట్రాలలో పదాన్ని లంచాలుగా ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయని, ఇందులో అత్యధిక భాగం 1750 కోట్లు మన రాష్ట్రం గత జగన్ ప్రభుత్వానికి ముడుపులుగా ముట్టజెప్పినట్లు తెలుస్తుందన్నారు.ఫలితంగా 25 సం.ల పాటు రాష్ట్ర ప్రజల పై లక్ష కోట్ల రూపాయల మేర విద్యుత్ చార్జీలు భారం మోపబడుతుందన్నారు. మన రాష్ట్రంలో అవినీతి అదాని కుంభకోణంపై సమగ్ర విచారణ జరపాలని గత రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న అన్ని ఒప్పందాలను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అదానీని తక్షణమే అరెస్టు చేయాలని ఈ అవినీతి కుంభకోణంలో బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ శాఖల బడ్జెట్ పక్కదారి లేకుండా దృష్టిలో పెట్టికొని అన్ని శాఖలు బడ్జెట్ కేటాయించాలని, విద్యుత్ స్మార్ట్ మీటర్ల రద్దు చేసి, ప్రజలపై అధిక ధరలను తగ్గించి సమగ్రమైన పరిపాలన, హామీలను నేటి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రాము నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, ఏఐటీయుసీ నాయకులు ఎల్వి.రమణ, జిల్లా సమితి సభ్యులు జి.రాధాకృష్ణ, కామిరెడ్డి లక్ష్మి, మండల కార్యదర్శులు మేకా భాస్కరరావు, నల్లబెల్లి శ్రీరామ్మూర్తి, జోగిరాజు, సోడే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత కక్షతో రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకోవటం సరికాదు



 వి.ఆర్.పురం, డిశంబర్ 9, ప్రభాతవార్త

మండలం కేంద్రం రేఖపల్లి గొల్లగూడెం గ్రామంలో మోడెం.నరేష్ ఇంటి వద్ద నుండి అంగన్వాడీ భవనం వరకు ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులు రూ.4.లక్షల 50.వేల వేయంతో, మంజూరైన సిసి రోడ్డు నిర్మాణ పనులను, తనపై వ్యక్తిగత కక్షతో కొందరు అడ్డుకుంటున్నారని వైసిపి నాయకుడు మోడెం.నరేష్ ఆరోపించారు. ఈ మేరకు సోమవారం నరేష్ ప్రభాతవార్తతో మాట్లాడారు. తన పై వ్యక్తిగత కక్ష ఉంటే దాన్ని రాజకీయంగా ఎదుర్కోవాలని, అభివృద్ధిని అడ్డుకోవటం సరికాదని ఆయన అన్నారు. అంగన్వాడీ కేంద్రానికి వెళ్ళే దారి వర్షం పడితే రొచ్చు రొచ్చుగా మారుతుందని, అట్టి రోడ్డు గుండా అంగన్వాడీ కేంద్రానికి వెళ్ళే చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. రొచ్చు మయంగా ఉన్న రోడ్డు పై అంగన్వాడీ కేంద్రానికి వెళ్తు, అనేక సార్లు చిన్నపిల్లలు జారి పడ్డారని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా సంభందిత అధికారులు మంజూరైన రహదారి నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని నరేష్ డిమాండ్ చేశారు.

## ఈవిఎం గొడౌన్లు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ..

పాడేరు,డిసెంబర్9, ప్రభాతవార్త





పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలో ఉన్న ఈవిఎం గొడౌన్లను జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ సోమవారం తనిఖీ చేసారు. 28 అరకువ్యాలీ అసెంబ్లీ నియోజక వర్గం(ఎస్టి), 29 పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం(ఎస్టీ) 53 రంపచోడవరం అసెంబ్లీ నియోజక వర్గం (ఎస్టీ), అరకు వ్యాలీ పార్లమెంటు నియోజక వర్గం (ఎస్టీ) గొడౌన్లకు సీలు వేసిన తాళాలను తెరచి ఇవిఎంలను పరిశీలించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతీ మూడు నెలలకు ఇవి ఎం గొడౌన్ల తనిఖీలో భాగంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేసామని పార్టీల ప్రతినిధులు గొడౌన్ల వద్ద చేపట్టిన భద్రతా చర్యలు పై సంతృప్తి వ్యక్తం చేసారని అన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.పద్మలత, సివిల్ సప్లైస్ డీఎం గణేష్ పాడేరు తహశీల్దార్ వంజంగి త్రినాధరావు, డిప్యూటీ తాహశీల్దార్లు, రెవెన్యూ ఇన స్పెక్టర్లు, వైఎస్ఆర్ సిపి, బిజెపి, ఆమ్ ఆద్మీ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం ధరలు తగ్గించిన ప్రభుత్వం..



పాడేరు,డిసెంబర్9,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం మద్యం ధరలను తగ్గించిదని ప్రొహిబిషన్, ఎక్సైజ్ సి.ఐ. ఆచారి సోమవారం ఒక ప్రకటనలో తెలియ జేసారు. మాన్సన్ హౌస్ బ్రాంది పాత ధరలను కొత్త ధరలను వెల్లడించారు. మాన్సన్ హౌస్ (750 ఎం ఎల్) పాత ధర రూ.870లు, కొత్త ధర రూ.760 లుగా విక్రయిస్తారని చెప్పారు. పింట్ (375 ఎం.ఎల్) పాత ధర రూ.440లు, కొత్త ధర రూ.380లు, నిప్(180 ఎం. ఎల్) పాత ధర రూ.220లు, కొత్త ధర రూ.190లకు మద్యం దుకాణాలలో విక్రయిస్తారని అయన చెప్పారు. ప్రస్తుతం పాడేరు మద్యం దుకాణాంలో ఓల్డ్ స్టాక్ నిల్వ ఉంటే పాత ఎం.ఆర్.పి ధరలకు విక్రయిస్తారని పేర్కొన్నారు. కొత్త స్టాక్ వస్తే కొత్త ఎం ఆర్పి ధరలకు విక్రయిస్తారని తెలియ జేసారు. మద్యం కొనుగోలు దారులు పాత కొత్త ధరలను గమనించాలని ఆచారి సూచించారు.

## నేడు విద్యుత్ నిలుపుదల

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 9, ప్రభాతవార్త

33/11 కేవీ. సబ్‌స్టేషన్ డుంబ్రిగూడ మండలంలోని మరమ్మతులు కారణంగా మండలంలోని ఉదయం 9గం.ల నుండి సాయంత్రం 3గం.ల వరకు విద్యుత్ నిలుపుదల చేయబడును. కొర్రై, కోలాపుట్, గసభ, సాగర, సోవా, కించమండ, కొర్ర, గుంటసీమ, గుంటగన్నెల, అరమ, డుంబ్రిగూడ. తూటంగి, కంద్రు. కితలంగి. పంచాయతీ ఏరియా ప్రజలు సహకరించవలసిందిగా కోరుచున్నాము. ఎంవివి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అప్పారావు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## ఒకే జాతీయ రహదారి బస్ షెల్టర్లు నిర్మాణంలో వ్యత్యాసం

రాజవొమ్మంగి, డిసెంబరు 9, ప్రభాతవార్త



రాజమండ్రి నుండి విజయనగరం వరకూ జరుగుతున్న 516 ఈ జాతీయ రహదారి నిర్మాణ ప్రాంతాల్లో బస్ షెల్టర్లు నిర్మాణాల్లో వ్యత్యాసం ఉంది. కోరుకొండ..గోకవరం మధ్య జాతీయ రహదారి ప్రాంతంలో బస్ షెల్టర్లు ప్రయాణికులకు సౌలభ్యంగా ఉండే విధంగా నిర్మించారు. ఐ.పోలవరం నుండి రాజవొమ్మంగి వరకూ నిర్మించిన బస్ షెల్టర్లు ప్రయాణికులు వర్షాకాలంలో జల్లు కొడితే ఎక్కడికి వెళ్లాలో తెలియని పరిస్థితిలో బస్ షెల్టర్లు ఉన్నాయి. ఈవిషయంపై ఏ.ఇ.చక్రవర్తి ని ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరగా ఒకే జాతీయ రహదారి అయినప్పటికీ ప్రాజెక్టు, ప్యాకేజీలు, రాకపోకలు ప్రాంత పరిస్థితులు, అగ్రిమెంట్లు పలు సమస్యలతో బాటు అగ్రిమెంట్‌లో డిజైన్ ప్రకారం జరుగుతుందని వెల్లడించారు. ఈ బస్ షెల్టర్లు నిర్మాణాలలో వ్యత్యాసం ఏమిటో తెలియని అయోమయ పరిస్థితిగా ఉందని ప్రజలు అంటున్నారు.



## మంచానికే పరిమితమైన సహాయం అందించిన ఎం.ఆర్.పి.ఎస్ నేతలు

రాజవొమ్మంగి, డిసెంబరు 9, ప్రభాతవార్త

దూసరపాము గ్రామానికి చెందిన పెదపూడి వీరబాబు అనే యువకుడు ప్రమాదానికి గురై అనారోగ్యంతో మంచానికి పరిమితమై ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న తెలుసుకొని జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మోర్త బుజ్జి బాబు ఆధ్వర్యంలో ఎంఆర్పిఎస్ కార్యకర్తలు సోమవారం సహకారాన్ని అందించారు. కూరగాయలు నిత్యావసర సరుకులు, నగదుని అందించారు. ఐక్యంగా వచ్చి సహాయాన్ని అందించిన యం.ఆర్.పి.ఎస్. నాయకులు, యువకులను చూసి వీరబాబు కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎం.ఆర్.పి.ఎస్.అధ్యక్షులు మోర్త బుజ్జి, మండల కన్వీనర్ పెద్దాడ నూకరాజు, కామరాజు, జీవరత్నం, శ్రీను, సాగర్, దుర్గ, లోవరాజు, యువకులు పాల్గొన్నారు.



## గర్భిణులు ఆస్పత్రిలోనే ప్రసవం పొందాలి..



గూడెంకొత్తవీధి డిసెంబర్ 9 ప్రభాతవార్త

గర్భిణులు విధిగా ఆస్పత్రిలోనే ప్రసవం పొందేలా ఏర్పాట్లు చేసుకోవాలని దార కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి సురక్షిత మంత్రిత్వ అభియాన్ కార్యక్ర మంలో భాగంగా గర్భిణులకు వైద్యపరీక్షలు చేశారు. ఈసందర్భం గా వైద్యాధికారి మాట్లాడుతూ గర్భిణులు ఆస్పత్రిలో ప్రసవం పొందడం సురక్షితమని, పురిటి నొప్పులు ప్రారంభమైన తరువాత ఆస్పత్రికి తరలించడం కంటే గర్భిణులు ప్రసవ సమయానికి పది రోజులు ముందుగా ఆసుపత్రిలో చేరాలన్నారు. గర్భిణీ ఆసుపత్రిలో ప్రసవం పొందితే తల్లి బిడ్డకు క్షేమకరమన్నారు. గృహాల్లో ప్రసవం పొందడం వల్ల తల్లి బిడ్డ ఆరోగ్యానికి ప్రమాదకరంగా ఉండే అవకాశం ఉందన్నారు. ఆసుపత్రిలో ప్రసవం పొందిన గర్భిణులకు ప్రభుత్వ నగదు ప్రోత్సాహాలను అందిస్తుందన్నారు.గర్భిణీలు చింతపల్లిలోనున్న వసతి గృహన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వసతి గృహంలో చేరిన గర్భిణులకు మెరుగైన వసతి కల్పిస్తూ వైద్యుల పర్యవేక్షణలో ప్రసవం జరుగుతుం దన్నారు. గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలని తెలియజేశారు. గర్భిణీలు 9 నెలల కాలంలో కనీసం ఒకసారైనా అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేయించుకోవాలన్నారు. అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేయించుకోవడం వల్ల ప్రమాదకర ప్రసవాలను ముందుగానే గుర్తించే అవకాశం ఉందని ఆమె తెలిపారు.

## రాష్ట్రంలో విద్యావ్యవస్థ నిర్వీర్యం

పాడేరు,డిసెంబర్8, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం పేరెంట్స్ టీచర్స్ మీట్ ఏ ఉద్దేశంతో నిర్వహించిందో విద్యార్థుల తల్లిదండ్రులకు అర్థం కాలేదని,ఆ మీట్‌లో విద్యార్దులు తల్లి దండ్రులు అమ్మఒడిపై అమలుపై ప్రశ్నించారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో విద్యావ్యవస్థ అధ్వాన్నంగా మారిందని వైసిపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో విద్యార్థులకు అన్ని రకాల వసతి సౌకర్యాలతో పాటు అమ్మఒడి,తల్లి దీవెన, విదేశీ విద్య,తల్లికి వందనం, విద్యాకానుక ఇలా అనేక పథకాలు విద్యార్దుల కోసం వైసిపి ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసి రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రాదాన్యత కల్పిస్తూ పాఠశాలల్లో అన్నిరకాల సదుపాయాలు విద్యార్దులకు కల్పిస్తూ వచ్చారను అంతే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ భోధన ప్రవేశ పెట్టీ పెద విద్యార్దులకు కార్పొరేట్ విద్యను అందిస్తూ విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకు వచ్చిన ఘనత మాజీ సి ఎం వై ఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థ అధ్వాన్నంగా మారిందని విద్యార్దులకు అమ్మఒడి ఎప్పటి వరకు ఇవ్వలేదని భాగ్యలక్ష్మి ఆరోపించారు.కూటమి ప్రభుత్వం లో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయని ఏ ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మరో సారి రాష్ట్ర ప్రజలను మోసం చేశారనీ భాగ్యలక్ష్మి అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించుకు పోతున్నాయని ఎక్కడ చూసినా మహిళలపై అఘాయి త్యాలు,అత్యాచారాలు..హత్యలు దాడులు జరుగుతూ రాష్ట్రంలో భయంకర వాతావరణం నెలకొని ఉన్నా యని వైసిపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆరోపించారు.అల్లూరి జిల్లాలో ఆశ్రమ, గురుకుల పాఠశాలల్లో విద్యార్దులు మరణిస్తున్న వారి పరిరక్షణకై పటిష్ట భద్రతా చర్యలు ప్రభుత్వం తీసు కోవడంలో విఫలం అయిందని ఆమె ఆరోపించారు.గిరిజన సంక్షేమ ఆశ్రమంలో గురుకులాల్లో విద్యనభ్య సించిన గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు.ఇంగ్లీష్ మీడియం విద్య సిబిఎస్ఈ అనుబంధం లాంటిదని ఈ విద్యను విద్యార్దులకు ప్రభుత్వం దూరం చేస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలు విద్యా పథకాలు అమలు కాకపోవడంతో విధ్యారుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు వైపు చూస్తున్నారని దీని బట్టి చూస్తే కూటమి ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. ఎప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు దిశగా చర్యలు తీసుకోవాలని లేదంటే ప్రభుత్వానికి ప్రజలు బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారని వైసిపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు.

## అశోక్ సేవలు ఆదర్శనీయం..





పాడేరు, డిసెంబర్9,ప్రభాతవార్త

ఐటిడి ఏపి.హెచ్.ఓ స్వర్గీయ ఎన్.అశోక్ సేవలు ఆదర్శనీయమైన సేవలు అందించారని ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేక్ అన్నారు. సోమ వారం ఐటిడిఏ సమావేశ మందిరంలో ఐటిడిఏ పి.ఓ వి.అభిషేక్, సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్.ప్రభాకర రావు, ఎం. వేంక టేశ్వరరావు, పరిపాలనాధికారి ఎం.హేమలత, పి.హెచ్.ఓ, కాఫీ సహాయ సంచాలకులు ఎన్.అశోక్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ కాఫీ అభివృద్ధికి నిరంతరం పాటుపడ్డారని అన్నారు. వివాద రహితుడుగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. కాఫీ రైతులతో స్నేహపూర్వకంగా ఉండేవారని చెప్పారు. ఏపని అప్పగించినా కాదన కుండా చేసేవారని పేర్కొన్నారు. ఉన్నతాధి కారులు ఎవరు వచ్చినా ఆయన్నే లైజాన్ అధికారిగా నియమించేవారమని అన్నారు. సాదారణ ఎన్నికలలో ఎన్నికల పరిశీలకులకు లైజాన్ అధికారిగా విజయ వంతంగా విధులు నిర్వహించి అధికారుల ప్రశంసలు పొందారని చెప్పారు. ముందుగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఐటిడి ఏ అధికారులు, సిబ్బంది మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అకౌంట్స్ అధికారి శ్రీనివాస్ కుమార్ ఐటిడిఏ కార్యాలయంలో ఉన్న వివిద విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాఫీ కొనుగోలుపై దృష్టి సారించాలి..

పాడేరు,డిసెంబర్8, ప్రభాతవార్త





జిసిసి రాష్ట్ర కార్యాలయం విశాఖపట్నంలో జిసిసి సిబ్బందితో సమీక్ష సమావేశం జిసిసి మేనేజింగ్ డైరెక్టర్ కల్పన కుమారి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిసిసి రాష్ట్ర చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ హాజరై మాట్లా డుతూ జిసిసిలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి కాఫీ కొనుగోలుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 1500 నుండి 2000 మెట్రిక్ టన్నులు కాఫీ కొనుగోలు లక్ష్యంగా అందరూ కృషి చేయాలన్నారు. జిసిసి బలో పేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, గిరిజనులు పండిస్తున్న అటవీ ఉత్పత్తులపై దృష్టి పెట్టాలని ఎక్కడ తప్పు జరిగిన ఊరుకునేది లేదని కాఫీ కొనుగోలులో ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు. జిసిసి పట్ల గిరిజన రైతులకు ప్రజలకు నమ్మకం కలగాలని ప్రజలకు జవాబు దారితనంగా ఉండాలన్నారు. జిసిసి బలోపేతానికి గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని జిసిసి అభివృద్ధి ధ్యేయంగా ప్రతి ఒక్కరు పని చేయాలని జిసిసి ఉద్యోగస్తులను రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిసిసి ఎండి కల్పనకుమారి, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి జిసిసి అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




## సీలేరు ఆసుపత్రిని సందర్శించిన
## జిల్లా ఆరోగ్యశాఖాధికారి జమాల్ బాషా



గూడెంకొత్తవీధి, డిసెంబర్ 9 ప్రభాతవార్త

ప్రభుత్వాసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సక్రమంగా సమయపాలన పాటిం చాలని అప్రమత్తంగా ఉంటూ రోగులకు అన్నివేళలా సక్రమమైన వైద్యం అందించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా ఆరోగ్యశాఖది.కారి జమాల్ బాషా అన్నారు.సోమవారం జీకేవీది మండలం సీలేరు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఆసుపత్రి సిబ్బంది పనితీరు, రికార్డుల పరిశీలించారు. రోగులకు అన్నివేళలా అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. విధుల పట్ల అప్రమత్తంగా ఉంటు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఎన్‌సీడి– సీడి కార్యక్రమంలో భాగంగా 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించాలని క్షేత్రస్థాయిలో అందరికీ అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రీయ బాలల ఆరోగ్యరక్షలో భాగంగా అన్ని పాఠశాలలలో, అంగన్వాడీ కేంద్రాలలో రక్త పరీక్షలు నిర్వహించి ఆరోగ్యవంతమైన భావితరానికి బాసటగా నిలవాలని ఆదేశించారు. ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభయాన్ ఆధ్వర్యంలో గర్భవతులకు అన్ని పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సేవలో సక్రమంగా అందించాలని సూచించారు. రోగులకు అన్ని వేళల సేవలందిస్తూ సేవా దృక్పథాన్ని చాటుకో వాలన్నారు. రికార్డుల పరిశీలన అనంతరం సీలేరు ఆరోగ్య కేంద్ర సిబ్బంది పనితీరుపై అభినందించారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆరోగ్య విస్తారణధికారి కే,జోజిబాబు, ఆరోగ్య పర్యవేక్షకులు త్రినాధరావు, ఆరోగ్య సిబ్బంది పారామెడికల్ సిబ్బంది ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై
## జిల్లా కలెక్టర్ సమీక్ష



పాడేరు, డిసెంబర్9, ప్రభాతవార్త

జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి సం క్షేమ పథకాల అమలుపై జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ సమీక్షించారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ, ఉద్యాన వనశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగం, పౌర సరఫరాలు, ఎస్.యం.ఐ, సెరీ కల్చర్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, నైపుణాభివృద్ధి శాఖల అధికారులతో సమీక్షించారు. అమరావతిలో ఈనెల 11, 12 తేదీలలో రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్వహించనున్న జిల్లా కలెక్టర్ల సమా వేశంలో చర్చించవలసిన అంశాలపై అధికారులతో ముందుగా సమావేశం నిర్వహించారు. జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు సంక్షేమ పథకాల అమలు, రహదారుల నిర్మాణాలు, భవన నిర్మాణాలు, తాగునీటి పథకాలపై జిల్లా కలెక్టర్ల సమావేశంలో చర్చిస్తామని అన్నారు. జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, ఐటిడి ఏ పి.ఓ. వి. అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర మన్ పటేల్, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇలు కె. వేణు గోపాల్, జి. డేవిడ్ రాజు, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందరబాబు, ఐసిడి ఎస్ పిడి సూర్య లక్ష్మి, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ జవహార్ కుమార్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్.నంద్, జిల్లా ఉద్యానవన అధికారి రమేష్ కుమార్ రావు, సెరీకల్చర్ ఎడి అప్పారావు, డిసిహెచ్ ఎస్ డా. కృష్ణారావు, డి ఎల్ పి ఓ పి. ఎస్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని యుటిఎఫ్ ఆధ్వర్యంలో
## చెన్నుపాటి లక్ష్మయ్య వర్ధంతి



ముంచంగిపుట్టు, డిసెంబర్ 9, ప్రభాతవార్త

మండల కేంద్రంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో చెన్నుపాటి లక్ష్మయ్య వర్ధంతి కార్య క్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వ హించారు. యూటిఎఫ్ మండల అధ్యక్షుడు ఎస్ రాజు మాట్లా డుతూ చెన్నుపాటి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అలాగే యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎస్ గోపి, కోశాధికారి కే శ్రీనివాసమూర్తి, కార్య వర్గ సభ్యులు గోవింద్, ఏ వీరన్న, ఏ ధనుపతి, కే రాజేంద్ర, కే సూర్యనారాయణ, ఎం గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అభ్యర్థి గోపి మూర్తి గెలుపు పై యుటిఎఫ్ హర్షం వ్యక్తం చేశారు. సమస్యల సాధనలో యుటిఎఫ్ ముందు ఉండడంతో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు సాధ్యమయింది అని పేర్కొన్నారు.

## కనకదుర్గ మల్లేశ్వరి అమ్మవారి ప్రచార రథం..



చింతపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ విజయవాడ కనకదుర్గ మల్లేశ్వరి అమ్మవారి దేవస్థానం ప్రచార ప్రధానికి భక్తులు అడుగడుగున బ్రహ్మరథం పడుతున్నారు. ఈనెల 6న తణుకు నుంచి బయలుదేరిన అమ్మవారి ప్రచార రథం ఎర్రవరం మీదుగా చింతపల్లి చేరుకుంది. ఈ నేపథ్యంలో తమ, తమ గ్రామాలకే అమ్మవారి ప్రచార రథం వస్తుండడంతో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకునీ పరవశం పొందారు. రేపు మంగళవారం అరకులో ప్రారంభమై విజయనగరం రామతీర్థాలు నెల్లిమర్ల అలాగే శ్రీకాకుళం జిల్లా శ్రీముఖం 12వ తేదీన వెళ్లడంతో ప్రచారం రథం యాత్ర ముగుస్తుందని ఈవో కె ఎస్ రామారావు తెలిపారు. ప్రచార రథంలో ప్రచార రథంలో ఉప్పల మురళీధరశాస్త్రి, ఓరుగంటి మంగళ కుమార శర్మ, బాల గంగాధర శాస్త్రి ఎల్లాప్రగడ హరికృష్ణ శర్మ అశ్విని కుమార శర్మ మరియు సిబ్బంది ఉన్నారు.

## చిరుత పులి దారి మళ్లి మండలం దాటిందా..



రాజవొమ్మంగి, డిసెంబరు 9, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలం గొబ్బిల మడుగు, బోర్నగూడెం సమీపంలో ఇటీవల సంచరించిన చిరుతపులి దారి మళ్లినట్లు కాకినాడ జిల్లా అటవీ శాఖాధికారి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల ఏడో తేదీన ప్రత్తిపాడు సబ్ ప్లాన్ బాపన్నదార గ్రామ సమీప అటవీ ప్రాంతంలో ఒక మగదూడను చంపి తిన్నట్లుగా సెల్ ఫోన్ ఫోటోలు కార్యాలయంకు చేరడం తో ఏలేశ్వరం అటవీశాఖ వారు ఆప్రాంతంలో ట్రాప్ కెమెరాలు పెట్టడంతో ఈనెల 8, 9 తేదీల్లో పరిశీలించగా ఏవిధమైన రికార్డు కాలేదని ప్రకటనలో వెల్లడించారు. కాని ఆ ప్రాంతంలో పాద ముద్రలను నిపుణులతో పరిశీలించగా పెద్దపులి పాదముద్రలుగా ఇటీవల వారంరోజులుగా రాజవొమ్మంగి మం డలంలోని సంచరించిన పులి వచ్చినట్లు అనుమానిస్తున్నట్లుగా ప్రకటనలో వెల్లడించారు. సబ్ ప్లాన్ ప్రాంతాలైన దారపల్లి, కొండపల్లి, బురదకోట, బాపన్నదార, వంతాడ, లింగంపర్తి, భద్రవరం, సిరిపురం, పేరవరం, కొండ తిమ్మాపురం, పొదురుపాక, పాండవులపాలెం, తాడువాయి, పెదమల్లాపురం, వేలంగి, అనుమర్ధి, ఆవేల్తి, ఓంద్రగుల గ్రామాలకు అనుకొనిఉన్న అటవీ ప్రాంతాల్లో పెద్దపులి సంచరించే అవకాశం అవకాశం ఉన్నందున సమీప గ్రామ ప్రజల అప్రమత్తం చేసి వారు పశువులను సమీప అడవిలోనికి పంపించవద్దని మరియు గ్రామ ప్రజలు గుంపులుగా తిరగవలెనని, ఎవరు కూడా ఒంటరిగా సంచరించవద్దని కరపత్రాలు పంపడమైనది. అదే విధంగా మండల తహసిల్దారులు ప్రత్తిపాడు, ఏలేశ్వరం, శంఖవరం, రౌతులపూడి, సర్కిల్ ఇన్స్పెక్టర్లు ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ వారికి సమాచారం ఇచ్చారు..

## తుఫాన్ షెల్టర్ ఏర్పాటుకు చర్యలు...

చింతపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు చింతపల్లిలో తుఫాన్ షెల్టర్ నిర్మాణానికి అవసరమైన రెవెన్యూ భూమిని 10 సెంట్లు కేటాయించినట్లు తహసిల్దార్ రవికుమార్ సోమవారం తెలిపారు. చింతపల్లిలోని యూత్ ట్రైనింగ్ కేంద్రం సమీపంలో ఈ భూమిని కేటాయించడం జరిగిందన్నారు. ఈనెల 13 నుంచి మండలంలో నిర్వహించ తలపెట్టిన రెవెన్యూ సదస్సులకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఎక్కడికక్కడ రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయాలన్న దానిపై కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో జిరాయితీ భూములకు జారీ చేసిన డి పట్టాలకు సంబంధించి ప్రస్తుతం క్షేత్రస్థాయిలో పునః పరిశీలన జరుగుతుందన్నారు. మండలంలో 93 సర్వే నెంబర్ తో 36 మంది లబ్ధిదారులకు ఈ పట్టాల పంపిణీ జరిగిందన్నారు. ఇందులో ఏమైనా అక్రమాలు , లోటుపాట్లు ఉన్నాయా అన్నదానిపై విచారణ చేస్తున్నామని తహసిల్దార్ తెలిపారు.

## రెండు గ్రామాల్లో పూర్తయిన పశుగణన సర్వే..




రాజవొమ్మంగి, డిసెంబరు 9, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో 42 గ్రామాల్లో ప్రారంభించిన పశుగణన సర్వేలో ఎర్రంపాడు, సుబ్బంపాడు.గ్రామాల్లో పూర్తి అయ్యిందని అన్నారు. ఫిబ్రవరి నెలాఖరు వరకూ సర్వే కొనసాగుతుందని అన్నారు. ప్రతీ ఇంటిలో ఆవులు, గెదలు, ఎద్దులు, మేకలు, గొర్రెలు, కోళ్లు, కుక్కలు తో సహా సమగ్ర సమాచారాన్ని సర్వేకి వచ్చే తమ సచివాలయ పశువైద్య సహాయకులు ఇచ్చి సహకరించాలని డా.తరుణ్ కుమార్ కోరుతున్నారు. ఐదేళ్లు తరువాత సర్వే ని నవంబరు ఒకటో తేదీన ప్రారంభించడం జరిగిందని అన్నారు.

## నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలను వినియోగించుకోండి..

గూడెంకొత్తవీధి, డిసెంబర్ 9, ప్రభాతవార్త



నిరుద్యోగులకు ప్రభుత్వపరంగా ప్రైవేటుపరంగా ఆర్థికంగా భరోసా నిలిచే పలు సంస్థలు అందిస్తున్న టువంటి అవకాశాలను ప్రతి నిరుద్యోగి వినియోగించుకోవాలని ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు సూచించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా ఉపాధి కార్యాలయం సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో అరకు వేలిలో ఐటిఐ వేదికగా 12వ తారీకున ఉదయం 10 గంటల నుండి 3 గంటల వరకు నాలుగు కంపెనీలతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపు ణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ రోహిణి తెలిపారన్నారు.ఆసక్తిగల 18 సంవత్స రాల నుండి 30 సంవత్సరాల మధ్య గల ఇంటర్మీడియట్,డిగ్రీ,ఆపై చదువు పూర్తి చేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూకు పాన్ కార్డు ఆధార్ కార్డు సర్టిఫికెట్ కాపీలతో హాజరు కావాలన్నారు. ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు 10 నుండి 15 వేల వరకు జీతం ఇవ్వటం జరుగుతుందన్నారు. మండలంలో ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మరినీ వివరాలకు 94910 57527, 9498338105 సంప్రదించాలన్నారు.

## విధి నిర్వహణ చాటుకున్న ఎండియు కోటేశ్వరరావు



డుంబ్రిగుడరూరల్, డిశంబర్ 9, ప్రభాతవార్త

విధి నిర్వహణలో ఓ ఎండియు తన మానవత్వం చాటుకున్నారు. మండలంలోని గుంట సీమ, రంగిలిసింగి పంచాయతీ రేషన్ ఎండియు అగ తమ్మిడి కోటి బాబు, ఈ నెలకు సంబంధించి అంగన్వాడీ సరుకుల అందజేసేందుకు అంగన్వాడీ కార్యకర్తలకు వేలి ముద్రలు వేయాల్సి ఉంది. అయితే గుంట సీమ పంచాయతీ గంగ వలస గ్రామానికి చెందిన కొర్ర పద్మ అనే అంగన్వాడీ టీచర్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ అరకు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. అయితే అంగన్వాడీ కేంద్రంలో అందుబాటులో లేకపోవడంతో ఫోన్ ద్వారా సంప్రదించగా, అంగన్వాడీ టీచర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న రేషన్ ఎండియు మానవ దృక్పథంతో గిరి మహిళలకు, పిల్లలకు అందవలసిన సరుకులు ఆగిపోతాయనే ఆలోచనతో 30 కిలోమీటర్లు ప్రయాణం చేసి అరకులోయ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వేలిముద్ర వేయించారు.

## 13 నుంచి రెవెన్యూ సదస్సులు

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 9, ప్రభాతవార్త

భూ సమస్యల పరిష్కారానికి వేదికగా నిలిచే రెవెన్యూ సదస్సులను ఈనెల 13 నుంచి నిర్వహించనున్నట్లు ఇంచార్జ్ తహసిల్దార్ ముజీబ్ తెలిపారు. మండల వ్యాప్తంగా 18 పంచాయతీల పరిధిలోని రెవెన్యూ గ్రామాల్లో సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 9 నుంచి 2 వరకు, రెండు నుంచి ఐదు గంటల వరకు సదస్సులు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆర్ ఐ రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టు మండలంలో 13 నుంచి రెవెన్యూ సదస్సులు

ముంచంగిపుట్టు డిసెంబర్ 9 ప్రభాతవార్త



భూ సమస్యల పరిష్కారానికి ఈనెల 13 నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు ముంచంగిపుట్టు మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ముంచంగిపుట్టు తాసిల్దార్ నర్సమ్మ విలేకరులకు తెలిపారు. సోమవారం ప్రత్యేక సమావేశ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మండలంలో 23 పంచాయితీల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సులను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు రెండు టీములు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తాసిల్దార్ నర్సమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.లు, విఆర్ఓ లు, విఆర్ఎ లు పాల్గొన్నారు.

## ఈపీడీసీఎల్ సోలార్ ప్లాంట్ సామగ్రి అపహరణపై పోలీసులకు ఫిర్యాదు

చింతపల్లి డిసెంబర్ 9, ప్రభాతవార్త

చింతపల్లి సబ్ డివిజన్ పరిధిలో ఈపీడీసీఎల్ సోలార్ ప్లాంట్ సామగ్రి అపహరణపై ఈపీడీసీఎల్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు అక్రమాలకు పాల్పడిన దోషుల కోసం విజిలెన్స్ ఎస్పి కింజారాపు వెంకట రామకృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో 20 రోజులుగా విచారణ చేపట్టి పక్కా ఆధారాలతో సీలేరు, జీకే వీధి, చింతపల్లి అన్నవరం పోలీస్ స్టేషన్లలో అధికారులు ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాల్లోకి వెళితే చింతపల్లి జికె వీధి మండలాల్లో గత టిడిపి ప్రభుత్వం 2017 నుంచి 2017 వరకు విడతల వారీగా శివారు గిరిజన గ్రామాలకు సోలార్ విద్యుత్ ప్లాంట్(డి డి జి ప్లాంట్) లను ఏర్పాటు చేసింది ఈ సోలార్ విద్యుత్ ప్లాంట్ల ద్వారా గిరిజనులకు విద్యుత్తు సరఫరా చేసేవారు ఒక్కొక్క విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు సుమారు 25 నుంచి 50 లక్షల వరకు ప్రభుత్వం ఖర్చు చేసింది. చింతపల్లి జీకే వీధి మండలాల్లో 96 ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరిగింది. అయితే 20 20 నుంచి సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటుచేసిన గిరిజన గ్రామాలకు ఈపీడీసీఎల్ అధికారులు విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి గ్రిడ్ విద్యుత్ సరఫరా చేశారు. గ్రిడ్ విద్యుత్తు అందుబాటులోకి రావడంతో గ్రామాల్లో సోలార్ ప్లాంట్ల వినియోగం నిలిచిపోయింది. ఇదే అదనుగా భావించిన కొంతమంది ఈపీడీసీఎల్ శాఖ పరిధిలో పనిచేసే ఉద్యోగులమని చెప్పుకుంటూ సోలార్ పాయింట్ ప్లాంట్లు లో ఏర్పాటుచేసిన బ్యాటరీలు, సోలార్ ప్లేట్లు దొంగిలించి మైదాన ప్రాంతాలకు తరలించి విక్రయించుకుని సొమ్ము చేసుకున్నారు. జీకే వీధి మండలంలో 76 డిడిజి ప్లాంట్లకు గాను 70 ప్లాంట్లు, చింతపల్లిలో 20 ప్లాంట్లకు గాను 14 ప్లాంట్లలో ఏర్పాటుచేసిన సోలార్ ప్లేట్లు, కొంతమంది వ్యక్తులు అపరిచి బ్లాక్ మార్కెట్లో విక్రయించి లక్షల రూపాయలు నగదును దోచుకున్నారు. ఈ నేపథ్యంలో విజిలెన్స్ అధికారులు క్షేత్రస్థాయిలో సోలార్ విద్యుత్ సామగ్రిని ఎవరు అపహరించారని పక్కా సమాచారాన్ని సేకరించి సోలార్ సామాగ్రి అక్రమాలు జీకే వీధి మండలానికి చెందిన వైసిపి నాయకులు కొంతమంది పాత్రికేయులు ఉన్నట్లు ప్రాథమికంగా విజిలెన్స్ అధికారులు గుర్తించినట్లు తెలుస్తున్నది. సోలార్ సామాగ్రి అపహరించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని జీకే వీధి సీలేరు చింతపల్లి అన్నవరం పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశామని స్థానిక ఈపీడీసీఎల్ కె సన్నీ బాబు ప్రభాకర్ రావు సోమవారం విలేకరులకు తెలిపారు.



## డెక్కన్ కంపెనీ బస్సు ఢీ కొట్టిన ప్రమాదంలో వృద్ధుడు మృతి

పాయకరావుపేట డిసెంబర్ 9, ప్రభాతవార్త



మండలంలోని కేశవరం గ్రామానికి చెందిన మేడిశెట్టి నాగేశ్వరరావు (68) ను డెక్కన్ కంపెనీ బస్సు ఢీకొట్టిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వృద్ధుడు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.సోమవారం జరిగిన ఈ సంఘటనకు సంబంధించి స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పన్న కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.మృతుడు నాగేశ్వరరావు తన సైకిల్ పై పొలానికి బయలుదేరి వెళుతుండగా వెంకట నగరం గ్రామానికి వెళ్ళే రహదారిలో డెక్కన్ కంపెనీకి చెందిన బస్సు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన వృద్ధుడిని అత్యవసర చికిత్స కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అప్పటికే అపస్మారక స్థితిలో ఉన్న వృద్ధుడు నాగేశ్వరరావు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పన్న తెలిపారు.మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ అప్పన్న తెలిపారు.

## ప్రైవేట్ ట్రావెల్ బస్సుకు తప్పిన ప్రమాదం..




నక్కపల్లి,డిసెంబర్ 9, ప్రభాతవార్త

పార్వతీపురం జిల్లాకు చెందిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ప్రయాణిస్తున్న 40 మంది ప్రయాణిస్తున్న బస్సు కు మండలంలోని గుడిచర్ల జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారు జామున పెద్ద ప్రమాదం తప్పింది..! ఈ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు 40 మంది ప్రయాణికులను విజయవాడలో ఎక్కించుకొని పార్వతీపురం వైపు వస్తుంది. గుడిచర్ల వద్ద ముందెలుతున్న లారీని అదుపుతప్పి ఢీకొట్టడంతో పొలాల్లోకి దూసుకుపోయిన బస్సు బోల్తా పడింది. ఈ బోల్తా పడిన సంఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం చోటుచేసుకుపోయినప్పటికీ అందరూ సురక్షితంగా బయటపడ్డారు. వేరే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో వారు గమ్యస్థానానికి వెళ్లిపోయారు. నక్కపల్లి పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంది.

## డిఎల్‌సి ఆమోదించిన రోడ్ల పనులు ప్రారంభించండి...



పాడేరు,డిసెంబర్9, ప్రభాతవార్త

జిల్లా స్థాయి కమిటీలో ఆమోదించిన రోడ్లు పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేసారు. అటవీ శాఖ, పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ శాఖ, పి ఐ యు, రెవెన్యూ అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫారెస్టు అధికారులు, రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులు సంయుక్తంగా ఇన్స్పెక్షన్ చేసి రహదారులు నిర్మాణానికి ఫారంలో ఎలో అటవీ శాఖ అనుమతులకు పంపించాలని సూచించారు. అటవీ శాఖ అధికారులు జాప్యం చేయకుండా ఫారం బిలో అనుమతులు జారీ చేయాలని చెప్పారు. మారుమూల గ్రామాలకు రహదారులు నిర్మించేటప్పుడు ముందుగా గ్రామసభ తీర్మానం చేయాలన్నారు. గ్రామ సభ తీర్మానంలో ఇక మీదట భవిష్యత్తులో పోడు చేయమని గ్రామస్తుల ఆమోదం తీసుకోవాలన్నారు. అరకువ్యాలీ మండలం మాడగడ నుండి అరుకు రోడ్డు, డుంబ్రిగుడ మండలం గుల్లి నుండి డబ్బగరువు రోడ్డుకు అటవీ శాఖ అధికారులు ,రెవెన్యూ అధికారులు, ఇంజనీరింగ్ అధికాలు సంయుక్తంగా సర్వే చేయాలన్నారు. జోలగుడ నుండి డుంబ్రిగుడ రోడ్డు ఆమోదించామన్నారు. లోతేరు నుండి చెల్లుబడి, కటికి వాటర్ పాల్స్, తారాబు వాటర్పాల్స్, కర్రిగుడ, చినకోవెల రోడ్లుకు ఆమోదించామన్నారు. సెల్ టవర్ల నిర్మాణాలకు అనుమతులు జారీ చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, ఐటిడి ఏ పి. ఓ వి. అభిషేక్, సబ్ కలెక్టర్ సౌరమన్ పటేల్, డి. ఆర్. ఓ. కె. పద్మలత, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇలు కె. వేణుగోపాల్, జి. డేవిడ్ రాజు, సబ్ డి ఎఫ్ ఓ ఉమా మహేశ్వరి, పర్చువల్ రంపచోడవరం పి. ఓ కె. సింహచలం, చింతూరు పి. ఓ అపూర్వ భరత్, పంచాయతీ రాజ్ ఇ ఇ కొండయ్య పడాల్ తదితరులు పాల్గొన్నారు.

## మనసు దోచుకునే అందమైన వైజాగ్ బీచ్‌లు

విశాఖపట్నం, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న అందమైన నగరం విశాఖపట్నం, ఈ నగరానికి వాణిజ్యపరంగానే కాక పర్యాటకంగానూ ప్రత్యేక స్థానం ఉంది. సెలవు రోజులను సరదాగా గడిపేందుకు ఇది సరైన గమ్యస్థానం. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా దేవ, విదేశీ టూరిస్టులు కూడా ఏటా అధిక సంఖ్యలో విశాఖ సందర్శనకు వస్తూ ఉంటారు. విశాఖ నగరాన్ని వైజాగ్ అని కూడా పిలుస్తారు. విశాలమైన సాగరతీరం, ఎత్తైన కొండలు, ఉద్యాన వనాలు, నోరూరించే ఆహారపదార్థాలు,షాపింగ్, నైట్ లైఫ్ ఇలా పర్యాటకులకు దొరకనిదంటూ ఏదీ ఉండదు. విశాఖపట్నం వచ్చి ఇక్కడి ప్రముఖ బీచ్‌లను సందర్శించకపోతే మీరు చాలా మిస్ అయిన వారు అవుతారు. తెల్లవారు జామున వాకింగ్ మొదలుకొని సాయంత్రం వేళ సేద తీరే వరకూ సందర్శించాల్సినవి అనేక బీచ్‌లు ఇక్కడ ఉన్నాయి. ఇవి వినోదాన్ని పంచడంతోపాటు మీలో కొత్త ఉత్సాహాన్ని నింపుతాయి. కాబట్టి ఆలస్యం లేకుండా ఆ బీచ్ ప్రదేశాలు ఏమిటీ? ఎక్కడ ఉన్నాయి? అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

### ఆర్.కె.బీచ్ .... అందమైన, సుందరమైన బీచ్...

రామకృష్ణ మఠం ఈ బీచ్‌కు సమీపంలో ఉండడం వలన రామకృష్ణ బీచ్ అనే పేరు వచ్చింది. దీనిని ఆర్.కె.బీచ్ అని కూడా పిలుస్తారు. నగరానికి వచ్చే పర్యాటకులు మొట్ట మొదట ఆకర్షించే బీచ్ ఇదే. దీనిని సందర్శించిన తరువాతే పర్యాటకులు విశాఖలో తమ ట్రిప్ మొదలుపెడుతుంటారు. సాయంత్రం వేళ జనసందోహాలతో ఈ బీచ్ కోలాహలంగా ఉంటుంది. నగరంలో బాగా అభివృద్ధి చెందిన బీచ్‌లలో ఇది ఒకటి. ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్లతో పాటు పార్క్‌లు, మ్యూజియంలు, వంటి అనేక పర్యాటక ఆకర్షణలు ఇక్కడ ఉంటాయి. పొడవైన ఈ బీచ్ రోడ్డులో సైకిల్ రైడ్ చేసే వీలుంది. మొబైల్ యాప్ ద్వారా ఈ సైకిళ్లకు కొంత రుసుము చెల్లించి రైడ్‌కు వెళ్లవచ్చు.

వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, **Mohammad Shahid** S/o Mohammad Jamil R/o 3j Beach Castle Apartment Chinna Waltair, Near Visakha Museum, Kirlampudi Layout, Visakhapatnam-530017, declare that my name has been wrongly written as Mohd Shahid in my 10th, 12th, Engineering, MBA Marksheet Degree, Pan and Official Record. My correct name is **Mohammad Shahid.** (Ro.No.34104)

★ I, **Mohammad Shahid** S/o Mohammad Jamil R/o 3j Beach Castle Apartment Chinna Waltair, Near Visakha Museum, Kirlampudi Layout, Visakhapatnam - 530017, declare that my father's name has been wrongly written as Mohd Jamil in my 10th, 12th, Engineering, MBA Marksheet Degree, Pan and Official Record. My father's actual name is **Mohammad Jamil.** (Ro.No.34120)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## జాతీయ రహదారిపై లారీ క్లీనర్ సజీవ దహనం

భోగాపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త :



జాతీయ రహదారిపై ముందు వెళుతున్న ఇసుక లారీని వెనుక నుంచి వ్యాన్ ఢీ కొట్టిన సంఘటనలు మంటలు చెలరేగాయి. వ్యాన్ ముందు బాగంలో చిక్కుకున్న వ్యాన్ క్లీనర్ మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యాడు. హైవేపై భోగాపురం సమీపంలో నారుపేట పెట్రోల్ బంకు వద్ద సోమవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. శ్రీకాకుళం వైపు నుంచి విశాఖపట్నం వైపు వెళుతున్న వ్యాన్ వెళుతోంది. నారుపేట వద్దకు వచ్చేసరికి ముందు వెళుతున్న ఇసుక లారీని ఢీ కొట్టింది. దీంతో వ్యాన్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఢీ కొట్టిన సమయంలో వ్యాన్లో చిక్కుకున్న క్లీనర్ బయటకి రాలేకపోవడంతో సజీవ దహనం అయ్యాడు. సిఐ ప్రభాకర్, ఎస్.ఐలు పాపారావు, సూర్యకుమారి హైవే సిబ్బంది చేరుకుని జాతీయ రహదారిపై వెళుతున్న మిగతా వాహనాలకు మనుషులు తగలకుండా చర్యలు తీసుకున్నారు. గాయపడిన వ్యాన్ డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించారు.

## సీసీ డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

శృంగవరపుకోట, డిసెంబర్ 9 ప్రభాతవార్త :



ఎస్.కోటలోని పందిరప్పన్న జంక్షన్, కళింగెడ్డ ప్రాంతాల్లో 15 లక్షల నిధులతో సీసీ రోడ్డు డ్రైనేజి పనులకు ఎమ్మెల్యే లలితకుమారి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ళ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలల్లో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేశారని ఆమె తెలిపారు. మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు జీ.ఎస్.నాయుడు, మాజీ ఎంపిపి రెడ్డి వెంకన్న, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కె.మల్లేశ్వరరావు, ఐటీడీపీ కార్యదర్శి సి.హెచ్.కిరణ్, జనసేన నాయకులు వబ్బిన సన్యాసినాయుడు, టీడీపీ నాయకులు బీశెట్టి అరుణ, కాపుగంటి వాసు, పి.సాయి, బి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అధిక దిగుబడి ఇచ్చిన చిరు సంచి వరివంగడాలు

పాచిపెంట, డిసెంబర్ 9 ప్రభాతవార్త :



చిరు సంచల రకం ఆర్.జి.ఎల్ 7039 పంట కోత ప్రయోగంలో 40 బస్తాలు దిగుబడి రికార్డు అయ్యిందని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. సాధారణ పంట రకం ఆర్జీఎల్ 7029 రకంతో పోలిస్తే 20 రోజులు ముందుగానే పంట కోతకు వస్తుందని స్వర్ణమసూరి రకానికి బదులుగా ఈ చిరుసంచల రకం వేసుకోవచ్చని ఎలాంటి తెగుళ్ళు పురుగులు ఆశించలేదని తెలిపారు. సాధారణ ఆర్.జి.ఎల్ 7029 రకంతో పోలిస్తే ఎత్తు తక్కువగా ఉంటుందని స్వర్ణ మసూరి రకానికి ఇందుమించుగా సరిపోతుందని స్వర్ణ మసూరి రకం సాధారణంగా పాముపొడ తెగుళ్లకు అగ్గి తెగులుకు దోమపోటుకు గురవుతుందని ఈ చిరు సంచుల కొత్త రకానికి ఎలాంటి తెగుళ్లు ఆశించలేదని జూలై 16న నారు పోసి ఆగస్టు నాట్లు వేసి డిసెంబర్ 9న కోత కోయడం జరిగిందని ఈ రకం కోత సమయానికి కూడా పచ్చగా ఉండి గడ్డి పశువుల మేతకు అనుకూలంగా ఉంటుందని కాబట్టి స్వర్ణ మసూరి రకానికి బదులుగా రైతులు ఈ చిరు సంచుల ఆర్జీఎల్ 7039 రకాన్ని వేసుకుంటే బాగుంటుందని తెలిపారు. ఈ పంట మండలంలో పాంచాలి గ్రామంలో రైతు సూర్యనారాయణ పండించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఈదిబిల్లి శ్రీను ప్రకృతి సేద్య సిఆర్పీ తిరుపతినాయుడు పాల్గొన్నారు.

## పురుగుల అన్నం పెడుతున్నా చర్యలు లేవు : వైసిపి

చీపురుపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త :



మెగా పేరెంట్స్ డే మీటింగ్ దగా కోరు సమావేశం ఎందుకు నిర్వహిస్తున్నారని చీపురుపల్లి మండల వైసిపి నాయకులు ఇప్పిలి అనంతరం వలిరెడ్డి శ్రీనివాసు నాయుడులు ఆరోపించారు. సోమవారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ చీపురుపల్లి పట్టణ పరిధిలోని గల బాలికల ఉన్నత పాఠశాలలో పురుగుల అన్నం పెడుతూ విద్యార్థుల ఆరోగ్యాలతో ఆడుకుంటున్న పాలకులు నిర్లాపకులపై కనీసం చర్యలు లేకుండా మెగా పేరెంట్స్ మీటింగ్ పేరుతో దగా సమావేశాలు నిర్వహించడానికి వైసిపి నాయకులు అన్నారు. విద్యార్థుల ఆరోగ్యాలతో ఆడుకుంటున్న అధికారులపై గాని పాలకులు పైన చర్యలు తీసుకోకుండా ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. తమ పార్టీ ఇటువంటి అక్ర్యత్యాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి ంధిగా కోరుతూ ఉన్నతాధికారులకు నివేదికలు అందిస్తామన్నారు. విద్యావ్యవస్థ పై ఇదే నిర్లక్ష్యం కొనసాగితే విద్యార్థుల భవిష్యత్తు కోసం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపి నాయకులు పతివాద రాజారావు, ఎంపిటిసి దాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

గరివిడి, డిసెంబర్ 9 ప్రభాతవార్త :




యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు అన్నారు. గరివిడిలో గల ఒక ఫంక్షన్ హాల్‌లో మెగా జాబ్ మేళాని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నాయకత్వంలో యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. పారిశ్రామికంగా అడుగులు వేస్తున్న ఏపీలో భవిష్యత్తు అంతా యువతదేనన్నారు. చీపురుపల్లి నియోజకవర్గ స్థాయిలో జరిగిన మెగాజాబ్‌మేళాలో నిరుద్యోగ యువతీయువకులు 950మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు వారిలో 350 మంది వివిధ సంస్థల్లో ఉద్యోగాలు పొందేందుకు అర్హత సాధించారు. భవిష్యత్‌లో ఉద్యోగ నియామకాల ప్రక్రియ నిరంతరం కొనసాగిస్తామని, మరిన్ని జాబ్ మేళాలతో నిరుద్యోగులకు ఉద్యోగాలు అందిస్తామని కళా వెంకటరావు స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు, సీనియర్ టీడీపి నాయకులు కుచ్చర్లపాటి త్రిమూర్తులు రాజు, మాజీ ఎంపిపిలు పైలబలరాం, రౌతు కామునాయుడు, కోట్ల మోతీలల్ నాయుడు, తిరుమల రాజు కిరణ్, సారేపాక సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఆరబిందో, హెట్రో, యోకోమో, సినర్జీస్ కంపెనీ యాజమాన్య ప్రతినిదులు నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేశారు.

## రెవెన్యూ సదస్సులో 27 దరఖాస్తులు

వేపాడ, డిసెంబర్ 9 ప్రభాతవార్త :



వేపాడ మండలంలోని కరకవలస, దబ్బిరాజుపేట గ్రామాల్లో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి 27 దరఖాస్తులు స్వీకరించినట్లు తహశీల్దార్ జి.రాములమ్మ తెలిపారు. మ్యుటేషన్లు, పోతీ కేసులకు సంబందించి రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులు అన్నింటిని త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే మంగళవారం వెల్తాం, వీలుపర్తి రెవెన్యూ గ్రామాలకు సంబందించి వీలుపర్తి పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నామని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కోరారు.

## అమ్మవారి పండుగ కోసం మహిళలు సంకల్ప ధ్యానం

సాలూరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త :



సాలూరు పట్టణంలో కొలువైన శ్రీ శ్యామలాంబ అమ్మవారి పండుగ పదేళ్లకు ఒకసారి జరపడం అనవాయితీగా వస్తుందని ఈ మేరకు 2025 మే నెల 19,19,20 తేదీలలో జరగబోవు అమ్మవారి పండుగ అందరం కలిసి విజయవంతంగా జరుపుకోవాలని అలాగే ఏ ఆటంకం కలగకుండా శ్యామలాంబ అమ్మవారిని కొలుస్తూ మహిళలు సంకల్ప ధ్యానం దీక్ష చేపట్టారు. అందులో భాగంగా సోమవారం 43వ రోజు సంకల్ప ధ్యానం దీక్ష ఎంతో భక్తిశ్రద్దలతో చేశారు. అంతేకాకుండా శ్రీ శ్యామలాంబ అమ్మవారు ప్రజలందరినీ చల్లగా చూడాలని కోరారు.

## మలేరియా గుర్తింపులో ఆశాలదే కీలకపాత్ర

కురుపాం, డిసెంబర్ 9 ప్రభాతవార్త



మలేరియా తక్షణ గుర్తింపులో ఆశావర్కర్లదే కీలకపాత్ర అని జిల్లా సహాయ మలేరియా అధికారి సూర్యనారాయణ అన్నారు. సోమవారం రావాడ రామభద్రపురం పిహెచ్‌సిని తనిఖీ చేసి ఎఎన్ఎంలకు ఆశావర్కర్లకు మలేరియా తీవ్రత ఎక్కువగా ఉన్న గ్రామాలలో ప్రత్యేక నిఘా ఉంచాలని జ్వరం ఉన్న ప్రతీ ఒక్కరికీ వీలైనంత త్వరగా చికిత్స అందజేయాలని తద్వారా వ్యాధి తీవ్రతను తగ్గించాలని సూచించారు. ల్యాబ్‌ను తనిఖీ చేసి అందులో నిర్వహిస్తున్న దస్త్రాలను పక్కాగా రాసుకోవాలని ల్యాబ్ టెక్నీషియన్ సురేష్‌కి సూచించారు. సమావేశానికి హాజరైన ఆశావర్కర్లకు మలేరియా టెస్టులు చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. మందులు పుష్కలంగా ఉన్నాయని పాజిటివ్ వచ్చిన వెంటనే తనకు తెలియజేయాలని వైద్యాధికారి చీకటి శంకరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి రాధాకృష్ణ, సూపర్‌వైజర్ ఎస్తేరు రాణి, ఎఎన్ఎంలు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలస్థాయి శిక్షణా కార్యక్రమం

రామభద్రపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త

ఈ నెల 10,11 తేదీల్లో మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ రత్నం తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, విఆర్‌ఒలు, సచివాలయ సిబ్బంది హాజరవ్వాలని ఆమె తెలిపారు.

## విద్యుత్ సమస్యలపై నిర్భయంగా తెలియజేయండి

బొబ్బిలి, డిసెంబర్ 9 ప్రభాతవార్త :




విద్యుత్ సమస్యలపై ధైర్యంగా తెలియజేయాలని విద్యుత్ వినియోగదారుల పరిస్కార చైర్‌పర్సన్ డాక్టర్ బి సత్యనారాయణ తెలియజేశారు. స్వామివివేకానంద కళాశాలలో, బొబ్బిలి విద్యుత్ కార్యాలయం ఆవరణలో విద్యుత్ వినియోగదారుల పరిష్కార సమావేశం ఏరా ్పటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇది స్వతంత్ర సంస్థ విద్యుత్ సంస్థకు దీనికి ఏవిదమైన సంబందాలు ఉండవు అందుచేత మీరు విద్యుత్ సమస్యలపై తెలియ జేయండి అని పిలుపు నిచ్చారు. విద్యుత్ లోపాలను సవించడానికి పిర్యాదు చేసినా అధికార్లు నిర్లక్ష్యం చేసినా మీరు తెలియ జేయవచ్చు వెంటనే సరిస్కరిస్తామని అన్నారు. విద్యుత్ సమస్యలుపై మాకు వాట్సప్‌ద్వారా లేక పోన్‌ద్వారా ,లిఖితపూర్వకంగా మాకు పర్యాదు అందజేస్తే మేము సత్యవర పరిస్కారం చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో సభ్యులు షేక్ బాబర్,సాకంతేక సభ్యులు మాషిలామణి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో డిఈ ఎఇఈలు,, వినియోగదారులు పాల్గొన్నారు.

## భూసమస్యల పరిష్కారమే సదస్సుల లక్ష్యం : విజయనగరం ఆర్‌డిఓ కీర్తి

నెల్లిమర్ల, డిసెంబరు 9 ప్రభాతవార్త



భూసమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమని విజయనగరం ఆర్‌డిఓ డి.కీర్తి అన్నారు. మండలంలోని కొండవెలగాడలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సదస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సమస్యలు ఉంటే వినతి పత్రాలు అందజేయాలని, తదుపరి విచారణ చేసి ఆ సమస్యలను పరిష్కరించనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా హౌసింగ్ ప్రోజెక్టు డైరెక్టర్ పి.కూర్మినాయుడు, తహసీల్దార్ బి.సుదర్శనరావు, సర్పంచ్ గదల బంగారమ్మ, డిప్యూటీ తహసీల్దార్ (హెడ్ క్వార్టర్స్) రవిశంకర్, టిడిపి నాయకులు దంతులూరి అజయ్‌బాబు, మొయిద సత్యనారాయణ (శ్రీను),మొయిద సీతంనాయుడు, జనసేన నాయకుడు గదల అచ్చింనాయుడు, మండల సర్వేయర్ టి.దివ్య మానస,ఆర్.ఐ వేణు, విఆర్‌ఓ శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు. సమావేశానికి ముందు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

గజపతినగరం, డిసెంబరు 9 ప్రభాతవార్త



యుపిఎ మాజీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ జన్మదినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గజపతినగరం నియోజక వర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దుర్గాప్రసాద్ స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,రొట్టెలు పంపిణీ చేశారు. సోనియాగాంధీ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు బోని రవితేజ, బాబు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు

## తమతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని విద్యార్థినులు ఫిర్యాదు

కొత్తవలస, డిసెంబర్ 9 ప్రభాతవార్త



ప్రభుత్వం నిర్వహిస్తున్న బీసీ బాలిక హాస్టల్లో బాద్యతగా విధులు నిర్వహించాల్సిన ఓ మహిళా వార్డెన్ నిత్యం మద్యం సేవించి తమను కొడుతుందని, వార్డెన్ భర్త సైతం తమతో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడంటూ విద్యార్థినులు అధికారులకు ఫిర్యాదు చేయడమిక్కడ సంచలనం సృష్టించింది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని బీసీ బాలికల హాస్టల్లో చదువుతున్న విద్యార్థినిలు సోమవారం తహశీల్దార్ పాటు స్థానిక పోలీస్‌స్టేషన్లో వార్డెన్ నీరజాకుమారి, ఆమె భర్తపై ఫిర్యాదిచ్చారు. హాస్టల్ వార్డెన్ నీరజకుమారి రోజు మద్యం మత్తులో దాడికి పాల్పడుతోందని, అసభ్యకర పదజాలంతో వేదిస్తోందని, ఆమె భర్త లైంగిక దాడి యత్నానికి పాల్పడుతున్నారని వారంతా పేర్కొన్నారు. అంతేకాకుండా ఆ హాస్టల్లో తమకు ఆహారం కూడా సమంగా పెట్టరని, హాస్టల్ రేషన్ తరుచూ అమ్ముకుంటారని ఆ దుర్మార్గాన్ని భరించలేక తాము పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేశారు.

## గంజాయి సేవిస్తున్న ముగ్గురు అరెస్టు

నెల్లిమర్ల, డిసెంబరు 9 ప్రభాతవార్త :




మండల కేంద్రం నెల్లిమర్లలోని డైట్ కాలనీ సమీపంలో బహిరంగ ప్రదేశంలో గంజాయి సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్ఐ బి.గణేష చెప్పారు. తమకు లభించిన సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి డైట్ కాలనీ సమీపంలోని బాలికల గురుకుల కళాశాల వెనుక ప్రాంతాన్ని పరిశీలించగా ముగ్గురు వ్యక్తులు గంజాయి సేవిస్తూ పట్టుబడ్డారని ఆయన వివరించారు. నిందితుల్లో ఒక వ్యక్తి స్థానిక డైట్ కాలనీకి చెందిన వ్యక్తి కాగా,మరో వ్యక్తి విజయనగరం శివారు ఊటగెడ్డ ప్రాంతానికి చెందిన వాడని, మూడో వ్యక్తి నెల్లిమర్ల మండలం కోరాడపేట గ్రామమని తెలిపారు. వారి వద్ద నుంచి వంద గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ ముగ్గురు వ్యక్తులు తరచూ ఒడిషాలోని రాయగడ వెళ్లి తెలియని వ్యక్తి నుంచి గంజాయి కొనుగోలు చేసి ఇక్కడకు తెచ్చి సేవిస్తున్నట్లు తమ విచారణలో వెల్లడయిందని చెప్పారు. ఎస్పి వకుల్ జిందల్ ఆదేశాల మేరకు సంకల్పం కార్యక్రమంలో భాగంగా అన్ని చోట్ల దాడులు ముమ్మరం చేశామని అన్నారు. గంజాయిని సేవించినా, కొనుగోలు, అమ్మకాలు చేపట్టినా అక్రమంగా రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఆయన సూచించారు.

## అంబేద్కర్ గురుకులాల్లో 12న పార్ట్ టీమ్ టీచర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

నెల్లిమర్ల, డిసెంబరు 9 ప్రభాతవార్త

విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో గల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల్లో పనిచేసేందుకు పార్ట్ టైమ్ ప్రాతిపదికన అతిధి ఉపాధ్యాయులుగా అర్హత కలిగిన అభ్యర్థులకు ఈ నెల 12వ తేదీ గురువారం నెల్లిమర్లలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో డెమో కమ్ వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ఆ విద్యాసంస్థల సొసైటీ రెండు జిల్లాల సమన్వయ కర్త టి.ఎం.ఫ్లోరెన్స్ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా అభ్యర్థులకు వేపాడ, వియ్యంపేట,నెల్లిమర్ల పాఠశాలల్లో గణిత సబ్జెక్టు, భామినిలో ఫిజికల్ సైన్స్, బయో సైన్స్, ఇంగ్లీష్ సబ్జక్టు నెల్లిమర్లలో సివిక్స్ పోస్టు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అలాగే పురుష అభ్యర్థులకు కొప్పెర్లలో బోటనీ పోస్టు ఖాళీగా ఉందని అన్నారు. ఈ పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో పి.జి 55 శాతం తక్కువ కాకుండా ఉండాలని, అలాగే సంబంధిత సబ్జెక్టు మెథడాలజీతో బి.ఎడ్, సంబంధిత సబ్జెక్టులో టెట్ పేపర్-2 అర్హత గా కలిగి ఉండాలని ఆమె తెలిపారు. ఆసక్తి గల అబ్యర్దులు తమ విద్యార్హతల సర్టిఫికేట్ ల తోపాటు ఇంటర్వ్యూకు ఆ రోజు ఉదయం 11 గంటలకు నెల్లిమర్ల లోని గురుకుల పాఠశాల వద్ద హాజరు కావాలని సమన్వయ కర్త ఫ్లోరెన్స్ స్పష్టం చేశారు. వివరాలకు నెల్లిమర్లలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో గాని, విజయనగరం ఆర్ అండ్ బి జంక్షన్ వద్ద గల జిల్లా సమన్వయ కర్త కార్యాలయంలో గాని సంప్రదించాలని ఆమె సూచించారు.

## నీలకంఠాపురం వారపు సంతలో సంకల్పం కార్యక్రమం

కురుపాం, డిసెంబర్ 9 ప్రభాతవార్త




సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో గిరిజనులు అప్రమత్తంగా ఉండాలని నీలకంఠాపురం సబ్ ఇన్‌స్పెక్టర్ నీలవెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం నీలకంఠపురం వారపు సంతలో సంకల్ప కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గిరిజనులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్, రోడ్డు సేఫ్టీ సైబర్ క్రైమ్, బాల్య వివాహాలు తదతర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

## నాటు సారాతో పట్టుబడ్డ వ్యక్తి

మక్కువ, డిసెంబర్ 9 ప్రభాతవార్త :



మండలంలోని కన్నంపేట గ్రామానికి చెందిన చీకటి ఆదినారాయణ మేళాపువలస కూడలి వద్ద 200 నాటుసారా ప్యాకెట్లతో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావుకు పట్టుబడ్డాడు. కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకి పంపించామని ఆయన హెచ్‌సి తెలిపారు.

## జరజాపుపేటలో వ్యక్తి ఆత్మహత్య

నెల్లిమర్ల,డిసెంబరు 9 ప్రభాతవార్త

నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటకు చెందిన మాత శ్రీనివాసరావు (54) అనే వ్యక్తి తన ఇంటిలోనే సోమవారం రాత్రి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ బి.గణేష్ వివరించారు.మృతుడు శ్రీనివాసరావు ఆటో నడుపుతూ జీవనం సాగించేవాడు. తాగుడు వ్యసనానికి బానిస కావడంతో పాటు అనారోగ్యం కారణాల రీత్యా ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆయన తెలిపారు.కేసు నమోదు చేసి పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని విజయనగరం సర్వ జన ఆసుపత్రికి తరలించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు తెలిపారు.

## అనారోగ్యంతో విఆర్‌ఎ సత్యం మృతి

కురుపాం, డిసెంబర్ 9 ప్రభాతవార్త



కురుపాం మండల కేంద్రంలో విఆర్‌ఎగా విధులు నిర్వహిస్తున్న గాంధీనగర్ వీధికి చెందిన గరుగుబిల్లి సత్యం అనారోగ్యంతో గత కొంతకాలంగా బాధపడుతూ సోమ వారం ఉదయం మృతి చెందారు. ఆయన మృతికి తహశీల్దార్ ఎం.రమణమ్మ కార్యాలయ సిబ్బంది, విఆర్‌ఒలు, విఆర్‌ఎల జిల్లా అద్యక్షుడు ఈశ్వరరావు కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## జీయర్‌స్వామి చేతుల మీదుగా పుస్తకావిష్కరణ

భోగాపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త



స్థానిక మిరాకల్ కళాశాలలో త్రిదండి చినజీయర్‌స్వామి చేతుల మీదుగా పుస్తకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అవసరమైన నైతిక విలువలను నేర్పించారు. ప్రకృతిని కాపాడుకుంటే ఆ ప్రకృతి మనల్ని కాపాడుతుందని మాధవ సేవగా సర్వకోటి ప్రాణుల సేవ అనే విద్యార్థులకు ఉహరించారు. చదువు అనే జ్ఞానాన్ని విజ్ఞానాన్ని సంస్కారాన్ని నేర్పించాలన్నారు. కానీ ప్రస్తుతం మనవులమైన మనం సర్వప్రాణులని హింసిస్తున్నామన్నారు. గాలిని నీరుని నింగిని కలుషితం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లోకం మాధవి, కళాశాల ఎంబిఎ విబాగాధిపతి డాక్టర్ త్రినాధరావు మిరాకిల్ సంస్థ సిఈఓ లోకం ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అర్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank

విజయనగరం-2 బ్రాంచ్, డి.నెం. 17-5-12, రాజా బజారు దగ్గర, విజయనగరం-535002. ఫోన్: 9440905126

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి ఋణగ్రహీత: శ్రీమతి ముంతాజ్ బేగమ్, భర్త: గఫూర్ ఖాన్ వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము రూ.4,41,976.00/- (అక్షరాల నాలుగు లక్షల నలభై ఒక్క వేల తొమ్మిది వందల డబ్బై ఆరు రూపాయలు) మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది 30.09.2024 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని 06.12.2024 వ తేదీన స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి కెనరా బ్యాంక్ వారికి చెల్లించవలిసిన బకాయి రూ. 4,47,135.00/- (అక్షరాల నాలుగు లక్షల నలభై ఏడు వేల నూట ముప్పై ఐదు రూపాయలు) + వడ్డీ మరియు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:

షెడ్యూలు-ఎ: విజయనగరం రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లిమర్ల సబ్ రిజిస్ట్రేషన్, యు.ఎ. పరిధిలోగల మేజర్ గ్రామ పంచాయితీ, నెల్లిమర్ల ఏరియా, నెల్లిమర్ల నగర పంచాయితీ, ఇండస్ట్రియల్ ఏరియా లొకాలిటి, సమీప డి.నెం.1-1, సర్వే నెం. 335-4, మొత్తం భూమి ఎ. 36.54 సెంట్లు.

షెడ్యూలు-బి: విజయనగరం, నెల్లిమర్ల, సర్వే నెం.335-4, PMAY(U) వైయస్ఆర్ జగనన్న నగర్, మొత్తం బ్లాక్ ఏరియా 441.62 చ॥గ॥లో అవిభాజ్యపు వాటా 22 చ॥గ॥ స్థలంతో బ్లాక్ నెం. C11, బిల్డింగ్ ఏరియా/నిర్మాణపు 3974.58 చ॥అ॥ లేదా 365.25 చ॥మీ॥, 1వ అంతస్తులోని 430 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలలో అనుపాత వాటా కలుపుకొని)కలిగిన ఒక ఫ్లాట్ నెం.F2 మరియు అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 22 చ॥గ॥ లేదా 18.39 చ॥మీ॥. (C11 బ్లాకు) హద్దులు: ఉత్తరం: సెట్ బ్యాక్ & 12 మీ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: సెట్ బ్యాక్ & 12 మీ॥ వెడల్పు రోడ్డు, తూర్పు: సెట్ బ్యాక్ & బ్లాకు నెం.C12, పడమర: సెట్ బ్యాక్ & పార్కింగ్ ఏరియా, మొదటి అంతస్తులో గల ఫ్లాట్ నెం. F2 హద్దులు: ఉత్తరం: మెట్లు, దక్షిణం: ఫ్లాట్ నెం. F1, తూర్పు: వరండా & ఫ్లాట్ నెం. F7, పడమర: శూన్యాకాశం.

టైటిల్ హోల్డర్: శ్రీమతి ముంతాజ్ బేగమ్.

తేది: 06.12.2024, ప్రదేశం: విజయనగరం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank

రింగ్‌రోడ్డు విజయనగరం బ్రాంచ్ (13846), డి.నెం. 20-18/1, రింగ్‌రోడ్డు, విజయనగరం, ఆంధ్రప్రదేశ్-535001.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:

ఋణగ్రహీత: నాగమణి మాదాబత్తుల, భర్త: శోభన్ బాబు, డోర్ నెం. 12-3-10బి, గొల్లవీధి, కొత్తపేట, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ – 535002.

సహ-ఋణగ్రహీత: ఎమ్. రామ్ నర్సింగరావు, తండ్రి: లేటు ఆదినారాయణ, సాలిపేట, కొత్తపేట, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ – 535002.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, రింగ్‌రోడ్డు విజయనగరం బ్రాంచ్ నుండి శ్రీమతి నాగమణి మాదాబత్తుల మరియు ఎమ్. రామ్ నర్సింగరావు గార్లు పొందిన లోన్/ఋణసౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | ఈ తేది నాటికి వడ్డీతో కలిపి బకాయి మొత్తం | వడ్డీ రేటు |
|---|---|---|---|
| హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 160000283069 | రూ. 3,65,000./- తేది: 26.10.2021 | రూ. 3,82,094.31 + తదుపరి వడ్డీ | 9.30% + 2.36 % Penal Int. |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 24.11.2024న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.3,82,094.31 (అక్షరాల మూడు లక్షల ఎనభై రెండు వేల తొంభై నాలుగు రూపాయలు మరియు ముప్పై ఒకటి పైసలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది. SARFAESI చట్టం సందలి సెక్షన్13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

షెడ్యూలు-ఎ: విజయనగరం జిల్లా రిజిస్ట్రేషన్, నెల్లిమర్ల సబ్-రిజిస్ట్రేషన్, UA క్రింద మేజర్ గ్రామపంచాయితీ, నెల్లిమర్ల ఏరియా, నెల్లిమర్ల నగర పంచాయితీ, ఇండస్ట్రియల్ ఏరియా దగ్గర, సమీప డి.నెం.1-1, సర్వే.నెం.335-4, మొత్తం విస్తీర్ణం ఎ. 36.54 సెంట్లు భూమి.

షెడ్యూలు-బి: విజయనగరం, నెల్లిమర్ల, సర్వే నెం.335-4, PMAY(U) వైయస్ఆర్ జగనన్న నగర్, మొత్తం బ్లాక్ ఏరియా 441.62 చ॥గ॥లో అవిభాజ్యపు వాటా 22 చ॥గ॥ లేదా 18.39 చ॥మీ॥ తో బ్లాక్ నెం. C13, బిల్డింగ్ ఏరియా/నిర్మాణపు 3974.58 చ॥అ॥ లేదా 365.25 చ॥మీ॥, 2వ అంతస్తులోని 430 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలలో అనుపాత వాటా కలుపుకొని)కలిగిన ఒక ఫ్లాట్ నెం.S1 మరియు అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 22 చ॥గ॥ లేదా 18.39 చ॥మీ॥. బ్లాక్ హద్దులు: (బ్లాక్ C13): ఉత్తరం: సెట్‌బ్యాక్ & 12 మీ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: సెట్‌బ్యాక్ & 12 మీ॥ వెడల్పు రోడ్డు, తూర్పు: సెట్‌బ్యాక్ & బ్లాక్ నెం.C14, పడమర: సెట్‌బ్యాక్ & బ్లాక్ నెం.C12. 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం.S1కు హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. S2, దక్షిణం: శూన్యాకాశం, తూర్పు: వరండా & ఫ్లాట్ నెం. S8, పడమర: శూన్యాకాశం. CERSAI ID: 400070128955.

తేది: 26.11.2024, ప్రదేశం: విజయనగరం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# అన్ని రంగాల్లో వీరఘట్టంను అభివృద్ధి చేయండి

## మంత్రి అచ్చెన్నాయుడుకు పొదిలాపు, ఉదయాన విజ్ఞప్తి

**వీరఘట్టం, డిసెంబర్ 9 ప్రభాతవార్త**



అన్ని రంగాల్లో వీరఘట్టం మండలాన్ని అభివృద్ధి చేయాలని పార్వతీపురం మన్యం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్, పశుసంవర్ధక పాడి అభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు సీనియర్ తెలుగుదేశం నాయకులు, ఏఎంసీ మాజీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, వీరఘట్టం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్‌లు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశానికి మంత్రి హాజరైన సందర్భంగా ఆయనను స్వయంగా కలిసి విన్నవించారు. వీరఘట్టం మండలానికి విద్య, వైద్యం సాగునీరు, తాగునీరు వ్యవసాయ తదితర రంగాల్లో అన్ని విధాలుగా అభివృద్ధి చేసి అక్కున చేర్చుకోవాలని వారు అభ్యర్థించారు. అభివృద్ధి అంటే కేరాఫ్‌గా కూటమి ప్రభుత్వమే గుర్తుకు రావాలని ప్రజలు ఇదే కోరుకుంటున్నారని, అంతే కాకుండా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా ఈ జిల్లాకు రావడం తమ అదృష్టంగా భావిస్తున్నామని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఇక నుంచి అభివృద్ధిని మరింతగా పరుగులు పెట్టిస్తారని ఇది కూటమి ప్రభుత్వానికి ఎంతో శుభ పరిణామమని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడును ఘనంగా సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# గిరిజన ప్రాంత సమస్యలను పరిష్కారం చేయకపోతే ఆందోళనలు తప్పవు

**కొత్తూరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త**



గిరిజన ప్రాంతాల్లోని సమస్యలను తక్షణమే పరిష్కారం చేయకపోతే ఆందోళనలు తప్పవని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మక అప్పన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కొత్తూరు మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మక అప్పన్న మాట్లాడుతూ కొండ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ఆదివాసీ గిరిజన కుటుంబాల సమస్యలను పరిష్కరించడంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా నేటికీ గిరిజన ప్రాంతాల్లోని ఆదివాసీ కుటుంబాలు రోడ్లు, త్రాగునీరు, మౌళిక సదుపాయాలకు దూరంగా ఉన్న పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లాలో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కొత్తూరు మండలంలో చాలా గిరిజన ప్రాంతాల్లో స్మశాన వాటికకు రహదారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ద్రిగ్భాంతిని వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఆయన ప్రభుత్వానికి సూచనప్రాయంగా హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం కొత్తూరు తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జరిపిన ధర్నా అనంతరం ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మక అప్పన్న సంబంధిత అధికారులకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు చిన్నమ్మి, ఎలియా, జనార్ధన్, కలోడియా, రాజేష్‌లతో పాటు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కళా ఉత్సవ్ పోటీల్లో కొత్తపల్లి విద్యార్థులు ప్రతిభ



**కోటబొమ్మాళి, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

ఉపాధ్యాయ శిక్షణ సంస్థ వమరవెల్లిలో సోమవారం జరిగిన జాతీయస్థాయి కళా ఉత్సవ్ 2024 పోటీలలో మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ సాధించారు. జిల్లాస్థాయి జానపద నృత్య విభాగంలో చుక్క ఊర్వశి, పట్నాన దివ్యశ్రీలు ద్వితీయస్థానం, 2డి ఆర్ట్ విభాగంలో పట్నాన దివ్యశ్రీకి ద్వితీయస్థానం లభించింది. వీరికి జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య, డైట్ ప్రిన్సిపాల్ గౌరీశంకర్‌లు పిల్లలను, గైడ్ టీచర్ షన్ముఖరావును అభినందించారు. రాబోయే కాలంలో ఇంకా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

**కవిటి, డిసెంబర్ 9 ప్రభాతవార్త**




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ నిర్వహిస్తున్న కళా ఉత్సవ్ 2024 పోటీలలో భాగంగా జిల్లాస్థాయి కళా ఉత్సవ్ పోటీలలో పాల్గొన్న ఆరు విభాగాలలో ఐదు విభాలలో ప్రథమ స్థానం సాధించి ప్రభుత్వ ఉన్నత పాఠశాల కవిటి విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జానపద నృత్యం గ్రూపు, జానపద గీతం గ్రూపు, డ్రామా గ్రూపు, 3డీ ఆర్ట్, ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్ గ్రూపు విభాగాలలో ప్రభుత్వ పాఠశాల కవిటి విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. వీరికి శిక్షణ ఇచ్చిన పీబీకే శర్మ, యు.గిరిబాబు, ఎన్.ఏకాంబరేశ్వరశర్మలను ప్రధానోపాధ్యాయులు బి.మల్లేశ్వరరావు, ఎస్ఎంసి చైర్మన్ తెప్పల మోహనరావు, కవిటి గ్రామ సర్పంచ్ లక్ష్మణరావు, ఉషోదయ యువజన సంఘం సభ్యులు పాండవ చంద్రశేఖర్, ఆరంగి మధుబాబు, బెందాళం రమేష్, బెందాళం తిరుమలకుమార్, గ్రామపెద్దలు అభినందించారు.

# డీజీపుట్టుగలో రెవెన్యూ సదస్సు



**కవిటి, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

కవిటి మండలం డీజీపుట్టుగ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో 25 ధరఖాస్తులు వచ్చాయి. బి.మురళీమోహనరావు కవిటి తహాశీల్దార్, ఎం.కృష్ణమూర్తి డిప్యూటీ తహాశీల్దార్, కె.రమణమూర్తి ఎంఆర్ఐ కవిటి, మండల వీఆర్వోలు పాల్గొన్నారు.

# తుపాన్‌తో రైతులు అప్రమత్తం కండి

**వీరఘట్టం, డిసెంబర్ 9 ప్రభాతవార్త**



అల్పపీడన ద్రోణితో వర్షాలు పడే అవకాశాలు ఉండవచ్చునని దీని కారణంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కు సౌజన్య రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని రేగులపాడు, చిదిమి, వీరఘట్టం తలవరం గ్రామాల్లో పర్యటించిన అనంతరం రైతులతో మాట్లాడారు. ప్రస్తుతం నూర్పులు చేసి ఆరబెట్టిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల ద్వారా రైస్ మిల్లులకు తరలించాలని అలాగే పంట పొలాల్లో ఇప్పటికే వరి పంటను కోసిన వాటిని కుప్పలుగా వేసుకుని భద్రపర్చుకోవాలని ఆమె సూచించారు. ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకుని సురక్షిత ప్రాంతాల్లో భద్రపర్చుకోవాలని అన్నారు. అలాగే ప్రస్తుతం వాతావరణం బాగాలేని కారణంగా వరి కోతలను ఎవరు కోయవద్దని ఆమె అన్నారు.

# ఘనంగా నవచండీయాగం

**కోటబొమ్మాళి, డిసెంబర్ 9 ప్రభాతవార్త**



మండలం సుబ్బారావుపేట శ్రీవిజయ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో వేద పండితులు బ్రహ్మశ్రీ సుసరాపు చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో నవచండీ యాగం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ యాగంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేకపూజలు, కుంకుమ పూజలు నిర్వహిం చారు. వివాహం కాని వారు సంతానం లేని వారు, ఉద్యోగం రాని నిరుద్యోగులు, విద్యార్థులతో ఆలయ పురోహితులు అరవెల్లి విశ్వనాధశర్మ, శ్రీనుబాబు, రాజాబాబులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# నీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ లోపభూయిష్టం!

## వైఎస్సార్ సీపీ ఆముదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్



**ఆముదాలవలస, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

ఈ నెల 14న కూటమి ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన సాగునీటి సంఘాల ఓటర్ల జాబితా తయారీ మొదలు ఎన్నికల ప్రక్రియ మొత్తం లోపభూయిష్టంగా ఉందని ఈ ప్రక్రియ మొత్తం పునఃసమీక్షించాలని ఆమదాలవలస నియోజకవర్గ రైతులు, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు మరియు నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్‌లు శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌ను సోమవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇటీవల ఇరిగేషన్ మరియు రెవెన్యూ శాఖల అధికారులు తయారు చేసిన నాగావళి మరియు వంశధార సాగునీటి వినియోగదారుల సంఘం ఎన్నికకు సంబంధించిన ఓటర్ల జాబితాలో అనేక పొరపాట్లు కలవు. జాబితాలో ఓటర్ యొక్క చిరునామా కానీ ఎటువంటి గుర్తింపు నెంబర్ కానీ పొందుపర్చలేదు. అలాగే జాబితాలో అనేక పేర్లు రెండు గాని అంతకన్నా ఎక్కువసార్లు నమోదై ఉన్నాయి. ఒకే ఓటర్ పేరు ఒకే సంఘంలో ఒకే ప్రాదేశికంలో రెండు మూడు సార్లు నమోదు కావడం వలన ఓటు హక్కు వినియోగంలో అనేక ఇబ్బందులు కలిగే అవకాశం వుంది. ఇప్పటి వరకు ఓటర్లకు ఎన్నిక గురించి ఎటువంటి సమాచారం లేదు. అలాగే పరిశీలనలో వున్న చేతులు ఎత్తే ఎన్నిక విధానం వలన సరైన ఓటర్ తీర్పు రాదని గ్రహించాలని చింతాడ రవికుమార్ జిల్లాకలెక్టర్‌కు వివరించారు.

# ఖచ్చితంగా నిబంధనలు పాటించాల్సిందే! : ఎస్సై కళాధర్

**వీరఘట్టం, డిసెంబర్ 9 ప్రభాతవార్త**



వాహన చోదకులు నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించి తీరాలని అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై జి.కళాధర్ హెచ్చరించారు. సోమవారం వాహనదారులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అలాగే అతి వేగంగా వాహనాలు నడపకూడదని ఆటోలో మితిమీరిన ప్రయాణీకులను ఎక్కించకూడదని, పార్కింగ్ ప్రదేశాల్లోనే వాహనాలు నిలుపుదల చేయాలని, అదే విధంగా వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను తమ వద్ద ఉంచుకోవాలని కారులో ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా సీటు బెల్టు పెట్టుకోవాలని ఆయన సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ఆయన చెబుతూ వీటిని అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# కామ్రేడ్ చెన్నుపాటి లక్ష్మయ్య 56వ వర్ధంతి మహాసభ

**కంచిలి, డిసెంబర్ 9 ప్రభాతవార్త**




ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు, కామ్రేడ్ చెన్నుపాటి లక్ష్మయ్య 56వ వర్ధంతి మహాసభ కంచిలి మండలంలో సీఐటియు కార్యాలయ ప్రాంగణంలో మండల అధ్యక్షులు మురళినాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు లండ బాబూరావు మరియు కవిటి మండల గౌరవ అధ్యక్షులు కలియ కృష్ణ,చెన్నుపాటి లక్ష్మయ్యకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అధ్యక్షులు బాబూరావు మాట్లాడుతూ చన్నుపాటి లక్ష్మయ్య చేసిన సేవలను కొనియాడారు. ఆయన అడుగుజాడలలో నడవాలని ఉద్యమ స్ఫూర్తితో ఉపాధ్యాయ హక్కులను కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచిలి మండల ప్రధాన కార్యదర్శి నల్లాన రవి, కోశాధికారి టి.త్రినాథ్, దుర్గాప్రసాద్, ఎ.మోహనరావు, కవిటి మండల ప్రధాన కార్యదర్శి సీతమనాయుడు పాల్గొన్నారు.

# 21 డీలర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

**వీరఘట్టం, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

డీలర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసినట్లు పాలకొండ సబ్ కలెక్టర్ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్ పరిధిలో 21 చౌక ధరల దుకాణాలకు శాశ్వత ప్రాతిపదికన డీలర్ పోస్టులను నియమించుట జరుగుతుందన్నారు. భామిని మండలంలో 5, జియ్యమ్మవలస మండలంలో 3, కురుపాం మండలంలో ఒకటి, పాలకొండ మండలంలో 5, వీరఘట్టం మండలంలో 7 డీలర్ పోస్టులు ఉన్నాయని చెప్పారు. అర్హత గల అభ్యర్థులు డిసెంబర్ 18వ తేదీ లోగా పాలకొండ సబ్ కలెక్టర్ కార్యాలయంలో గాని, సంబంధిత తహాశీల్దార్ కార్యాలయంలో గాని స్వయంగా లేదా రిజిస్టర్ పోస్టులో సమర్పించవచ్చుని తెలిపారు. 19వ తేదీన ధరఖాస్తులు పరిశీలన, 21న హాల్ టిక్కెట్ల జారీ, 23వ తేదీన పాలకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాత పరీక్ష నిర్వహిస్తామని వివరించారు. 26వ తేదీన ఫలితాలు ప్రకటిస్తామని, 28వ తేదీన మౌఖిక పరీక్షను సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించి 30వ తేదీన తుది ఫలితాలు ప్రకటిస్తామని చెప్పారు. ధరఖాస్తుదారు ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులై ఉండాలని, నోటిఫికేషన్ జారీచేసిన నాటికి 18 సంవత్సరాలు పూర్తయి 40 సంవత్సరాలు దాటని వారు అర్హులన్నారు. సంబంధిత చౌద ధరల దుకాణంనకు సంబంధించిన నివాసి అయి ఉండాలని స్పష్టం చేశారు.


# గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త**



లొద్దపుట్టి ధనరాజ తులసమ్మ ఆలయం జంక్షన్ వద్ద జాతీయ రహదారి ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సీఐ ఎం.చిన్నంనాయుడు చెప్పారు. విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఒడిశా గజపతి జిల్లా మోహన బ్లాక్ బిజిపురం గ్రామానికి చెందిన బిద్యాధర సింగ్ (33) అనే వ్యక్తిని 14.450 కిలోల గంజాయితో రూరల్ ఎస్సై వి.శ్రీనివాసరావు అరెస్ట్ చేసినట్లు చెప్పారు. కేరళ ఎర్నాకులంలో కూలిపనులు చేసుకుంటూ సాయిల్‌ఖాన్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి అత్తవారి ఊరు సింకులి పదర గ్రామంలో కుమార్ అనే వ్యక్తి వద్ద గంజాయి కొని కేరళనకు తీసుకు వెళ్లేందుకు రైళ్లలో తరలించేందుకు సిద్ధంగా ఉండగా అరెస్ట్ చేసినట్లు చెప్పారు.

# ఒడిశా నాటుసారా ప్యాకెట్లు తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



**ఇచ్ఛాపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 300 ఒరిస్సా నాటుసారా ప్యాకెట్లును తరలిస్తుండగా ఒరిస్సానకు చెందిన లాబణ్య దొళాయి అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ పి.దుర్గాప్రసాద్ చెప్పారు. నాటుసారా తరలిస్తున్న ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పర్చినట్లు చెప్పారు.

# ట్రిపుల్ రైడింగ్ వాహన చోదకులపై సీఐ ప్రత్యేక నిఘా

**కొత్తూరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త**



జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు చేపడుతున్న సంగతి పాఠకులకు విధితమే. కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చింతాడ ప్రసాద్ తన సిబ్బందితో కలిసి సోమవారం కొత్తూరు నాలుగు రోడ్ల కూడలిలో ప్రత్యేక వాహన తనిఖీలు చేపట్టారు. ప్రధానంగా జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఆయన ఎటువంటి పత్రాలు, నెంబర్ ప్లేట్లు లేని అనుమానిత వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించారు. దీంతో వాహన చోదకులు బెంబేలెత్తిపోయారని చెప్పడంలో అతిశయోక్తి లేదనే చెప్పవచ్చు. పత్రాలు, నెంబర్‌ప్లేట్లు లేని వాహనాలపై ప్రత్యేక నిఘా సారించి అటువంటి వాహనాలు పట్టుబడితే వాహనాలను అదుపులోకి తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చింతాడ ప్రసాద్ స్థానిక విలేకర్లకు వెల్లడించారు. అలాగే పెనాల్టీలు పెండింగ్ ఉన్న వాహన చోదకులకు తక్షణమే చలానాలు చెల్లించమని ఆయన సూచించారు. దీంతో పాటు యువత ట్రిపుల్ రైడింగ్ ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో దీనిపై ప్రత్యేక నిఘా పెట్టారు. కార్యక్రమంలో కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చింతాడ ప్రసాద్ వెంట పలువురు కానిస్టేబుళ్లు ఉన్నారు.

# భారతదేశపు ఫాస్టెస్ట్ స్మార్ట్‌ఫోన్ ఐక్యూ 13 డిసెంబర్ 11 నుంచి విక్రయం

**టెక్కలి, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

భారతదేశపు అత్యంత వేగవంతమైన స్మార్ట్‌ఫోన్ ఐక్యూ 13 డిసెంబర్ 11వ తేదీ నుంచి అందుబాటులో కలదు. ఈ ఫ్లాగ్ షిప్ పరికరం సాటిలేని పనితీరు, అత్యాధునిక ఫీచర్లు, ప్రీమియం డిజైన్‌తో ఉంటుంది. ఈ ఐక్యూ ధర 12జీబీ+256జీబీ రూ.54,999 (సమర్థవంతమైన ధర రూ.51,999), 16జీబీ+512జీబీ రూ.59,999 (సమర్థవంతమైన ధర రూ.56,999) లో ఉంది. ఇది రెండు రంగులలో లభ్యమవుతుంది. అవి లెజెండ్, నార్డో గ్రే రంగులలో కలవు. హెచ్‌డిఎఫ్‌సి, ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్/డెబిట్ కార్డులపై రూ.3000 ఫ్లాట్ తగ్గింపుతో సహా లాంచ్ ఆఫర్‌ల నుంచి కస్టమర్‌లు ప్రయోజనం పొందవచ్చు. వినియోగదారులు నాన్ వివో, ఐక్యూ పరికరాల కోసం రూ.3వేలు, వివో, ఐక్యూ పరికరాల కోసం రూ.5,000 ఎక్ఛేంజ్ బోనస్‌ను కూడా పొందవచ్చు.



శ్రీకాకుళం వార్త

# గుండెపోటుతో హరిశ్చంద్రపురం వాసి తిరుపతిలో మృతి

**కోటబొమ్మాళి, డిసెంబర్ 9 ప్రభాతవార్త**



మండలం హరిశ్చంద్రపురం పంచాయతీ చిన్నహరిశ్చంద్రపురం గ్రామానికి చెందిన పిడుగు సత్యనారాయణ (63) తిరుపతిలో గుండెపోటుతో మృతి చెందాడు. చిన్న హరిశ్చంద్రపురంనకు చెందిన అయ్యప్ప సన్నిధానం స్వాములతో కలిసి ఈ నెల 4వ తేదీన సత్యనారాయణ అయ్యప్ప స్వామిని శబరమలై వెళ్లి దర్శించుకుని తిరుపతి చేరుకున్నాక అక్కడ అస్వస్థతకు గురి కావడంతో స్వాములు వెంటనే ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున సత్యనారాయణ మృతి చెందాడు. సత్యనారాయణకు భార్య భవాని, కుమారుడు జీవన్‌కుమార్, కుమార్తె రమాదేవిలు ఉన్నారు. సత్యనారాయణ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# కులమతాలు బేధం లేకుండా కలిసి మెలిసి ఉండండి

**హిరమండలం, డిసెంబర్ 9 ప్రభాతవార్త**



ప్రతి గ్రామంలో కుల మత బేధం లకుండా ప్రజలందరు కలిసి మెలిసి ఉండాలని మండల తహాశీల్దార్ ఎన్.హనుమంతరావు, కొత్తూరు సీఐ చింతాడ ప్రసాద్‌లు మండలంలోని భగీరధపురం కాలనీలో సోమవారం ఉదయం గ్రామస్తులతో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్, సీఐ మాట్లాడుతూ గ్రామంలో ప్రశాంతమైన వాతావరణం ఉండాలని ఎవరైనా ప్రశాంతతకు భంగం కలిగిస్తే అటువంటి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని రాజకీయకక్షలతో జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. ప్రతి ఒక్కరూ అహం విడిచిపెడితే ప్రతి ఒక్కరితో కలిసి మెలిసి ఉండవచ్చునని తెలియజేశారు. జీవితం చాలా చిన్నదని ప్రతి ఒక్కరూ గొడవలకు పోకుండా ఇంటిని అభివృద్ధి చేసుకుని సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంజరాపు చిరంజీవి, గ్రామపెద్దలు, ఎస్సై మహమ్మద్ యాసిన్, ఆర్ఐ ఉమాశంకరరావు, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సాయిగణేష్, దుర్గావైష్ణవిలను ఆశీర్వదించిన సీఎం చంద్రబాబు

**హిరమండలం/పాతపట్నం, డిసెంబర్ 9 ప్రభాతవార్త**



పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు తనయుడు డాక్టర్ మామిడి సాయి గణేష్, డాక్టర్ దుర్గావైష్ణవిల వివాహ నిశ్చితార్థం సందర్భంగా కాబోయే వధూవరులను సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశీర్వదించారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ కాబోయే నవ దంపతులు నిండు నూరేళ్లు పిల్ల పాపలతో సుఖంగా జీవించాలని నిండు మనస్సుతో దీవించానని పాతపట్నం నియోజకవర్గ ప్రజలకు చక్కనైన వైద్య సేవలు అందజేయాలని తెలిపారు. ఎమ్మెల్యే మామిడి గోవిందరావుతో పాటు నాయకులు, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయ ప్రారంభానికి హాజరు కావాలి

**కోటబొమ్మాళి, డిసెంబర్ 9 ప్రభాతవార్త**



టెక్కలి నియోజకవర్గ నూతన పార్టీ కార్యాలయం టెక్కలి తెంబూరు రోడ్డు ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో ఈ నెల 11 తేదీ ఉదయం 10 గంటలకు టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ ప్రారంభించడం జరుగుతుందని కళింగ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు అన్నారు. ఆయన సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ ఈ ప్రారంభోత్సవానికి కోటబొమ్మాళి మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని ఆయన కోరారు. అంతకు ముందు కోటబొమ్మాళి, చీపుర్లపాడు పంచాయతీల సర్పంచ్‌లతో కలిసి మండలంలో నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఆహ్వానపత్రికలను అందజేశారు.

# ఐటీడీఏ ప్రజా గ్రీవెన్స్‌కు 31 వినతులు

**సీతంపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త**



సీతంపేట ఐటీడీఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్‌కు 31 వినతులు వచ్చినట్లు ఏపీఓ చిన్నబాబు తెలిపారు. డిడి అన్నదొర, డిప్యూటీ డీఈఓ పాలక నారాయుడు, ఏఎంఓ కోటిబాబు, సీడీపీఓ రంగలక్ష్మి, డిఈ సింహాచలం, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# మలేరియా జ్వరాలతో బాధ పడుతున్న విద్యార్థులు



**సీతంపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

స్థానిక గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు మలేరియా జ్వరంతో బాధ పడుతూ స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రక్త పరీక్షలు నిర్వహించగా సిద్ధు జాన్సన్ ఇద్దరు విద్యార్థులు మలేరియా పాజిటివ్ నిర్ధారణ కావడంతో వీరికి గత మూడు రోజులుగా ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నారు. మలేరియా జ్వరంతో ఆసుపత్రిలో ఆరుగురు వరకు చికిత్స పొందుతున్నారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.శ్రీనివాసరావు తెలిపారు.

# వరి నూర్పిడిలతో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సరుబుజ్జిలి, డిసెంబర్ 9 ప్రభాతవార్త**

పొలాల్లో రైతులు యంత్రాలతో వరి కుప్పలు నూర్పిడి చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించకపోవడం వలన రాత్రి వేళల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని సరుబుజ్జిలి మండలం ఎలక్ట్రికల్ ఏఈ పీవీఏ నాయుడు తెలిపారు. పొలాల్లో నూర్పిడి యంత్రాల ద్వారా చేసే సమయంలో ఎండు గడ్డి, గాలి వలన 11 కెవి వైర్లపై పడి ఉంటున్నాయి. దీని వలన రాత్రి వేళల్లో మంచు తాకిడి విద్యుత్ వైర్లపై ఉన్న ఎండుగడ్డి వలన షార్ట్ సర్క్యూట్ జరిగి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుంది. కొన్నిసార్లు విద్యుత్ వైర్లు తెగి పంట పొలాల్లో పడుతున్నాయి. ఇటీవల సరుబుజ్జిలి మండలం కొత్తకోట గ్రామం సమీపంలో పంట పొలాల వద్ద రొట్టవలస ఫీడర్ విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. ఎండుగడ్డి వలన విద్యుత్ వైర్లు వద్ద మంటలు చెలరేగే అవకాశాలు ఉన్నాయి. అలాంటి సమయంలో వరికుప్పలు అగ్నికి ఆహుతి కావచ్చును. రైతులు నూర్పిడి చేసే సమయంలో విద్యుత్ వైర్లు వైపు కాకుండా వేరొక వైపు నూర్పిడి చేస్తే తీగలపై గడ్డి నిల్వ ఉండదు. రైతులు ఈ సమస్యను గుర్తించి నూర్పిడి చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. లేనిచో ఇష్టారాజ్యంగా విద్యుత్ వైర్లపై పడే విధంగా నూర్పిడి చేస్తే అక్కడ ఎటువంటి ప్రమాదం జరిగినా సంబంధిత వారిదే బాధ్యతగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఇప్పటికే గ్రామాల్లో విద్యుత్ సిబ్బందితో నూర్పిడి చేసే సమయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రైతులు సహకరించి ప్రమాదాలకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు పాటించి వరి నూర్పిడిని చేసుకోవాలని సూచించారు.

**ఒరిజినల్ దస్తావేజు పోయినందున బహిరంగ ప్రకటన**

శ్రీకాకుళం జిల్లా, సారవకోట మండలం, అవలంగి గ్రామం, గృహిణి, పంచిరెడ్డి రమణ గారి భార్య అనురాధ అనే నేను, యావత్ ప్రజానీకానికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియచేయునది ఏమనగా నేను ఇప్పిలి బాల మరియు వైశ్యరాజు లక్ష్మణరాజు వారి నుండి కోటబొమ్మాళి సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయములో 3796/2024 నెంబర్‌గా రిజిస్ట్రీ కాబడిన క్రయ దస్తావేజు ద్వారా శ్రీకాకుళం జిల్లా, కోటబొమ్మాళి సబ్ రిజిస్ట్రార్ వారి ఇలాక, జలుమూరు మండలం, అక్కురాడ పంచాయతీ, అక్కురాడ గ్రామ రెవిన్యూ లెక్క దాఖలాలో వున్నటువంటి సర్వే నెంబర్ 208-5, ఎల్.పి. నెంబర్ 2251, ఖాతా నెంబర్ 1053 లో ఈ దిగువ హద్దుల మధ్యస్థలములో అనగా (తూర్పు: రోడ్, దక్షిణ: బోర రామకృష్ణ గా: మెట్టు భూమి, పడమర: బోర రామకృష్ణ, ఇంత్తు శ్రీరాములు వగైరాల గా: మెట్టు భూమి, ఉత్తరం: చంచలి అప్పమ్మ, ఇత్తు శ్రీరాములు గా: మెట్టు భూమి) యం॥ 0.5470 సెంట్లు మెట్టు భూమి క్రయం పొందివున్నాను. సదరు దస్తావేజుకు కోటబొమ్మాళి సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయములో రిజిస్ట్రీ కాబడిన ఒరిజినల్ మదర్ దస్తావేజు నెంబర్ అయిన 270/2000 ను సదరు ఇప్పిలి బాల మరియు వైశ్యరాజు లక్ష్మణరాజు గార్లు క్రయ కాలమందే నాకు పింగతా దస్తావేజులతో సహా నాకు ఇచ్చివున్నారు. నా పేరున వున్న సదరు 3796/2024 నెంబర్ గల దస్తావేజు, సదరు దస్తావేజుకు, లింక్, ప్రీ లింక్ మరియు మదర్ దస్తావేజులు ఒరిజినల్స్‌ను నరసన్నపేటలో గల కెనరా బ్యాంకు బ్రాంచి వారి వద్ద కుదువ పెట్టి అప్పు తీసుకొనుటకు గాను తే 03-12-2024 ది సాయంత్రం సదరు బ్రాంచి వద్దకు వెళ్లి సదరు బ్రాంచి మేనేజర్ వారికి చూపే ముందు సదరు దస్తావేజులకు ఫొటోస్టాట్ కాపీలు తీయు నిమిత్తం, నరసన్నపేటలో గల పాత బస్సు స్టాండ్ ఏరియాలో ఫొటోస్టాట్ కాపీలు తీయు షాప్ వద్దకు నేను చేరేసరికి సదరు 270/2000 (సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయము, కోటబొమ్మాళి) నెంబర్ గల ఒరిజినల్ మదర్ దస్తావేజు కనబడలేదు. తదుపరి నేను మార్గ మధ్యములో వెతికినప్పటికీ దొరకలేదు. తదుపరి తే 04-12-2024ది నాడు నేను నరసన్నపేట పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ వారికి సదరు ఒరిజినల్ దస్తావేజు వెతికి ఇప్పించవలసిందిగా కోరుచు రిపోర్ట్ ఇచ్చివున్నాను. సదరు రిపోర్ట్ ఆధారముగా నరసన్నపేట పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ వారు వెతికినప్పటికీ సదరు ఒరిజినల్ దస్తావేజు దొరకలేదని నాకు తే 07-12-2024 దిన ధ్రువ పత్రం ఇచ్చివున్నారు. తదుపరి ఈ రోజు వరకు సదరు దస్తావేజు గూర్చి నేను వెతుకుచున్నప్పటికీ నాకు గాని సదరు పోలీస్ వారికి గాని దొరకలేదు కావున సదరు నెంబర్ 270/2000గా కోటబొమ్మాళి సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయములో రిజిస్ట్రీ కాబడిన ఒరిజినల్ దస్తావేజు ఎవ్వరికయినా దొరికిన యెడల పై నా చిరునామాకు గాని ఈ దిగువ నా ఫోన్ నెంబరుకు గాని తెలియజేసి తగిన పారితోషికం నా వద్ద నుండి తీసుకోగలరని వినయపూర్వకంగా తెలియజేయుచున్నాను.

అవలంగి — పంచిరెడ్డి అనురాధ
తే 09-12-2024 — సెల్: 9010534201

# ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌గా ..



**అడవిని శాసించే పులులు... ఓ పక్క వేటగాళ్ల ఉచ్చులకు బలవుతామేమోనని బెదిరిపోతున్నాయి. ఇంకో పక్క పరిసర గిరిజనులేమో వ్యాఘ్రం తమ దేవత అంటూ వాటి వెంట పరుగులు తీస్తున్నారు. ఈ సమయంలో అటు వన్యప్రాణికి రక్షణ కల్పిస్తూ, ఇటు ప్రజలకూ ప్రాణహాని కలగకుండా సమయస్ఫూర్తిని ప్రదర్శించారు బీట్ అధికారి సంధ్యారాణి.**

బాధ్యతని ఎప్పుడూ భారంగా భావించకూడదు. దాన్ని నిర్వర్తించేలా భయం అడ్డుపడుతుంది. అన్న అభిప్రాయమే... ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌గా నా గుర్తింపును తెచ్చిపెట్టింది. బోథ్ మండలం సోనాల మా స్వగ్రామం. పదేళ్ల నుంచి బీట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నాను. చింతల్బోర్, మర్లపల్లి సమీప ప్రాంతంలో పదుల సంఖ్యలో ఆదివాసీ గ్రామాలు ఉన్నాయి. ఇక్కడ ఎప్పుడూ పులి జాడ కనిపించలేదు. చిరుతలు, ఎలుగుబంట్లు మాత్రం ఉండేవి. కానీ, దీపావళికి కొద్దిరోజుల ముందు... మహారాష్ట్రలోని వార్ధా ప్రాంతం నుంచి ఓ పులి వచ్చింది. గిరిజన పల్లెల్లో తిరుగుతున్న దాన్ని గుర్తించాం. వెంటనే స్థానికులను అప్రమత్తం చేశా. అయితే, ఊహించని విధంగా స్థానికులు... దీపావళి సమయం కాబట్టి... తమ దేవతలు జంగుబాయి, పెర్సపెంటి ఆ బెబ్బులి రూపంలో వచ్చారని భావించారు. పులి గురించి సమాచారం ఇచ్చిన నన్ను సైతం అమితంగా అభిమానించడం ఆరంభించారు. కానీ, తిప్పేశ్వర్, తడోబా, వార్ధా అభయారణ్యాల నుంచి తప్పించుకుని వస్తున్న ఈ పులులు మనుషుల్ని తినడానికి అలవాటు పడిపోయాయి. అంతేకాదు, వాటికి హాని కలుగుతోందని భావించి దాడి చేస్తుంది. అది ప్రజల ప్రాణాలకే ముప్పు... అందుకే దాన్ని ట్రాక్ చేయడం ప్రారంభించా. ప్రజలకు జాగ్రత్తలు. సూచించా .



**పాక్కుంటూ వచ్చేశాం...** విధుల్లో భాగంగా అడవులను పెంచడం, విలువైన సంపదను కాపాడటమే కాదు... కొన్నిసార్లు క్రూరమృగాలతోనూ సావాసం చేయాలి. వేటగాళ్లకు చిక్కకుండా వాటిని రక్షించడంతో పాటు... ప్రజల ప్రాణాలకు ముప్పు లేకుండా చూడాలి. ఈ కోరికనే చింతల్బరి ప్రాంతంలో పులి ఉందని తెలిశాక నా పని మొదలయ్యింది. ఒంటరిగా బయటికి వెళ్లొద్దని ప్రజలకు హెచ్చరికలు జారీ చేయడం, రైతులు తమ పొలాల్లోకి అడవిపందులు రాకుండా పెట్టిన సోలార్ ఫెన్సింగ్ల వల్ల బెబ్బులికి హాని కలగకుండా ఉండేలా వాటిని తీయడం జరుగుతుంది. అలానే ఉదయం, సాయంత్రం ఆ పులి కదలికలకు అనుగుణంగా... ట్రాప్ కెమెరాలు పెట్టేదాన్ని. ఆ సమయంలో ఏ మాత్రం అదమరిచి ఉన్నా... ప్రాణాలే పోతాయి. అలాంటి సందర్భమూ ఎదురైంది. ఓ రోజు నాకు కేవలం రెండు మీటర్ల దూరంలో పులి నిలబడి ఉంది. ఇంకొక్క అడుగు ముందుకు వేస్తే ప్రాణాలే పోయేవి. వెంటనే అప్రమత్తమై రెండడుగులు వెనక్కి వేశాం. అక్కడి నుంచి నేను, ట్రాకర్ నేలపై పాక్కుంటూ వెనక్కి వచ్చేశాం. రెండో రోజూ అక్కడే ఉంది కానీ ఆ తరవాత అది పెన్‌గంగ దాటి మహారాష్ట్రకు వెళ్లింది. మళ్లీ వచ్చే అవకాశం ఉన్నా... స్థానికులకు రక్షణ కల్పిస్తూ దాని మనుగడకూ ఇబ్బంది లేకుండా చూసుకుంటా, ◻

# ఇన్ఫోసిస్ అవార్డు గ్రహీతలు..

**గణితంలో ఘనాపాఠి ....** సంఖ్యామానానికి పట్టుగొమ్మ... సున్నాని ఆవిష్కరించిన ఆర్యభట్ట భారతీయుడని తెలుస్తోంది. 1943లో మోడ్రన్ ఆల్జీబ్రాయిక్ జామెట్రీ రూపకర్త అస్కార్ జరిస్కి లెక్కను 15 ఏళ్ల తర్వాత పరిష్కరించింది కూడా ఇండియనే అదీ ఓ మహిళ అనే విషయం మాత్రం కొద్దిమందికే తెలుసు. ఆమె కోల్‌కతార్‌కు చెందిన నీనా గుప్తా 2014లో ఈ లెక్కన పరిష్కరించబడింది ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ యంగ్ సైంటిస్ట్ అవార్డు, 2013లో శాంతి స్వరూప్ భట్నాగర్ బహుమతి, 2021లో రామానుజన్ ఫైజ్ను అందుకున్నారు. తాజాగా ప్రతిష్టాత్మక ఇన్ఫోసిస్ ఫౌండేషన్ నుంచీ



గుర్తింపు దక్కింది. గణితంపై ఉన్న ఆసక్తితో నీనా తల్లి... కూతురుకి ఆటపాటలతోనూ లెక్కలు నేర్పించేవారట. ఈ పాఠశాల వయసు నుంచే ఈ రంగంలో ప్రతిభ చూపించేది నీనా,గణితంపై ఆసక్తి నీనాతోపాటు క్రమంగా పెరిగి పెద్దదయ్యింది. దీంతో ఈ రంగంలోనే కెరియర్‌ని వెతుక్కోవాలనుకున్నారట. బెతునే కాలేజీ నుంచి గ్రాడ్యుయేషన్ చేశారు. ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్‌లో పీజీ చేయడానికి వెళ్తే... తరగతిలో నీనా ఒక్కరే ఆడపిల్ల. పీహెచ్ తర్వాత కొన్నాళ్లు అక్కడే విజిటింగ్ సైంటిస్ట్‌గా చేరారు. ఆపై ముంబయి టాటా ఇన్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చ్ ఫెలోషిప్ చేసి ఆపై మళ్లీ అక్కడే ఫ్యాకల్టీ మెంబర్‌గా చేరదు. ఈ స్థాయికి చేరుకున్నానంటే కారణం అమ్మానాన్నే, ఆడపిల్లలకు చదువుకోవడానికి అని ఎంతమంది వారించినా నన్ను చదివించారు. నైపుణ్యానికి లింగవివక్ష ఉండదు అని గుర్తిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుంది. అంటారామె. బీజగణితంలో నీనా పరిశోధనలు కొనసాగు తున్నాయి. ప్రతిభకు సానపెట్టుకోవడమే తన ప్రత్యేకత. 'ఈ గుర్తింపు నా బాధ్యతను మరింత పెంచింది' అంటున్న నీనాగుప్తా గణితంపై భయాలను తొలగించి, అందరికీ చేరువ చేయడానికి అవసరమైన భవిష్యత్ ప్రణాళిక రూపకల్పన చేస్తున్నారు. ఇన్ఫోసిస్ అవార్డు నా ప్రతిభకు గుర్తింపు మాత్రమే కాదు... భారతీయులకు గణిత శాస్త్రంలో మరింత పరిశోధన చేసే ప్రేరణ కూడా అంటారామె.



వేదిక

**భౌతిక శాస్త్రంలో శోధిస్తూ..** శాస్త్ర సాంకేతిక రంగాలు ఎంతగా అభివృద్ధి చెందుతున్నా... వీటిల్లో ఆడవాళ్ల ఉనికి మాత్రం ఆశించిన స్థాయిలో లేదు. అయినప్పటికీ కొందరు మహిళలు ఏటికి ఎదురీదుతూ తమ లక్ష్యాన్ని చేరుకుంటున్నారు. తమ ప్రతిభను చాటుకుంటున్నారు. తాజాగా ఇన్ఫోసిస్ ఫౌండేషన్ 2024 అవార్డులు అరుగురిలో ఇద్దరు మహిళలే. వేదిక గ్రామానీ సైద్ధాంతిక భౌతిక శాస్త్రవేత్త ఆమె పరిశోధనలు క్వాంటమ్ ఫిజిక్స్‌లో కీలకంగా మారాయి. మరెన్నో ఆధునిక సాంకేతిక పరిశోధనలకు మార్గం చూపించింది నాన్ ఈక్విలిబ్రియం క్వాంటమ్ మ్యాటర్‌లో చేసిన రిసర్చ్, టైం క్రిస్టల్‌ని గుర్తించడంలోనూ వేదిక కృషి ప్రశంసనీయం. దీనికే తాజాగా ఇన్ఫోసిస్ అవార్డు లభించింది. వేదిక కోల్‌కతాలో జన్మించారు. ఇక్కడే మార్టినియర్ పాఠశాలలో హైస్కూలు విద్య పూర్తి చేశారు. ఫిజిక్స్‌పై ఆసక్తితో అమెరికాలోని హార్వీమడ్ కాలేజీలో భౌతికశాస్త్రం చదివారు. ఆపై 2016లో ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ నుంచి పీహెచ్ చేశారు. తర్వాత హార్వర్డ్ సొసైటీ ఆఫ్ ఫెలోస్లో జూనియర్ ఫెలోగా చేరారు. ఆపై గ్రావిటేషనల్ హోలోగ్రఫీపై థీసిస్ పూర్తిచేశారు. ప్రస్తుతం స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తూనే ప్రతిభగల పోస్ట్ డాక్టోరల్ విద్యార్థులకు వేదిక మెంటారింగ్‌నీ చేస్తున్నారు. ఇప్పటిదాకా అమెరికన్ ఫిజికల్ సొసైటీ, జర్మన్ ఫిజికల్ సొసైటీ, ఇంటర్నేషనల్ థియరాటికల్ ఫిజిక్స్ సెంటర్ వంటి ప్రతిష్టాత్మక వేదికలపై మాట్లాడారు. 'భౌతిక శాస్త్ర పరిశోధనల్లోకి అడుగుపెట్టే మహిళల సంఖ్య మరింత పెరగాలి. అప్పుడే సరికొత్త విషయాలెన్నో తెలుసుకోగలం నూతన మార్గాల్లో వినియోగం' అంటారామె. ◻

# డెమెన్షియా దూరం !



వీటితో గుండెకు మంచి ఆహారం... మెదడుకి మేలు చేస్తుందని పరిశోధనలు. హార్వర్డ్ యూనివర్సిటీ, చైనాలోని పలు విద్యా సంస్థలకు చెందిన శాస్త్రవేత్తలు కలిసి ఓ పరిశోధన చేశారు. దీనికోసం 35ఏళ్ల ఆపై వయ సున్న 10వేల మంది డేటాని అయిదేళ్లపాటు గమనించారు. రోజులో మూడు అంత కంటే ఎక్కువ రకాల కూర గాయలు, రెండు అంతకంటే ఎక్కువ పండ్లూ తీసుకున్నవాళ్లు... మెదడు పనితీరుపై నిర్వహించిన పరీక్షల్లో మెరుగ్గా ఉన్నారట. అంతేకాదు, అదే రక్షణ తర్వాత కాలంలోనూ కొనసాగిందట. క్రూసిఫెరస్ రకాలైన క్యాబేజీ, కాలీఫ్లవర్, బ్రకోలీ, ముల్లంగి, టర్నిప్స్ తోపాటు ఆకుకూరలూ, ఎరుపు, పసుపు రంగుల్లోని కూరగాయలను ఆహారంలో తీసుకుంటే మెదడుకు దృఢమైన రక్షణ కల్పిస్తున్నట్లు తేల్చారు. మరో అధ్యయనంలో ఆలివ్ నూనె ఎక్కువగా తీసుకున్న అమెరికన్ల కు డెమెన్షియా సంబంధమైన మరణం ముప్పు తక్కువ. మరెందుకు ఆలస్యం, మీ వంటకాల్లో ఆ విధంగా మార్పులు చేర్పులు చేసుకోండి, డెమెన్షియాని దూరం పెట్టండి... మరచిపోరుగా. ◻

# నిమ్మ చెక్కలతో ఇలా..



నిమ్మకాయల మంచి రసం పిండుకున్న తర్వాత వాటి చెక్కలను చాలామంది పడేస్తా" కానీ వాటిని కూడా పలు రకాలుగా ఉపయోగించుకోవచ్చంటు న్నారు నిపుణులు.

- బీట్రూట్, స్ట్రాబెర్రీ, నేరేడు వంటి పండ్లను కట్ చేస్తున్నప్పుడు చేతులు రంగు మారుతుంటా ఆ మరకలు పోవాలంటే నిమ్మ చెక్కతో రుద్దుకుంటే సరిపోతుంది.
- జిడ్డుగా మారిన వంటింటి సింకును నిమ్మ చెక్కతో రుద్ది చూడండి.. తళతళ మెరిసిపోతుంది దుర్వాసనలూ దూరమవుతాయి.
- చెమట వల్ల షూస్ దుర్వాసన వస్తుంటాయి. అలాగని ప్రతిసారీ వాటిని శుభ్రం చేయలేం. అలాంటప్పుడు ఎండబెట్టిన నిమ్మచెక్కలని షూస్లో వేసి ఉంచితే దుర్వాసన రాకుండా ఉంటుంది
- . టవల్పై పడిన కొన్ని మరకలు ఓ పట్టాన వదలవు. ఇలాంటప్పుడు నిమ్మతొక్కలు, వంటన నీటిలో వాటిని నానబెట్టి ఉతికితే ఎంత మొండి మరకైనా తొలగిపోతుంది.
- . వాడేసిన నిమ్మచెక్కలని ఉప్పులో ముంచి వాటితో కాయగూరల బోర్డుని రుద్దితే.. అది శుభ్రపడుతుంది. అలాగే వాటిపై కొన్ని మరకలున్నా అవి తొలగిపోతాయి.
- వెనిగర్లలో నిమ్మతొక్కలను వేసి రాత్రంతా నానబెట్టి, మరుసటి రోజున కాసిన్ని నీళ్ల కలిపి సీసాలో పోసుకోవాలి. ఈ మిశ్రమంతో అద్దాలు, బాత్రూమ్ గోడలు శుభ్రం చేసుకోవచ్చు. ◻

# ముల్లంగి పరోటా



**కావలసిన పదార్థాలు**

గోధుమ పిండి: రెండు కప్పులు, ముల్లంగి తురుము: ఒక కప్పు, పచ్చిమిర్చి: రెండు, అల్లం: అంగుళం ముక్క, ఆమ్‌చూర్, గరం మసాలా, ధనియాల పొడి, జీలకర్ర పొడి, కారం, చాట్ మసాలా: ఒక టీస్పూన్ చొప్పున, ఉప్పు: తగినంత, కొత్తిమీర తురుము: కొద్దిగా, నూనె: సరిపడా.

**తయారీ విధానం:** ముందుగా గోధుమపిండిలో ఉప్పు, ఒక టేబుల్ స్పూన్ నూనె వేసి తగినన్ని నీళ్లపోసి చపాతీ పిండిలా కలిపి అరగంట పాటు నానబెట్టు కోవాలి. ముల్లంగి తురుములోని నీళ్లను గట్టిగా పిండి పెట్టుకోవాలి. ఒక గిన్నెలో ముల్లంగి తురుము, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, అల్లం, ఆమ్‌చూర్, గరం మసాలా, ధనియాల పొడి, జీలకర్ర పొడి, కారం, చాట్ మసాలా, తగినంత ఉప్పు, కొత్తిమీర వేసి బాగా కలుపుకోవాలి. ఇప్పుడు గోధుమపిండిని కొద్దిగా ఒత్తుకుని.. మధ్యలో ముల్లంగి తురుము పెట్టి అంచులు మూసి పరోటాలా చేసుకోవాలి. పెనం మీద రెండువైపులా నూనెవేసి కాల్చుకుంటే ముల్లంగి పరోటా సిద్ధం. ◻

## చెలి చిట్కా

- చలిగాలి ప్రభావం వల్ల జుట్టుకూడా పొడిపొడిగా నిస్సారంగా వుంది. వెంట్రుకలు కొసలు చిట్లుతాయి. అలావున్నప్పుడు వెంట్రుకలకు కొబ్బరినూనె పట్టించండి.
- కొబ్బరి పట్టించిన తర్వాత వెచ్చటి తుండుగుడ్డతో కప్పి నూనె ఇంకేవరకు అరగంట వుంచి తర్వాత సీకాయతో వెంట్రుకల్ని శుభ్రం చేసుకోవాలి. ◻

# పాప నర్సరీలో ఉందా?



వర్క్ ఫ్రమ్ హోమ్ ముగిసి... ఆఫీసుకి వెళ్లాల్సి వచ్చింది. వారానికి రెండు రోజులే! కానీ ఇంట్లో పదిహేను నెలల పాపాయి. చూసుకునేవాళ్లూ ఎవరూ లేరు. చేసేదేమీలేక ఓ మంచి నర్సరీ కోసం వెతికిందా ఓ తల్లి. రేటింగ్స్, రివ్యూలన్నీ చదివి డబ్బులు కాస్త ఎక్కువైనా మంచి సంస్థలోనే చేర్పింది. కానీ అక్కణ్నుంచి చిన్నారిని తీసుకొచ్చినప్పుడల్లా ఆ తల్లి మనసులో తెలియని భయం, అలజడి తొలిరోజుల్లో పాపని వదిలి ఉండటం కొత్త కదా... అందుకేనేమో అని సర్దిచెప్పుకొన్నా... అమ్మ మనసు స్థిమితపడలేదు. ఓరోజు లోపలికి వెళ్లి పరిస్థితి చూద్దామను కుంటే 'కొవిడ్ తరవాత ఎవరినీ లోపలికి అనుమతించలేదు' అన్నారు. ఎప్పట్లాగే ఆరోజు పాపని తీసుకురావడానికి నర్సరీకి వెళ్లిందా తల్లి. అయితే గుమ్మం దగ్గరికెళ్లి బెల్ కొట్టలేదు. పక్కకి వెళ్లి కిటికీని తెరిచింది. లోపల చూస్తే ఓ చిన్నారి ఏడుస్తూ కనిపించింది. తీరా చూస్తే అది ఆమె కూతురే. అంతలా గుక్కపట్టి ఏడుస్తున్నా ఎవరూ పట్టించుకో వట్లేదు. తట్టుకోలేక పోయిన ఆ తల్లి గబగబా బెల్ కొట్టింది. కొద్దిసేపు వేచి ఉండమని చెప్పి పాపని తీసుకొచ్చి చేతిలో పెట్టారు. ఖీఈరోజు చాలా బాగా ఆడింది. ఏమీ అల్లరి చేయ లేదు అని మరీ చెప్పారట. తను చూసినదానికీ వాళ్లు చెప్పిన దానికీ పొంతన లేకపోవడం తో ఆలోచనలో పడిందా అమ్మ. మరుసటిరోజు పాప తీసుకెళ్లే బొమ్మలో రికార్డింగ్ పరికరాన్ని ఉంచింది. పాప వచ్చాక వినడం మొదలుపెట్టింది. మొత్తం ఎనిమిది గంటల రికార్డింగ్. పావు వంతైనా పూర్తికాలేదు... కానీ అక్కడివాళ్ల ప్రవర్తనకు ఆమెకు కన్నీళ్లు ఆగలేదు. ఇలాంటి నర్సరీ గురించి అందరికీ తెలియాల్సి ఉంది. నర్సరీల్లో పిల్లలను చేర్చేముందు అక్కడి పరిస్థితులను గమనించుకుంటూ తన అనుభవాన్ని సోషల్మీడియాలో పెడితే వైరలైంది. ఇదంతా జరిగింది. యూకేలో కానీ అమ్మానాన్నలిద్దరూ ఉద్యోగాలు చేస్తున్న రోజులివి. పిల్లల రక్షణ కోసం ఖినచ్చిరీఖిలపై ఆధారపడుతున్నవారే ఎక్కువ. అందుకు ఎంత ఖర్చయినా వెనకాడట్లేదు. అయితే... అని ఎంతవరకూ వారికి మేలు చేస్తున్నాయి... ఏమేరకు రక్షణనిస్తున్నాయో పరిశీలించుకోవాలన్నా అవసరాన్ని మాత్రం ఈ సంఘటన చెబుతోంది. మీరూ మీ పాపాయిని నర్సరీలో చేరుతున్నారా? మరి మీరూ గమనించుకున్నారా? ◻

# కరుణించే దైవం వరుణుడు


ఆధ్యాత్మికం



సకల జీవరాశికీ మేలుచేసేది భగవంతుడు ఒక్కడే కరువు కాటకాలు సంభవించే దేవుడికే మొర పెట్టుకుంటారు. చెట్టుకో, పుట్టకో, రాయికో మొక్కుకుంటారు. పూజలు చేస్తారు. విరాటపర్వం చదువుతారు. కష్టాల నుంచి విముక్తి ప్రసాదించమని భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తారు. మన మొర ఆలకించేది, కరువు లేకుండా కరుణించేది వరుణుడే ఈ లోకాన్ని సదా సంరక్షించే వరుణదేవుడి కరుణ అందరూ పొందాలి. పడమటి దిక్కుకు పాలిస్తూ తెల్లని, చల్లనివాడైన వరుణుడి ప్రస్తావన భారత, విష్ణు ధర్మోత్తర పురాణాల్లో కనిపిస్తుంది. ఈ జలాధిదేవత మనల్ని కరుణించాలంటే. నీళ్లను జాగ్రత్తగా వినియోగిస్తూ జలసంపదను వృద్ధిచేయాలి. జలాన్ని పూజించాలి. మేఘాలు వరుణుడి అధీనంలో ఉంటాయి. వరుణుడు వర్షాలు కురిపించడంలో సిద్ధహస్తుడే కానీ, నీళ్లను నిర్లక్ష్యంచేస్తే ఆగ్రహిస్తాడని గ్రహించాలి. వరుణుడు శాంతస్వభావం గల దైవం. ఈ స్వామికి నక్షత్రాలు నేత్రాలని వాటితో విశ్వాన్ని గమనిస్తూ, ఎక్కడ కరువు సంభవించినా తక్షణం కరుణ చూపిస్తే పురాణ కథలు చెబుతు న్నాయి. వరుణదేవుడు సముద్రగర్భంలో విశ్వకర్మ నిర్మించిన మణిమయ మందిరంలో కొలువుదీరి ఉంటాడు. ఓం జలబింబాయ విద్మహే నీల పురుషాయ ధీమహి తన్నో వరుణః ప్రచోదయాత్ అనే మంత్రంతో ఈ జలాధిదేవతను స్మరించాలి. పుష్కరుడు, మనువు... వరుణుడి సంతానం. వరుణ దేవుడు చతుర్భుజాలతో దర్శనమిస్తాడు. భక్తితో ప్రార్థిస్తే ఇట్టే కరిగిపోయే దయామూర్తి. ఆ స్వామి కరుణిస్తే అకాల వర్షాలు రావు. అతివృష్టి, అనావృష్టి ఉండవు. సకల సౌభాగ్యాలూ చేకూరుతాయి. ◻

# ముగ్గులకు ఆహ్వానం

**ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.**



**సూచనలు :**

- గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు.
- ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.
- మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి.
- ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి.
- ముగ్గులు క్లీయర్‌గా, రంగులతో కనిపించాలి.
- మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

**మా చిరునామా**

ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.

**Gmail: cheli@vaartha.com**

# కొరియన్ హెడ్ స్పాతో నిగనిగలాడే జుట్టు

జుట్టు ఆరోగ్యానికి తరచూ హెయిర్ స్పా చికిత్స చేయించు కోవడం చాలామందికి అలవాటే. అయితే ఈ కోరిక కుదుళ్ల కంటే జుట్టు పైనే ఎక్కువ శ్రద్ధ పెట్టడం చూస్తుంటాం. కానీ, 'కొరియన్ హెడ్ స్పా' దీనికి భిన్నం. జుట్టు ఆరోగ్యంగా ఎదగాలంటే కుదుళ్లే కీలకమని నమ్మే కొరియన్లు.. ఈ స్పా ట్రీట్‌లో భాగంగా కుదుళ్ల పైనే ఎక్కువ దృష్టి పెడతారు! మసాజ్ దగ్గర్నుంచి క్లెన్సింగ్ దాకా.. ప్రతి దశలోనూ కుదుళ్లను దృఢంగా మార్చేందుకే వివిధ రకాల శిక్షణని ఫాలో అవుతారు! అందుకే అక్కడి వారి జుట్టు నల్లగా నిగనిగలాడుతూ కనిపిస్తుంది. బహుళ ప్రయోజనాలున్న ఈ హెడ్ స్పా ట్రెండ్.. ప్రస్తుతం భారత్ సహా ఇతర దేశాలకూ విస్తరించింది. సెలబ్రిటీలు మొదలు సామాన్యుల వరకు.. ఇలా ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటోన్న ఈ కొరియన్ హెడ్ స్పా ఎలా చేస్తారు? దీనివల్ల ప్రయోజనాలేంటో తెలుసుకుందాం ..



హెయిర్ స్పా చికిత్స చేయించుకునేలా కుదుళ్లకు మసాజ్ చేయడం మినహా.. క్లెన్సింగ్, కండిషనింగ్, మాస్క్, స్టీమింగ్.. ఇలా ప్రతి దశలోనూ జుట్టు ఆరోగ్యం పైనే ఎక్కువ శ్రద్ధ పెట్టడం మనకు అనుభవమే! అయితే 'కొరియన్ హెడ్ స్పా'లో భాగంగా కుదుళ్ల ఆరోగ్యం పైనే పూర్తి దృష్టి పెడతారట అక్కడి స్పా నిపుణులు. ఎందుకంటే కుదుళ్లు దృఢంగా ఉన్నప్పుడే జుట్టు ఆరోగ్యంగా ఎదుగుతుందని, జుట్టు సమస్యలేవీ ఎదురుకావని చెబుతున్నారు..




**ఎలా చేస్తారంటే** ? అయితే ఈ చికిత్స చేయాలంటే కుదుళ్లను దృఢంగా మార్చేందుకు వివిధ రకాల సాంకేతిక పరిజ్ఞానాన్ని పాటిస్తారట కొరియన్లు! సహజసిద్ధంగా దొరికే ఉత్పత్తుల్నే ఉపయోగించడం ఈ స్పాట్రీట్ మెంట్ మరో ప్రత్యేకత. కొరియన్ హెయిర్ స్పాలో భాగంగా ముందుగా కుదుళ్ల పరిస్థితిని తెలుసుకుంటారు. అంటే. కుదుళ్ల చర్మం పొడిగా/జిడ్డుగా ఉందా? లేదంటే సున్నితమైన చర్మమా?, చుండ్రు ఉందా? జుట్టు రాలే సమస్యేమైనా ఉందా?.. ఇలా ఈ అంశాలన్నీ కనిపిస్తున్నాయి.

ఎందుకంటే దీన్ని బట్టే స్పాలో వాడే పదార్థాలను ఎంచుకుంటారన్నమాట ఇప్పుడు కుదుళ్లలోని చర్మతత్వానికి నప్పే షాంపూను ఏంచుకొని.. దాంతో కుదుళ్లను శుభ్రం చేస్తారు. ఈ ప్రక్రియలో భాగంగా కుదుళ్లలోని దుమ్ముధూళి, జిడ్డుదనం.. వంటివన్నీ తొలగిపోతాయి. ఇలా షాంపూ చేస్తేనే వేళ్లతో కుదుళ్లను కూడా మసాజ్ చేస్తారు. దీనివల్ల రక్త భాగంలోప్రసరణ మెరుగుపడుతుంది. ఆపై అక్యుప్రెజర్ విధానంలో కుదుళ్లను మర్దన చేయడం ఈ స్పా ట్రీట్ మెంట్‌లో కీలక భాగం. దీనివల్ల రక్తప్రసరణ మెరుగుపడటంతో పాటు ఒత్తిడి తగ్గి ప్రశాంతత చేకూరుతుంది. ఇక కొంతమంది ఇదే మెడ, భుజాల పైనా సుతారంగా మసాజ్ చేస్తారట.

ఇప్పుడు కుదుళ్ల చర్మతత్వం, అవసరాలను బట్టి మాస్క్, సీరం, అత్యవసర నూనెలు.. కుదుళ్లకు అప్లై చేస్తారు. ఈ కోరనూ గ్రీన్ టీ, హెర్బల్ ఎక్స్‌ట్రా ట్రాక్ట్స్, జిన్సెంగ్ (ఇదో రకమైన దుంప తరహా మూలిక).. వంటి సహజసిద్ధమైన పదార్థాలే ఉపయోగిస్తుంటారట.అయితే ఇప్పటిదాకా ఈ స్పా ట్రీట్ మెంట్లో ఉపయోగించిన పదార్థాలన్నీ కుదుళ్లలోకి లోతుగా ఇంకేందుకు, చేసిన చికిత్సలన్నీ కుదుళ్ల ఆరోగ్యానికి సమర్థంగా ఉపయోగపడేందుకు స్టీమింగ్ చేస్తారు. ఈ ప్రక్రియ కుదుళ్ల చర్మ రంధ్రాల్ని తెరుచుకునేలా చేస్తుంది. అవసరమైన పదార్థాలు: చర్మంలోకి ఇంకుతాయి.

**జుట్టు ఒత్తుగా...** హెచ్ స్పాట్రెచ్. ప్రస్తుతం మన దేశంతో సహా ఇతర దేశాలకూ విస్తరించింది. ఆయా స్పా సెంటర్లలోకి ఆదరణ పెరుగుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు.. ఈ స్పా చికిత్స వల్ల కుదుళ్లకు, జుట్టుకు బహుళ ప్రయోజనాలు చేకూరతాయంటున్నారు. ఈ ప్రక్రియ కుదుళ్లలో సీజం ఉత్పత్తిని క్రమబద్ధీకరిస్తుంది. నుండి కురువు జిడ్డుగా మారకుండా, వృతకణాలు ఏర్పకకంతా జాగ్రత్తపడచ్చు. కుదుళ్లలో తేమ పెరిగి జుట్టు ఒత్తుగా పెరిగేలా చేస్తుంది. ఈ స్పా పల్ల కుదుళ్లు దృఢంగా మారతాయి కాబట్టి జుట్టు ఊడిపోవడం, పోషణ అందక తెగిపోవడం, చివర్లు చిట్లిపోవడం.. వంటి సమస్యలన్నీ తొలగిపోతాయి.కొరియన్ హెడ్ స్పాలో భాగంగా చేసే మసాజ్ వల్ల కుదుళ్లలో రక్తప్రసరణ మెరుగవుతుంది. ఇది కొత్త జుట్టు పెరిగేలా చేస్తుంది. అలాగే జుట్టు రాలడాన్ని అరికడుతుంది. ఫలితంగా వెంట్రుకలు ఒత్తుగా కనిపిస్తాయి. కుదుళ్లలోని మృతకణాలు, దుమ్ము దూళి తొలగిపోవడం వల్ల. దురద, చుండ్రు, ఇతర ఇన్ఫెక్షన్లు తదితర సమస్యలకూ చెక్ పెట్టవచ్చని నిపుణులు భావిస్తున్నారు.ఈ స్పాట్రీట్ మెంట్ లో భాగంగా సహజసిద్ధమైన పోషకాలన్నీ కుదుళ్లకు అందుతాయి కాబట్టి దాని ఫలితంగా జుట్టు ప్రకాశవంతంగా కనిపిస్తుంది. ◻

# ‘ఫియర్’ ట్రైలర్ విడుదల



హీరోయిన్ వేదిక లీడ్ రోల్‌లో నటిస్తున్న సినిమా “ఫియర్”. ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూసర్స్ డా. వంకి పెంచలయ్య, ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు డా. హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లో కనిపించనున్నారు. “ఫియర్” సినిమా విడుదలకు ముందే వివిధ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్ లో 70 కి పైగా అవార్డ్స్ లను గెల్చుకుని కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమా ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు “ఫియర్” మూవీ ట్రైలర్ ను హీరో మాధవన్ సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. “ఫియర్” ట్రైలర్ రిలీజ్ చేయడం హ్యాపీగా ఉందన్న మాధవన్..ట్రైలర్ థ్రిల్ చేసిందని చెప్పారు. “ఫియర్” టీమ్ కు తన బెస్ట్ విశెస్ అందించారు.“ఫియర్” ట్రైలర్ ఎలా ఉందో చూస్తే సింధు(వేదిక)ను చిన్నప్పటి నుంచి మానసిక సమస్యలు వేధిస్తుంటాయి. ఎవరో తనను వెంటాడుతున్నట్లు భయపడుతుంటుంది. కుటుంబ సభ్యులు, సన్నిహితులు ఎంత ధైర్యం చెప్పినా సింధును ఈ ఫియర్ వదలదు. ఆమె జీవితంలో కొన్ని ఘటనల తర్వాత చికిత్స కోసం ఆస్పత్రిలో చేర్పిస్తారు. సింధును వెంటాడుతున్న ఆ బూచోడు ఎవరు, ఆమెను ఎందుకు భయపెడుతున్నాడు అనేది ట్రైలర్ లో ఆసక్తి కలిగించింది. ట్రైలర్ చివరలో నాయికను ద్విపాత్రాభినయంలో చూపించడం థ్రిల్ చేసింది సరికొత్త సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాను చూడబోతున్న ఫీలింగ్ “ఫియర్” ట్రైలర్ క్రియేట్ చేస్తోంది.

# “ది గర్ల్ ఫ్రెండ్” సినిమా టీజర్ రిలీజ్

నేషనల్ క్రష్ రష్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా “ది గర్ల్ ఫ్రెండ్” ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. ఈ రోజు “ది గర్ల్ ఫ్రెండ్‌చి” సినిమా టీజర్ ను హీరో విజయ్ దేవరకొండ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ స్పందిస్తూ “ది గర్ల్ ఫ్రెండ్” సినిమా టీజర్‌లోని ప్రతి విజువల్ ఆకట్టుకుంది. ఈ మూవీని చూసేందుకు వెయిట్ చేస్తున్నా. 8 ఏళ్ల క్రితం రష్మికను సెట్ లో కలిశా. ఎన్నో గొప్ప విజయాలు సాధిస్తున్నా రష్మిక వ్యక్తిగతంగా ఇప్పటికే అంతే హంబుల్‌గా ఉంది. నటిగా ఆమెకు “ది గర్ల్ ఫ్రెండ్” మరింత బాధ్యతను ఇచ్చింది. సక్సెస్ ఫుల్‌గా రష్మిక ఆ బాధ్యత వహిస్తుందని ఆశిస్తున్నా. ప్రతి ప్రేక్షకుడినీ కదిలించే మంచి కథను ఈ సినిమాతో డైరెక్టర్ రాహుల్ చూపిస్తాడని నమ్ముతున్నా. “ది గర్ల్ ఫ్రెండ్” టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు.
“ది గర్ల్ ఫ్రెండ్” సినిమా టీజర్ ఎలా ఉందో చూస్తే కాలేజ్ హాస్టల్ లోకి రష్మిక అడుగుపెడుతున్న సీన్‌తో టీజర్ మొదలైంది. హీరో దీక్షిత్ శెట్టి, రష్మిక క్యారెక్టర్స్ పరిచయం, వారి మధ్య బ్యూటిఫుల్ రిలేషన్‌ను చూపించారు. ఆ కాలేజ్‌లో లీడ్ పెయిర్ చేసిన జర్నీ ఎంతో ఎమోషనల్ గా ఉంది. ‘నయనం నయనం కలిసే తరుణం, ఎదనం పరుగే పెరిగే వేగం’ అంటూ విజయ్ దేవరకొండ ఇచ్చిన వాయిస్ ఆకర్షణగా



నిలుస్తోంది. ‘రేయి లోలోతుల సితార’.. అనే పాట బీజీఎం, ఇదేదో పికప్ లైన్ అయితేకాదుగా.. అస్సలుపడను అంటూ రష్మికటీజర్ చివరలో చెప్పిన డైలాగ్ ఆకట్టుకున్నాయి. వైవిధ్యమైన ప్రేమకథగా తెరకెక్కుతున్న “ది గర్ల్ ఫ్రెండ్“ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది.



# రామ్ చరణ్ చేతుల మీదుగా ‘ఎస్‌డిటి18’ కార్నేజ్ లాంచ్

మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఎస్‌డిటి18 షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. డెబ్యు టెంట్ రోహిత్ కెపి ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. హను మాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్యరెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్ మెంట్‌పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఎస్‌డిటి18 ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. “ఇంట్రూడ్ ఇంటు ది వరల్డ్ ఆఫ్ ఆర్కాడీ” గ్లింప్స్ సినిమా కోసం క్రియేట్ చేసిన అద్భుత ప్రపంచంలోకి స్నీక్ పీక్ ఇచ్చింది. ఇప్పుడు, మేకర్స్ బిగ్ అప్‌డేట్‌తో వచ్చారు. ఎస్‌డిటి18 కార్నేజ్ డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. యూసుఫ్‌గూడ లోని శౌర్య కన్వెన్షన్ సెంటర్, పోలీస్ ఇండోర్ గ్రౌండ్స్‌లో జరిగే గ్రాండ్ ఈవెంట్‌లో గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ ఎస్‌డిటి18 కార్నేజ్‌ని లాంచ్ చేయనున్నారు. ఈ వేడుకకు రామ్ చరణ్ కూడా ముఖ్య అతిథిగా హాజరుకానుండడంతో ఇది మ్యాసివ్ ఈవెంట్‌గా ప్రేక్షకులను అలరించనుంది.

# ‘డ్రింకర్ సాయి’ ట్రైలర్ లాంచ్



ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా ‘డ్రింకర్ సాయి’. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్‌పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ నెల 27న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు “డ్రింకర్ సాయి” సినిమా ట్రైలర్‌ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డీవోపీ ప్రశాంత్ అంకిరెడ్డి మాట్లాడుతూ “డ్రింకర్ సాయి’ ’ సినిమాకు వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. చాలా బ్యూటిఫుల్ మూవీ ఇది. ఈ నెల 27న థియే టర్స్‌కు వెళ్లి తప్పకుండా చూడండి. మీరంతా ఎంజాయ్ చేస్తారు. అన్నారు.
నిర్మాత ఇస్మాయిల్ షేక్ మాట్లాడుతూ “డ్రింకర్ సాయి” సినిమా కథను ఎంతబాగా చెప్పారో అంతకంటే బాగా రూపొందించారు మా డైరెక్టర్ కిరణ్. చంద్రబోస్ ఆరు పాటలను అద్భుతంగా రాశారు. ధర్మ ఎంతో డెడికేటెడ్‌గా వర్క్ చేశాడు. అడిగి మరీ రీటేక్స్ చేసేవాడు. “డ్రింకర్ సాయి” వంటి ఒక మంచి మూవీతో మీ ముందుకు ఈ నెల 27న వస్తున్నాం అన్నారు. నిర్మాత లహరిధర్ మాట్లాడుతూ, “డ్రింకర్ సాయి” సినిమా ట్రైలర్‌లో ఎలాంటి ఇంట్రెస్టింగ్ కంటెంట్ ఉందో సినిమా లోనూ అలాంటి కంటెంట్ చూస్తారు. థియేటర్‌లో మా మూవీని ఎంజాయ్ చేస్తారు. ఫ్యామిలీ ఆడియెన్స్‌తో పాటు యూత్‌కు బాగా నచ్చేలా సినిమా ఉంటుంది. మాటీమ్ అందరికీ థ్యాంక్స్. అన్నారు.
నటి కిర్రాక్ సీత మాట్లాడుతూ, “డ్రింకర్ సాయి” సినిమాలో ఒక మంచి రోల్ లో నటించే అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ కిరణ్‌కి థ్యాంక్స్. నేను ఇప్పటిదాకా చేసిన క్యారెక్టర్స్‌కు భిన్నమైన రోల్ ఈ చిత్రంలోచేశాను. హీరో ధర్మ, హీరోయిన్ ఐశ్వర్య.. ఆకట్టుకునేలా పర్ ఫార్మ్ చేశారు. అన్నారు.
డైరెక్టర్ కిరణ్ తిరుమలశెట్టి మాట్లాడుతూ, “డ్రింకర్ సాయి” ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నా. ఈ సినిమా ప్రొడ్యూసర్ బసవరాజు లహరిధర్ వాళ్ల నాన్నగారు శ్రీనివాస్‌కి మెగాస్టార్ చిరంజీవి మంచి మిత్రులు. నేను ఈ కథను శ్రీనివాస్‌కి చెప్పినప్పుడు చిరంజీవికి చెబుదాం ఆయన ఒపీనియన్ తీసుకుందాం అన్నారు. అప్పుడు నేను కథలో సోషల్ ఎలిమెంట్ యాడ్ చేస్తూ రీరైట్ చేశాను. ఆ తర్వాత “డ్రింకర్ సాయి’ ’ కథ చాలా బాగుందని జీకే మోహన్ చిరంజీవికి మెసేజ్ పంపిస్తే ఆయన ఓకే అని రిప్లై ఇచ్చారు. అలా మెగాస్టార్ గారి అంగీకారంతో “డ్రింకర్ సాయి” సినిమా మొదలైంది. ఈ సినిమాకు ధర్మ ఎంతో డెడికేటెడ్‌గా వర్క్ చేశాడు. హీరోయిన్ ఐశ్వర్యను చూడగానే నా కథలోని బాగీ క్యారెక్టర్‌కు సరిగ్గా సరిపోతుంది అనిపించింది. ఎడిటర్ మార్తాండ్ కె వెంకటేష్ గారు, లిరిసిస్ట్ చంద్రబోస్ మాకు ఎంతో సపోర్ట్ చేశారు వారికి థ్యాంక్స్ చెబుతున్నా. ఈ సినిమా చూశాక ఒక మంచి మూవీ చేశావని మీడియా మిత్రులు తప్పకుండా నన్ను ప్రశంసిస్తారు అన్నారు.
హీరోయిన్ ఐశ్వర్య శర్మ మాట్లాడుతూ “డ్రింకర్ సాయి” సినిమా ట్రైలర్ మీ అందరి సమక్షంలో రిలీజ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. నాకు ఈ మూవీలో నటించే అవకాశం ఇచ్చిన డైరెక్టర్, ప్రొడ్యూసర్స్ థ్యాంక్స్ అన్నారు. హీరో ధర్మ మాట్లాడుతూ ,“డ్రింకర్ సాయి” సినిమాలో అవకాశం వచ్చినప్పుడు హ్యాపీగా ఫీలయ్యా. మా మూవీ ట్రైలర్ చూసి నన్ను కొంతమంది తిడుతున్నారు. కానీ సినిమా చూస్తే ఒక్కరు కూడా తిట్టరు. డ్రింకర్ సాయి మీకు నచ్చుతాడని బల్లగుద్ది చెబుతున్నా.ఇంతమంచి మూవీ నాకు ఇచ్చినందుకు మా మూవీ టీమ్ అందరికీ థ్యాంక్స్ అన్నారు.

# 27న రానున్న ‘లీగల్లీ వీర్



సిల్వర్ కాస్ట్ బ్యానర్ మీద స్వర్గీయ ఎం. వీరనారాయణ రెడ్డి సమర్పణలో వీర్ రెడ్డి, దయానంద్ రెడ్డి, ఢిల్లీ గణేశన్, గిరిధర్ ప్రధాన పాత్రల్లో ‘లీగల్లీ వీర్’ అనే చిత్రం రాబోతోంది. ఈ చిత్రానికి శాంతమ్మ మలికిరెడ్డి నిర్మాతగా వ్యవహరించగా.. రవి గోగుల దర్శకత్వం వహించారు. సోమవారం నాడు ఈ చిత్రానికి సంబంధించిన గ్లింప్స్‌ను విడుదల చేశారు చిత్ర యూనిట్. ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమంలో..
హీరో, వీర్ రెడ్డి మాట్లాడుతూ, నాకు సినిమా బ్యాక్ గ్రౌండ్ ఏమీ లేదు. కరోనా టైంలో పాడ్ కాస్ట్ చేయాలని అనుకున్నాను. ఆ టైంలో నాకు సినిమా వాళ్లతో పరిచయం ఏర్పడింది. మంచి సినిమా చేద్దాం అనుకున్న, లీగల్ లాయర్‌ను కాబట్టి నాకు ఈ పాత్రను చేయడం సులభంగా అనిపించింది. ఇంతవరకు మన దగ్గర లీగల్ థ్రిల్లర్ సినిమాలు అంతగా రాలేదు. రియల్ కోర్టు డ్రామా ఎలా ఉంటుందో చూపించాలని అనుకున్నాను. నటనకు కొత్త కావడంతో నాకు చాలా కష్టంగా అనిపించింది. చాలా టేక్స్ తీసుకున్న. డబ్బింగ్‌లో ప్రాబ్లం వచ్చింది కానీ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. డిసెంబర్ 27 విడుదల చేస్తున్నా అని తెలిపారు. డైరెక్టర్ రవి మాట్లాడుతూ, వీర్ గారు నాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నానని అనిపిస్తుంది. గ్లింప్స్ చూశాకా నాకు మాటలు రావడం లేదు. మా సినిమాకి మీడియా ప్రోత్సహించి, ఆదరించాలి అని అన్నారు. కొరియోగ్రాఫర్ వల్లం కళాధర్ మాట్లాడుతూ, నిర్మాత వీర్ సార్ చాలా కూల్‌గా ఉంటారు.. ఇందులో నేను ఒక పాటకు కొరియోగ్రఫీ చేశాను. అది అద్భుతంగా వచ్చింది అని అన్నారు. నటుడు గిరిధర్ మాట్లాడుతూ, కొత్త టీం అయినా కూడా సినిమాని చాలా బాగా అద్భుతంగా చిత్రీకరించారు. నేను ఇండస్ట్రీకి వచ్చి చాలా ఏళ్లు అవుతోంది కానీ ఇలాంటి టీం ఇంత వరకు చూడలేదు అని అన్నారు. నటీనటులు : వీర్ రెడ్డి, దయానంద్ రెడ్డి, ఢిల్లీ గణేశన్, గిరిధర్, జబర్దస్త్ అప్పారావు, జయశ్రీ రాచకొండ, కల్పలత, లీలా శాంసన్, మిర్చి హేమంత్, ప్రీతి సింగ్, వీర శంకర్,వినోద్




# సోనూసూద్ ‘ఫతే’ టీజర్ విడుదల



విభిన్న పాత్రలతో దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ నటుడు సోనూసూద్ కథానాయకుడిగా నటిస్తూ, రచనదర్శకత్వం వహిస్తున్న చిత్రం ‘ఫతే’. సోనూ సూద్ దర్శకత్వంలో వస్తున్న తొలి చిత్రం కావడంతో పాటు, ప్రచార చిత్రాలు ఆకట్టుకోవడంతో ఫతే చిత్రంపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. ఇప్పుడు ఆ అంచనాలను రెట్టింపు చేస్తూ, ఫతే నుంచి టీజర్ విడుదలైంది.
80 సెకన్ల నిడివి గల ఫతే టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. బుల్లెట్ల వర్షం కురిపించి, గన్ పట్టుకొని నిల్చొని ఉన్న సోనూ సూద్ పాత్రను పరిచయం చేస్తూ టీజర్ ప్రారంభమైంది. ప్రతి ఫ్రేమ్ లోనూ భారీతనం కనిపిస్తోంది. యాక్షన్ సన్నివేశాలు అదిరిపోయాయి. వయలెన్స్ ఓ రేంజ్‌లో ఉండబోతుం దని టీజర్ స్పష్టం చేసింది. విజువల్స్, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ టాప్ క్లాస్‌లో ఉన్నాయి. సోనూ సూద్ స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. మొత్తానికి టీజర్ చూస్తుంటే, వయలెన్స్ తో కూడిన అదిరిపోయే యాక్షన్ థ్రిల్లర్ తో సోనూ సూద్ బిగ్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేయబోతున్నారని అర్థమవుతోంది. దర్శకుడిగా చేస్తున్న తొలి చిత్రానికి, సోనూ సూద్ బలమైన కథను ఎంచుకున్నారు. ప్రస్తుతం సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోయాయి. అలాంటి ఆసక్తికరమైన సైబర్ క్రైమ్ అంశాన్ని కథా వస్తువుగా తీసుకొని, దాని చుట్టూ బలమైన కథను అల్లుకున్నారు సోనూసూద్. సైబర్ క్రైమ్ సిండికేట్‌ను ఢీ కొట్టి, ఆ చీకటి సామ్రాజ్యంలోని రహస్యాలను ఛేదించి, ఎందరో జీవితాల్లో వెలుగులు నింపే వ్యక్తిగా సోనూ సూద్ కనిపిస్తున్నారు.
దర్శకుడిగా మొదటి సినిమాతోనే సోనూసూద్ తన ప్రతిభను చాటుకోబోతున్నారని టీజర్‌తో స్పష్టమవుతోంది. ప్రారంభం నుంచి చివరి వరకు.. తర్వాత ఏం జరుగుతోందన్న ఉత్కంఠను రేకెత్తిస్తూ, ప్రేక్షకులు సీట్ ఎడ్జ్‌లో కూర్చుని చూసే సినిమాగా సోనూ సూద్ ఫతే చిత్రాన్ని మలుస్తున్నారు. టీజర్ విడుదల సందర్భంగా సోనూ సూద్ మాట్లాడుతూ, “ఎన్నో సంవత్సరాలుగా ప్రేక్షకుల నుండి నేను అందుకున్న ప్రేమ అసాధారణమైనది. ఇప్పుడు ఫతే టీజర్‌తో మరోసారి ప్రేక్షకుల నుండి వెల కట్టలేని ప్రేమను చూస్తున్నాను. ఈచిత్రం నాకు చాలా ప్రత్యేకమైనది. ఇది దర్శకుడిగా నా అరంగేట్రం మాత్రమే కాదు.. మనలో చాలా మంది తక్కువగా అంచనా వేసే భయంకరమైన ముప్పు అయినటు వంటి సైబర్ ప్రపంచంలోని అదృశ్య, చీకటి శక్తులకు వ్యతిరేకంగా ఇది ఒక వాయిస్. రియల్‌కి, వర్చువల్‌కి మధ్య జరిగే ఆసక్తికర ఆటను, సీట్ ఎడ్జ్‌లో కూర్చుని చూసేలా చేసే యాక్షన్ థ్రిల్లర్ ఇది. మనలో చాలా మంది చూడని యుద్ధాలను ధైర్యంగా ఎదుర్కొనే హీరోలందరి కోసం ఈ చిత్రం చేశాను.” అన్నారు. సోనూ సూద్‌తో పాటు జాక్వెలిన్ ఫెర్నాండెజ్, విజయ్ రాజ్, లెజెండరీ యాక్టర్ నసీరుద్దీన్ షా ఈ చిత్రంలో ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. జీ స్టూడియోస్, శక్తి సాగర్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై సోనాలి సూద్, ఉమేష్ కెఆర్ బన్సాల్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఫతే చిత్రం జనవరి 10, 2025న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.

# ‘హరికథ’ వెబ్ సిరీస్ ప్రీ రిలీజ్ ఈవెంట్



సరికొత్త కంటెంట్‌ను ఎప్పటికప్పుడు ఓటిటి లవర్స్‌కు అందిస్తోన్న డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ‘హరికథ’ అనే మరో సరికొత్త వెబ్ సిరీస్‌ను తీసుకొస్తోంది. హాట్ స్టార్ స్పెషల్స్‌గా ఈ సిరీస్ స్ట్రీమింగ్ కు రాబోతోంది. ఈ వెబ్ సిరీస్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. మ్యాగీ “హరికథ” సిరీస్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. దివి, పూజిత పొన్నాడ, రాజేంద్రప్రసాద్, శ్రీరామ్, మోనిక రెడ్డి, అర్జున్ అంబటి, రుచిర సాధినేని, శ్రియా కొట్టం, ఉషా శ్రీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ నెల 13వ తేదీ నుంచి “హరికథ” వెబ్ సిరీస్ స్ట్రీమింగ్‌కు రాబోతోంది. ఈ రోజు “హరికథ” సిరీస్ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైటర్ సురేష్ జై మాట్లాడుతూ, కొన్నేళ్ల క్రితం నా మనసులో మొదలైన ఆలోచన ఇప్పుడు “హరికథ” సిరీస్ రూపంలో మీ ముందుకు వస్తుండటం సంతోషంగా ఉంది. ఈ అవకాశం ఇచ్చిన హాట్ స్టార్‌కు డైరెక్టర్ మ్యాగీ, పీపుల్ మీడియాకు థ్యాంక్స్. రాజేంద్రప్రసాద్‌ని దృష్టిలో పెట్టుకునే ఈ కథను రెడీ చేశాను. మీ అందరికీ ఒక కొత్త అనుభూతిని కలిగించేలా సిరీస్ ఉంటుంది. అన్నారు. సంగీత దర్శకుడు సురేష్ బొబ్బిలి మాట్లాడుతూ “హరికథ” సిరీస్ కు వర్క్ చేసే అవకాశం రావడం హ్యాపీగా ఉంది. మ్యాగీ అన్న అద్భుతంగా ఈ సిరీస్ ను తెరకెక్కించారు. ఇటీవల కాలంలో నేను చూసిన వెబ్ సిరీస్‌లలో ఒక మంచి స్టాండర్డ్, క్వాలిటీతో ఉన్న సిరీస్ “హరికథ” అనిపించింది. “హరికథ” పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నా. అన్నారు.
ఎడిటర్ జునైద్ సిద్ధిఖీ మాట్లాడుతూ “హరికథ” పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న ఒక గొప్ప ప్రాజెక్ట్. హాట్ స్టార్‌కు మరింత మంది ప్రేక్షకుల్ని దగ్గర చేస్తుంది. నా ఫేవరేట్ యాక్టర్ రాజేంద్రప్రసాద్ గారితో ఈ సిరీస్ కు వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. అన్నారు.
రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, సినిమా ఇండస్ట్రీలో నాది 48 ఏళ్ల నట జీవితం. నటుడిగా నాకు ఇప్పటికీ “హరికథ” లాంటి గొప్ప స్క్రిప్ట్స్ రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సిరీస్ ను చూశాక థియేటర్‌లో ఎందుకు రిలీజ్ చేయలేదు అని అడుగుతారు. ఈరోజు సినిమా థియేటర్ నుంచి ఇంటికి వచ్చేసింది. అలాంటప్పుడు కంటెంట్ స్ట్రాంగ్‌గా ఉండాలి. అలాంటి స్ట్రాంగ్ కంటెంట్‌ను “హరికథ”లో చూపిస్తున్నాం. ఈ అవకాశం నాకు ఇచ్చిన రైటర్స్, డైరెక్టర్ మ్యాగీకి, మా పీపుల్ మీడియా సంస్థకు, హాట్ స్టార్ కు థ్యాంక్స్. ఏఎన్నార్, ఎన్టీఆర్ చేయాల్సిన రోల్ నాకు దక్కడం సంతోషంగా ఉంది. హరికథలు చెబుతూ జీవితాంతం హరి నామస్మరణ చేసే రంగాచారి పాత్రలో మీకు“హరికథ”లో కనిపిస్తాను. నటీనటులు శ్రీరామ్, దివి..ప్రతి ఒక్కరూ బాగా నటించారు. “హరికథ” టీమ్ అంతా ఫ్యాషన్ తో హార్డ్ వర్క్ చేశారు. “హరికథ” సిరీస్ ను మీరంతా ఎంతగానో ఇష్టపడతారు. అన్నారు. ప్రొడ్యూసర్ టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ, మా పీపుల్ మీడియా సంస్థలో వస్తున్న రెండో వెబ్ సిరీస్ “హరికథ”. శశి ఈ స్క్రిప్ట్ మా దగ్గరకు తీసుకొచ్చారు. అప్పటి నుంచి ఈ ప్రాజెక్ట్‌ను ఆమె ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ స్క్రిప్ట్ ను సినిమాగా కూడా చేయొచ్చు. తెలుగు వెబ్ సిరీస్‌లలో ఒక స్టాండర్డ్ క్రియేట్ చేసేలా “హరికథ” ఉంటుంది. హాట్ స్టార్ ద్వారా ఈ సిరీస్ మీ ముందుకు వస్తుండటం హ్యాపీగా ఉంది. తప్పకుండా ప్రతి ఒక్కరికీ “హరికథ” నచ్చుతుంది. తెలుగులోనే కాదు ప్రతి భాషలోనూ ఆడియెన్స్‌కు రీచ్ అవుతుందని నమ్ముతున్నాం అన్నారు. డైరెక్టర్ మ్యాగీ మాట్లాడుతూ “హరికథ” ప్రాజెక్ట్ డిస్కషన్స్‌లో ప్రొడ్యూసర్ విశ్వప్రసాద్ నాతో చెప్పిన మాటేటంటే..నీకొక అద్భుతమైన స్క్రిప్ట్ ఇచ్చా, రాజేంద్రప్రసాద్ లాంటి గొప్ప నటుడిని ఇచ్చా, అంతే అద్భుతమైన ఔట్ పుట్ నువ్వు ఇవ్వాలి అన్నారు. బడ్జెట్ గురించి ఏ రోజూ రెస్ట్రిక్షన్స్ పెట్టలేదు. సీజీ వర్క్ ఎంతో క్వాలిటీగా చేయించారు. విశ్వప్రసాద్‌కి ఈ వేదిక మీద నుంచి థ్యాంక్స్ చెబుతున్నా. ఈ స్క్రిప్ట్ చాలా వైవిధ్యమైనది, చాలా పెద్ద స్క్రిప్ట్. ఈ కథను వెబ్ సిరీస్‌గా పర్ఫెక్ట్‌గా చేయాలంటే దర్శకుడిగా నా ఒక్కడి వల్ల కాదు. నా యూనిట్ లోని ప్రతి ఒక్కరూ నాఅంత ప్యాషనేట్‌గా వర్క్ చేసి సక్సెస్ ఫుల్ గా మీ ముందుకు వచ్చేలా చేశారు. అలా వర్క్ చేసిన నా టీమ్ అందరికీ థ్యాంక్స్. రాజేంద్రప్రసాద్ తర్వాత నాకు బాగా నచ్చిన యాక్టర్ శ్రీరామ్ . ఆయనతో కలిసి వర్క్ చేయడం హ్యాపీగా ఉంది అన్నారు. హీరో శ్రీరామ్ మాట్లాడుతూ “హరికథ”లాంటి గొప్ప సిరీస్‌లో నటించే అవకాశం రావడం మాలాంటి యాక్టర్స్‌కు ఒక బ్లెస్సింగ్ లాంటిది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిజంగానే ఫ్యాక్టరీనే. ప్రాజెక్స్ వస్తూనే ఉంటాయి. వాళ్లు చేస్తున్న బిగ్ ప్రాజెక్ట్స్‌లో “హరికథ” కూడా ఒకటి. సముద్రం నుంచి ముత్యాలు దక్కించుకున్నట్లు మంచి స్క్రిప్ట్స్, ప్రాజెక్ట్స్‌ను పీపుల్ మీడియా, హాట్ స్టార్ అందుకుంటాయి. “హరికథ”లో రంగాచారి, చామంతి, ఈరమ్మ..నేను చేసిన విరాట్ క్యారెక్టర్స్ ప్రేక్షకులకు గుర్తుండిపోతాయి. “హరికథ”లో డివోషనల్, యాక్షన్, క్రైమ్, డ్రామా ప్రతి ఎలిమెంట్ లేయర్స్‌గా ఉంటుంది. ప్రతి ఒక్కరూ ఈ స్క్రిప్ట్ కు కనెక్ట్ అవుతారు. మా టెక్నికల్ టీమ్ అందరికీ థ్యాంక్స్ అన్నారు.

10-12pg10.qxd:10-12pg10.qxd 1/1/02 6:16 AM Page 1



## ఆట



### డేవిడ్ వార్నర్ నుంచి డీకాక్ వరకూ

# వీడ్కోలు

### అంతర్జాతీయ మ్యాచ్‌లకు రిటైర్‌మెంట్

**ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ నుంచి పలువురు క్రికెటర్లు రిటైర్‌మెంట్ ప్రకటించారు. అంతర్జాతీయ క్రికెట్ లో తమదైన ముద్ర వేసిన ఆటగాళ్లు కన్నీళ్లతో మైదానాన్ని వీడారు. డేవిడ్ వార్నర్ నుంచి మ్యాథ్యూ వేడ్ వరకూ ఎందరో 2024లో క్రికెట్ కు గుడ్ బై చెప్పేశారు. ఆ విదేశీ ఆటగాళ్లలో డేవిడ్ వార్నర్ అన్ని ఫార్మట్ల అంతర్జాతీయ క్రికెట్ కు వీడ్కోలు పలికాడు. స్వదేశంలో పాకిస్తాన్‌తో తన చివరి టెస్ట్ సిరీస్ అని చెప్పిన వార్నర్, ఆ సిరీస్ ముగిశాక రిటైరైపోయాడు. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ లో వార్నర్ పాకిస్తాన్‌తో చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు. వార్నర్ తన చివరి వన్డే 19 నవంబర్, 2023న భారత్‌పై ఆడాడు. వార్నర్ తన కెరీర్‌లో 112 టెస్టు మ్యాచ్‌లు ఆడి 8786 పరుగులు చేశాడు. వన్డేల్లో 161 మ్యాచ్‌లు ఆడి 6932 పరుగులు చేశాడు. వార్నర్ మొత్తం 48 సెంచరీలు చేశాడు. అలాగే దక్షిణాఫ్రికా వికెట్ కీపర్, దిగ్గజ బ్యాటర్ క్వింటన్ డి కాక్ కూడా వన్డేలకు వీడ్కోలు పలికాడు. ఇక న్యూజిలాండ్ లెఫ్ట్ ఆర్మ్ సీమర్ నీల్ వాగ్నర్ కూడా అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. వాగ్నర్ 2012 నుంచి 2024 వరకు న్యూజిలాండ్ తరపున 64 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 260 వికెట్లు తీశాడు. అతను ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2021 ఫైనల్‌లో భారత్‌ను ఓడించిన న్యూజిలాండ్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. కాగా దక్షిణాఫ్రికాకు చెందిన మరో ఆటగాడు ఓపెనర్ డీన్ ఎల్గర్ కూడా తన కెరీర్ కు వీడ్కోలు పలికాడు. దక్షిణాఫ్రికా తరపున 86 టెస్టులు, 8 వన్డేలు ఆడిన డీన్ ఎల్గర్ భారత్‌పై చివరి మ్యాచ్ ఆడాడు. డీన్ ఎల్గర్ 86 మ్యాచ్‌ల టెస్ట్ కెరీర్‌లో 14 సెంచరీలు, 23 అర్ధ సెంచరీలు చేశాడు. 37.92 సగటుతో 5347 పరుగులు చేశాడు. ఎల్గర్ 18 టెస్ట్ మ్యాచ్‌లలో దక్షిణాఫ్రికాకు కెప్టెన్‌గా కూడా వ్యవహరించాడు. కాగా దక్షిణాఫ్రికా విధ్వంసకర బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ కూడా టెస్టులకు వీడ్కోలు పలికాడు. వన్డే, టీ 20లపై ఎక్కువ దృష్టి పెట్టేందుకు టెస్టులకు క్లాసెన్ వీడ్కోలు పలికాడు. అక్టోబరు 2019లో భారత్‌పై టెస్టుల్లో అరంగేట్రం చేసిన క్లాసెన్, మూడు మ్యాచులు ఆడాడు. టెస్టుల్లో 108 పరుగులు చేశాడు. అంతేకాకుండా టీ 20 ప్రపంచకప్ 2024 జట్టులో చోటు దక్కకపోవడంతో న్యూజిలాండ్ ఓపెనర్ కోలిన్ మున్రో అంతర్జాతీయ క్రికెట్ కు వీడ్కోలు పలికాడు.

మున్రో కివీస్ తరపున 65 టీ 20 మ్యాచులు ఆడాడు. ఇంగ్లాండ్ పేసర్ జేమ్స్ అండర్సన్ కూడా అంతర్జాతీయ క్రికెట్ లో అన్ని ఫార్మట్లకు గుడ్ బై చెప్పేశాడు. మేలో అండర్సన్ రిటైర్మెంట్ ప్రకటించాడు మరియు అతని చివరి టెస్ట్ మ్యాచ్ జూలై 2024లో ఇంగ్లాండ్‌కి వచ్చింది. 2009లో చివరి గ20 మ్యాచ్, 2015లో చివరి వన్డే ఆడిన అండర్సన్, టెస్టు కెరీర్ ను 2024లో ముగించాడు.



## ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ మినీ ఆక్షన్‌లో భారీ పోటీ..

**ఢిల్లీ:** బెంగళూరులో ఈనెల 15న జరిగే ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యుపిఎల్) మినీవేలంలో 120మంది ఆటగాళ్లు తమ అదృష్టాన్ని పరీక్షి ంచుకోనున్నారు. వీరిలో 91 మంది భారతీయులు, 29 మంది విదేశీ ప్లేయర్లతో పాటూ మూడు అసోసియేట్ నేషన్లకు చెందిన క్రీడాకారిణులు ఉన్నారు. ఐదు ఫ్రాంచైజీలు 19 స్లాట్‌లను నింపే క్రమంలో పెద్ద వ్యూహాలతో వేలంలో పాల్గొననున్నాయి. వేలానికి ముందుగా గుజరాత్ జెయింట్స్ వద్ద భారీగా రూ.4.4కోట్ల పర్సు తో సిద్ధంగాఉంది. వీరికి మినీవేలంద్వారా నలు గురు ప్లేయర్లు, అందులో ఇద్దరు విదేశీయులు కావాలి. యూపీవారియర్స్ 3స్లాట్‌లను భర్తీ చేయాల్సి ఉండగా, ముంబై ఇండియన్స్,రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్ నాలుగు స్లాట్‌ల కోసం పోటీ పడతాయి.అయితే మరోవిదేశీ క్రీడాకారిణిని తీసుకోవడానికి ఎటువంటిస్లాట్‌లులేవు. వేలం లో ప్రధాన ఆకర్షణగా భారత క్రీడాకారిణి స్నేహ్ రాణా నిలిచారు, ఆమె బేస్ ప్రైస్ రూ.30 లక్షలు. అలాగే వెస్టిండీస్ క్రీడాకారిణి డియాండ్రా డాటిన్ కూడారూ.50 లక్షలబేస్ ప్రైస్‌తోఅందరి దృష్టిని ఆకర్షి స్తున్నారు. డాటిన్ మొదటి ఎడిషన్‌లో గుజరాత్ జెయింట్స్‌కు ప్రాతినిధ్యం వహించకపోవడంతో రెండవ సీజన్‌లో అమ్ముడుపోలేకపోయారు. ఇంగ్లాండ్ కెప్టెన్ హీథర్ నైట్ కూడా రూ.50 లక్షల బేస్ ప్రైస్‌తో వేలం మొదటి సెట్లోఉన్నారు.గతవేలాల్లో వైదొలగిన నైట్, ఈసారిపెద్ద మొత్తానికి కొనుగోలు కావడంపై ఆసక్తి నెలకొంది. అయితే, ఇంగ్లండ్ బౌలర్ ఇస్సీ వాంగ్, న్యూజిలాండ్ ప్లేయర్ లేహ్ తహుహు లాంటి కీలక ప్లేయర్లు జాబితాలో చోటు దక్కించుకోలేకపోయారు. వాంగ్‌ను మూడవ సీజన్‌కు ముందు ఆమె ప్రాతినిధ్యం వహించిన ఫ్రాంచైజీ విడుదల చేసింది. ఈ మినీ వేలం జట్లకు కీలకమైన మార్పులను తీసుకురావడమే కాకుండా, జూశిలిలో కొత్త వ్యూహాలకు తెరతీస్తుందని భావిస్తున్నారు.

## తనీషా, అశ్వినికి డబుల్స్ టైటిల్

### పురుషుల సింగిల్స్ విజేతగా సతీశ్

### మహిళల సింగిల్స్ రన్నరప్‌గా అన్మోల్



**ఢిల్లీ:** సొంతగడ్డపైజరిగిన గువాహటి మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-100 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ చివరి రోజు భారత క్రీడాకారులకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. గువాహటిలో జరిగిన టోర్నమెంట్ లోని మూడు విభాగాల్లో భారత ప్లేయర్లు ఫైనల్ చేరుకోగా, రెండు విభాగాల్లో టైటిల్స్ లభించాయి. మహిళల డబుల్స్‌లో భారత్ ద్వయం అశ్విని పొన్నప్ప-తనీషా క్రాస్టో టైటిల్ దక్కించుకుంది. ఇక పురుషుల సింగిల్స్‌లో సతీశ్ కరుణాకరన్ విజేతగా అవతరించాడు. అలాగే మహిళల సింగిల్స్ ఫైనల్లో భారత రైజింగ్ స్టార్ అన్మోల్ ఖరబ్ తీవ్రంగా పోరాడినా చివరకు రన్నరప్ ట్రోఫీతో సరిపెట్టుకుంది. పురుషుల సింగిల్స్ తుదిపోరులో సతీశ్ 21-17, 21-14తో చైనీస్ క్వాలిఫయర్ జువన్ చెన్ని అలవోకగా గెలిచాడు. 44 నిమిషాల్లోనే ప్రత్యర్థి ఆట కట్టించి విజేతగా నిలిచాడు. సతీష్‌కు 7500 డాలర్ల (రూపాయల్లో 6 లక్షల 35 వేలు) ప్రైజ్ మనీతో పాటు, 5500 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

అలాగే మహిళల డబుల్స్ టైటిల్ పోరులో ప్రపంచ 16వ ర్యాంక్ జోడీ అశ్విని పొన్నప్ప-తనీషా ద్వయం 21-18, 21-12తో చైనాకు చెందిన లి హువా జౌ-వాంగ్ జి మెంగ్ జంటను కంగుతినిపించింది. తొలి గేమ్‌లో చైనా జోడీ నుంచి కాస్త పోటీ ఎదురైనప్పటికీ, రెండో గేమ్ ప్రత్యర్థులకు ఏ మాత్రం అవకాశమివ్వకుండా అశ్విని-తనీషా 43 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించారు. దీంతో అశ్విని-తనీషా జోడీకి 7900 డాలర్ల (రూపాయల్లో 6 లక్షల 68 వేలు) ప్రైజ్ మనీతో పాటు, 5500 ర్యాంకింగ్ పాయింట్లు దక్కాయి. మరోపక్క మహిళల సింగిల్స్ ఫైనల్లో అన్మోల్ 21-14, 13-21, 19-21తో చైనాకు చెందిన కాయ్ ఎన్ యన్‌చేతిలో ఓడింది.

తొలి గేమును అవలీలగా గెలుచుకున్న భారత షట్లర్లుకు రెండో గేమ్ నుంచి సవాల్ ఎదురైంది. చైనా క్రీడా కారిణి పుంజుకొని రెండో గేమ్ గెలిచి మ్యాచ్‌లో నిలిచింది. నిర్ణాయక మూడో గేమ్ హోరాహోరీగా జరిగింది. ఇద్దరు ప్రతీ పాయింట్ కోసం ధీటుగా పోరాడారు. అయితే కీలక దశలో చైనీస్ ప్లేయర్ పాయింట్లు నెగ్గి విన్నర్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. రన్నరప్ అన్మోలుకు 3800 డాలర్ల (రూపాయల్లో 3 లక్షల 21 వేలు) ప్రైజ్ మనీతో పాటు, 4680 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.



## టెస్టు సిరీస్ దక్షిణాఫ్రికా కైవసం

### 2-0 తేడాతో శ్రీలంక ఓటమి

**ఢిల్లీ:** శ్రీలంకతో జరిగిన రెండో టెస్టులో సౌతాఫ్రికా 109 పరుగుల తేడాతో విజయం సాధించింది. తద్వారా రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0 తేడాతో కైవసం చేసుకుంది. గెబెర్హా వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో 5 వికెట్లు నష్టానికి 205 వద్ద ఐదో రోజు ఆటను ప్రారంభించిన శ్రీలంక, ఓవర్‌నైట్ స్కోరుకు మరో 33 పరుగులు మాత్రమే జోడించి మిగతా ఐదు వికెట్లు కోల్పోయింది. ఛేదనలో శ్రీలంక 238 పరుగులకే చాప చుట్టేసింది. కేశవ్ మహారాజ్ ఐదు వికెట్లు తీసి లంక పతనాన్ని శాశించాడు. రబాడ 2 వికెట్లు, డేన్ పీటర్సన్ 2 వికెట్లు, జన్సెన్ ఓ వికెట్ పడగొట్టారు. లంక సెకెండ ఇన్నింగ్స్‌లో ధనంజయ డిసిల్వ 50 పరుగులు చేసి ఒక్కడే అర్ధ సెంచరీతో రాణించాడు. కుసాల్ మెండిస్ 46 పరుగులు, కమిందు మెండిస్ 35 పరుగులు, ఏంజెలో మాథ్యూస్ 32 పరుగుతో ఓ మోస్తరు స్కోర్లు చేశారు. అంతకుముందు దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 317 పరుగులకు ఆలౌటైంది. ప్రభాత్ జయసూర్య 5 వికెట్లు తీసి దక్షిణాఫ్రికాను దెబ్బకొట్టాడు. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో మార్క్రమ్ 55 పరుగులు, బవుమా 66) పరుగులతో అర్ధ సెంచరీలు చేసి రాణించారు. దీనికి ముందు శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 328 పరుగులు చేసింది. 89 పరుగులు చేసిన పథుమ్ నిస్సంక టాప్ స్కోరర్‌గా నిలిచాడు. డేన్ పీటర్సన్ 5 వికెట్ల ప్రదర్శన నమోదు చేశాడు. ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్లో 358 పరుగులు చేసింది. ర్యాన్ రికెల్టన్ 101 పరుగులు, కైల్ వెర్రిన్ 105 పరుగులు చేసి నాటౌట్ సెంచరీలతో కదం తొక్కారు. లంక బౌలర్లలో లహీరు కుమార అత్యధికంగా 4 వికెట్లు తీశాడు. కాగా, రెండు మ్యాచ్ల ఈ టెస్ట్ సిరీస్‌లో దక్షిణాఫ్రికా తొలి టెస్టులోనూ గెలుపొందిన విషయం తెలిసిందే.



## వన్డే సిరీస్ ఆస్ట్రేలియాదే

### చిత్తుగా ఓడిన భారత్ మహిళా జట్టు

ఢిల్లీ: భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండగానే ఆసీస్ 2 0తో గెలుచుకుంది. బ్రిస్బేన్‌లోని అలెన్ బోర్డర్ ఫీల్డ్ వేదికగా జరిగిన రెండో వన్డేలో భారత్ 122 పరుగుల తేడాతో చిత్తైంది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 371 పరుగుల భారీ స్కోరు చేసింది. ఆ జట్టు యువ ఓపెనర్ జార్జియా వోల్ (87 బంతుల్లో 101, 12 ఫోర్లు), సీనియర్ ఆల్‌రౌండర్ ఎల్లీస్ పెర్రీ (75 బంతుల్లో 105, 7 ఫోర్లు, 6 సిక్సర్లు)కి తోడు ఫోబె లిచ్‌ఫీల్డ్ (60), వికెట్ కీపర్ బ్యాటర్ బెత్ మూనీ (56) భారత బౌలర్లను ఆటాడుకున్నారు. ఆస్ట్రేలియా టాపార్డర్ బ్యాటర్లు భారీ భాగస్వామ్యాలను నెలకొల్పి మ్యాచ్‌ను లాగేసుకున్నారు. అనంతరం ఛేదనలో భారత అమ్మాయిలు 44.5 ఓవర్లలో 249 పరుగులకే ఆలౌట్ అయ్యారు. రిచా ఘోష్ (54), మిన్ను మణి (46), జెమీమా (43) ఫర్వాలేదనిపించారు. స్మృతి మంధాన (9) మరోసారి నిరాశపరిచింది. ఇరుజట్ల మధ్య నామమాత్రమైన మూడో వన్డే పెర్త్ వేదికగా బుధవారం జరుగనుంది.



## మొబైల్ ముట్టుకుంటే ముప్పే..

**ముంబై, డిసెంబరు 9:** ప్రపంచంలోనే అత్యధికంగా మొబైల్ మాల్వేర్ దాడులు జరుగుతున్న దేశాల్లో భారత్ మొదటి స్థానంలో ఉంది. ఈ విషయంలో అమెరికా, కెనడాలను కూడా దాటి పోయింది. జీస్కెలర్ థ్రెట్ ల్యాబ్ రూపొందించినమొబైల్, ఐవోటీ, ఓటీ థ్రెట్ నివేదికలో ఈ విష యం వెల్లడైంది. 2023 జూన్ నుండి 2024 మే వరకు 2000కోట్ల పైచిలుకు మాల్వేర్ ముప్పు సంబంధిత మొబైల్ లావాదేవీలు, ఇతరత్రా సైబర్ ముప్పుల ఆవిష్కరణను కను గొన్న మీదట ఈ రిపోర్ట్ రూపొందించబడింది. అంత ర్జాతీయంగా మొబైల్ మాల్వేర్ దాడుల విషయంలో భారత్ టాప్ టార్గెట్‌గా మారింది. మూడో స్థానంలో ఉన్న భారత్ ఈసారి మొదటి స్థానానికి చేరింది. ఇలాంటి మొత్తం అటాక్స్‌లో 28 శాతం దాడులు భారత్ లక్ష్యంగా జరుగుతున్నాయి. అమెరికా (27.3 శాతం), కెనడా (15.9 శాతం) ఆ తర్వాత స్థానాల్లోఉన్నాయి. డిజిటల్ పరివర్తన వేగవంతమవు తుండటం, సైబర్ ముప్పులు పెరుగు తుండటం వంటి పరిస్థితుల నేప థ్యంలో భారత సంస్థలు మరింత పటిష్టమైన భద్రతాచర్యలు తీసుకోవా ల్సిన అవసరంఉందని నివేదించింది. గూగుల్ ప్లే స్టోర్ లో 200పైచిలుకు హానికారక యాప్‌ను గుర్తించినట్లు, ఐవోటీ మాల్వేర్ లావాదేవీలు వార్షికంగా 45 శాతం పెరిగి నట్లు నమోదు. ఇది సైబర్‌దాడుల ముప్పు తీవ్రతను గుర్తించిందని వివరించింది. అత్యధికంగా సైబర్ దాడులకు కొనసాగుతున్నప్పటికీ, మాల్వేర్ ఆరిజన్ పాయింట్ (ప్రారంభ స్థానం) విషయంలో మాత్రం భారత్ తన ర్యాంకు మెరుగుపర్చుకుంది. ఆసియాపసిఫిక్ ప్రాంతంలో అయిదో స్థానం నుంచి ఏడోస్థానానికిచేరింది. బైల్ అటాక్స్లో సగభాగం ట్రోజన్ల రూపంలో (హానికర మైన సాఫ్ట్వేర్ను డౌన్లోడ్ చేసుకోవడం, రన్ చేసేలా ప్రేరేపించే మోసపూరిత మాల్ వేర్) ఉన్నాయి. ఆర్థికరంగంలో ఇలాంటి ఉదంతాలు జరుగుతున్నాయి. బ్యాంకింగ్ మాల్వేర్ దాడులు 29పెరగడం, మొబైల్ స్పైవేర్ దాడులు ఏకంగా 111ఎగిశాయి. ఆర్థికంగా మోసగించే లక్ష్యంతోచేసే మాల్వేర్‌దాడులు, మల్టీ ఫ్యాక్టర్ ఆథెంటికేషన్లాంటి (ఎంఎస్ఏ) వివిధ అంచెల భద్రతావలయాలను ఛేదించేవిధంగాఉన్నాయి. వివిధ ఆర్థిక సంస్థలు, సోషల్ మీడియా సైట్లు, క్రిప్టో వాలెట్లకు సంబంధించి ఫిక్ లాగిన్ పేజీలు సృష్టించి సైబర్ నేరగాళ్లు ఫిషింగ్ దాడులకు పాల్పడుతున్నారు. బ్యాంకు, ఐసీఐసీ బ్యాంకు, యాక్సిస్ వంటి దిగ్గజ భారతీయ బ్యాంకుల మొబైల్ కస్టమర్లను ఎక్కువగా టార్గెట్ చేస్తున్నారు.




## పిఎల్ఐ స్కీమ్ సూపర్ సక్సెస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తిఅను సంధాన ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం దేశంలో ఉద్యోగకల్పనలో నయా రికార్డును సృష్టించింది. జూన్ 2024 వరకు మొత్తం 5.84 లక్షల ప్రత్యక్ష ఉద్యోగాలను సృష్టించిందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. వచ్చే ఐదేళ్లలో లేదా అంతటా సృష్టించాలని లక్ష్యం గా పెట్టుకున్న మొత్తం 16.2 లక్షల ప్రత్యక్ష ఉద్యోగాల్లో 36 శాతంగా ఉంది. ఇటీవల ఓ ఆర్‌టీఐ అప్లికేషన్‌కు సమాధా నంగా వివిధ మంత్రిత్వ శాఖల నుంచి ఇంచుమించు 14 రంగాల్లో ఉద్యోగాల కల్పనలో పీఎల్ఐ కీలకపాత్ర పోషించింది. మొబైల్ ఫోన్లు, ఫుడ్ ప్రాసెసింగ్, ఫార్మాస్యూటికల్స్ వంటి రంగాల్లో పీఎల్ఐ స్కీమ్ ద్వారా యువత భారీగా ఉద్యోగాలు పొందారు. ఈ మూడు రంగాల్లో సృష్టించిన మొత్తం ఉద్యోగాలలో 75 శాతానికిపైగా ఉందని నివేదికలు వెల్లడిస్తున్నాయి. 2026-27నాటికి 2.5లక్షల ఉద్యోగాలను సృష్టించేందుకు ఉద్దేశించిన ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి సంబంధించిన పీఎల్ఐ పథకం జూన్ 2024 నాటికి ఇప్పటికే 2.45లక్షల ఉద్యోగాలను సృష్టించింది. పీఎల్ఐ స్కీమ్ ఏప్రిల్ 2020లో ప్రకటించారు. దేశీయ తయారీని పెంచడంతో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం లక్ష్యంగా భారతప్రభుత్వ ఈ స్కీమ్‌ను లాంచ్ చేసింది. పీఎల్ఐ స్కీమ్ నిర్దిష్ట ఉత్పత్తి, పెట్టుబడి లక్ష్యాలను చేరుకునే అర్హత కలిగిన కంపెనీల కు ఆర్థిక ప్రోత్సాహకాలను అందిస్తుంది. ఈ ప్రోత్సాహం సాధారణంగా పెరుగుతున్న అమ్మకాలలో 46శాతంగా ఉంటుంది. ఈస్కీమ్ ప్రారంభం లో ఎలక్ట్రానిక్స్ రంగం కోసం ప్రారంభించారు. క్రమేపి ఫార్మా స్యూటికల్స్, టెక్స్‌టైల్స్, ఆటోమోటివ్, పునరుత్పాదక శక్తితో సహా బహుళ పరిశ్రమలను కవర్ చేస్తుంది. ఈ పథకం పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు ఎగుమతులను మెరుగుపరచడం, ఉపాధిని సృష్టించడం, ప్రపంచ తయారీ కేంద్రంగా మారాలనే భారతదేశ లక్ష్యానికి అనుగుణంగా రూపొందించారు.




## మైలేజ్ ఇచ్చే కార్లు ఇవే..

**ముంబై, డిసెంబరు 9:** ఇండియాలో హై క్లాస్, లగ్జరీ, ఫైవ్ స్టార్ సేఫ్టీ ఉన్న వాహనాలకు రోజురోజుకు డిమాండ్ పెరుగుతుంది. మిడిల్ క్లాస్ మైలేజ్ కార్లకు కూడా అంతకుమించి సేల్స్ కనిపిస్తున్నాయి. ఫ్యామిలీతో బయటకు వెళ్లాలన్న, సొంత ఊర్లకు ప్రయాణం చేయాలన్న ఖచ్చితంగా ఓ కారు ఉండాలని ప్రతి కుటుంబం కోరుకుంటుంది. ఇందుకు బడ్జెట్‌లో కారు దొరకడంతో పాటు, అది ఇచ్చే మైలేజ్ కూడా కచ్చితంగా పరిగణలోకి తీసుకుంటున్నారు. ఇప్పుడు ఇండియాలో మిడిల్ క్లాస్‌కి మోస్ట్ లైక్డ్ వెహికల్స్ గా ఏడు మోడల్స్ కనిపిస్తున్నాయి. ఇవి బడ్జెట్ ఫ్రెండ్లీ తో పాటు, మంచి మైలేజ్‌ని కూడా ఇస్తుండడంతో సేల్స్ కూడా అదే రేంజ్‌లో ఉన్నాయి. ఇండియన్ మార్కెట్లో మారుతి కార్ల కున్న డిమాండ్ అంతా ఇంతా కాదు. మారుతి సక్సెస్ మైలేజ్ మాత్రమే. అందులో చాలా మంది ఇష్టంగా కొంటున్న వెహికల్ స్విఫ్ట్ ఎల్ఎక్స్ఐ ఇది బేసిక్ వర్షన్ అయినా సాధారణ కుటుంబానికి సరిపడా ఫీచర్స్ ఉంటాయి. ఇక మైలేజ్ విజయానికి వస్తే హైవేలో 25 కిలోమీటర్లు ఇస్తుంది. ఇక షిఫ్ట్ డిజైర్ కూడా ఇంకా బడ్జెట్ పెట్టుకుంటే మిడిల్ క్లాస్ కు లగ్జరీ సెడాన్ కార్ దొరికినట్లే ఈ రెండు కార్లు కూడా 10 లక్షలలోపే అందుబాటులో ఉన్నాయి. టాటాలో అన్నిటికంటే చిన్న కారు టియాగో. ఇది బేసిక్ మోడల్ ఆరు లక్షల నుంచి టాప్ ఎండ్ పది లక్షలలోపే దొరుకుతుంది. ఇక మైలేజ్ విషయానికొస్తే 20 కిలోమీటర్ల పైనే.. ఇక సేఫ్టీ విషయంలో టాటా ఫైవ్ స్టార్ రేటింగ్.ఇక మూడో ప్లేస్‌లో మారుతి బెలెనో: ఇది కూడా 8 లక్షల్లో బేసిక్ మోడల్. 1200 సీసీతో 2 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుంది. అయితే మిగతా కార్ల కంటే ఇందులో 88 బీహెచ్పీ తో కూడిన పికప్, 113 టార్క్ పవర్ కొంత బెటర్.ఆల్టో: ఇదే మారుతి కంపెనీకి చెందిన ఇండియన్ మిడిల్ క్లాస్ మోస్ట్ ఫేవరెట్ కార్ ఆల్టో. అతి తక్కువ బడ్జెట్లో ఐదు లక్షలకే ఈ కారు. పెట్రోల్‌తో పాటు సిఎన్జి ఆప్షన్ కూడా ఉంది. 1000 సీసీ ఇంజన్ తో 25 కిలోమీటర్లు. సిఎన్జీ మోడల్ అయితే 34 కిలోమీటర్ల మైలేజ్. రెనాల్ట్ క్విడ్: ఇక మరో చిన్న కారు రెనాల్ట్ క్విడ్. ఇది కూడా ఆరు లక్షల నుంచి బేసిక్ మోడల్ మొదలవుతుంది. రెనాల్ట్ కంపెనీ కూడా ఈ కారుపై 22 కిలోమీటర్ల మైలేజ్ ప్లాన్ చేస్తున్నారు. కస్టమర్ రివ్యూల ప్రకారం, చూస్తే 20 కిలోమీటర్లు మైలేజ్ ఇస్తున్నట్లుగా తెలుస్తుంది. టాటా పంచ్: ఇది మార్కెట్లోకి రిలీజ్ అయి నిజంగానే పోటీదారులకు పంచ్ ఇచ్చింది. కంపాక్ట్ స్యూ మోడల్‌లో రిలీజ్ అయిన ఈ కార్ 1200సిసి. అన్ని ఫీచర్స్‌తో 10 లక్షలు ఈ కారును కొనవచ్చు. ఫైవ్ స్టార్ రేటింగ్ ఉన్న పంచ్ 18 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుంది. హుండాయ్: త్వరలో మార్కెట్లోకి రిలీజ్ కాబోతున్న హుండాయ్ కాస్పర్ కూడా మైలేజీలో నేను పోటీలో ఉంటానంటూ దూసుకొస్తుంది. ఇండియన్ మిడిల్ క్లాస్ బడ్జెట్ను దృష్టిలో పెట్టుకొని 1000సీసీలో హుండాయ్ ఈకంపెనీని తయారుచేసింది. 21కిలోమీటర్లు ఇస్తుందని ఇప్పటికే హుండాయ్ ప్రకటించింది. వచ్చే నెలలో ఈ కారు మార్కెట్లోకి రిలీజ్ కానుంది.



## యుపిఐ పేమెంట్లలో జాగ్రత్తలు మస్ట్!

**ముంబై, డిసెంబరు 9:** యూపీఐ ద్వారా చిల్లర ఇబ్బందులు లేకుండా సురక్షి తంగా డబ్బులను పంపుకోవచ్చు. అయితే ఇదే సమ యంలో యూపీఐ లావాదేవీలలో మోసాలు కూడా పెరిగిపోయాయి. వాటి నుంచి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. దేశంలో 2016లో యూపీఐ లావాదేవీలు మొదలయ్యాయి. ప్రారంభంలో నామమాత్రంగానే ఉన్నా, ఆ తర్వాత కాలంలో విపరీ తంగా పెరిగాయి. కాలక్రమేణా పెరుగుతూ 202425 నాటికి 34.5 శాతానికి పెరిగి, 90.7లక్షల నుంచి 1.22 లక్షల కోట్లకు చేరుకున్నాయి. యూపీఐ ద్వారా లావాదేవీలు చాలా సులభంగా చేసే వీలు ఉండడంతో ఎక్కువ మంది వినియోగిస్తున్నారు. ఇదే సమయంలో 2024 మొదటి అర్ధభాగంలో రూ.485 కోట్ల విలువైన 6.32 లక్షల యూపీఐ చెల్లింపు మోసాల కేసులు నమోదయ్యాయి. దాని ముందు ఏడాది 13.42 లక్షల కేసులు వెలుగులోకి వచ్చాయి. పెరుగుతున్న మోసాలను అదుపు చేయడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. పలు రకాల భద్రతా చర్యలు చేపడుతోంది. అయినా వీటిని పూర్తిస్థాయిలో నియంత్రించాలంటే ప్రజలకు అవగాహన పెంచుకోవాలి. డిజిటల్ చెల్లింపుల విధానాన్ని పూర్తిస్థాయిలో తెలుసుకోవాలి. ముఖ్యంగా యూపీఐ విధానంలో డబ్బులను స్వీకరించడానికి మీరు ఎలాంటి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయనవసరం లేదు. యూపీఐ పిన్ కూడా నమోదు చేయ కూడదు. డబ్బులు పంపించే వ్యక్తికి మీ ఫోన్ నంబర్ పంపిస్తే సరిపోతుంది. యూపీఐ లావా దేవీలు చేసేటప్పుడు సురక్షి తమైన నెట్‌వర్క్‌ను ఉపయోగించండి. పేమెంట్లు చేయడం, బ్యాంక్ యాప్‌లను యాక్సెస్ చేసేటప్పుడు పబ్లిక్ వైఫై వాడకపోవడమే మచింది. తద్వారా మన డేటా చోరీ కాకుండా జాగ్రత్త పడవచ్చు. విశ్వసనీయ యాప్‌లను మాత్రమే డౌన్‌లోడ్ చేయాలి. ప్రైవేటు యాప్ ప్రామాణికతను ఒకటికి రెండుసార్లు పరిశీలించాలి. మీ ఫోన్‌కు వచ్చిన, ఆన్‌లైన్‌లో కనిపించిన అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయకపోవడమే మంచిది. బ్యాంకు లేదా పేమెంట్ సర్వీస్‌ప్రొవైడర్‌కు చెందిన అధికారిక వెబ్‌సైట్‌లోని ఫోన్‌నంబర్‌ను మాత్ర మే సంప్రదించండి. ఆర్థిక లావాదేవీ చేసేముందు గ్రహీత వివరాలను క్షుణ్ణంగా పరిశీలిం చండి. మీ ఫోన్‌కు వచ్చే యూపీఐ లింకులపై జాగ్రత్తగా ఉండాలి. కొన్ని మోస పూరిత లింకులు అచ్చం నిజమైనవిగానే ఉంటాయి. వాటి ద్వారా చెల్లింపులు జరిపితే నష్టపోతాం.




## వాణిజ్యం

### జాయింట్ అకౌంట్‌తో ప్రయోజనాలెన్నో..

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** ఉమ్మడి ఖాతాలను ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది దీన్ని ఉపయోగించుకోవచ్చు. ఇలాంటి ఉమ్మడి ఖాతాల వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి. బ్యాంకులలో జాయింట్ ఖాతాలను జీవిత భాగస్వామితో కలిసి లేదా పిల్లలతో కలిసి తెరవొచ్చు. స్నేహితులు, వ్యాపార భాగస్వాములతో ప్రారంభించవచ్చు. భారతీయ రిజర్వు బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం జాయింట్ ఖాతాలో సభ్యుల సంఖ్యపై నిబంధనలు లేవు. అయితే కొన్ని బ్యాంకులు నలుగురికి మాత్రమే పరిమితం చేస్తున్నాయి. వీటిలో పొదుపు, కరెంట్, ఫిక్సడ్ లేదా రికరింగ్ డిపాజిట్ ఖాతాలు ఉంటాయి. ప్రవాస భారతీయులు (ఎన్‌ఆర్ఐ) కూడా దేశం



లోని పౌరులతో కలిసి ఉమ్మడిఖాతాను తీసుకునే అవకాశం కూడా ఉంది. జాయింట్ ఖాతాను దానిలోని సభ్యులలో ఎవ్వరైనా నిర్వహించవచ్చు. ఒకరు మరణించిన తర్వాత మరొకరు దాన్ని కొనసాగించే అవకాశం ఉంటుంది. ఖాతాలోని ఏ లావాదేవీకైనా సభ్యులందరి సంతకం తప్పనిసరిగా కావాలి. అలాగే ఖాతాలోని సభ్యులందరూ తమ ఆధార్, పాన్, పాస్ పోర్టు లేదా ఓటరు గుర్తింపు కార్డులను అందజేయాలి. అదనపు భద్రతకోసం ఉమ్మడి ఖాతాకు నామినీకి కూడా నియమించుకోవచ్చు. ఉమ్మడి ఖాతాకు సంబంధించి అందరు సభ్యులకు సమానంగా బాధ్యతలు ఉంటాయి. ఖాతాలోని ఓవర్ డ్రాఫ్టులు, రుణాలు ఇతర వాటికి బాధ్యులుగా ఉంటారు. ఖాతాలోని డిపాజిట్ల ద్వారా వచ్చిన వడ్డీ ఆదాయాన్ని పన్ను విధించడం కోసం ప్రాథమిక ఖాతాదారుకు ఆపాదిస్తారు. సభ్యుల మధ్య ఏమైనా వివాదాలు ఏర్పడితే ఆసమస్య పరిష్కారమయ్యే వరకుఖాతాను స్తంభించవచ్చు. అలాగే మూసివేయడానికి అందరి సమ్మతి అవసరం. ఉమ్మడి ఖాతాను ప్రారంభించడం చాలా సులభం. ముందుగాబ్యాంకుకు వెళ్లి, జాయింట్ ఖాతా దరఖాస్తును పూర్తి చేయాలి. ఖాతాదారులందరి గుర్తింపు, చిరునామా రుజువు, లేటెస్ట్ పాస్ పోర్టు ఫోటోలను అందజేయాలి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.